A-0004592

సంపుటము - I
నెం. 4

22 ఫిబ్రవరి, 1999
సోమవారము
(శక సం. 1920
ఫాల్గుణ - 3)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయసూచిక

		పేజి నెం.
1.	సభాకార్యక్రమము : వాయిదా తీర్మానముల అనుమతి గురించి	... 391
2.	ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు	... 393
3.	ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు	... 430
4.	ప్రకటన పద్దుంకు కోత తీర్మానములు ప్రతిపాదించుట గురించి	... 436
5.	సభా సమక్షంలో పెట్టిన పత్రము	... 436
6.	జీరో ఆవర్	... 436
7.	ప్రకటనలు : 1. శ్రీ ఎం. ఆంజనేయులు అరెస్టు మరియు విడుదల గురించి 2. శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు అరెస్టు మరియు విడుదల గురించి.	... 456
8.	ఆర్డీల సమర్పణ	... 458
9.	గవర్నరుగారి ప్రసంగం పట్ల కృతజ్ఞతా ప్రతిపాదనపై చర్చ మరియు ముఖ్యమంత్రి ప్రత్యుత్తరము	... 459
10.	1999-2000 సం.నకు వార్షిక ఆదాయ వ్యయపట్టిక సాధారణ చర్చ - మొదటిరోజు	... 558

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే
శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1999.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ యనమల రామకృష్ణుడు
ఉప సభాపతి	:	శ్రీ ఎమ్. మహమ్మద్ ఫరూక్
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ బుచ్చయ్య చౌదరి
		శ్రీ కె. జయరాం
		శ్రీ కరణం రామచంద్రరావు
		శ్రీ బషీరుద్దిన్ బాబూఖాన్
		శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్
		శ్రీ డి. రాజగోపాల్
ప్రత్యేక కార్యదర్శి	:	శ్రీ పి. వెంకటేశన్
కార్యదర్శి	:	శ్రీ ఎస్.డి. కమలాకర్
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ బి.వి. శర్మ
		శ్రీ కె. తుల్జానందసింగ్
ఉప కార్యదర్శులు	:	శ్రీ టి.వి. సత్యనారాయణ
		శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్
		శ్రీ ఆర్. భాస్కరన్
		శ్రీ సయ్యద్ అహమద్
		శ్రీ ఎస్.వి. రామిరెడ్డి
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి వి. జయకుమారి
		శ్రీమతి ఇందిరాగాంధి
		శ్రీ పి. కాశిరాజు
		శ్రీ కె. హరినారాయణరావు
		శ్రీ పి. వెంకటరామారావు
		శ్రీ ఎం.ఎ. సిద్దిఖీ
		శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు
		శ్రీ బి. పద్మారెడ్డి
		శ్రీ మహమ్మద్ దావూద్ అలీ
		శ్రీ జి.ఎస్. గోపాలకృష్ణ
		శ్రీ జి. నారాయణరెడ్డి
		శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి
		శ్రీమతి బి. కవకరామలక్ష్మి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ ఎస్. రాజ సదారామ్

ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షలు

అధికార నివేదిక

(పదహారవ సమావేశము : నాల్గవ రోజు)

సోమవారము, ఫిబ్రవరి 22, 1999

(సభ ఉదయం 9·00 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి

(ప్రతిపక్ష పార్టీలకు చెందిన గౌరవ సభ్యులందరు వారి, వారి స్థానాలలో నిల్చొని వారు ఇచ్చిన వాయిదా తీర్మానాల గురించి మాట్లాడడానికి ప్రయత్నించారు)

Mr. Speaker:- Let me first read out the adjournment Motions. Please resume your seats and allow me to do so.

I have received following adjournment Motions.

A notice of Adjournemnt Motion given by Sri P. Nageswara Rao, Sri Ch. Rajeswara Rao, Sri Vanka Satyanarayana, Sri K. Ramakrishna, Sri D. China Mallaiah, Sri G. Mallesh, Sri M.B. Chowhan, Sri Ch. Vittal Reddy, Sri B. Pullaiah, Sri P. Saraiah, Sri G. Yadagiri Reddy, Sri V. Abbaiah and Sri V. Narayana Rao with regard to the stoppage of ACDP Funds, against the promise made by the Chief Minister on the Floor of the House and breaking his promise has been Disallowed. If they want to raise the same, they can come in another form.

The Second notice was given by Smt. N. Lakshmi Parvathi with regard to Loss of crores of rupees to farmers of Girijan Lands in Chintapalli, Gudemkothaveedhi, Koyyuru Mandalams in Visakhapatnam Dist. Due to shifting of Chintapalli Mandal Land Reforms Office to Anakapalli has been Disallowed.

Notice for the Third Adjournment Motion was given by Sri P. Ramaiah, Sri Narra Raghava Reddy, Jakka Vekaiah, Sri M.A. Gafoor, Sri N. Narasimha Reddy, Smt. P. Bharathi, Sri D. Rajagopal, Sri K. Venkata Narasaiah, Sri N. Ramamohan Rao, Sri Kunja Bojji, Sri K. Ramulu, Sri S. Venkata Veeraiah, Sri J. Ranga Reddy, Sri T. Chenchaiah and Sri Ch. Rajeswara Rao, with regard to "stoppage of ACDP Funds as against the promise made by the Chief Minister on the Floor of the House and breaking his promise", has been Disallowed.

Notice of the Fourth Adjournemnt Motion was given by Sri P. Janardhana Reddy, Sri Gade Venkata Reddy, Sri J.C. Diwakar Reddy, Sri Kanna Laxmi Narayana, Sri D.S. Redya Naik, Sri D. Narasimhulu, Sri M. Sashidhara Reddy, Sri P.V. Ranga Rao, Sri D.L. Ravindra Reddy, Sri K.R. Suresh Reddy, Sri N. Venkata Rama Raju, Sri S. Sambaiah, Sri M. Narayana Reddy, Sri N. Varadarajulu Reddy, Sri E. Pratapa Reddy, Sri M. Sikhamani, Sri R. Venkata Reddy, Smt. K. Jyothi Devi, Sri M. Narasimhulu, Sri G. Muddu Krishnama Naidu, Sri Devineni Rajasekhar, Sri Kotha Kota Prakash Reddy, Sri P. Indra Reddy and Sri H. Appaiah Dora, with regard to the "Release of purchase order worth six hundred crores of rupees by APSEB to some companies, including M/s. Electricals on 3rd and 4th February, 1999 after the abolition of the Electricity Board". has been Disallowed.

Sri P. Janardhan Reddy:- Sir, it is an important issue.

Mr. Speaker:- Everything coming before Assembly is an important issue.

Sri P. Janardhan Reddy:- Sir, you promised us.

Mr. Speaker:- I am not disputing that. Now also I will allow you provided you come in another form.

(Interruptions)

There are other forms open. You can very well utilise those opportunities. If you do the same, I will definitely bring it before the House. Tomorrow I will call the concerned Minister and the Department.

(Interruptions)

Please hear me. We got Constitutional Obligation today. All the Floor Leaders have to speak on Governor's Address.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):- అధ్యక్షా, 600 కోట్ల రూపాయలు ప్రపంచబ్యాంక్ లోను రిలీజ్ కాకముందే సంతకం పెట్టి ఎలక్ట్రిసిటీ బోర్డును అమ్మి వేసారు. ఈ భారం అంతా ప్రజలమీద పడుతుంది.

Mr. Speaker:- Please try to understand things. You gave notice under a different rule which was disallowed. Now, you

come in another form. I will definitely allow you. Do not worry about that. Today we have no time. Sharply by 10 O' Clock, I will stop the Question Hour and ask the Floor Leaders to speak on Governor's Address. Today is the last day for our response on Governor's Address. Please resume your seat.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు):- కొనేవాళ్ళు వుంటే ఈ రాష్ట్రంలో శాఖానాలు కూడ అమ్ముతారు సర్.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- 600 కోట్ల రూపాయల విలువైన ధనాన్ని మిస్‌యూస్ చేస్తున్నారు.

Mr. Speaker:- Ok. Give the notice in another form. I will bring it before the House. Today we have a Constitutional Obligation to perform. Please co-operate. Resume your seat.

Sri P. Janardhan Reddy:- But Sir, we have given an Adjournement Motion.

Mr. Speaker:- That has been already denied. That is why I am asking you to come in another form. Another thirty days time is there. You can leisurely discuss the subject.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇవన్నీ ఎప్పుడు వస్తాయి సర్. మొన్న జీరో అవర్‌లో అయిన పిమ్మట ఒక్క 304 కూడా చర్చకు తీసుకోలేదు. ఒక్క షార్ట్ నోటీస్ క్వశ్చన్ కూడా రాలేదు. వర్కింగ్ డేస్ మాత్రం 30 రోజులే. అందులో నాలుగు రోజులు అయిపోయాయి.

Mr. Speaker:- Today we have got Constitutional Obligation. Please co-operate with the Chair. 304 is there. Other provisions are there. you can utilise those provisions. Today, we have to complete the business by 2.00 P.M. In the meanwhile, Question Hour has to be completed and the Floor Leaders have to speak on Governor's Address. Then I will ask the Chief Minister to complete his reply. So, all this has to be completed before 2.00 p.m. Please resume your seat.

Now, Question No. 7017.

ప్రశ్నలు-వాగ్రూపు సమాధానములు

ట్రాఫిక్ సిగ్నళ్ల ప్రయివేటీకరణ

31---

*7017- సర్వశ్రీ ఎం. ఆంజనేయులు (పెందుర్తి), డి. చినమల్లయ్య (ఇందూర్తి), కె. సుబ్బరాజు (విజయవాడ-పడమర), వి.అబ్బయ్య (ఇల్లందు), పి. సారయ్య (పరకాల్), వి. నారాయణరావు (మునుగోడు), కె. రాంభూపాల్‌రెడ్డి (పాణ్యం):- హోం [illegible] మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో ట్రాఫిక్ సిగ్నళ్ల, రోడ్డు డివైడర్ల ఏర్పాటును, నిర్వహణను ప్రయివేటీకరించుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఈ ప్రతిపాదనకుగల కారణములెవ్వి, దాని అమలుకై అవలంబిస్తున్న పద్ధతులెవ్వి?

హోం శాఖామంత్రి (శ్రీ ఎ. మాధవరెడ్డి):- (అ) ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ప్రయివేటీకరించాలనే ప్రతిపాదన ఉన్నదండీ.

(ఆ) నిర్ణయం తీసుకున్న తరువాత అనుసరించే పద్ధతులను ఖరారు చేయడమవుతుంది.

శ్రీ ఎం. ఆంజనేయులు:- అధ్యక్షా, ట్రాఫిక్ సిగ్నల్స్, మరియు రోడ్డు డివైడర్స్ ఏర్పాటు, నిర్వహణను ప్రయివేటీకరించాలనే ప్రతిపాదనను పరిశీలించే ముందు ప్రభుత్వం ఆ కార్పొరేషన్‌ను కానీ, మున్సిపాలిటీలను కానీ సంప్రదించిందా? ఈ డివైడర్స్ ఏర్పాటు చేయడంలో వాటితో సమన్వయం చేసుకుని ఈ నిర్ణయం తీసుకోబోతున్నారా? డివైడర్స్ ఏర్పాటు జరిగిపోయింది. దీని మెయింటినెన్స్ గురించి ప్రయివేట్ సంస్థలతో ఆలోచన చేస్తున్నదా? ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు డివైడర్స్ నిర్వహణ కానీ, వాటిని ఏర్పాటు చేసుకోవడంలో కానీ స్థానిక సంస్థలతో సమన్వయం ప్రభుత్వం చేసుకున్నదా; లేకపోతే వాటితో సమిత్వం లేకుండానే ప్రభుత్వం చేస్తున్నదా?

9.10 ఉ. శ్రీ ఎ. మాధవరెడ్డి:- సార్, ట్రాఫిక్ సిగ్నల్స్, డివైడర్స్‌ను ప్రయివేటైజ్ చేసే ప్రతిపాదన ఉంది. అయితే అక్కడ ఉండే స్థానిక సంస్థలతో సంప్రదించి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. హైదరాబాద్ విషయానికి వస్తే, మున్సిపల్ కమీషనర్‌తో డిస్కస్ చేయడం జరిగింది. కొన్ని ప్రయివేట్ సంస్థలు ముందుకు వస్తున్నాయి. దీనివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించడానికి అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాము.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (ఖమ్మం):- సార్, హోమ్ మినిస్టర్‌గారు ఎటిలీస్ట్ ఇందులో అయిన కొద్దిగా ట్రాన్స్‌పరెంట్‌గా మాట్లాడారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ప్రయివేటైజ్ చేయబోతున్నామని చెప్పినందుకు సంతోషం.

మిస్టర్ స్పీకర్:- ఇంకా ట్రాన్స్‌పరెన్సీ ఏమిటండీ? సిగ్నల్ లైట్స్, డివైడర్స్ రోడ్లుమీదే ఉంటాయి కదా.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- వరల్డ్ బ్యాంక్ ఇచ్చినవి కూడ రోడ్డు మీదే ఉంటాయి. But they are not hearing Sir. Road dividers and signals. అసలు ప్రయివేటైజ్ చేయాలనే ఆలోచన మీకు ఎందుకు వచ్చింది? మీ బుర్రకు ఎందుకు వచ్చింది? మీ గవర్నమెంట్ మీద మీకు నమ్మకం లేదా? మీ పోలీసు డిపార్ట్‌మెంట్ మీద లేదా? కారణాలేమిటి? ఈ డివైడర్స్ వాళ్లు ఏర్పాటు చేసిన తరువాత ఎన్ని వందల మంది చనిపోయారు? ఎందుకంటే డివైడర్స్ పెట్టడంవల్ల వాటి పైకి లారీలు, కార్లు ఎక్కేసి

మనుష్యులు చనిపోతున్నారు. డివైడర్స్‌ను ప్రాపర్‌గా పెట్టకపోవడంవల్ల ఈ రాష్ట్రంలో ఎన్ని యాక్సిడెంట్స్ జరిగాయి. Are you in a position to give such particulars? మీ ముఖ్యమంత్రిగారు 18 గంటలు పనిచేస్తున్నానని చెప్పారు. ఈ మాత్రం మీకు చెప్పలేదా? దయచేసి చెప్పండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– ట్రాఫిక్ సిగ్నల్స్, డివైడర్స్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తే ఏడెనిమిది కోట్ల రూపాయలు అవుతుంది. ఈ రోజు కలకత్తా, బొంబాయి వంటి సిటీస్‌లో వీటిని ప్రయివేటైజ్ చేశారు. కొన్ని కంపెనీలు ముందుకు వచ్చాయి. ప్రయివేట్ వాళ్లే ఫ్రీగా ఎరక్టుచేసి, మెయిన్‌టేయిన్ చేయడం జరుగుతుంది.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– ప్రయివేట్ వాళ్లు అయినా డబ్బు ఖర్చు పెట్టవలసిందే కదా. అది ఎక్కడ నుండి వస్తుంది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– మీరు కూర్చోండి నాగేశ్వరరావుగారు. కలకత్తా, బొంబాయి వంటి కొన్ని సిటీల్లో ఆ విధంగా చేశారు. మనం ఒకేసారి ఇన్వెస్ట్‌మెంట్ చేస్తే దానికన్నా, ప్రయివేట్‌వాళ్లకు ఇస్తే, వాళ్లే ఎరక్షన్ అండ్ మెయిన్‌టెనెన్స్ చేస్తారనే ఉద్దేశ్యంతో అలా చేశాం. అదే విధంగా యాక్సిడెంట్స్ గురించి చెప్పారు – అవి కేవలం ట్రాఫిక్ సిగ్నల్స్, డివైడర్స్‌వల్ల జరుగుతున్నవి కావు. రోడ్స్ సరిగ్గా లేకపోవడంవల్ల, వెహికల్స్ స్పీడ్‌గా వెళ్లడం, లేకపోతే డివైడర్స్ దగ్గర సైన్ బోర్డ్స్ సరిగ్గా లేకపోవడంవల్ల యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా చూసినట్లయితే రోడ్ యాక్సిడెంట్స్ ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయి. గత సంవత్సరం సుమారు 25,334 యాక్సిడెంట్స్ జరిగితే, అందులో సుమారు 8,185 మంది చనిపోయారు. 32,735 మందికి గాయాలయ్యాయి. హైదరాబాద్‌లో గత సంవత్సరంలో 324 మంది చనిపోగా, 2299 మందికి గాయాలయ్యాయి. కాబట్టి ఈ యాక్సిడెంట్స్‌ను తగ్గించేందుకుగాను ట్రాఫిక్ సిగ్నల్స్, డివైడర్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. స్థానిక సంస్థలతో డిస్కస్ చేసిన తరువాత దానిని ప్రయివేటైజ్ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ప్రభుత్వపరంగా ట్రాఫిక్ పోలీస్ సేఫ్టీస్ ఇన్‌క్రీజ్ చేశాం. రెండు సంవత్సరాల నుండి అనేక టౌన్స్‌లో ట్రాఫిక్ పోలీస్ సేఫ్టీస్ ఇన్‌క్రీజ్ చేయడం జరిగింది. ఇంకా కొన్ని టౌన్స్‌లో ఇన్‌క్రీజ్ చేయాలని ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

శ్రీ కె. సుబ్బరాజు:– అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రయివేటైజ్ చేసే ఆలోచన గురించి చెప్పారు. ఇది కేవలం ఒక ప్రాంతానికే పరిమితం అయిందా? లేక రాష్ట్రవ్యాప్తంగా ఇటువంటి నిర్ణయం తీసుకొన్నారా? ఏ యే కంపెనీలతో చర్చలు జరిపారు? వారితో ఏదైన ఒప్పందం కుదిరిందా? రోజు రోజుకి ఏరియాలు పెరిగిపోతున్నాయి. ట్రాఫిక్ సిగ్నల్స్ అవసరం ఎంతైనా ఉంది? పోలీసు డిపార్ట్‌మెంట్‌ను ప్రయివేటైజ్ చేయవలసిన అవసరం లేదు. ట్రాఫిక్ డిపార్ట్‌మెంట్ వాళ్లు రకరకాల పేర్లతో ఫైన్స్‌వేసి, ప్రజల దగ్గర నుండి డబ్బులు వసూలు చేస్తూ ఉంటారు. దానితో సిగ్నల్స్ ఏర్పాటు చేయవలసిన బాధ్యత డిపార్ట్‌మెంట్ మీద ఉంది. అట్లాగే డివైడర్స్ ఏర్పాటు

విషయంలో సరైన కోఆర్డినేషన్ లేకపోవడంవల్ల విజయవాడ నగరంలో దాదాపు 20 మంది మరణించారు. సిగ్నల్స్ దగ్గర సరైన గుర్తులు కూడ ఉండవు. ఈ రకమైన అస్తవ్యవస్థమైన ట్రాఫిక్ వ్యవస్థను చక్కదిద్దేందుకు మీరు ఏ రకమైన చర్యలు తీసుకొంటారు? గతంలో ట్రాఫిక్ అవేర్‌నెస్‌ను ప్రజల్లోకి తీసుకొని రావడంకోసం రకరకాలైన క్లాసెస్, అట్లాగే చిన్న పిల్లలకు కూడ అనేక రకమైన పద్ధతుల్లో పార్కులు ఇతరత్రా ఏర్పాటు చేసి, ట్రైనింగ్ ఇచ్చేవారు. ఈ మధ్య అటువంటివి కరవు అయ్యాయి. ఆ అవేర్‌నెస్ తీసుకొనిరావడంకోసం ఎటువంటి చర్యలు తిసుకొంటారు?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- సార్, ట్రాఫిక్ అవేర్‌నెస్ తీసుకొని రావడంకోసం వారు చెప్పినట్లుగా ప్రతి సంవత్సరం ట్రాఫిక్ వీక్‌ను జరుపుతుంటాం. మిగతా సందర్భాల్లో కూడ స్టూడెంట్స్‌కు, మిగతావారికి ట్రాఫిక్ ఎక్కడయితే రద్దీగా ఉంటుందో అక్కడ, అప్పుడప్పుడు ట్రైనింగ్ ఇస్తున్నాం. ఆ విధంగా ట్రైనింగ్ పొందిన వారి నుండి ట్రాఫిక్ కంట్రోల్ విషయంలో సహాయం తీసుకోవడం జరుగుతున్నదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. సి.ఎస్.ఎం., కెల్‌ట్రాన్ వంటి కంపెనిలు ముందుకు వచ్చాయి. ఈ విధంగా ప్రయివేట్ వాళ్లతో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు స్కీమ్ పెద్ద, పెద్ద సిటీల్లో ఏర్పాటు చేశారు. ఆ విధంగానే ఇక్కడ ఏర్పాటు చేయడంకోసం ప్రభుత్వం ఆలోచనచేయడం జరుగుతున్నది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, రోడ్డు మీదకు వెళ్లిన తరువాత మన లెఫ్ట్ అంతా రోడ్డుమీదే ఉంటుంది. ట్రాఫిక్ పోలీసు డిపార్ట్‌మెంట్ వాళ్లు వయలేషన్ ఫైన్స్ వేస్తూ ఉంటారు. ఆ డబ్బు అంతా ఎక్కడకు పోతున్నది? ముఖ్యంగా, ముఖ్యమంత్రిగారు, హోమ్ మినిస్టర్‌గారు పోతున్నారని చెప్పి అర్ధగంట సేపు ట్రాఫిక్ నిలిపివేయడంతో ట్రాఫిక్ జామ్ అయిపోతున్నది. జనాలకు చాల ఇబ్బంది అయిపోతున్నది. డెలవరీ కేసెస్ ఉంటాయి. ఎమర్జన్సీ కేసెస్ ఉంటాయి. వాళ్లను అప్పుడు ఎలా చేయరు.....

(శ్రీ డి. శివరామరాజు నుండి అంతరాయం)

సార్, గతంలో వాళ్లు ఇక్కడ ఉన్నప్పుడు ఇవే మాటలు చెప్పడం జరిగింది. ఇప్పుడు ఇంకా అదనంగా అయిపోయింది. ఇప్పుడు హోమ్ మినిస్టర్ వెళ్లుతున్నా ట్రాఫిక్ ఆపేస్తున్నారు. ప్రయివేటైజ్ చేస్తామంటున్నారు. ఇప్పటికే హైదరాబాద్‌లో కొన్ని ప్రయివేట్ కంపెనేవాళ్లు కొన్ని ట్రాఫిక్ సిగ్నల్స్, డివైడర్స్ ఏరకంగా చేసిన మాట వాస్తవమేనా? వాళ్లు అక్కడ పేర్లు కూడ పెట్టుకోవడం జరిగింది. దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం వచ్చినప్పటికీ, ప్రయివేట్ వాళ్లకు అప్పజెప్పితే వాళ్లు సీరియస్‌గా తీసుకోరు. వాళ్ల అడ్వర్టైజ్‌మెంట్స్ ఉంటే చాలు, లెట్స్ వెలగనీ, వెలగకపోనీ, డివైడర్స్ ఉండనీ, ఉండకపోనీ. ప్రభుత్వానికి వచ్చే ఆదాయంతో ఎందుకు చేయరు? అన్నీ ప్రయివేటైజ్ చేయడమే. ఎలక్ట్రిసిటీ బోర్డు ప్రయివేటైజ్ చేశారు.....

మిస్టర్ స్పీకర్:- మళ్ళీ అందులోకి పోతారు. ఏ టాపిక్ వస్తే, ఆ టాపిక్ గురించే చెప్పండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సెక్రటేరియట్‌ను, అసెంబ్లీని కూడ ప్రయివేట్టైజ్ చేయమని చెప్పండి సార్. ఇట్లాగే చేయమని బీర్‌గేట్స్ చెప్పాడా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- కాంపౌండింగ్ ఫీజు వసూళ్ళ గురించి చెప్పారు. గత సంవత్సరం హైదరాబాద్‌లో దానిద్వారా 3 కోట్ల రూ.లు, అట్లాగే రాష్ట్ర మొత్తం మీద 1.7 కోటి రూ.లు మొత్తం 4.7 కోట్ల రూ.లు వసూలు చేయడం జరిగింది. ట్రాఫిక్ రద్దీగా ఉన్న ప్రతిచోట సిగ్నల్స్ ఏర్పాటు చేశాం. ఈ సంవత్సరం కూడ కొన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేశాం. చాల పెద్ద పెద్ద సిటీల్లో ప్రయివేట్టైజ్ చేస్తున్నారు. ఆ ఉద్దేశ్యంతోనే ఇక్కడ కూడ ఆ విధంగా చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదే విధంగా చీఫ్ మినిస్టర్‌గారు, పర్యటకులు వెళ్ళవలసిన ప్రదేశాల్లో [illegible] ఆపెస్టబ్లిష్ చేయాలని చెప్పారు. కొన్ని [illegible] అవాస్తవాలు చెప్పారు కాబట్టి కొంచెం [illegible] దేశంలో..

Mr. Speaker:- No, that is not correct. Don't go into the details. I have not permitted. Answer to the question. The question is not on privatisation.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- సార్, జనార్ధన్‌రెడ్డిగారు మాట్లాడుతూ అనేక విషయాలు చెప్పాడు. దానికి నేను చెప్పాలా వద్దా? వాళ్ళ పార్టీయొక్క అజెండా ఇండియాపాలసీ ఏమిటి? స్టేట్ పాలసీ ఏమిటి?

9.20 ఉ. శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మా సిద్ధాంతాల గురించి చెబుతాం సార్.

Mr. Speaker:- It is not a general question on privatisation. Please confine to the question.

శ్రీమతి ఎస్. లక్ష్మీపార్వతి (పాతపట్నం):- అధ్యక్షా, ట్రాఫిక్ సిగ్నల్సు ప్రైవేటీకరణ చేశారు. అదలా ఉంచండి. జనాభా విపరీతంగా పెరిగిపోతున్న ఈ పరిస్థితులలో రోడ్డు ప్రమాదాలు కూడా ఎక్కువ అవుతున్నాయి. కొందరు రాజకీయ వ్యక్తులు, రికమెండేషన్సుతో బయట తిరిగే వ్యక్తులు ట్రాఫిక్ రూల్సు పాటించడంలేదు. నా అనుభవాలు-తమ దృష్టికి తెస్తున్నాను. ఆఫీసులకు పోయేవారు అనేక యిబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా హైవేస్‌లో ప్రభుత్వం గమనించాల్సింది ఏమిటంటే, బాగా బర్నింగ్సు ఉన్నచోట్ల బోర్డులు ఉండటంలేదు. బర్నింగు ఉన్నది కనుక జాగ్రత్తగా నడపమనే బోర్డులు ఉండటంలేదు. నిన్న నేను ఏలూరు నుంచి వస్తూ హైవేలో ఒక యాక్సిడెంట్సు చూశాను. ప్రమాదసూచికలు, బోర్డులు హైవేలో మాసే పరిస్థితి లేదు. హైవేస్ సార్ఫేస్ వుండటంవల్ల వేగంగా పోతూ యాక్సిడెంట్సుకు గురవుతున్నారు. నిన్న బస్సు డ్రైవరు కూడా చనిపోయాడు. కాబట్టి ప్రభుత్వం ప్రమాదాలను తెలిపే బోర్డుల విషయంలో తగు చర్యలు తీసుకుంటారా?

శ్రీ బి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి):- అధ్యక్షా, ఈ ప్రైవేటీకరణ కేవలం హైదరాబాదు, విశాఖపట్నం, విజయవాడ వంటి పెద్ద పట్టణాలకు మాత్రమే పరిమితం చేస్తున్నారు. స్పెషల్‌గ్రేడ్ మున్సిపాలిటీల స్థాయివరకూ వీటిని ఎక్స్‌టెండ్ చేస్తారా? ఎందుకంటే ట్రాఫిక్ సిగ్నల్స్ లేకపోవడంవల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రైవేటీకరణ చేసి ఎడ్వర్టయిజు చేస్తూ, రోడ్డు జంక్షన్లు వద్ద మరియు రోడ్లు వెడల్పు చేసే చోట్ల, టెలిఫోను, ఎలక్ట్రిసిటీ, మునిసిపల్ మరియు ఆర్. అండ్ బి. శాఖలతో సమన్వయంగా పనిచేస్తూ, తగు జాగ్రత్తలు తీసుకుని, ప్రకటనలు యిస్తే తప్ప ఆ ప్రాంతాలలో ప్రమాదాలు తగ్గడంలేదు. వీటి గురించి చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్కెకల్):- అధ్యక్షా, మంత్రిగారు రోడ్డు డివైడర్లు గురించి వారి పద్ధతిలో వెబుతున్నా, నిజానికి రోడ్డు చిన్నగా వుండేచోట, వెడల్పాటి డివైడర్లు పెడుతున్నారు. సింగిల్‌గా పెడితే సరిపోయేచోట వెడల్పాటి డివైడర్లు పెట్టడంవల్ల, రోడు సన్నబడి, వాహనాలు వాటిమీదకు ఎక్కే పరిస్థితులు వస్తున్నాయి.

రెండవది, కేవలం ట్రాఫిక్ సిగ్నల్లు ప్రైవేటీకరణ చేస్తే ఎట్లా? పోలీసులను కూడా ప్రైవేటైజు చేస్తారా? అలా చేస్తే కమీషను కూడా వస్తుంది.

శ్రీ బి. బాల్‌రెడ్డి (కార్వాన్):- పట్టణాలలో ట్రాఫిక్ రద్దీ రోజురోజుకూ పెరిగిపోతోంది. అయితే కాలినడకన వచ్చే వారికి సిగ్నల్లు యివ్వడంలేదు. అందువల్ల యాక్సిడెంట్లు చాలా అవుతున్నాయి. హైదరాబాదులో కాలినడకన వెళ్లే వారికి ఫుట్‌పాత్‌లు లేకపోవడంవల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. వాటి గురించి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఈ మధ్య ట్రాఫిక్ వారోత్సవాలు జరిపారు. గత కొన్ని సంవత్సరాల నుంచి లంగర్‌హౌజ్, మొగల్‌ఖానాలలో రోజూ యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. అక్కడ సిగ్నల్లు, ఫుట్‌పాత్ వేయమని అడిగినప్పటికీ చేయడంలేదు. ట్రాఫిక్ సిగ్నల్లు, బోర్డులు లేకపోవడమేకాదు, అక్కడ రోడ్డుకు అడ్డంగా వున్న ఎలక్ట్రికల్ పోల్‌ను కూడా తొలగించడంలేదు. రాత్రివేళల్లో రోడ్డు డివైడర్లు ఉన్నట్లు చీకట్లో తెలియడంలేదు. అటువంటిచోట్ల రేడియం కలర్లో సిగ్నల్లు, ట్రాఫిక్ సిగ్నల్లు ఏర్పాటు చేయాలి. అవి లేకపోవడంవల్ల యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. కాబట్టి కాలి నడకన వెళ్లేవారికి సిగ్నల్లు వేయడం, రోడ్డు మధ్యలో ఉన్న ఎలక్ట్రికల్ పోల్లు తొలగించడం, సరైన ఫుట్‌పాత్‌లు నిర్మించడం – ఈ చర్యలు తీసుకుంటారా?

Sri Asaduddin Owaisi:- Speaker, Sir, through you I would like to know from the Hon'ble Minister as to how many traffic signals are there in the twin cities, how many more does he require and what is the cost of installing each traffic signal? The provision of traffic signals, road dividers can be even maintained by the municipal authorities. Is the police department facing any financial crisis? These things need not be given for private people and these can be done at the Government level itself.

Mr. Speaker:- Already, this question consumed nearly half-an-hour.

శ్రీ బి. జీవన్‌రెడ్డి (జగిత్యాల):- అధ్యక్షా, హైదరాబాదు నగరంలోను, పట్టణాలలోను, జిల్లా కేంద్రాలలోను రోడ్డు డివైడర్లు ఏర్పాటు చేయడం విషయంలో అధికారులలో సమన్వయం లేకపోవడంవల్లనో దేనివల్లనోగానీ, యిదీ మాత్రం లాభసాటి వ్యాపారంగా అధికారులకు, కాంట్రాక్టర్లకు వుంది. ఒకవైపు రోడ్డు డివైడర్లు ఏర్పాటు చేయడం, మరొకవైపు వాటిని తొలగించడం చేస్తున్నారు. కరీంనగరు జిల్లాలో జిల్లా కేంద్రంలో ఒక జిల్లా కలెక్టరు వచ్చి రోడ్డు డివైడర్లు ఏర్పాటు చేసారు. లక్షల రూపాయలు ఖర్చు చేశారు. మరొక జిల్లా కలెక్టరు వచ్చి ట్రాఫిక్‌కి అంతరాయం కలుగుతోందని మళ్ళీ వాటిని తొలగిస్తూ మళ్ళీ లక్షల రూపాయలు ఖర్చు చేశారు. నీటానికి రోడ్డు వెడల్పును దృష్టిలో ఉంచుకుని, వీటి ఏర్పాటువల్ల సౌకర్యం కలుగుతుందా అని ఆలోచించాలి. హైదరాబాదు నగరంలోనే కాక చాలా చోట్ల ఒకవైపు వీటిని వేస్తూ, మరొకవైపు వాటిని తొలగిస్తూ కోట్ల రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారు. మునిసిపల్ అధికారులకు యిది లాభసాటి వ్యాపారంగా వుంది. కాబట్టి స్థానిక శాసనసభ్యులతో దీనిపైన ఒక వివారణ సంఘాన్ని ఏర్పాటు చేయండి. అప్పుడుగానీ కోట్లాది రూపాయల దుర్వినియోగం బయటపడదు. వీటిని అరికట్టడానికి కొన్ని మార్గదర్శక సూత్రాలను ఏర్పాటు చేస్తే వాటిని పరిశీలించే పరిస్థితి అప్పుడు ఉంటుంది.

శ్రీ ఎస్. సాంబయ్య (చీలకలూరిపేట):- అధ్యక్షా, ఇందాకా మినిస్టరుగారు జవాబు చెబుతూ రాష్ట్రంలో కొన్ని వేల యాక్సిడెంట్లు జరుగుతున్నాయని, కొన్ని వేల మంది సంవత్సరానికి చనిపోతున్నారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా పరిశీలిస్తే వేషవల్ హైవేస్‌లోను, స్టేట్ హైవేస్‌లోను యాక్సిడెంట్లు పరిస్థితి అలారమింగుగా వుంది. ప్రతి యాక్సిడెంటులోనూ వాహనం నడిపే వ్యక్తి యొక్క నిర్లక్ష్యమే ప్రధాన కారణంగా కనిపిస్తోంది తప్ప వేరే కారణం తక్కువగా కనిపిస్తోంది. నడిపే వ్యక్తికి కనీసం వుండాల్సిన చదువు లేకపోతే వారికి సరైన ట్రైనింగు కూడా యివ్వకుండా లైసెన్సులు యిస్తున్నారు. వెహికిల్ ఆపినపుడు ఖచ్చితంగా రోడ్డుమీద ఆపుతున్నాడు. వాటికి డ్రైవర్ లైట్లు వుండవు. అందువల్ల వెనుక నుంచి వచ్చే వెహికిల్ను సహజంగా గుద్దుకోవడం జరుగుతుంది. అందువల్ల డ్రైవ్ చేసే వ్యక్తులకు తప్పనిసరిగా రిగరస్ ట్రైనింగు యిచ్చే పద్ధతిని చర్యలు తీసుకుంటారా?

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్):- అధ్యక్షా, జంటనగరాలలో ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రొగ్రామైజేషను గురించి మేము వేసిన ప్రశ్నకు హోం మినిస్టరుగారు సమాధానం
9.30 యిచ్చారు. ఈ జంటనగరాలలో కడుతున్న ఫ్లై ఓవర్ బ్రిడ్జిలను దృష్టిలో
ఉం పెట్టుకొని whether the police department has given any secret report? ఓవర్ యాంగ్ల్ యిటీతో ఈ ఫ్లై ఓవర్ బ్రిడ్జిలను కట్టాలని తొందర పడుతున్నారు. ఈ పద్ధతిలో కడితే రాబోయే రోజులలో పెరుగుతున్న ట్రాఫిక్‌కు చాలా

అంతరాయం కలిగే అవకాశం ఉందని పోలీసు డివార్ట్‌మెంట్‌వారు సీక్రెట్‌గా రిపోర్టు ఏదయినా ఇచ్చారా అని హోంమంత్రిగారిని తమద్వారా అడుగుతున్నాను. జీవన్‌రెడ్డిగారు చెప్పినట్లు హైదరాబాదు సిటీలోని రోడ్ డివైడర్లు అన్నీ పూర్తిగా ఆర్ అండ్ బి. వారు టేకప్ చేస్తున్నారు. As far as my knowledge goes, it is no way concerned with the Municipal Corporation. నాకు తెలిసినంతవరకు రోడ్ డివైడర్లు లక్షల కోట్ల చాపాయలు మెయింటి కడుతున్నారు. హైదరాబాద్ సిటీలో డివైడర్స్ వేయడం, కూలగొట్టడం, మళ్ళీ కొత్తగా వేయడం వంటి పనులు ఎటువంటి టెండర్లు లేకుండా చేపడుతూ లక్షలాది రూపాయిలు దుర్వినియోగం చేస్తున్నారు. ఏదయినా కార్యక్రమం తీసుకొనే ముందు జంటనగరాలలో పెరుగుతున్న ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకొని, ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర పోలీసు సిబ్బందికి కూడా సరైన సదుపాయాలు కల్పించవలసి ఉంది. ట్రాఫిక్‌ను ట్రాఫిక్ దగ్గర కిలోమీటర్ ఎలాంటి ఇబ్బంది లేకుండా [illegible] దృష్టిలో పెట్టుకోవాలి. నారికి [illegible] సదుపాయాలు [illegible] ఉన్నాయి. [illegible] ఫ్లైఓవర్లు [illegible] ఉన్నాయి. [illegible] ఫ్లైఓవర్ల [illegible] ఉన్నాయి. [illegible] ఫ్లైఓవర్లు

పంపడం జరిగింది· సైదరాబాద్‌లో 140 ట్రాఫిక్ సిగ్నల్స్ అవసరం కాగా ప్రస్తుతం 82 వున్నాయి· మిగతా వాటిని ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది· గత సంవత్సరం కూడా దీనిని గురించి సర్వశ్రీ బాల్‌రెడ్డిగారు, ఒవైసీగారు ప్రశ్న వేశారు· గత సంవత్సరం కొన్ని కీలకమయిన ప్రాంతాలలో 26 సిగ్నల్స్ ఏర్పాటుచేశాము అందులో బహదూర్‌పురా, ముషీరాబాద్, మొగల్ నాలా, ఫిషర్ హాస్పిటల్, లోతుకుంట, దివోలీ వంటి ప్రాంతాలలో ఏర్పాటు చేయడం జరిగింది· ఇక ఫ్లై ఓవర్ బ్రిడ్జిలకు సంబంధించి నాందేడ్‌గారికి చెప్పినట్లు సీకెెట్ రిపోర్టు ఏదీ లేదు వెంగళరావు ఫ్లై ఓవర్స్ దగ్గర తదనంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుచేయడానికి రూ· 17 లక్షలు మంజూరు చేయడం జరిగింది· ఆ పనులు పోగ్రస్‌లో వున్నాయి· ప్రైవేట్‌జేషన్ విషయానికి వస్తే, ఈ రోజు ట్రాఫిక్ మెయిన్‌టెయిన్ చేయాలి· యాక్సిడెంట్లు తగ్గించాలి అన్నీ కావాలని అంటారు· కాని ప్రైవేట్‌జేషన్ వేస్తున్నామని రాఘవరెడ్డిగారు అన్నారు· ప్రజల సౌకర్యంకోసం ఏ పథకం చూసుకుంటూపో తలోదించి చూసిన పనులు జరుగుతున్నాయి· తప్పులేదు· డబ్బు ఖర్చు కావాలి· ప్రైవేట్‌జేషన్ చేయవచ్చు, ఆదాయం కావాలంటే వారే సామెత చెప్పినట్లు కుండలో కూడా కుండలో పుండాలి, అన్నీ రొడ్డుగా వుండాలంటే ఎట్లా? డబ్బు లేకుండా పని ఎట్లా చేయగలుగుతారు?

శ్రీ ఎస్· రాఘవరెడ్డి:– ప్రైవేటువారు ప్రభుత్వం కంటే సమర్థవంతంగా నడుపుతారని మీరు భావిస్తున్నారా?

శ్రీ ఎ· మాధవరెడ్డి:– ప్రైవేటువారు చేస్తున్నారు అంటే ప్రభుత్వం వారికి డబ్బు ఇవ్వడంలేదు· వాళ్లే ఖర్చుపెట్టుకొని చేసుకొని వారే మెయిన్‌టెయిన్ చేసుకోడానికి నిర్ణయంగా వున్నారు దానికి పీపీఫ్ స్థాయిలో చర్యలు తీసుకొంటాము· ఆర్· అండ్ బి· ట్రాఫిక్ శాఖతో ఈ విషయమ్మీద సమావేశాలు జరుపుతున్నాము· ప్రజలలో ఎవేర్‌నెస్ తీసుకొని రావడానికి కూడా చర్యలు తీసుకొంటున్నాము· ఈ విధంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలియజేస్తున్నాను·

శ్రీ ఎస్· రాఘవరెడ్డి:– ప్రభుత్వం కంటే ప్రైవేటువారే సమర్థవంతంగా చేస్తారని మంత్రిగారు అంగీకరిస్తున్నారా?

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– ప్రజలకు ఏది అవసరం అయితే అది ప్రైవేట్‌జేషన్ చేస్తామని అంటున్నారు· ఏ ప్రజలు? అట్టడుగున గ్రామీణ ప్రాంతాలలో వున్న వ్యవసాయ కార్మికులుగానీ, రైతులుగానీ, బలహీన వర్గాలు గానీ·····

మిస్టర్ స్పీకర్:– ఇది జనరల్ క్వశ్చన్ కాదు· ప్రత్యేకించి ట్రాఫిక్‌కు సంబంధించి అడగండి·

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– ప్రజలు ఏది కోరితే అది ప్రైవేట్‌జేషన్ చేస్తామని అంటున్నారు· మీరే ప్రైవేటువారిని అడిగారా? లేక ప్రైవేటువారు మావద్ద డబ్బు ఎక్కువగా వుంది· ధార్మిక సంఘాలు కడతామని అన్నారా? ప్రైవేటువారు లాభాపేక్షర లేకుండా

వేయరు. వారికి ఏమీ లాభం లేదా? వారికి ప్రభుత్వం ఇస్తున్న లాభం ఏమిటో తెలియ జేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- లాభం లేకుండా ఎవరూ బిజినెస్ చేయరు. నాగేశ్వరరావు గారికి ఇది బాగా తెలుసు. పి.ఎం.ఎస్., కెల్ట్రాన్ లాంటి కంపెనీలు ముంబాయి, కలకత్తావంటి నగరాలలో వొచ్చెడ్ చేశారు. వారు ఈ సిస్టంను బాగా డెవలప్ చేయడం జరిగింది. వాళ్ళనే మనం అడిగాము. ప్రైవేటైజేషన్‌కోసం ముందకు వస్తారా అంటే వచ్చారు.

9.40 వారు అలా వచ్చినంత మాత్రంచేత పెట్టుబడి పెడితే లాభంకోసం చేస్తారని ఉ. అంటున్నారు. మనం లాభంకోసం చేస్తామా, ప్రజల సౌకర్యంకోసం చేస్తామా? వాటిమీద వుండే అడ్వర్‌టైజ్‌మెంట్లను స్పాన్సర్ చేసుకుంటారు. ఎరెక్షన్‌కాని మెయిన్‌టెనెన్స్ కాని వాళ్ళే మేమకోవడానికి, మిగతా పట్టణాలలో వుండే పద్ధతులలో చేసుకోవడానికి వారు ముందుకు వచ్చారు. అది ప్రభుత్వ పరిశీలనలో వుంది. ప్రైవేటైజేషన్ వద్దు, ట్రాఫిక్ సిగ్నల్స్‌వద్దు. డబ్బులు ఖర్చు కాకూడదు, యాక్సిడెంట్లు అవుతున్నాయి, వర్షాలు కూడా తీసుకోండని అంటే ఎట్లా? కాంగ్రెసు పార్టీ వారికి అక్కడ ఒక పాలసీ, ఇక్కడ ఒక పాలసీ అంటే ఎట్లా సార్?

Mr. Speaker:- Question No. 32 (8319) is postponed at the request of the Member.

కిషోర బాలికా పథకం

33—

*8499-(వి)- సర్వశ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి (వనపర్తి), గద్దె బాబూరావు (విజయవాడ), ఎంపురాజన్ (సత్యవేడు), చింతల రామచంద్రారెడ్డి (పాయిలపాడు), రెడ్డి సత్యనారాయణ(కామారెడ్డి), కి. గోవర్ధన్(మాడుగుల), ఎన్. ఆండశేయులు (ఎల్లారెడ్డి), బి. పండరి (బాకల్), కె. చిట్టినాయుడు (పాడేరు), కి. విజయ రామారావు (గజపతినగరం), కి. బుచ్చయ్య చౌదరి, బి. భద్రయ్య, ఎ. బ్రాహ్మణయ్య (బండారు):- మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియజేయగలరా:

(అ) బాల కార్మిక వ్యవస్థపట్ల కిశోరావస్థలోని బాలికలను జాగృతమొనర్చేందుకు "కిషోర బాలికా పథకం" (కె.బి.పి.) అను ఒక కొత్త పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ పథకపు వివరాలను సభాసమక్షంలో పెట్టగలరా?

మహిళా శిశు సంక్షేమ శాఖామంత్రి (శ్రీమతి పి. అరుణ):- (అ) అవునండీ.

(ఆ) పథకం వివరాలను సభాసమక్షంలో ఉంచడమయినది.

ప్రశ్న నెం·8499–పిలోని (బి) అంశంలో పేర్కొన్న పథకం వివరాలు:

బాలికలు, మహిళలకు సంబంధించి సామాజిక పోకడలలో మార్పు తీసుకురావడానికి ఆత్మగౌరవం, శక్తిసామర్థ్యాలు కలుగజేయడానికి, అర్థం చేసుకునే పాత్రను వారిలో కలుగ చేయడంకోసం "కిషోర్ బాలికా పథకం" అనే కార్యక్రమాన్ని ప్రతిపాదించడమయింది· మహిళలకు సమాన హోదా, అవకాశాలను కలుగజేయడం ఈ పథకం అంతిమలక్ష్యం· ప్రాథమిక విద్యను ముఖ్యంగా బాలికలకు నూటికి నూరు శాతం సార్వత్రీకరించడం, బాల్య వివాహాలను నిరుత్సాహపరచడం, పారిశుధ్యం, పౌష్టికాహారం, ఆరోగ్య విద్య, ఆరోగ్యం, శిశుసంక్షేమం వంటి అంశాలపై సామాజిక సమీకరణకు బాలికామండళ్లను వినియోగించడం అనునవి ఈ పథకం లక్ష్యాలలో చేరి ఉన్నాయి·

ఈ పథకం క్రింద, 11–17 సంవత్సరాల వయోవర్గంలోని కిశోర ప్రాయంలోని బాలికలను లక్ష్యంగా పెట్టుకోవడమయింది· ఒక్కొక్క గ్రామంలో 20 మంది బాలికలకు 80 నాన్–వరల్డ్ బ్యాంకు ఐ·సి·డి·ఎస్· ప్రాజెక్టులలో ఒక్కొక్క దానిలో 20 గ్రామాలకు ఈ పథకాన్ని వర్తింపు చేయాలని ప్రతిపాదించడమయినది·

ఐదు సంవత్సరాల కాలంలో ఈ పథకాన్ని అమలు చేయడంకోసం వ్యయం క్రింద రూ· 15·35 కోట్ల మొత్తాన్ని అంచనావేయడమైనది· ఒక్కొక్క ప్రాజెక్టుకు రూ· 3·84 లక్షల రేమువంతున ఒక్కొక్క సంవత్సరానికి రూ 307·00 లక్షల వ్యయాన్ని అంచనా వేయడమయినది·

1998–99 సంవత్సరంలో 80 ఐ·సి·డి·ఎస్· ప్రాజెక్టులలో "కిషోర్ బాలికా పథకాన్ని" అమలు చేయడకోసం 1998–99 సంవత్సరం బడ్జెటులో రూ·173·00 లక్షలు మొత్తాన్ని కేటాయించడమయినది·

ఈ పథకం క్రింద, ఐ·సి·డి·ఎస్· డెలివరు చేసే పౌదుపు, పరపతి సర్వీసులు, ఆరోగ్యం, పరిశుభ్రతలలో కిషోర ప్రాయంలోని బాలికలకు శిక్షణ నిచ్చేందుకు ప్రతిపాదించడ మయినది· ప్రధాన విద్యా మార్గంలోనికి వారిని తీసుకొని రావడానికి బ్రిడ్జి కోర్సును కూడ నేర్పడమవుతుంది· కిశోర ప్రాయంలోని 'బాలికలను 11–15 సంవత్సరాలమధ్య ఉన్న వారిని చిన్నవారిగాను 16–17 సంవత్సరాలమధ్యగల వారిని పెద్దవారిగాను రెండు గ్రూపులుగా వేరుచేయడమవుతుంది· బ్రిడ్జి కోర్సు విద్యను అందించటంద్వారా బాల కార్మిక వ్యవస్థను నిరోధించడం, పాఠశాల విద్యను గరిపే విధంగా చిన్నవయసుకలిగిన బాలికలపై దృష్టిసారించటంమవుతుంది· పెద్ద గ్రూపులలోని బాలికలకు మ్యారేజ్ కౌన్సిలింగు, రీప్రొడక్టివ్ హెల్త్ విషయంలో శిక్షణివ్వడం, నైపుణ్యాభివృద్ధికి వృత్తి విద్యా శిక్షణ ఇవ్వడం వ్యూహంగా వుంటుంది·

1999–2000 సంవత్సరంలో పైన పేర్కొన్న 80 నాన్–వరల్డ్ బ్యాంకు ప్రాజెక్టులలో మరో 10 గ్రామాలలో ఒక్కొక్క గ్రామంలోని 20 మంది బాలికలకు ఈ కార్యక్రమాన్ని విస్తరించడమవుతుంది·

శ్రీ జి. చంద్రశేఖర్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ పథకం మొట్టమొదటిసారి రాష్ట్రంలో ఆలోచన చేసినట్లుగా తెలిసింది. అయితే ఎన్ని గ్రామాలకు ఈ స్కీమ్‌ను విస్తరిస్తున్నారు, ఎంతమంది బాలికలకు ప్రయోజనం కలుగుతుంది, ఏజీ గ్రూప్ ఏమిటి? అదే విధంగా ఈ సంవత్సరం ఈ పథకంమీద పెట్టబోయే ఖర్చు ఎంత? What is the selection process? Who will monitor the Scheme? బాలికల చదువు విషయంలో చాలా వెనుకబడిన ప్రాంతాలున్నాయి. మహబూబ్‌నగర్, విజయనగరం, అనంతపురం జిల్లాలు బాలికల చదువు విషయంలో వెనుకబడిన జిల్లాలు. గరల్ చైల్డ్ కోసం ఈ పథకం 80 సెంటర్లలో అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ 3 జిల్లాలలో టోటల్‌గా తీసుకోవడానికి ఆలోచన చేయమని ఒక సజెషన్. చైల్డ్ మ్యారేజెస్‌కాని, ఎడ్యుకేషన్, హెల్త్‌వంటి వాటికో ఈ పథకాన్ని విస్తరిస్తున్నామని మీరు ఇచ్చిన డిటయిల్డ్ ఆన్సర్‌లో వుంది. ఈ 3 జిల్లాలలో లిటరసీ రేటు తీసుకుంటే, మహబూబ్‌నగర్ జిల్లాలో ఎస్.సి. అమ్మాయిలలో 1 శాతం ఎస్.టి. అమ్మాయిలలో 0.5 శాతం చదువుకున్నవారున్నారు. ఈ పథకాన్ని మహబూబ్‌నగర్, విజయనగరం, అనంతపురం జిల్లాలకు టోటల్‌గా విస్తరించే ఆలోచన చేయమని కోరుతున్నాను. It is a unique programme. ఎక్కడా జరగడంలేదు. ఫస్ట్ టైమ్ మీరు ఆలోచన చేసారు. ప్రత్యేకించి మీకు అభినందనలు తెలుపుతున్నాను. అదే సమయంలో ఈ విషయంమీద ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. ఈ అంశాలమీద ఆన్సర్ చెప్పాలని కోరుతున్నాను.

శ్రీమతి పి. అరుణ:- ఈ పథకాన్ని ఆంధ్ర రాష్ట్రంలో 1997-98లో మొట్టమొదటి సారిగా మనం ప్రవేశపెట్టడం జరిగింది. ఇది నాన్‌వరల్డ్ బ్యాంకు ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్. దీనిని 1998లో స్టార్ట్ చేయడం జరిగింది. అంగన్‌వాడి సెంటర్‌ను ఒక యూనిట్‌గా తీసుకుని, అక్కడ వున్న నిరక్షరాస్యులైన బాలికలను 'కిషోర్ బాలికా పథకం' క్రింద 11 నుంచి 17 సంవత్సరాల వయసు వున్న బాలికలను రెండు గ్రూపులుగా విభజించాము. 11 నుండి 15 సంవత్సరాల వయసువరకు ఒక గ్రూప్, 16, 17 సంవత్సరాల బాలికలను ఒక గ్రూపుగా డివైడ్ చేయడం జరిగింది. అదేకాక 80 నాన్-వరల్డ్ బ్యాంక్ ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్‌లలో విద్య, వైద్యం, ఆరోగ్యం, పౌష్టికాహారం పట్ల ఎవరైతే అవగాహన లేకుండా వున్నారో, చదువులేని పిల్లలు వున్నారో, వారిని ఒక యూనిట్‌గా తీసుకుని ట్రైనింగ్ క్యాంప్స్ నిర్వహించడం జరిగింది. అదేకాకుండా ప్రతి జిల్లా కేంద్రంలో నాన్ వరల్డ్ బ్యాంక్ ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్‌లు ఏవైతే వున్నాయో వాటిని పరిగణనలోకి తీసుకోవడం జరిగింది. సుమారు 32,000 మందిని ఐడెంటిఫై చేయడం జరిగింది. 1998-99లో ఈ ప్రాజెక్ట్‌ను స్టార్ట్ చేయాలని ప్రపోజల్ పెట్టడం జరిగింది. నవంబరు నెలలో రూ. 1.73 కోట్లకు శాంక్షన్ అయింది. దీనిని స్టార్ట్ చేయాలని చెప్పి ఐ.సి.డి.ఎస్. సూపర్‌వైజర్లకు ట్రైనింగ్ క్లాసులను నిర్వహించడం జరిగింది. ఎవరైతే ట్రైనింగ్ అయిన అమ్మాయిలు వున్నారో, వారికి ట్రైనింగ్ అయిన తరువాత పాదుపుమీద చిన్నప్పటినుండి అవగాహన రావాలని కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. పచ్చదనం, పరిశుభ్రత, ఫ్యామిలీ ప్లానింగ్, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, బాల్య వివాహాలు – ఈ అంశాల మీద ట్రైనింగ్ క్యాంప్స్ పెట్టాము.

అదే కాకుండా నాన్ ఐ.సి.డి.ఎస్. ప్రాజక్ట్‌లలో వున్న వాటినీ ముఖ్యంగా పరిగణనలోకి తీసుకున్నాము. ఒక్కొక్క అంగన్‌వాడి సెంటర్‌లో 20 మంది బాలికలను ఎంపిక చేయడం జరిగింది. మార్చ్ ఎండింగ్‌కు ఇది కంప్లీట్ అవుతుంది. ఇదే విధంగా మొత్తం 13 జిల్లాలను ఐడెంటిఫై చేయడం జరిగింది. ఈ సంవత్సరం రూ.1.70 కోట్లు శాంక్షన్ చేయడం జరిగింది. 1999–2000 సంవత్సరం నాటికి రూ.3.00 కోట్లు శాంక్షన్ అయింది.

శ్రీ గద్దె బాబూరావు:– అధ్యక్షా, 'కిషోర్ బాలికా పథకం'ను రాష్ట్రంలో మొట్ట మొదటగా ప్రవేశపెట్టడం ఎంతైనా అభినందించదగ్గ విషయం. 11 నుంచి 17 సంవత్సరాల వయసుగల బాలికలకు నూటికి నూరు శాతం ఎడ్యుకేషన్ ఇవ్వడంకోసం ఈ పథకాన్ని పెట్టాము. ఆ వయసును 11 సంవత్సరాల నుంచి దగ్గించి 9 సంవత్సరాలు నుంచే అవకాశం ఎంతో ఎక్కువగా వున్నదని [illegible] 25 గ్రామాలు ప్రత్యేకంగా ఎంపిక చేసి [illegible] ఈ ప్రాజెక్ట్‌లో [illegible] [illegible] [illegible]

9.50 ఉ. శ్రీ పి. భారతి:– మంత్రిగారు చెప్పిన మాటలు వినడానికి బాగా ఉన్నాయి. అంగనవాడీలలో ఇస్తున్న పౌష్టికాహారానికి మన రాష్ట్ర ప్రభుత్వం నుండి భాగస్వామ్యంలేదు. కాబట్టి ఈ ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్‌ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పౌష్టికాహారానికి ఖర్చు పెడుతుందా? అంతేగాక ఈ అంగన్‌వాడీలలో పని చేస్తున్న కార్యకర్తల వేతనాలు పెంచుతున్నారా? ఇంతవరకు ఎంతమంది బాలికలను ఐడెంటిఫై చేశారు. ఈ బాల్య వివాహాలు జరగకుండా ఉండడంకోసం ఏ రకమయిన చర్యలు తీసుకుంటారు? ముఖ్యంగా తల్లిదండ్రులలో అవేర్‌నెస్ కల్పిస్తారా? ఇది పిల్లల పథకమని అంటున్నారు. బాలికలకు, తల్లిదండ్రులకు నేర్పిస్తారా? తల్లిదండ్రులకు నేర్పించినట్లయితే వారి ద్వారా ఇవి జరగకుండా చేయడానికి చర్యలు తీసుకోవచ్చు.

శ్రీమతి పి. అరుణ:– దీనిని నాన్ ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్‌లోనే ప్రారంభించడం జరిగింది. అంగనవాడీలలో టీచర్స్ వేతనాల గురించి అడిగారు. అది సెపరేట్ క్యశ్చన్. ఈ పథకం 11 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల వయస్సులోపు పిల్లలకోసం. ఇది వీరి కోసమే వేసిన ప్రత్యేక కార్యక్రమం. బాల్య వివాహాల గురించి చెప్పారు. పిల్లలోనే అవగాహన రావడంకోసం ట్రెయినింగ్ క్లాసెస్ పెట్టడం జరిగింది.

శ్రీ ఎన్. ఆంజనేయులు:– బాల్య వివాహాలను అరికట్టే నేపథ్యంలో ఇది ప్రవేశ పెట్టారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఆర్థిక ఇబ్బందులనుపడలేక పిన్న వయసులోనే వివాహాలు చేస్తున్నారు. 15, 16 సంవత్సరాల వారికి ఈ పథకం ద్వారా యుక్తవయసు వచ్చేసరికి వారికి ఏమయినా ఆర్థిక సహాయం చేస్తారా? ఈ బాల్య వివాహాలను నిరోధించడానికి ప్రత్యేకంగా గ్రామస్థాయిలో ఉన్న అధికార యంత్రాంగాన్ని సమన్వయంతో పనిచేయడానికిగాను ఏమయినా చర్యలు తీసుకుంటారా. అవసరమయితే ఈ బాల్య వివాహాలు చేసినవారిపై ఏమయినా చర్యలు తీసుకుంటారా?

శ్రీమతి పి. అరుణ:– బాల్య వివాహాలను రూపుమాపాలనే సదుద్దేశంతో ఈ పథకాన్ని వేశాము. దీనినిగాను ఆల్‌రెడీ బాలికా మండలాలు ఉన్నాయి. వుమెన్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఉన్నారు. వారికి ట్రెయినింగ్ ప్రోగ్రామ్స్ ఉన్నాయి. అవేర్‌నెస్ క్యాంప్స్ ఉన్నాయి. ఈ విధంగా అవేర్‌నెస్‌వల్ల ఇటువంటివి కొంతమేరకయినా తగ్గుముఖం పడతాయని ఆశిస్తున్నాము. సుమారు 32,000 మంది ఈ సంవత్సరంలో 'కిషోర బాలికా పథకం' క్రిందకు రావడం జరిగింది.

శ్రీ ఎం.ఎ.గఫూర్ (కర్నూల్):– ఒక గ్రామానికి 20 మందిని సెలెక్ట్ చేస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో మహిళలకోసం పెట్టామని చెప్పారు. మన సర్వేలో మైనారిటీ పాపులేషన్‌లో లిట్రసీ తక్కువగా ఉంది. అందులోనూ బాలికలు అధమ స్థాయిలో ఉన్నారు. అర్బన్ ఏరియాలో ప్రత్యేకించి మైనారిటీలను సెంట్ పర్సంట్ ఎడ్యుకేషన్ విషయమై కవర్ చేయడానికిగాను ఏమయినా ఆలోచిస్తున్నారా? లేదా దీనిని కూడా దూరం చేస్తారా? మైనారిటీ బాలికల విద్యకుగాను ఈ పథకాన్ని ఆలోచిస్తారా?

శ్రీమతి పి. అరుణ:- ఇంతకుముందే ఆర్బన్ ఏరియాస్‌లో నాన్ ఐ.పి.డి.ఎస్. ప్రాజెక్ట్స్ ఉన్నాయి. కమ్యూనిటీ అనేది కాకుండా ఎస్.సి., ఎస్.టి., బి.పి., మైనారిటీ అందరూ ఇన్‌క్లూడ్ అయి ఉన్నారు. మైనారిటీ అని ప్రత్యేకంగా కాకుండా అందరూ ఒక యూనిట్‌గా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అర్బన్ ఏరియాస్‌లో నాన్ ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్స్ ఉన్నాయి. అందులో మైనారిటీలు ఉన్నారు. వారు, వీరు అనే భేదం లేదు; లిటరసీరేటు వాటన్నింటిని దృష్టిలో పెట్టుకునే ఈ పథకాన్ని ఏర్పాటు చేశాము. నూటికి నూరు శాతం విద్య బాలికలకు గరపాలన్నదే ఈ పథకంయొక్క ప్రథమ లక్ష్యం. మైనారిటీలు ఇందులో జాయిన్ అయ్యేందుకు ఎటువంటి అభ్యంతరం లేదు. అందరిని ఇందులో ఇన్‌క్లూడ్ చేయడం జరిగింది.

శ్రీ కె. రామకృష్ణ (అనంతపురం):- బాల కార్మిక వ్యవస్థకు సంబంధించి ముఖ్యంగా చిన్నపిల్లలకు చేయవలసినది చాలా ఉంది. మొదట తల్లిదండ్రులకు పరయివ అవగాహన, చైతన్యం లేకపోవడంవల్ల ఇదంతా జరుగుతోంది. తల్లిదండ్రులలో అవేర్‌నెస్ పెరగడానికిగాను ప్రభుత్వం గైకొంటున్న చర్యలు ఏమిటి? బాల కార్మిక వ్యవస్థను, బాల్య వివాహాలను రద్దు చేయడానికి చట్టాలు ఉన్నాయి. ఆ చట్టాలను అమలు చేస్తున్నారా? చట్టాలను ధిక్కరించినవారిపై ఎన్ని కేసులు పెట్టారు. భయం అనేది ఉండాలి. ఇలా చేయడంవల్ల భయం ఉంటుంది. చట్టం ఉందని అంటే కాదు. అమలు జరపాలి. ఇటీవల కాలంలో కనీసం ఈ సంవత్సరం ఈ బాల కార్మిక వ్యవస్థ, బాల్యవివాహాలకు సంబంధించి ఎన్ని కేసులు పెట్టారు, ఎంతమందికి పనిష్‌మెంట్ ఇచ్చారు.

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూర్):- జవాబులో బ్రిడ్జ్ కోర్స్ అని అన్నారు.At the end of the first page it is stated: ".... bridge course education will also be imparted to bring them back to main-stream of education." What is the meaning of 'bridge course education'? In the second page it is also stated: "In case of elder adolescent girls, the strategy would be to give more attention on marriage counselling, reproductive health, and vocational training for skill development." How many marriages have been performed by marriage counselling? What are the qualifications for vocational training? Already you have taken it for consideration. How many persons have been given training?

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి:- గ్రామీణ వాతావరణంలో ఆర్థిక ఇబ్బందులవల్ల చిన్న చిన్న పిల్లలకు వివాహాలు జరుపుతున్నారు. బాల కార్మికులోల్లో ఆడపిల్లలు ఎంతో మంది ఉన్నారు. ప్రభుత్వం గ్రామాలవారీగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టయితే, అంటే ఒక్కో గ్రామాన్ని తీర్చిదిద్దే కార్యక్రమము చేపట్టే అవకాశం ఉన్నదా? ఈ బాల్య వివాహాలు

జరగకుండా కొన్ని గ్రామాలు ప్రభుత్వం తీసుకొని ఆ గ్రామాలు విజయవంతం అయిన తరువాత మిగిలిన గ్రామాలకు వర్తింపజేస్తే బాగుంటుంది· ఇటువంటి దిశలో ప్రభుత్వం పని చేస్తుందా? తెలంగాణా ప్రాంతంలో, ముఖ్యంగా నల్గొండ జిల్లాలో, గిరిజన ప్రాంతాలలో, అడపిల్లలు పుడితే వడ్డగింజలు వేసి చంపుతున్నారు· అటువంటి వాటిని ఏమయినా గుర్తించారా? అటువంటివాటిని ఈ భ్రూణ హత్యలు నివారించడానికి ప్రభుత్వం ఏమయినా చర్యలు తీసుకుంటుందా?

శ్రీమతి వి· అరుణ:– గౌరవసభ్యులు రామకృష్ణగారు మాట్లాడారు· ఫేరెంట్స్ కమిటీలలో, అంగన్‌వాడీ టీచర్లతో, ఈ విషయాలన్నీ వివరించడం జరుగుతుంది· మొట్ట మొదట 'కిషోర బాలిక పథకం' ఏర్పాటు చేశాము· అది ప్రారంభంలోనే ఉంది· ట్రైనింగ్ షోగ్గాం ఉంది· ట్రైనింగ్ అయిన తరువాత అటువంటి చర్యలు ఎవరయినా తీసుకున్నట్లయితే వాటిపై చర్య తీసుకుంటాము· బాల్య వివాహాల గురించి చెప్పారు· దీనిని రూపుమాపాలనేదే మా పథకంయొక్క ప్రథమ లక్ష్యం· జిల్లాలవారీ సమాచారం అడిగారు· ప్రస్తుతం నావద్ద లేదు· ఈనాడు సమన్వయభావంతో, విద్య, ఆరోగ్యం ఉండాలనే సదుద్దేశ్యంతో, ఈ బ్రిడ్జికోర్సు పెట్టడం జరిగింది· లక్ష్మీపార్వతిగారు చెప్పినట్లు నల్గొండ, కొన్ని చోట్ల జరిగిన విషయాలు మా దృష్టికి రాలేదు· అటువంటివి ఉంటే చెప్పినట్లయితే నోట్ చేసుకొని ఎంక్వయిరీ చేస్తామని తెలియజేస్తున్నాను·

10·00 ఫిసర్ స్పీకర్:– బ్రిడ్జికోర్సు అంటే ఏమిటని వారడుగుతున్నారు చెప్పండి, ఉ·

శ్రీమతి వి· అరుణ:– అధ్యక్షా, ఎవరైతే పాఠశాలను మానేసిన పిల్లలు ఉన్నారో, వారిని మళ్ళీ విద్యావంతులను చేసి స్కూల్స్‌కి పంపించి వారు బాగా చదువుకొంటుంటే ఓపెన్ స్కూల్స్‌లో, పెట్టి అవసరమైతే వారు రెసిడెన్షియల్ పాఠశాలల్లో, చదువుకొంటానంటే అక్కడ చేక హాస్టల్స్‌లో, పెట్టడం జరుగుతుంది· బ్రిడ్జికోర్సు యొక్క ప్రధానోద్దేశ్యం అదని తెలియజేస్తున్నాను·

మిస్టర్ స్పీకర్:– బ్రిడ్జ్ కోర్సు గురించి క్లారిఫై చేయమంటున్నారు·

శ్రీమతి పి అరుణ:– నేను చెప్పాను·

మిస్టర్ స్పీకర్:– వారికి వినపడలేదుట· మళ్ళీ చెప్పండి·

శ్రీమతి పి· అరుణ:– కిషోర్ బాలికా పథకం అన్నది 11 సంవత్సరాల నుండి 17 సంవత్సరాల లోపు పిల్లలకు వర్తిస్తుంది· ఎవరైతే అండర్ ఏచీవ్డ్ స్కూల్స్ మానేసి బాల కార్మికులుగా తయారౌతుంటారో, వారిని స్కూల్స్‌లో చేర్పించడానికి, చైల్డ్ మ్యారేజెస్ అయిన వారికి ఆరోగ్యం, విద్యపట్ల అవగాహన లేదన్న ఉద్దేశ్యంతో ఈ పథకం ద్వారా బ్రిడ్జ్ కోర్సులను ప్రవేశపెట్టడం జరిగిందని మనవిచేస్తున్నాను· షేరికిగాను ఓపెన్ స్కూల్స్ పెట్టి చదివించాలనే ధ్యేయంతో, కార్యక్రమం పెట్టాము·

డా· పి·వి· రంగారావు(హనుమకొండ):– అధ్యక్షా, 1990 నుండి 2000 సంవత్సరం వరకు 'అంతర్జాతీయ బాలికా దశాబ్దం'గా ప్రపంచ వ్యాప్తంగా మనము జరుపుకొంటున్నాము· మహిళా సంక్షేమ శాఖమంత్రి చేసిన ఈ ప్రతిపాదన ఏదైనా క్రో ఆర్డినేషన్‌తో జరుగుతోందా? లేదా? బ్యాక్ టు స్కూల్ అనే స్లోగన్ బాలికలకోసం ప్రత్యేకంగా పెట్టి 1994–95వ సంవత్సరంలో రెండు కోట్ల 50 లక్షల రూపాయలు అలాట్ చేయడం జరిగింది· ఈ పథకం గతి ఏమయ్యింది· మహిళాశాఖ మంత్రి చెప్పినట్లు బాలికల మధ్యలో చదువు ఆపేస్తే, ఉద్యోగాలు చేయకుండా ఆపేస్తే భుక్తి గడవకుండా ఉన్న తల్లిదండ్రులకు వారు మాపించే ఆధారం ఏమిటి? ఈ ప్రాజక్టుకి సంబంధించి ఏవైనా పుస్తకాలు ప్రింటు చేశారా? బ్రిడ్జ్ కోర్సు అని డిక్షనరీలోకి పదం పెట్టి వారికి ఏ విధమైన ఆధారం కల్పించకుండా ఉంటే వారు అజ్ఞానాంధకారంలోకి వెళ్ళే పరిస్థితి ఉంటుంది· వారికి ప్రత్యేకమైన పాఠ్య ప్రణాళిక ఏర్పాటుచేశారా? చెప్పండి·

శ్రీమతి పి· అరుణ:– బ్యాక్ టు స్కూల్ స్లోగన్ సాంఘిక సంక్షేమశాఖకి సంబంధించింది· బాల కార్మికులు ఎవరైతే ఉన్నారో, వారిని ప్రత్యేకముగా గుర్తించి మహిళా

ప్రాంగణంలో వారికి ట్రెయినింగ్ ఇవ్వడం జరుగుతోంది· గత సంవత్సరం 1020 మందికి వివిధ పాఠశాలల్లో జాయిన్ చేయడం జరిగింది· కిషోర్ బాలికా పథకంలో ఎవర్నెతే స్కూల్ మానేసిన పిల్లలు, చైల్డ్ లేబర్‌తో బాధపడుతున్నా, వారు ఎర్లీ మ్యారేజెస్ చేసుకొంటున్నారో, అటువంటి వారిని గుర్తించి వారిని తీసుకువచ్చి సర్వేన విధంగా పెట్టాలనే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది· పాఠశాలలు మానేసి, చిన్న చిన్న కార్మికులుగా తయారౌతున్న వారిని తరుక్కోడానికి ఈ బ్రిడ్జ్ కోర్సుని ఏర్పాటుచేయడం జరిగిందని తెలియజేస్తున్నాను·

కాకినాడలోని హోటళ్ళు, రెస్టారెంట్లలో సదుపాయాల కొరత

34–

*4363–శ్రీ వెంకాల రామచంద్రరావు(తాళ్లరేవు):– పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కాకినాడ పట్టణంలో ఉన్నటువంటి పెక్కు హోటళ్ళు, రెస్టారెంట్లు, పార్కింగ్ ప్రదేశాలు, పారిశుధ్యం, మురుగు నీటి పారుదలవంటి సదుపాయాలు లేక అపరిశుభ్రంగా వుండి పురపాలక శాసనాలకు విరుద్ధంగా నున్నవి;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలెవ్వి?

పురపాలక పట్టణాభివృద్ధి శాఖామంత్రి (శ్రీ బి· సత్యనారాయణమూర్తి):– (అ) అవును 78 హోటళ్ళు, రెస్టారెంట్లలో పారిశుధ్యం, మురుగు పారుదల·

(ఆ) సౌకర్యం సంతృప్తికరంగా ఉంది· మొత్తం 78 హోటళ్ళు, రెస్టారెంట్లకు గాను, 39 హోటల్లో తగినంత పార్కింగ్ సౌకర్యం లేదు·

Mr. Speaker:– It is already 10.00 a.m. Single Supplementaries only. Today there will be reply by the Government to the motion of thanks on the Governor's addresss at 2.00 p.m. Please co-operate with the Chair.

శ్రీ ముత్తా గోపాలకృష్ణ:– అధ్యక్షా, కాకినాడ పట్టణంలో ఉన్న డ్రెయినేజీ సిస్టం చాలా పురాతనమైనది. ఈనాడు సిల్ట్ కూడా లేయలేని స్థితిలో ఉన్నాము. ఇటువంటి పరిస్థితుల్లో ఆరుమాసముల క్రిందట మన రాష్ట్రంలో ఉన్న ఒక సంస్థ ముందుకు వచ్చి అండర్ గ్రౌన్డ్ డ్రెయినేజీ సిస్టం మరియు డ్రింకింగ్ వాటర్ ప్రొవైడ్ చేయడానికి బి.ఓ.టి. సిస్టం క్రింద ఒక ప్రపోజల్‌ని రాష్ట్రప్రభుత్వానికి 80 కోట్ల రూపాయలతో ఇచ్చింది. దీనిపైన ఎటువంటి నిర్ణయం ఇంతవరకు తీసుకోలేదు. ముఖ్యమంత్రిగారు ఆ ప్రతిపాదనను వెంటనే పరిశీలించాలని కోరుతున్నాను. అండర్‌గ్రౌన్డ్ డ్రెయినేజీకి మంచి నీటి పథకం అమలు చేసే విధానానికి రాష్ట్ర ప్రభుత్వం ఎలాగూ డబ్బులు ఇవ్వలేకపోతోంది. ఒక సంస్థ ముందుకు వచ్చింది కాబట్టి వారికి పర్మిషన్ ఇవ్వడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:– అధ్యక్షా, ఇది ప్రశ్నకు సంబంధంలేదు. అయినప్పటికీ గౌరవ సభ్యులు అడిగారు.

Mr. Speaker:– Please confine to the question only.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:– కాకినాడలో అండర్‌గ్రౌన్డ్ డ్రెయినేజీ, డ్రింకింగ్ వాటర్ సిస్టంకి సంబంధించి ప్రొపోజల్ సంస్థకి ఇవ్వడంజరిగింది. వారు టెక్నికల్ మరియు సర్వే రిపోర్టు ఇచ్చారు. ప్రభుత్వం పరిశీలిస్తోంది. గౌ. సభ్యులతోనూ స్థానిక సంస్థలతోనూ మాట్లాడి ఆ రిపోర్టుకి తుది రూపము ఇవ్వడం జరుగుతుందని తెలియ జేస్తున్నాను. ఈ విషయమై త్వరలోనే సభ్యునితో కూడా మాట్లాడతాను.

అనిర్ధారిత వార్తా పత్రికా ప్రచురణలు

35—

*8428– శ్రీమతి కొమిరెడ్డి జ్యోతిదేవి (మెట్‌పల్లి):– సమాచార, పౌరసంబంధాల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆంధ్రప్రదేశ్ నుండి వెలువడుతున్న మూడు దినప్ర, చిన్న, మధ్యతరహా వార్తా పత్రికా ప్రచురణల సర్క్యులేషను "అనిర్ధారితం" అని భారత వార్తా పత్రికల రిజిష్ట్రారు ప్రకటించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ ప్రచురణలలో అడ్వర్టయిజ్‌మెంట్లపై ప్రభుత్వం వెచ్చించిన మొత్తం నొమ్ము ఎంత;

(ఇ) అడ్వర్టయిజ్‌మెంట్లకోసం చెల్లించిన మొత్తాలను ఈ ప్రచురణల నుండి తిరిగి రాబట్టటకై ప్రభుత్వం తలపెట్టిన చర్యలేవి?

శ్రీ టి. సీతారాం:– (అ), (ఆ), (ఇ) అధ్యక్ష, వార్తా పత్రికల రిజిస్ట్రారు 14.9.98న వ్రాసిన లేఖ 23.9.98న సమాచారశాఖకు అందింది. దీనిద్వారా 40 దిన పత్రికలను డిస్క్వాలిఫైడ్‌గా, స్మాల్ అండ్ మీడియం పేపర్స్‌గా ప్రకటించడం జరిగింది. అందులో 24 దిన పత్రికలు, 13 వార పత్రికలు, రెండు పక్ష పత్రికలు, ఒక మాస పత్రిక ఉన్నాయి. ఆ లేఖ ప్రకారంగా 10 దిన పత్రికలు ఐ. అండ్ పి.ఆర్. మీడియా లిస్ట్‌లో చేరబడి ఉన్నాయి. దిన పత్రికలు మాత్రమే మీడియా లిస్ట్‌లో చేర్చడమౌతుంది. 23.10.98 నాడు సుమారు 10 దినపత్రికలకు అడ్వర్టయిజ్‌మెంట్ ఇవ్వడం ఆపి వేయడం జరిగింది. ఆ పది దిన పత్రికలలో ఒకటి ప్రజాశక్తి, ప్రజా పోరు, ప్రజా దర్బారు, వాయిస్ ఆఫ్ వర్ల్డ్, సాడీ దక్కన్, వాయిస్ ఆఫ్ నల్గొండ, విజయభాను, కోస్తా వాణి, ఇమ్మీడియట్ న్యూస్, గుల్జార్ ఉన్నాయి. రిజిస్ట్రారు వీటిని ఎప్పుడు తప్పు చేస్తారంటే వీరికి సర్కైన అన్యువల్ స్టేట్‌మెంట్స్ కానీ, సేల్స్ డిటేల్స్‌కానీ, ప్రాఫిట్ అండ్ లాస్ అకౌంట్స్‌కానీ, సర్క్యులేషన్ మరియు రేవ్ పర్టిక్యులర్స్ సబ్మిట్ చేయకపోతే ఆర్.ఎన్.ఐ. వారు క్యాన్సిల్ చేస్తారు. ఆ తరువాత మళ్లీ 5 దినపత్రికలు మరల రీ ఎస్టాబ్లిష్ అయ్యాయి. మళ్లీ మనము పంపించడం జరిగింది. అందులో ప్రజాశక్తి, ప్రజాపోరు, ప్రజా దర్బారు, సాడీదక్కన్, విజయభాను ఉన్నాయి. వెంటనే రీ ఎస్టాబ్లిష్ అయినట్లు లేఖ 10.10వ్రాసి పంపించాను. ఆ మధ్య కాలంలో మనం అడ్వర్టైజ్‌మెంట్స్‌ను నిలుపుదల చేయడం జరిగింది. అలా చేయవలసిందిగా ఆర్.ఎన్.ఐ. వద్ద నుంచి డైరెక్షన్ వచ్చింది. కనుక నిలుపుదల చేయడం జరిగింది. ఇప్పుడు మళ్లీ నిలుపుదల అవసరంలేదని, రిలీజ్ చేయమని అనడం జరిగింది. కనుక రిలీజ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. అయితే గౌరవ సభ్యులు ఆ మధ్యకాంలో ఎంత పే చేశారని అడిగారు. ప్రజా శక్తికి 4 లక్షల 18 వేల రూపాయలు, ప్రజాపోరుకు 44 వేల రూపాయలు, ప్రజా దర్బార్‌కు 6 వేల రూపాయలు, సాడీ దక్కన్‌కు 10 వేల రూపాయలు, వాయస్ ఆఫ్ వర్ల్డ్‌కు 7 వేల రూపాయలు, వాయస్ ఆఫ్ నల్గొండకు 2 వేల రూపాయలు యివ్వడం జరిగింది. మరల 5 పత్రికలను రీ ఎస్టాబ్లిష్ చేయమని చెప్పడం జరిగింది. వాటిని తీసి వేయగా ఇంకా రెండు పత్రికలు వున్నాయి. వాటికి కూడా రికవరీ కోసం అడిగారు. అందుకోసం కూడా మేము తగు చర్యలు తీసుకోవడం జరుగుతోందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీమతి కొమ్మిరెడ్డి జ్యోతిదేవి:– అధ్యక్ష, రిజిష్టరు అయిన వార్తా పత్రికలు ఎన్ని? రిజిష్టరుకాని పత్రికలు ఎన్ని? రిజిష్టరు కాని పత్రికలలో కూడా అడ్వర్టయిజ్‌మెంట్ యివ్వవచ్చా? ఈ అడ్వర్టైజ్ చేయడంకోసం ఎంత డబ్బు ఖర్చు చేయడం జరిగిందన్న వివరాలు టేబుల్‌మీద పెట్టాలి.

27.10.1998లో దక్కన్ క్రానికల్‌లో ఈ విషయం యివ్వబడింది. దానిని నేను తమకు పంపిస్తున్నాను. (స్పీకరుగారికి పేపరును అందజేసారు) మనకు సర్క్యులేషన్‌లో వున్న తెలుగు, హిందీ, ఇంగ్లీషు పేపర్లు మరియు ఉర్దూ పేపర్లు ఎన్నో అందరికీ తెలుసు. గ్యాలరీలలో వున్నవారినీ బట్టి మనకు తెలుస్తున్నది. అందువల్ల వాళ్లకే మనం ఈ అడ్వర్టైజ్‌మెంట్స్‌ను యిచ్చినట్లయితే మనకు, వారికి కూడా లాభం జరుగుతుంది. ఎలక్ట్రానిక్ మీడియా, ఆలిండియా రేడియోలలో కూడా ఈ అడ్వర్టైజ్‌మెంట్స్‌ను యివ్వాలని తమ ద్వారా కోరుతున్నాను.

Mr. Speaker:- Please confine to the question only.

శ్రీమతి కొమ్మిరెడ్డి జ్యోతిదేవి:- దూరదర్శన్ రిలే స్టేషన్ మా మెట్‌పల్లి నియోజక వర్గంలోలేదు. మా నియోజకవర్గం కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లా బోర్డరుల్లో వుంది. కనుక అక్కడ దూరదర్శన్ రిలే స్టేషను పెట్టవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

Mr. Speaker:- Deviations, I don't permit.

శ్రీమతి కొమ్మిరెడ్డి జ్యోతిదేవి:- అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వానికి మన రాష్ట్ర ప్రభుత్వం సహారం చేస్తున్నది. గౌరవనీయులు మన బాలయోగిగారు అక్కడ స్పీకరుగా వున్నారు. కాబట్టి మా నియోజకవర్గం మెట్‌పల్లిలో దూరదర్శన్ రిలే స్టేషనును నెలకొల్పేందుకు, ఈ ప్రభుత్వం ఆ ప్రభుత్వాన్ని ఒప్పించేందుకుగాను సిఫారసు చేయాలని కోరుతున్నాను. అలాగే గ్రామీణ ప్రాంతాలలో మా మెట్‌పల్లి నియోజకవర్గంలో సాటిలైట్ స్టేషన్స్‌ను స్థాపించేందుకు అవకాశం కల్పించాలి. తద్వారా కొంత నిరుద్యోగ సమస్య తీరడానికి అవకాశం వుంటుందని కూడా తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ టి. సీతారాం:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఆర్.ఎన్.ఇ.కి సంబంధించి ఎన్ని పత్రికలు వున్నాయని అడిగారు. డైరెక్టుగా మన డిపార్టుమెంటుకు సంబంధించి 40 పత్రికలను డిస్కాంటిన్యూ చేయడం జరిగింది. ఆ లిస్టు కావాలంటే గౌరవ సభ్యులకు సర్కులేట్ చేస్తాము. ఆమె అడిగిన దూరదర్శన్ స్టేషనుకు సంబంధించి ప్రభుత్వం తరఫున మనం గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు ప్రతిపాదన పంపించవలసి వుంది.

మిస్టర్ స్పీకర్:- ఆమె వద్ద నుండి రిప్రజెంటేషను తీసుకుని గవర్నమెంటుకు పంపించండి.

శ్రీ టి. సీతారాం:- తప్పకుండా పంపిస్తాము.

రంగారెడ్డి జిల్లాలో నామినేషన్ ప్రాతిపదికపై ఆర్. అండ్ బి. పనులు

36—

*7416- సర్వశ్రీ బద్దం బాల్‌రెడ్డి, పి. రామస్వామి (మహారాజ్‌గంజ్):- రోడ్లు, భవనాల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రంగారెడ్డి జిల్లాలోని రోడ్లు, భవనాలశాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు, కోట్లాది రూపాయల విలువైన పనులను నామినేషన్ ప్రాతిపదికపై కేటాయించిన విషయం వాస్తవమేనా;

(ఆ) నామినేషన్ ప్రాతిపదికపై కేటాయించిన పనుల సంఖ్య ఎంత;

Mr. Speaker:- Even if you do not give notice, I will convert it into short notice question. You discuss it. I understand the feelings of the members. That is why I convert it into short notice question.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:- మంత్రిగారు చెప్పింది వాస్తవానికి దూరంగా ఉంది సార్.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- మీరు రిలీఫ్ కమీషనర్‌ను పంపడానికి ఆదేశాలివ్వండి సార్.

Mr. Speaker:- During Zero Hour, don't deviate from the procedure. Beyond that I cannot help. I am coming to the rescue of the issue. I am coming to the rescue of you only.

Sri P. Janardhan Reddy:- Protest, Sir...

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి:- 15 రోజుల నుండి ఏమీ న్యాయం జరగలేదు సార్. రేపు రిలీఫ్ కమీషనర్‌ను పంపమని చెప్పండి సార్. ఇప్పుడు సహాయం చేస్తానే మళ్ళీ పంటలు రావడానికి అవకాశముంటుంది.

Mr. Speaker:- If you protest, you are closing the subject. I need not post it again.

శ్రీ టి.ముద్దుకృష్ణమ నాయుడు (పుత్తూర్):- మేము ప్రొటెస్ట్ చేస్తాము సార్.

Mr. Speaker:- I have no objection to your protest. Once you protest, you are closing the subject. There is no need of my posting it as short notice question.

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి:- మీరు డైరెక్షన్ ఇచ్చినా వారు వినే స్థితిలో లేరు సార్. ఎన్నో పశువులు చనిపోయినా, పంట నష్టం జరిగినా వారు పట్టించుకోవడంలేదు. ఇది 10.50 వాళ్ళ దురదృష్టకరం సార్, మీరు డైరెక్షన్ యిచ్చినా వారు వినే పరిస్థితిలో ఉ. లేరు. మేము వాకౌట్ చేస్తాం.

Mr. Speaker:- I have no objection to your protesting.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, రిలీఫ్ కమీషనర్‌ను అక్కడికి పంపమని చెప్పండి. నష్టానికి గుర్తైన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని నిజామాబాదు, కరీంనగర్, అదిలాబాదు జిల్లాల్లో జరిగిన డి.డి.ఆర్.సి. మీటింగులో కూడా రిజల్యూషన్స్ పాస్ చేశారు.

Mr. Speaker:- I will post it as short notice question.

Sri K.R. Suresh Reddy:- Let the Relief Commissioner go there.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ముందు రిలీఫ్ కమీషనర్‌ను అక్కడికి పంపించండి, ఆ తర్వాత ఈ విషయాన్ని షార్ట్ నోటీసు క్వశ్చన్ క్రింద పోస్ట్ చేయండి సార్.

Mr. Speaker:- I will post it. you can discuss it.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అక్కడికి రిలీఫ్ కమీషనర్‌ను పంపమని చెప్పండి సార్, లేకపోతే మేము వాకౌట్ చేస్తాం. మీరు డైరెక్షన్ యివ్వండి.

Mr. Speaker:- It is not my duty to post whatever you want. I am allowing. Let Mr. Suresh Reddy protest. I have no objection.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- మేము అడుగుతున్నటువంటి విషయంపై ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేదు. మంత్రిగారు బాధ్యత లేకుండా ఏవిధంగా సమాధానం చెబుతున్నారో చూడండి.

శ్రీ కన్నా లక్ష్మినారాయణ:- ఇది చాలా ముఖ్యమైన విషయం సార్, మూడు జిల్లాలకు సంబంధించిన విషయం, తెలంగాణా ప్రాంతం నిర్లక్ష్యానికి గురవుతోంది. మీరు డైరెక్షన్ యివ్వండి.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:- ఇంతవరకు ప్రభుత్వం నుంచి అక్కడి రైతులకు ఎటువంటి సహాయం అందలేదు. నష్టపోయిన రైతుల గురించి ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, యింత ముఖ్యమైన విషయంపట్ల ప్రభుత్వం ఏవిధంగా స్పందిస్తుందో చూడండి.

Mr. Speaker:- This is Zero hour. If you want to protest, I have no objection. Why don't you listen to me? I understand that it is a very important issue. That is why I will convert it.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, మినిష్టర్‌గారిని ఆ ఏరియాను ఒకసారి విజిట్ చేయమని చెప్పండి. అక్కడ పరిస్థితి ఏవిధంగా ఉందో ఆయనకు అర్థం అవుతుంది. లేదంటే రిలీఫ్ కమీషనర్‌ను పంపమనండి సార్, మీరు డైరెక్షన్ యివ్వండి, ఆ విధంగా చేయకపోతే మేము వ్యాకౌట్ చేస్తాం.

Mr. Speaker:- Eventhough you do not give notice, I will convert it into S.N.Q. During Zero Hour, I don't deviate from the rules. If you want to protest, you can protest. Otherwise I will call Sri China Mallaiah Garu to speak.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:- మీరు మినిష్టర్‌గారికి డైరెక్షన్ యివ్వండి సార్.

Mr. Speaker:- It is not my job. Minister wanted to place the report on the Table of the House. you discuss it. Then you can demand whatever you want.

Sri K.R. Suresh Reddy:- Kindly direct the Government to send.

Mr. Speaker:- At this juncture I don't allow anybody. If you want to protest, you protest. I cannot ask the Government to reply during Zero Hour. I can neither direct nor rake up the issue. The member who raised the issue only should protest. It is not a genderal thing. I don't give opportunity to two members.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇన్ని కండిషన్స్ పెడితే ఎలా సార్. ఇవేమీ ఎథిక్స్ సార్. సురేష్‌రెడ్డి ఒక ఇండివిడ్యువల్ కాదు సార్, మేమందరమూ కలసి, ఒక రాజకీయ పార్టీగా, కాంగ్రెస్ పార్టీ సభ్యులుగా వ్యాకౌట్ చేస్తాం సార్.

Sri T. Jeevan Reddy:- It is a protest from the party.

Mr. Speaker:- Suresh Reddy also belongs to your party. Please follow the procedure.

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి:- మేము ఇంతగా అడుగుతుంటే ప్రభుత్వానికి 'దున్నపోతు మీద వాన పడినట్లు'. ఉంది సార్. ప్రభుత్వం స్పందించడంలేదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, మీరు ఏదో కొత్త సాంప్రదాయం తీసుకొస్తున్నారు. ఏదైనా ఒక విషయం గురించి మాట్లాడాలనుకున్నపుడు పార్టీ తరఫున పేరు యివ్వడం జరుగుతుంది, పార్టీ తరఫున వ్హిప్ జారీ చేయడం జరుగుతుంది. ఇష్యూను రెయిజ్ చేసిన సభ్యుడే మాట్లాడాలి అనడం యిదే మొదటిసారిగా వింటున్నాం.

ఇది చాలా ముఖ్యమైన విషయం, నిజామాబాదు, అదిలాబాదు, కరీంనగర్ జిల్లాల్లో వడగండ్ల వాన కురువడంవల్ల కొన్ని లక్షల ఎకరాల్లో పంటలు నాశనం అయ్యాయి, మేకలు, గొర్రెలు, పశువులు కొన్ని వేల సంఖ్యలో చనిపోవడం జరిగింది. ఈ విషయానికి సంబంధించి మా పార్టీ తరఫున జీరో అవర్‌లో రెయిజ్ చేయడం జరిగింది. మాపార్టీ తరఫున మనవి చేసేది ఏమంటే, యింత భారీఎత్తున నష్టపోయిన, వెనుకబడిన ప్రాంతం, ఎక్స్‌ట్రీమిస్ట్‌ను ఏరియాల్లోని రైతులకు నష్టపరిహారం చెల్లించాలని నిజామాబాదు, అదిలాబాదు, కరీంనగర్ జిల్లాల్లో జరిగిన డి.డి.ఆర్.సి. మీటింగుల్లో కూడా రిజల్యూషన్స్ పాస్ చేయడం జరిగింది. ఈ జిల్లాల్లో తెలుగుదేశం పార్టీ ఎం.ఎల్.ఏ.లు, అదేవిధంగా ఎం.పి.లు అధికంగా ఉన్నారు, వాళ్లు రిజల్యూషన్స్ పాస్ చేసినా ఈ తెలుగుదేశం ప్రభుత్వానికి 'దున్నపోతు మీద వాన కురిసినట్లు' ఉంది. వడగండ్ల వానవల్ల పంటలు దెబ్బతిని, మేకలు, గొర్రెలు, పశువులు వేల సంఖ్యలో చనిపోయినప్పటికీ, ఈ ముఖ్యమంత్రిగారు కాని లేక మంత్రిగారుగాని ఆ ప్రాంతాన్ని విజిట్ చేయకపోవడం, ఆ ప్రాంత రైతులను ఆదుకోకపోవడం చాలా విచారకరమని మనవి చేస్తున్నాను. ఇక్కడ అసెంబ్లీ జరుగుతోంది, మంత్రిగారు అక్కడికెళ్లి మాసి రావాలని కోరుతున్నాం. నిజామాబాదు, కరీంనగర్, అదిలాబాదు జిల్లాల్లో రైతులు కోట్లాది రూపాయలను నష్టపోయారు, రెవెన్యూ మినిష్టర్‌గారు అక్కడికి వెళ్లాలని డిమాండ్ చేశాం, ఆయన వెళ్లలేదు. మేము డిమాండ్ చేయకముందే తనంతటికి తానే వెళ్లి రావలని ఉంది. వణ్య మృగాలను వంపుకొని తినడానికైతే వెళతారుగాని యిటువంటి సంఘటనలు జరిగిన స్థలాలకు వెళ్లారు. ఇది చాలా బాధాకరమైన విషయం. మర్రికుంటకు వెళతారుగాని రైతులు నష్టపోయిన ప్రాంతాలకు వెళ్లరు. అసెంబ్లీ జరుగుతోంది కాబట్టి ఒకవేళ రెవెన్యూ మినిష్టర్‌గారు అక్కడికి వెళ్లలేకపోతే కనీసం రిలీఫ్ కమిషనర్‌గారినైనా పంపించమని కోరుతున్నాం. అయినా ఆయన పట్టించుకోవడం లేదు. కావున ఈ ప్రభుత్వ మొండి వైఖరికి నిరసన తెలియజేస్తూ మేము సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– స్పీకర్ సార్, ఇక్కడ వచ్చిన సమస్య ఏమంటే, జీరో అవర్‌లో ఒక విషయంపై హ్వాలంగ్ చేస్తూ, విలువైన సభా సమయాన్ని వృధా చేస్తున్నారనే ఉద్దేశ్యంతో వాళ్లు అడిగిన సమాచారాన్ని పంపమని మీరు ఆదేశించారు, మేము పంపించడానికి సిద్ధంగా ఉన్నాం, అయితే వాళ్లు ఆ ఇష్యూను పెద్ద డిబేట్‌గా చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:– నేను ఆదేశించలేదు, మీరే పంపిస్తామంటే పంపించమని చెప్పాను, అంతే.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్:- అధ్యక్ష్, మనకు ఎక్కువ సమయంలేదు. ఇష్యూను షార్ట్‌లాంగ్ చేస్తూ, చివరికి వాల్ల్ వాకౌట్ చేశారు, చాలా విచారకరమైన విషయం, నష్టపోయిన రైతులకు సంబంధించి చాలా చర్యలు తీసుకున్నాం, ఆ చర్యలన్నింటినీ మీ సమక్షంలో పెడతాం.

Mr. Speaker:- O.K., that is left to the Government. Place the report on the Floor of the House.

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్ష్, నేను అడగబోయే విషయం పంచాయతీరాజ్ శాఖామాత్యులకు సంబంధించిన విషయం. పంచాయితీరాజ్ పారిశుధ్య కార్మికుల సమస్యలను 11.00 ఉ. అయన దృష్టికి తీసుకొస్తున్నాను. ఈరోజు కరీంనగర్ జిల్లానుంచి వేలాది మంది పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు ఇక్కడికి వచ్చారు. గ్రామ రాజ్యమే రామరాజ్యమన్నారు. ఈరోజున గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్యాన్ని కాపాడుతూ కాలుష్యాన్ని నివారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే పారిశుద్ధ్య కార్మికులు ప్రభుత్వానికి వారి మొరను వినిపించడానికి రాజధాని నగరానికి వచ్చారు. ప్రత్యేకంగా ఇక్కడ ఒక ప్రదర్శనను కూడా నిర్వహించి తమకు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించడానికి వచ్చారు. వారు మీ ముందుకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్యపు పనులు చేసేవారికి పంచాయతీలలో వచ్చే ఆదాయంలో 30 శాతం మాత్రమే జీతాలు ఇచ్చే పద్ధతి ఉంది. వారికి చెప్పులు లేవు, సబ్బులు లేవు. నూనెలు లేవు, జీతాలు సరిగా లేవు, సంవత్సరానికి ఒకసారి కూడా ఇవ్వడంలేదు, వారు చనిపోతే దారేతెన్నూ లేని పరిస్థితులలో జీవనం గడుపుతున్నారు. వారు బాండెడ్ లేబర్‌గా 12 గంటలు పనిచేస్తున్నారు. వారి జీతం గొర్రెతోక బెత్తెడే అన్నట్టు ఉంది. 30 రూపాయలనుంచి 300 లోపు జీతాలతో వారు పనిచేస్తున్నారు. వారి ప్రభుత్వం జీతాలు ఇవ్వడంలేదు, అక్కడ వచ్చే ఆదాయంనుంచే ఇస్తున్నారు. కాబట్టి వారిని ప్రభుత్వం ప్రభుత్వోద్యోగులుగా గుర్తించి, నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించి వారితో సమానంగా జీతాలు, గ్రాట్యుటీ ఇవ్వి సెలవు సదుపాయాలు మొదలైనవి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి. పారిశుధ్యపు పనులు చేసే వారికి ఇళ్ల స్థలాలు లేవు, ఇళ్లు లేవు, హౌసింగ్ స్కీమ్‌లో వారు డబ్బు కట్టే పరిస్థితి లేదు. కాబట్టి వారికి ఐ.ఎ.ఎ. క్రింద ఇళ్లు కట్టించాలి, వారి పిల్లలకు విద్యా సౌకర్యం కల్పించాలి, వారికి, వారి కుటుంబాలకు వైద్య సదుపాయం కల్పించాలి అని కోరుతూ వారు మీకు మెమొరెండం ఇస్తున్నారు. వారి కోర్కెలను మీరు పరిశీలించి వారి జీవితాలను బాగు చేయాలని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

డా. కోడెల శివప్రసాదరావు:- అధ్యక్ష్, పంచాయతీ రాజ్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను నోట్ చేసుకోవడం జరిగింది, వారు ఇచ్చే విజ్ఞాపన పత్రాన్ని కూడా స్వీకరించి పరిశీలిస్తామని మీద్వారా మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- వారం రోజుల్లో వారికి అన్సర్ పంపించండి.

డా. కోడెల శివప్రసాదరావు:- యస్ సర్.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:- అధ్యక్షా, హైదరాబాదులోని మహబూబ్ మాన్షన్ మార్కెట్ యార్డ్ రైతులకు ఏవిధంగానూ ఉపయోగపడడంలేదు.....

(మంత్రులను ఉద్దేశించి)

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో రెయిజ్ చేసే ఇష్యూస్‌లో ఒక వారం రోజుల్లో సభ్యులకు అన్సర్స్ పంపించండి.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):- ఎలిగేషన్స్ ఉంటే.

మిస్టర్ స్పీకర్:- ఎలిగేషన్స్ వుంటే మంత్రులు ఇమిడియట్‌గా రియాక్ట్ అవుతారు. ఎలిగేషన్స్ చేసేది వుంటే మీరు నోటీసు ఇవ్వాలి, ఐ డు నాట్ పర్మిట్ అలిగేషన్స్ You are not supposed to raise allegations during Zero-Hour. You can raise other matters.

శ్రీ వంకా సత్యనారాయణ:- మీ దృష్టికి ఫ్రాడ్ తీసుకువస్తే.....

Mr. Speaker:- You will get reply to that fraud.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:- అధ్యక్షా, హైదరాబాదులోని మహబూబ్ మాన్షన్‌లోగల మార్కెట్ యార్డ్ రైతులకు ఏవిధంగానూ ఉపయోగపడడం లేదు. ఇది ఒక దోపిడీ మార్కెట్‌గా తయారైంది. రైతులు మార్కెట్‌కు సరకుల్ని తీసుకువస్తే వాటిని కొని రైతులకు తట్టీపట్టీలు ఇవ్వాలి, కాని సాదా పట్టీలు మాత్రమే ఇస్తున్నారు. అదేవిధంగా కమీషన్ క్రింద రెండు పర్సెంట్ మాత్రమే తీసుకోవలసి వుంటే ఐదు పర్సెంట్ తీసుకొంటున్నారు. అదేవిధంగా మిర్చిని తీసుకువచ్చే గొనె సంచీలను రైతులు 22 రూపాయలు పెట్టి కొంటే వ్యాపారులు రైతులకు రూ. 2.25 పైసలు మాత్రమే ఇస్తున్నారు. అదేవిధంగా 18-2-99న మార్కెట్లో మొదటిరకం మిర్చిని 4 వేల రూపాయల చొప్పున కొనుగోలు చేసారు. అధ్యక్షా, ఎవరూ వినడంలేదు. రాష్ట్రంలో రైతులకు సంబంధించిన విషయం ఇది.....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మంత్రులెవరూ వినడంలేదు, ఇది రైతుల సమస్య, మీరు పొద్దునదాకా రైతులగురించి మాట్లాడుతున్నారు.

Mr. Speaker:- Ministers are here. They are supposed to note down.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:- మార్కెట్లో 18-2-99న మొదటి రకం మిర్చిని క్వింటాలుకు 4 వేల రూపాయలి చొప్పున కొనుగోలు చేసారు. ఆరోజున మార్కెట్లోని బ్రోకర్స్ అంతా కలిసి గుమాస్తాలను గ్రామాలకు పంపించి మా మార్కెట్లో మిర్చిని 4 వేలకు కొంటున్నాం కాబట్టి సరకును తెండి అంటే 19వ తారీఖున రైతులు సరకును మార్కెట్‌కు తీసుకువచ్చారు. అయితే కొనుగోలుదారులు 4 వేల రూపాయల ధర వున్న

మిర్చిని 2,200, 1600 లేక 1700 రూపాయల చొప్పున కొనుగోలుచేసే పరిస్థితి కల్పించారు. అంటే మిర్చి ధరను 50 పర్సెంట్‌కు తగ్గించారు. ఫలితంగా రైతులు ఆందోళన చేసి రాస్తారోకో నిర్వహించవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయమ్మై మేము కమీషనర్‌గారితో మాట్లాడితే మేము ఏం చేస్తాం, మార్కెట్లో ఈ ధరను ఎట్లా నిలబెడతాం అనడం జరిగింది. 18వ తారీఖున 4 వేల ధర వున్న మిర్చిని 19వ తారీఖున రెండు వేలకు ఎట్లా కొనుగోలు చేస్తారు? పరిస్థితి ఈ విధంగా వుంటే సంబంధిత అధికారులు ఏరకమ్మైన చర్యా తీసుకోలేదు. పైగా తట్టబ్బా లేకుండా పైపేటు రిసీట్స్ ఇస్తున్నారు. నాలుగు వేల రూపాయల ధర వుంది, మార్కెట్‌కు సరకులు తెండి అని చెప్పి తీరా తెచ్చిన తరువాత తక్కువ ధరకు కొంటున్నారు. ఈ విధంగా పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతోంది.....

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో మూడు నిమిషాలే మాట్లాడాలి.....

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:-వారి మాదిరిగా లొల్లి చేయడంలేదు, మేము లక్షలాది మంది రైతుల సమస్యల్ని మీ దృష్టికి తెస్తున్నాం, మాకు రెండు నిమిషాలు, ఒక నిమిషం ఇస్తామంటే ఎట్లా?....

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌కాకుండా వేరే నోటీసు ఇవ్వండి, డిస్కస్ చేద్దాం....

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:- ఇప్పటికి ఇచ్చిన నోటీసులే చాలా ఉన్నాయి....

మిస్టర్ స్పీకర్:- ఇంకా 26 రోజులు ఉన్నాయి, మీరు ఇచ్చిన నోటీసులన్నీ చర్చకు పెడతాం, లేదా బడ్జెట్ డిస్కషన్ సందర్భంగా మీరు చెప్పవచ్చు.....

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:- ఇక కోల్డ్ స్టోరేజ్‌లో మిర్చిని నిలువ ఉంచుకొందామంటే అక్కడ అద్దె ఎక్కువగా ఉంది. ఈ సంవత్సరం రైతులు మిర్చిపై పెద్ద ఎత్తున అంటే ఎకరాకు 15 నుంచి 20 వేల రూపాయలవరకు పెట్టుబడి పెట్టారు. అయితే అధిక వర్షాలవల్ల, పురుగులవల్ల మిర్చి పంటకు నష్టం జరిగింది. గుంటూరు జిల్లాలో చాలా మంది రైతులు ఆందోళన చేస్తున్నారు, అదేవిధంగా కృష్ణా జిల్లాలో కూడా చాలా మంది రైతులు ఆందోళన చెందుతున్నారు. వచ్చిన పంటకు కూడా గిట్టుబాటు ధర వచ్చేట్లు అధికారులు చర్య తీసుకోకపోతే రైతులను ఏవిధంగా కాపాడతారు? రైతులకు ఉపయోగపడే విధంగా మార్కెట్‌ను రెగ్యులేట్ చేయలేని పరిస్థితి ఉంది. ఇదివరకు గడ్డి అన్నారం పండ్ల మార్కెట్లో ఏవిధంగా దోపిడీ జరుగుతోందో మంత్రిగారిని తీసుకువెళ్లి మాపించినా ఇప్పటివరకు ఎలాంటి చర్యా తీసుకోలేదు. ఇప్పుడు మహబూబ్ మాన్షన్ కూడా అదే పరిస్థితిలో ఉంది. దీనిమీద చర్య తీసుకోకపోతే రైతుల ఆందోళన తీవ్రం కావడమేకాక వారు ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి కూడా వస్తుంది. అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అందువల్ల ప్రభుత్వం వెంటనే స్పందించి మిర్చి ధరను నిలబెట్టాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అంతేకాకుండా కొనుగోలుదారులు చెక్‌పట్టాలు కాకుండా ప్రైవేటు రసీదులను ఇస్తున్నారు. కమీషన్‌ను 2 పర్సెంట్ వసూలు చేసేది వుండగా 8 పర్సెంట్ వసూలు చేస్తున్నారు.

(శ్రీ ఎన్. నరసింహారెడ్డి ప్రైవేటు రసీదులను గౌరవ స్పీకర్‌గారికి అందజేసారు)

శ్రీ వై. ఎల్లారెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు నోట్ చేసుకొన్నాను, తగిన చర్యలు తీసుకొని వారికి తెలియజేస్తాను.

(ఈ సందర్భంలో శ్రీ ఎన్. రాఘవరెడ్డి, శ్రీ ఎన్. నరసింహారెడ్డి, శ్రీ జె. రంగారెడ్డి తదితర గౌరవ సభ్యులనుంచి అభ్యంతరం)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఎప్పుడు చర్య తీసుకొంటారు?

మిస్టర్ స్పీకర్:- టీరో అవర్‌లో మీరు రెయిష్ చేసారు, మంత్రిగారు ఇంకా చెప్పేది ఏమీ లేకుంటే ఐ కాంట్ హెల్ప్....

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:- రైతులను దోపిడీ చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:- టీరో అవర్‌లో ఎట్లా డిమాండ్ చేస్తారు. (మంత్రిగారిని ఉద్దేశించి) You send answer within a week or you discuss with the Members outside the House.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:- వెంటనే చర్య తీసుకోవాలి....

Mr. Speaker:- I cannot help. You cannot demand all these things. you have to understand. We are following certain procedure. You cannot prolong and you cannot demand. You cannot prolong the proceedings of the House. You discuss with the Minister in his Chamber. Let us follow the procedure.

శ్రీ వై. ఎల్లారెడ్డి:- తీసుకోవలసిన చర్యలు తీసుకొని వారికి తెలియజేస్తాను.

Mr. Speaker:- Yella Reddy garu, you send reply within seven days to the Member.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:- ఇప్పటికి ఒప్పుకొన్నవాటికే దిక్కులేదు, వారం రోజులలో ఎప్పుడు చెపుతారు, రైతులకు రిలీఫ్ ఎప్పుడు వస్తుంది?

మిస్టర్ స్పీకర్:- మనం కూర్చుని వారం రోజులు కూడా లేదు. ప్రొసీజర్‌ను ఫాలో అవుదాం....Everybody has got his own point of view. I cannot help.

(అంతరాయం)

11·10 ఉ· శ్రీ పి· రామస్వామి:– అధ్యక్షా, ఇది హోమ్ మినిస్టర్‌గారికి సంబంధించింది· ఆయన లేరు· కాబట్టి తమరిద్వారా తెలియజేసేది ఏమిటంటే ఈ నెల 14వ తేదీన ఆదివారం, మహాశివరాత్రి పర్వదినాన జరిగిన సంఘటన· పేదరికాన్ని రూపుమాపుతాం, పేదలను ఆదుకొంటాం అని ప్రభుత్వం అంటూ ఉంటుంది· మహాశివరాత్రి పర్వదినాన, ఆదివారంనాడు ఉదయం గం· 7·30 ని·లకు హైదరాబాదు కలెక్టర్, మన పోలీసు యంత్రాంగం కుమ్మక్కయి అక్కడున్న గుడిసెవాసులను పందుగ చేసుకోనివ్వలేదు· 400 మంది గిడిసెవాసులపై నానాభీభత్సాన్ని సృష్టించారు సంఘ వ్యతిరేక శక్తులు కూడా సృష్టించలేని భీభత్సాన్ని వారంతా సృష్టించారు· ఈ ప్రభుత్వ యంత్రాంగం అటువంటి భయానక వాతావరణాన్ని నెలకొల్పింది· వారంతా పేదవారు· రాత్రి వండుకున్న అన్నాన్ని కూడా వారంతా పడవేశారు· పిల్లలపిడిగా, ఆడవారు, పిల్లలు అనే విచక్షణ లేకుండా ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించారు· నాకు అక్కడి నుండి ఫోన్ వచ్చింది, నేను వెళ్లి పరిస్థితి చూసాను·

నేను అక్కడికి వెళ్లి ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారికి తెలుపుతాను, మీరంతా రండి అని చెప్పి నేను ముఖ్యమంత్రిగారి ఇంటికి వెళ్లాను· వారంతాకూడా వచ్చారు· ముఖ్యమంత్రిగారితో మాట్లాడి చెప్పాము· వారు ఈ గుడిసెవాసుల విషయం అంతా విన్నారు· వారి దృష్టికి అంతా తీసుకువెళ్లాము· ముందుగా వారు మీటింగ్‌లో ఉండి కొంచెంసేపు ఆగమన్నారు· తరువాత విన్నారు· ఇంతలోపు గుడిసెవాసులు బాధ భరించలేక అక్కడికి వచ్చారు· వారు ముఖ్యమంత్రి నివాస స్థానానికి కొద్ది దూరంలో ఆగారు· అక్కడ పోలీసులు ఉన్నారు· వారంతా ముఖ్యమంత్రిగారికి తమ బాధను చెప్పుకోవడానికి వచ్చారు· అరాచకానికి రాలేదు· వారు గొడవ చెయడానికి రాలేదు· బాధ చెప్పుకోవడానికి వచ్చారు· పోలీసు యంత్రాంగం అప్పటివరకూ బాగానే సైలెంట్‌గా ఉన్నారు· ముఖ్యమంత్రిగారు ఇంటర్వ్యూ ఇచ్చారు· అక్కడంతా గుడిసెవాసులు, మా పార్టీ కార్యకర్తలు ఉన్నారు· వేను ఒక్కణ్ణే వెళ్లడం జరగలేదు· బద్దం బాల్‌రెడ్డిగారు గోదావరి జిల్లాలకి సంబంధించి సమావేశానికి వెళ్లవలసి వచ్చిందని, వారు లేరని నేను వెళ్లాను· ముఖ్యమంత్రి అందరిని తీసుకురమ్మన్నారు· అక్కడున్న 8 మందిలో అశోక్‌కుమార్‌గారు ఉన్నారు· ఆయన అడ్వకేట్, బి·జె·పి· కార్యకర్త· అందరం వెళ్లి ముఖ్యమంత్రికి చెప్పాము·

ముఖ్యమంత్రిగారు స్పందిస్తూ, బాధ పడవలసిన అవసరంలేదు· జరిగిన విషయం గురించి కలెక్టర్‌తో మాట్లాడతాను· అందరికీ న్యాయం చేయిస్తాను అని వారు చెప్పిన తరువాత మేము బయటకు వచ్చాము· గుడిసెవాసులకు ముఖ్యమంత్రిగారి స్పందన వినిపించిన తరువాత వారంతా సైలెంట్‌గా వేరే రోడ్డుద్వారా వెళ్లిపోయారు· వారంతా వెళ్లిన తరువాత నేను వెళ్లిపోయాను· ఆదివారం, మహాశివరాత్రి పర్వదినాన గుడిసెలను పడగొట్టవలసిన పరిస్థితి ఎందుకు వచ్చింది? 8 గుడిసెల ప్రక్కనే నాలుగైదు అంతస్తులు కడితే, ఆ బిల్డింగ్స్ జోలికి వెళ్లకుండా ఈ గుడిసెవాసులజోలికి ఎందుకు రావాలి· పేదవారికి ఇల్లు కట్టించి ఇవ్వవలసిన స్థితిలో ఇలా చేయడం ఎంతవరకూ సమంజసం?

మిస్టర్ స్పీకర్:– అమానుల్లాఖాన్‌గారూ·····

(అంతరాయం)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్ష.....

(అంతరాయం)

అధ్యక్ష, నేను జరిగిన వాస్తవాలు చెబుతూ ఉంటే మీరు ఇలా చేస్తే ఎలా? కాంగ్రెస్ పార్టీవారు అరగంట సమయం వృధా చేస్తే ఫలమేమీ అనరు. వారికి మెజారిటీ ఉందనా, మేము మాట్లాడితే మాకు ఇవ్వడం లేదు. వాస్తవాలు చెబుతున్నాము. అనవసర విషయాలు చెప్పడం లేదు. జరిగిందే చెబుతున్నాము.

ఆదివారం రోజు, మహాశివరాత్రిరోజు కలెక్టర్, పోలీసు యంత్రాంగం పేదవారి ఇండ్లకి వెళ్లవలసిన అవసరం ఉందా? పేదవారికి అన్నీ చేస్తున్నాము అంటూ వారికి అనాడు అలా చేయడం ఎంతవరకు న్యాయమో ఈ హౌస్‌లో తెలియ చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది. నేను ముఖ్యమంత్రిగారికి రిప్రెజెంటేషన్ ఇచ్చాను. అనాడు ఆరుగురు కార్యకర్తలను అరెస్ట్ చేశారు. ఒక పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ స్థలం వస్తే, వేరొక పోలీస్ స్టేషన్‌లో వీరిని పెట్టవలసిన అవసరం ఏమిటి? సంఘ వ్యతిరేక శక్తులు కావు. ఎందుకు అలా పెట్టారు? వారిని కోర్ట్ రిమాండ్‌కు తీసుకువెళతారా? అసలు ఏమి జరిగిందో ప్రజల బాధలను ముఖ్యమంత్రిగారికి, రెవెన్యూ మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లవలసిన పరిస్థితి ఉంది. ఈ ప్రజాస్వామ్యంలో పేదవారిని ఆదుకొంటున్నాము, చేస్తున్నాము అని అంటూ, ఇటువంటి కేసులు పెట్టడం ఎంతవరకూ సమంజసం? నీతి, నియమము, న్యాయం, ధర్మం ఉండాలి. సోషల్ జస్టీస్ ఉండాలి. ఈ కేసులు ఉపసంహరించుకోవాలి.

అక్కడ ఉన్న గుడిసెవాసులు కూలి చేసుకునేవారు. వారికి పట్టాలు ఇచ్చి ఇళ్లు కట్టించాలని తమద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అంతేకాకుండా పెట్టిన కేసులు ఉపసంహరించుకోవలసిన అవసరం ఉంది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– గౌరవ సభ్యులు జరిగిన సంఘటనలు అన్నీ చెప్పారు. నేను చెప్పేది ఏమీలేదు, అన్నీ నోట్ చేసుకున్నాను.

(అంతరాయం)

శ్రీ పి. రామస్వామి:– నోట్ చేసుకున్నాను. తెలియ చెబుతాము అని చెప్పడం కాదు. దీనికి సమాధానం చెప్పవలసిన బాధ్యత వారి మీద ఉంది. అడిగిన దానికి హోమ్ మినిస్టర్ చెప్పవలసిన పరిస్థితి ఉంది. ఊరికే నోట్ చేసుకున్నాము అనడం ఏమిటి?

శ్రీ పి. అశోకగజపతిరాజు:– అధ్యక్ష, ఇది జీరో అవర్ మెన్షన్. 3 నిమిషాల్లో గౌరవసభ్యులు మెన్షన్ చేయాలి. ఆరోపణలు లేకపోతే 7 రోజులలో సంబంధిత మంత్రిగారి నుండి సమాధానం రావాలి. అది ఎవరూ పాటించడంలేదు.

మిస్టర్ స్పీకర్:– అధికారపార్టీవారు కూడా పాటించడంలేదనేది వస్తుంది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– వారంతా ముఖ్యమంత్రిగారిని కలవాలని వెళితే ఎందుకు అరెస్ట్ చేశారు? సంబంధిత ఎస్.ఐ.ని, సి.ఐ.ని సస్పెండ్ చేయమనండి. ఒక ముఖ్య మంత్రిని కలవడానికి వెళితే ఇదా పరిస్థితి? కాబట్టి వెంటనే చర్య తీసుకోమనండి.

మిస్టర్ స్పీకర్:– జీరో అవర్‌లో జవాబు రాదు.....

శ్రీ పి. రామస్వామి:– సి.యం.సి. కలవకూడదు, కలవడానికి వెళితే అరెస్ట్ చేస్తారని మీరు రూలింగ్ ఇవ్వండి.....

మిస్టర్ స్పీకర్:– మీరు వేరే ఫార్మ్‌లో రండి. ఇది జీరో అవర్....

శ్రీ పి. రామస్వామి:– సి.యం. దగ్గరకు వెళితే అరెస్ట్ చేస్తామని, కేసు పెడతారని మీరు రూలింగ్ ఇవ్వండి....

మిస్టర్ స్పీకర్:– మీరు వేరే ఫార్మ్‌లో రండి. నోటీస్ ఇవ్వండి. అడ్మిట్ చేస్తాను.

11-20
ఉ.

شری محمد امان اللہ خان:۔ ھاؤزنگ منسٹر صاحب اچھی طرح سے اردو سمجھتے ہیں اس لئے میں اردو میں سوال کرونگا۔ چادر گھاٹ پولیس اسٹیشن کے قریب کمل ٹاکیز کے پاس لوگ ۵۰ سال سے کاروبار کررہے تھے۔ ان لوگوں کا وہاں پر ۵۰ سال سے قبضہ تھا۔ وہ ایک مارواڑی کے کرایہ دار تھے۔ ۱۹ فروری کو کلکٹر حیدرآباد اور ھاؤزنگ بورڈ کے لوگ پولیس جمعیت کے ساتھ وہاں پر آئے اور ان دوکانات کو توڑدیا۔ قدیر صاحب کی ایک الماری کی دوکان تھی۔ قمر احمد صاحب کی پتھر کی دوکان تھی۔ یہ لوگ تقریباً وہاں پر ۵۰ سال سے کاروبار کررہے تھے۔ ان لوگوں کو کوئی نوٹس نہیں دی گئی بغیر ان کے علم و اطلاع ان لوگوں کے دوکانات کو توڑ دیا گیا۔ ھاؤزنگ بورڈ اور مارواڑی ملکر ان سب دوکانات کو توڑنے لگوادیا۔ اسکی وجہ سے سارے مسلمانوں کے کاروبار ختم ہوگئے اور کئی لوگ بیروزگار ہوگئے۔ اگر حکومت مسلمانوں کے ساتھ واقعی ہمدردی رکھتی ہے تو انھیں دوبارہ پھر دوکانات اور ان کے قبضہ میں جو زمینات تھے واپس کردینا چاہئے تاکہ وہ اپنے کاروبار پھر سے شروع کرسکیں۔ یہ لوگ ھاؤزنگ بورڈ کے بھی کرایہ دار بننے کیلئے تیار ہیں۔ حکومت کو چاہیئے کہ مسلمانوں کے ساتھ انصاف کرے۔

Sri Asaduddin Owaisi:- Sir, I had gone over that place. I got myself arrested with regard to that incident. So, I have also a right to speak.

(Inturruptions)

శ్రీ వి. శ్రీనివాసరెడ్డి (బాన్సువాడ):- అధ్యక్షా, కోర్టు ఆదేశాలవల్ల వర్యలు తీసుకోవడం జరిగింది. దానిని పరిశీలించి, అక్కడ ఉన్న పరిస్థితినిబట్టి వారికి న్యాయం చెయ్యడం జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- మీటింగ్ పెట్టమనండి.

Mr. Speaker:- You cannot interfere right now. You will also get an opportunity. Then you can explain the things. Please resume your seat.

Sri Mohd. Amanullah Khan:- Sir, the Government has to take action on this.

Mr. Speaker:- You cannot compel the Government like that. It is left to hem whether to take or not to take action. Please resume your seat.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):- 50 సంవత్సరాలనుంచీ అక్కడ ఉన్న వారికి కోర్టు ఆర్డర్స్ ఏమిటి? నోటీసులు ఏమిటి? హౌసింగ్ బోర్డుకు తెలుసు. అందరినీ పిలిచి మీటింగ్ పెట్టమనండి.

మిస్టర్ స్పీకర్:- నోటీస్ ఇవ్వవచ్చు. నోటీస్ ఇవ్వండి. వోస్ట్ చేస్తాను.

Sri Asaduddin Owaisi:- Sir, I too got arrested in this matter. Let me allow to say something on this.

Mr. Speaker:- You can utilise Zero Hour for this. I have no objection for that.

Sri Asaduddin Owaisi (Charminar):- Sir, in Sadasivapet Mandal of Medak dist. there is one place called Atmakur. A poor person by name Moinuddin is living there. Sir, it is a fit case and deserves help from the Government. Under Janmabhoomi, just for laying of a road the land of Moinuddin was forciably taken over. Sir, it is a small piece of land consisting of hundred mango trees and some tamarind and neem trees. Despie repeated protests from him the land has been taken away without paying any compensation to him. Sir, Moinuddin has complained to the local Member of Legislative Assembly, who assured that justice would be done to him. Moinuddin also lodged numerous complaints with RDO, MPDO etc. without any result. He is not against laying of the road under Janmabhoomi but it was very unfortunate that the same was done by forcibly taking his own land and without paying any compensation to him.

Sir, how can the Government take away somebody's land like that. Sir, this is very important issue. I request the Government hrough you to stop the work over there and hand-over the site to Mr. Moinuddin. Sir, according to original plan, the land supposed to be acquired was owned by the Sarpanch of that village. So, he has done this conspiracy and took away Moinuddin's land. My request to the Government is to immediaely stop the work in the said land and handover he same to Mr. Moinuddin. Sir, he is a poor person and cannot live without this piece of land.

Mr. Speaker:- Anything from the Government?

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి:- అక్కడ స్థల వివాదం మీద చాలా కాలంగా కోర్టులో పెండింగ్‌లో ఉంది. ఇటీవల కోర్టు ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకున్నాము. అయినప్పటికీ గౌరవ సభ్యులను పిలిచి, ఆ సమస్యను సాల్వ్ చేస్తాను.

Mr. Speaker:- Here, the issue is different. You please call a meeting on this with all concerned people and discuss.

Sri Asaduddin Owaisi:- Sir, this issue also pertains to Medak MLA. He is supposed to respond. He is not here now.

Mr. Speaker:- OK. Legislative Affairs Minister will note down the same.

Sri Asaduddin Owaisi:- Sir, he is just coming into the House. How can he respond?

Sri K. Vidyadhara Rao:- Sir, I had noed it down. I will do the necessary thing.

Mr. Speaker:- (addressing Sri Asaduddin Owaisi) You send the details to him. He will look into them.

శ్రీమతి ఎన్. లక్ష్మిపార్వతి:- అధ్యక్షా, ఇది అగ్రికల్చర్ మరియు ఇరిగేషన్ శాఖలకు సంబంధించిన సమస్య. రాయలసీమ వెనుకబడిన ప్రాంతాలలో ఒకటనేది మనందరికీ తెలిసిందే. నంద్యాల డివిజన్‌లో 80 శాతం మంది రైతులు అనేక అవస్థలు పడుతున్నారు. పూర్తిగా వర్షాధార భూములు ఉండడంవల్ల గత మూడు సంవత్సరాల నుంచీ అతివృష్టి, అనావృష్టిలతో వ్యవసాయం సరిగ్గా జరగక అనేక అవస్థలు పడుతున్నారు. దానికి సంబంధించిన రైతులు పది రోజుల నుంచీ రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. నంద్యాల, పాణ్యం, కోయిలకుంట్ల, బనగానపల్లిలో 80 శాతం మందికి తిండిలేని పరిస్థితి ఉంది. ఆ ప్రాంత అభివృద్ధికోసం శ్రీశైలం కుడి కాలువ పథకం చేపట్టి, ఆ కాలువ సక్రమంగా రైతులకు ఉపయోగించేలా చెయ్యాలి. గోరుగల్లు రిజర్వాయర్ గురించి ప్రభుత్వం 15.1.93న ఆమోదించింది. అప్పటి ప్రధాన పి.వి. నరసింహారావుగారు శంఖుస్థాపన చేశారు. ఆ శంఖుస్థాపన రాయి సమాధి రాయిగా ఇప్పటికీ మిగిలిపోయి ఉంది. ప్రభుత్వం వెంటనే గోరుగట్ల రిజర్వాయర్ నిర్మించాలి. ఆ ప్రాంత రైతులకు కొంత వెసులుబాటు జరుగుతుంది. పూర్తిగా బీదరికంతో బాధ పడుతున్న వారికి న్యాయం చెయ్యాలంటే, ప్రభుత్వానికి వారు కూడా కొన్ని సూచనలు చేశారు.

తుంగభద్ర రిజర్వాయర్ నుంచి కె·సి· కెనాల్‌కు 10 టి·ఎం·సి· వాటర్ వస్తుంది· అది సక్రమంగా రావడంలేదు· సక్రమంగా వాటర్ వచ్చేటట్లు ప్రభుత్వం చేస్తే రైతులకు ఎంతో ఉపయోగం ఉంటుంది· ఇటీవల చెన్నయ్‌కి తెలుగుగంగ ద్వారా నీరు ఇస్తున్నారు· ఆ వాటర్‌తో చెరువులు నిండితే ఆ ప్రాంత రైతులయొక్క బీదరికాన్ని పారద్రోలే అవకాశం ఉంటుంది· అక్కడ పాణ్యం స్పిన్నింగ్ మిల్లులు, నంద్యాల సహకార చక్కెర ఫ్యాక్టరీలున్నాయి· వాటిలో రైతుల షేర్స్ ఉన్నాయి· రెండిటినీ మూసివేశారు· అటు పంటలు లేవు, ఇటు ఫ్యాక్టరీలు మూసివేస్తే పరిస్థితి ఎట్లా ఉంటుందో ప్రభుత్వం నిష్పక్షపాతంగా ఆలోచించవలసిన విషయం· రెండు మిల్లులు తెరిపిస్తే, రైతులకు, కార్మికులకు కూడా వెసులుబాటు ఉంటుంది· వ్యవసాయ బావులకు కరెంటు లేదు·

11·30 ఉ· శ్రీ కె· విద్యాధరరావు:– జీరో అవర్ అంటే ఓన్లీ వన్ ఇస్యూ గురించే చెప్పాలి సర్·

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి:– రైతుల సమస్యలగురించే చెబుతున్నాను సర్· నా నుండి సబ్జెక్టు డైవర్ట్ కావడంలేదు· ఒకటే ఇస్యూ అంటే అన్నం గురించి మాట్లాడుతుంటే అన్నం ఒక్కటే తినరు కదా? అన్నంలోకి కూర, మిగతావి కూడ ఉండాలి కదా; అందుచేత రైతులు ఎదుర్కుంటున్న సమస్యల గురించి చెబుతున్నాను· కె·సి· కెనాల్‌కు రిజర్వాయర్ నుంచి 10 టి·ఎమ్·సి· రప్పించి చెరువులకు మళ్లించి రైతులకు నీరు అందిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను· వారు నంది రైతు సమాఖ్య పేరుతో 10 రోజుల నుంచి అక్కడ నిరాహార దీక్ష చేస్తున్నారు·

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– గౌరవ సభ్యురాలు లక్ష్మీపార్వతిగారు ఇరిగేషన్, ఇండస్ట్రీస్, పవర్ అన్నిటి గురించి చెప్పారు· ఇరిగేషన్‌కు సంబంధించి వారం రోజుల్లో డీటెయిల్స్ తెప్పించుకుని చర్యలు తీసుకుని వారికి తెలియజేస్తాను·

శ్రీ గద్దె బాబూరావు:– అధ్యక్షా, మీ ద్వారా 'హోం మినిస్టర్‌గారికి తెలియజేస్తున్నాను· 16వ తేదీ రాత్రి 10 గంటలకు కర్నూలు వైపే మీద 189 కి·మీ· వద్ద ఒక అంబాసిడర్ కారు యాక్సిడెంట్‌కు గురి అయింది· కేశవ చౌదరి, అతని డ్రైవర్ స్పాట్‌లో చనిపోయారు· అదే కి·మీ· వద్ద అతని ఓన్ బ్రదర్‌కు లాస్ట్ యాక్సిడెంట్ అయి చనిపోయాడు· ఈరోజుకు అది బ్లైండ్ కాలేదు· లాస్ట్ యర్ జరిగిన సంఘటనలో కూడ ఒక సూట్‌కేస్ పోయింది· ఇప్పుడు కూడ సూట్‌కేస్ పోవడం జరిగింది· దానిలో చాలా ఇంపార్టెంట్ డాక్యుమెంట్స్ ఉన్నాయి· వారు నాకు దగ్గర బంధువులు· అసలు ఈ యాక్సిడెంట్స్ ఎవరైనా కావాలని చేస్తున్నారా, ఫీమిటీ అన్నదిసి·బి సి ఐ·డి ఎంక్వయిరీ జరిపించాలని కోరుతున్నాను· దానికి సంబంధించి పేపర్లు మంత్రిగారికి పంపిస్తున్నాను· యాక్సిడెంట్ అయిన కారులో ఒక ప్రెస్ కరెస్పాండెంట్ ఉన్నారు· అతను ఇంకా స్పృహలోకి రాలేదు· వస్తే వివరాలు తెలీసేవి· యాక్సిడెంట్ లారీ చేసిందా, లేక వేరే వెహికిల్ చేసిందో తెలియదు· అనుకోకుండా రెండు యాక్సిడెంట్స్ ఒకేచోట కావడం అనుమానంగా ఉంది·

యాక్సిడెంట్ చేసిన వెహికల్స్ బ్యాక్ కావడంలేదు. అంబాసడర్ కారు నెంబరు 4356. నేను పంపుతున్న వివరాలు తీసుకుని త్వరలోనే ఆ మిస్టరీని తొలగించాలని కోరుతున్నాను. ఆ కుటుంబానికి తీరని అన్యాయం జరిగింది. కనుక వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను.

(పేపర్లు గౌ. సభాపతికి అందచేయడమ్మైనది)

శ్రీ ఎ. మాధవరెడ్డి:– బాబూరావుగారు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. తగిన చర్య తీసుకుంటాను.

శ్రీ డి. అచ్యుతరామయ్య (ఇచ్ఛాపురం):– అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా, ఇచ్ఛాపురం నియోజకవర్గం, కవిటి మండలం ఇద్దివానిపాలెం గ్రామంలోకి సముద్రపు అలలు వచ్చి సుమారు 7, 8 ఇళ్లు కొట్టుకు పోయాయి. దాని మీద గవర్నమెంట్‌కు తెలియ పరచడమ్మైనది. డి.డి.ఆర్.సి. మీటింగ్‌లో కూడా రెయిజ్ చేసి చెప్పాము. నీరు రాకుండా చర్యలు తీసుకోమని కోరాము. ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. పంచాయతీ రాజ్ మినిస్టర్‌గారికి చెప్పాము. ఎం.పి., కళా వెంకట్రావ్‌గారు రూ. 10 వేల నిధులు ఇచ్చారు. ఇమీడియట్‌గా గ్రామానికి ప్రొటెక్షన్ వాల్ కట్టాలి. ఇప్పటికే చాలా ఇళ్లు పడిపోయాయి.

డా. కోడెల శివప్రసాదరావు:– నోట్ చేసుకున్నాను. పరిశీలిస్తాను.

శ్రీ పి. పురుషోత్తమరావు (సిర్పూర్):– సర్. నా నియోజక వర్గంలో నెల రోజుల క్రిందట ఒక ఘోర దుర్ఘటన జరిగింది. మనం ఎప్పుడూ, ఎక్కడా కూడ చూడనటువంటి సంఘటన. నికిందరాబాద్ – ఢిల్లీ రూపత్ కాగజ్‌నగర్‌కు 5 కి.మీ. దూరంలో రోడ్‌లో ఎంపల్లి క్రాస్ రోడ్ దగ్గర బంగ్లాదేశ్ నుంచి వచ్చిన కాందిశీకుల యొక్క పశువులు రైల్వే గేట్‌వద్ద దాటుతూ చనిపోయాయి. వాచ్‌మన్ ఒకటే వైపు గేటు మూయడంవల్ల పాడి గేదెలు, అవులు, వ్యవసాయపు పశువులు రోడ్ క్రాస్ చేస్తుండగా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఆ పశువులను కొట్టుకుంటూ ఒక కి.మీ. దూరం వరకు ఈడ్చుకు పోయింది. సుమారు 100 పశువులు చనిపోయాయి. ఆ పరిస్థితి చూస్తుంటే ఎంతో బాధ వేసింది. రైల్వే డిపార్ట్‌మెంట్ వారికి మేము చెప్పాము. ఆ ప్రాంతంలో అటువంటి ఘోరం ఎప్పుడూ చూడలేదు. ఎంతో హృదయ విదారకంగా ఉంది. 100 పశువులు చనిపోయి కిలోమీటర్ దూరంవరకు ఆ మృత కళేబరాలు పడి ఉన్నాయి. ఒక్కో పశువు పదివేలు, 15 వేలు రూపాయల ఖరీదు చేసేవి ఘోరంగా చనిపోయాయి. రెవిన్యూ డిపార్ట్‌మెంట్ వారికి, పంచాయతీరాజ్ వారికి చెప్పాము. కలెక్టర్ గారికి పశువులు చనిపోయినందుకు కాంపెన్సేషన్ గురించి పంపితే రైల్వే క్రాసింగ్‌వద్ద యాక్సిడెంట్ కాబట్టి కేంద్ర ప్రభుత్వం అన్నారు. వాచ్‌మన్‌ను సస్పెండ్ చేశారు. నెలపైన అయింది. ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వలేదు. నేను మీ ద్వారా కోరుతున్నాను. రెవిన్యూ మినిస్టర్‌గారికి సంబంధించి ఉంది. ఫైనాన్స్ మినిస్టర్‌గారు ఇక్కడ ఉన్నారు. బెంగాలీ కాందిశీకులు. బీదవారు. బంగ్లాదేశ్

నుంచి వలస వచ్చారు· పాడి పశువులే ఆధారంగా బ్రతుకుతున్నారు· వారికి ఇప్పుడు జీవనోపాధిలేదు· బ్రతుకుతెరువు లేకుండా ఇబ్బంది పడుతున్నారు· తిండి లేక ఉన్నారు· ప్రభుత్వ సహాయంకోసం ఎదురు చూస్తున్నారు· కేంద్ర ప్రభుత్వం అని కాకుండా తగు నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇప్పించాలి· వంద పశువులు మరణించాయి· తప్పకుండా వారికి కాంపెన్సేషన్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇప్పించాలని కోరుతున్నాను· మనుషులు చచ్చిపోతే కాంపెన్సేషన్ ఇస్తున్నారు కాని పశువులు చనిపోతే ఇవ్వడంలేదు· తప్పకుండా చర్య తీసుకోవాలని కోరుతున్నాను·

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, I will bring the matter to the notice of my colleague for necessary action.

Mr. Speaker:- You also discuss the same with Railway Officials.

శ్రీ గుడిబండ వెంకటరెడ్డి (దుగ్గిరాల):- అధ్యక్షా, ఇది హాయ్యర్ ఎడ్యుకేషన్ మినిస్టర్‌గారికి సంబంధించిన విషయం· ఇంటర్‌మీడియట్ బోర్డుకు సంబంధించినది· శ్రీదేవి అన్న విద్యార్థినికి సెకండ్ ఇయర్ పాస్ అయినట్లుగా మార్క్స్ ఇచ్చారు· ఫస్టియర్ మార్క్స్ లేవు· పేపర్లు లేవన్నారు· మళ్లీ ఎక్జామ్స్ కూడా రాబోతున్నాయి· ఈ అమ్మాయి అనే కాకుండా కొన్ని వేల మంది విద్యార్థులు ఇలాంటి సమస్యలతో బాధపడుతున్నారు· చాలా మంది పిల్లలు పాస్ అయ్యారో లేదో తెలియక అయోమయ పరిస్థితిలో ఉన్నారు· అఫిషియల్స్‌తో మీటింగ్ పెట్టండి· అధికారులు ఏదీ చెప్పలేని స్థితిలో ఉన్నారు· కాంత మంది విద్యార్థులకు ఫస్టియర్ మార్క్స్ రాలేదు· కొంతమందికి సెకండియర్ మార్క్స్ రాలేదు· అధికారులను అడిగినా రెస్పాన్సిబిలిటీ లేకుండా, సమాధానం చెప్పలేకుండా ఉన్నారు· మళ్లీ ఎక్జామ్స్ కూడా రాబోతున్నాయి· పరీక్షలు వ్రాయాలో, లేదో అర్థం కాకుండా ఉంది· ఆ పేపర్లు పంపిస్తున్నాను·

(పేపర్లు గౌ· సభాపతికి అందచేసారు)

Smt. K. Prathibha Bdharathi:- Sir, certainly I will lok into the matter, and take necessary action.

ప్రకటనలు

1· శ్రీ ఎమ్· అంజనేయులు అరెస్టు మరియు విడుదల గురించి

Mr. Speaker:- I am to announce to the House that Sri M. Anjaneyulu, MLA, Pendurthi Constituency, was arrested at 11.30 a.m. on 17-2-1999 while organising picketing in front of MROs Office, Gajuwaka, Visakhapatnam, in protest of economic policies and price hike of essential commodities. Later he was released on bail on the same day.

2. శ్రీ సిఎస్. రాజేశ్వరరావు అరెస్టు మరియు విడుదల గురించి

Mr. Speaker:- I am to announce to the House that Sri Ch. Rajeswara Rao, MLA, Sircilla Constituency, was arrested while participating in "Jail Bharo" agitation on 28.2.1999, at Karimnagar Two town Police Station under Sec.151 Cr.P.C. He was later released on bail on the same day.

11.40 ఉ. Mr. Speaker:- The matter posted under Rule 304 is postponed at the request of the Members.

అర్జీల సమర్పణ

శ్రీ డి. వినమల్లయ్య:- అధ్యక్షా, తిమ్మాపూర్ మండలంలోని మొగిలిపాలెం గ్రామంలోని వనిగొండ స్వరూపాచారి ఒక పిటిషన్ యిచ్చారు. 15-2-99 తేదీనాడు వనిగొండ వెంకటయ్య అనే వ్యక్తిని పంచాయతీ సందర్భంగా బీజేపీ మెడమీద రాయితో (రాయితో) కొట్టగా, అయన చనిపోయారు. దానికి సంబంధించి పిటిషన్‌ను పంపుతున్నాను.

(పిటిషన్‌ను గౌ. సభాపతికి అందజేశారు)

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, స్పెషల్ టీచర్స్ 912 మంది కేవలం రూ.395 వేతనంతో పనిచేస్తున్నారు. వారికి సంబంధించి హామీలు యిచ్చారు. కానీ అమలు జరుగలేదు. వారు తమ రెగ్యులరైజేషన్‌కు సంబంధించి పిటిషన్ యిచ్చారు ఆ పిటిషన్ తమకు పంపుతున్నాను.

(పిటిషన్ గౌ. సభాపతికి అందజేసారు)

శ్రీ కె. రామకృష్ణ:- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ డ్రాయింగ్ అండ్ క్రాఫ్ట్ ఉపాధ్యాయుల సంఘం వారి పిటిషన్ యిది. వారు ఈనెల పదకొండవ తేదీ నుండి సెక్రటేరియట్ దగ్గర ధర్నా చేస్తున్నారు. ఇప్పుడు రాబోయే డి.యస్.సి.లో వారికి ప్రాధాన్యతను యిచ్చి, 5000 డ్రాయింగ్ అండ్ క్రాఫ్ట్ టీచర్స్ పోస్టులు ఖాళీగా వున్నందున ఆ ఖాళీలను భర్తీ చేయవలసిందిగా కోరుతున్నాను.

(పిటిషన్ గౌ. సభాపతికి అందజేసారు)

శ్రీ జులకంటి రంగారెడ్డి (మీర్యాలగూడ):- అధ్యక్షా, నేను కూడా రామకృష్ణగారు ప్రస్తావించిన అంశానికి సంబంధించి ప్రస్తావిస్తున్నాను. ఈ సమస్య చాలా తీవ్రంగా వుంది. ట్రైనింగ్ పొందిన వారు 30 వేలమందివరకు వున్నారు. 5 వేల పోస్టులు ఖాళీగా వున్నాయి. ట్రైనింగ్ పొంది కూడా వారు నిరుద్యోగులుగా వుండవలసిన పరిస్థితి ఏర్పడింది. 5 వేల పోస్టులను ఎందుకు భర్తీ చేయడంలేదు? ఈ మధ్య టీచర్స్ పోస్టులను చాలావరకు భర్తీ చేశారు. వీరి పోస్టులను భర్తీ చేయకపోవడంవల్ల గత వారం రోజులుగా వారు ఆందోళన చేస్తున్నారు. ఈరోజు పెద్ద ఎత్తున ఇందిరా పార్కు వద్దకు వారంతా ర్యాలీగా వచ్చారు. ఈ సమస్యను తీవ్ర సమస్యగా గుర్తించవలసిందిగా కోరుతున్నాను.

వీరిలో కొంతమందికి ఏజ్ బార్ కావడం జరుగుతోంది. వేరే పనులు చేసే పరిస్థితిలేదు. వారంతా చాలా ఆందోళనగా వున్నారు. వారి పిల్లలు కూడా పెళ్లిళ్లకు ఎదిగి వున్నారు. ఈ సమస్యను త్వరగా పరిష్కారం చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలి. గత సమావేశాల్లో కూడా సభ్యులు ఈ సమస్యను లేవనెత్తడం జరిగింది. పిటిషన్స్ కమిటీకి పిటిషన్స్ కూడా యిచ్చాము. అయినప్పటికీ, ఇప్పటివరకు ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకోలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం జాప్యం చేయకుండా వెంటనే పరిష్కారం చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– గవర్నర్‌గారి ప్రసంగంపై చర్చ తీసుకుందాం.

శ్రీ మసాల ఈరన్న (అలూర్):– అధ్యక్షా, పిటిషన్‌ను సమర్పిస్తాను. నాకు అవకాశం యివ్వండి.

అధ్యక్షా, ఈ నెల ఫిబ్రవరి 8వ తేదీనాడు నన్ను డిగ్రీ కళాశాల గేటు ముందు నిలబెట్టి అవమానం చేశారు. ప్రివిలేజ్ నోటీసు యిచ్చాను పిటిషన్ కూడా సమర్పిస్తాను.

మిస్టర్ స్పీకర్:– ప్రివిలేజ్ నోటీసు నా దగ్గర వుంది. పిటిషన్ యివ్వండి.

శ్రీ మసాల ఈరన్న:– ఏడవ తేదీనాడు మాదిగ వాళ్లకు యివ్వవలసిన సీటు యివ్వకుండా క్రిస్టియన్స్‌కు మాత్రమే అని అన్నారు 46 నిముషాలు నన్ను గేటు బయట నిలబెట్టి మాట్లాడి అవమానం చేశారు. దానికి సంబంధించి పోలీసు రిపోర్టు యిచ్చాను. యఫ్ఐఆర్ నం.26గా అది నమోదైంది. నరేష్ సన్ ఆఫ్ జార్జ్, సత్యవాణి డాటర్ ఆఫ్ జార్జ్, సుధారాణి, డాటర్ ఆఫ్ జార్జ్, సుజాత డాటర్ ఆఫ్ జార్జ్ అని యస్.సి. సర్టిఫికేట్స్ తీసుకున్నారు.

మిస్టర్ స్పీకర్:– పిటిషన్ పంపించండి.

శ్రీ మసాల ఈరన్న:– హైకోర్టు రిట్‌లో కూడా వారికి సంబంధించి కేసు వుంది. ఒంగోలులో కాలేజ్ పెట్టినా, గిద్దలూరులో కాలేజ్ పెట్టినా బోగస్ సర్టిఫికేట్లతో వస్తారు. డూప్లికేట్ సర్టిఫికేట్స్ తీసుకుంటారు. రికార్డులన్నీ తీసుకువచ్చాను. నన్ను అవమానం చేసిన సంఘటనకు సంబంధించి పోలీసులు యింకా యాక్షన్ తీసుకోలేదు. దయచేసి నాకు వ్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– పిటిషన్ యివ్వండి. పిటిషన్స్ కమిటీకి పంపుతాను.

శ్రీ మసాల ఈరన్న:– ప్రివిలేజ్ నోటీసు కూడా యిచ్చాను. పోలీసులు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఐ.జి.పి.కి, డి.ఐ.జి.కి. చెప్పినా ప్రయోజనం లేకుండా వుంది.

మిస్టర్ స్పీకర్:– వి· రామయ్యగారూ, గవర్నర్‌గారి ప్రసంగంపైన మాట్లాడండి·

శ్రీ మసాల ఈరన్న:– నాకు న్యాయం· చేయవలసిందిగా కోరుతున్నాను· యం·ఆర్·వో· నుండి దొంగ సర్టిఫికేట్లు తీసుకొని దళితుల ముసుగు వేసుకొని ఆ సీట్స్ కూడా కొందరు కాజేస్తున్నారు· ఆధారాలు లేకుండా నేను అసెంబ్లీలో రెయిజ్ చేయను· నన్ను బజారులో నిలబెట్టి అవమానం చేశారు· నాకే యింత అవమానం జరుగుతే సామాన్యుల పరిస్థితి ఏమిటి?

(పిటిషన్ గౌ· సభాపతికి అందజేయడం జరిగింది)

మిస్టర్ స్పీకర్:– ప్రివిలేజ్ నోటీస్ ఎగ్జామిన్ చేయిస్తాను· పిటిషన్ను కమిటీకి కూడా పంపుతాను·

గవర్నర్‌గారి ప్రసంగంపట్ల కృతజ్ఞతా ప్రతిపాదనపై చర్చ మరియు ముఖ్యమంత్రి ప్రత్యుత్తరము

శ్రీ పాటూరు రామయ్య (నిడుమోలు):– అధ్యక్షా, గవర్నర్‌గారు సుదీర్ఘ ప్రసంగం చేశారు· గవర్నర్‌గారి ప్రసంగం అంటేనే ప్రభుత్వ విధానాలు, ఆలోచనలు వ్యక్తీకరించేదని మనందరికీ తెలుసు· ఇప్పుడు మన ముందు గవర్నర్‌గారి ప్రసంగం వుంది· ఇది కేవలం ప్రజలను ఒక ఊహాలోకంలో విహరింపజేసేదిగా వుంది· రాష్ట్రంలోని అణగారిన ప్రజల అవసరాలను గాని, వారి సమస్యలను గాని పట్టించుకోకుండా కేవలం ధనికవర్గాలను, అంతర్జాతీయ వ్యాపారులను, గుత్తాధిపతులను సంతృప్తిపరచేదిగా ఈ ప్రసంగం వుంది·

సంక్షేమ పథకాలు వున్నాయి· వాటితోనే దారిద్ర్యం అంతా పూర్తిగా నిర్మూలించ బడుతుందనేది నా అభిప్రాయం కాదు· కానీ కాస్త ఉపశమనం కలిగించే పథకాలు యివి· ఈ పథకాలను కూడా పాక్షికంగా అమలుజరుపుతూ, వాటిని భూతద్దంలో చూపించి 'మేము పేదలకోసం వున్నాము' అని భ్రమలు కల్పించడానికి ఈ ప్రసంగంలో ప్రయత్నం చేశారు· ఈ విషయం అందరూ గమనించాలని మనవి చేస్తున్నాను· దురదృష్టవశాత్తు మన ప్రజలయొక్క జీవన·స్థితిగతులను ఈ యొక్క గవర్నర్‌గారి ప్రసంగంలో ప్రతిబింబించలేదు· పేద, మధ్యతరగతి ప్రజలయొక్క సమస్యలపట్ల కనీసం ప్రభుత్వ వైఖరి ఏమిటో కూడా ఈ ప్రసంగంలో స్పష్టంగా వ్యక్తీకరించలేదు·

అధ్యక్షా, ప్రసంగంలో మానవ వనరుల సిద్ధాంతం ఒకటి చెప్పారు· చాలా చక్కగా చెప్పారు· గవర్నర్‌గారి ప్రసంగంలోని రెండవ పేజీలోని ఒకటవ పేరా చూడండి· "మానవవనరుల వికాసం, ప్రాకృతిక వనరుల స్వీకరణ విధానం, పునరుత్పాదకత, ఉపాధికల్పన, ప్రజలందరి సంపూర్ణ భాగస్వామ్యంతో నెరవేరాలనేది మన అభివృద్ధి సిద్ధాంతం". అని చెప్పారు· అదీ ఒక వ్యూహంగా పెట్టుకున్నారు· ఈ సిద్ధాంతం కనుక

ఆచరణలోకి వస్తే సంతోషించకుండా వుండేవారు ఎవరుంటారండీ? ఇది ఆచరణలోకి రాదు. వారు ఆచరణలోకి తేలేరు. ఎందుకంటే మానవవనరుల వికాసానికి అవరోధంగావున్న సమస్యలను పరిష్కారం చేసే పద్ధతిలో వారు లేరు.

ముఖ్యంగా సాంకేతిక విద్య కానివ్వండి, ఉన్నత విద్య కానివ్వండి ఏవీ ప్రజలకు అందుబాటులోలేకుండా మానవ వనరులనేవి ఎట్లా అభివృద్ధి చేస్తారో నాకు అర్థం కాకుండా వుంది. ఉన్నత విద్యను కూడా ప్రైవేటీకరిస్తామని అన్నారు. ఫీజులు విపరీతంగా పెంచుతున్నారు. ఇంకా పెంచాలని అంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మానవ వనరులను ఏవిధంగా అభివృద్ధి చేస్తారో అర్థం కాకుండా వుంది. ప్రధానంగా వ్యవసాయం అభివృద్ధి
11.50 కాకుండా మానవవనరులు ఎట్లా అభివృద్ధి చెందుతాయో అర్థంకాకుండా వుంది.
ఉ. నదీ జలాల వినియోగం ప్రస్తావనే ఈ ప్రసంగంలో లేదు. ఏవిధమైన ప్రస్తావన లేకుండా, నదీ జలాలను వినియోగించకుండా, వ్యవసాయాన్ని అభివృద్ధి చేయకుండా, మానవ వనరులను ఏవిధంగా అభివృద్ధి చేస్తారో స్పష్టంగా ఈ ప్రసంగంలో చెప్పలేదు. ఉపాధికల్పన లేకుండా మానవవనరుల అభివృద్ధి ఎలా సాధ్యమో అర్థంకాకుండా వుంది. ఏది ప్రభుత్వం చేపట్టే ఉపాధికల్పన? ఏవిధంగా ఉపాధికల్పన చేపడతారు? మనం చూస్తూనే వున్నాము. మెకనైజేషన్ పెరుగుతోంది. హార్వెస్టర్స్, హార్వెస్ట్ కంబైనర్స్ వస్తున్నాయి. వీటి ద్వారా ఒక వైపు గ్రామీణ పేదల పొట్టలు కొడుతున్నారు. వారి పొట్టలు కొడుతూ, మానవవనరులను అభివృద్ధి చేస్తామనడం, ఎవరిని అభివృద్ధి చేస్తారో అర్థంకాకుండా వుంది. షేర్ ఈజ్ ఎంప్లాయ్‌మెంట్ జెనరేషన్ అని అడుగుతున్నాను. ప్రభుత్వం ఇటువంటి ఆలోచనలు చేస్తూ, అమలు జరుపుతూ, పైకి మాత్రం మానవవనరులను అభివృద్ధి చేస్తామని చెప్పే పరిస్థితి వుంది. ఇది నమ్మడానికి వీలులేని స్థితి.

మరో ముఖ్య విషయం మనవిచేస్తాను. ఒకటవ పేజీలోని చివరి పేరా 5వ పంక్తి చూడండి.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- అధ్యక్షా, ఎవరు నోట్ చేసుకుంటున్నారు?

Mr. Speaker:- He will get reply for all the questions.

శ్రీ కె. రామకృష్ణ:- రెడీమేడ్ రిప్లయ్ వుంటుందా? వ్రాసుకుంటే కదా జవాబు వచ్చేది?

Mr. Speaker:- (Addressing the Miniser for Home) Please note down and pass it on to the concerned Minister.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- రిప్లయ్ సందర్భంగా వారు లేవనెత్తిన అంశాలకు సంబంధించి జవాబు రాకపోతే అడగమనండి అధ్యక్షా.

శ్రీ పి. రామయ్య:- "ఒకవైపు ప్రపంచీకరణం, మరొకవైపు యిన్‌ఫర్మేషన్ టెక్నాలజీ అవిర్భావం శక్తివంతంగా ఉత్పాదకరమైన అభివృద్ధి అవకాశాలను కల్పిస్తున్నాయి".

అని చెప్పారు. ఎంత అందంగా, ఎంత చక్కగా, ఎంత సంతృప్తికరంగా వుండే విధంగా చెప్పారండీ ఆ వాక్యం! కానీ ఆచరణలో సామాన్యులకు అభివృద్ధి ఫలితాలలో భాగస్వామ్యం లేకుండా పోతోంది. దీనివల్ల ధనికులు మరింత ధనికులుగా, పేదలు మరింత పేదలుగా దిగజారుతారనేది స్పష్టంగా కనబడుతోందనేది మా విశ్వాసం, మా అభిప్రాయం. గమనంలో పెట్టుకోవలసిందిగా వారిని తమద్వారా కోరుతున్నాను. మన రాష్ట్రం భారతదేశంలో భాగమే తప్ప, ప్రత్యేకం ఏమీకాదు. ప్రపంచ పరిణామాలు, చుట్టుపక్కల వుండే దేశాల్లో ఏర్పడే పరిణామాలు మన భారతదేశంపైన ప్రభావం చూపకుండా వుండవు. అందువల్లనే మనం మనయొక్క అభివృద్ధిని చూసేటప్పుడు ప్రపంచ దేశాల్లో, మన చుట్టుపక్కల దేశాల్లో ఏమి జరుగుతోందో, వారు ఏ విధానాలు అవలంబిస్తున్నారో, అనుసరిస్తున్నారో, వాటి ఫలితాలు ఏమిటో అవగాహన చేసుకోవలసిన అవసరం వుంది. అటువంటి అనుభవాలను పరిగణనలోనికి తీసుకోకుండా, మనం నేరుగా పైకి పోతామనుకుంటే, అది వట్టి భ్రమ మాత్రమే అవుతుందని మనవి చేస్తున్నాను.

ఈనాడు ప్రపంచంలో చోటు చేసుకుంటున్న పరిణామాలను కూడా చూద్దాము. బహుళజాతి సంస్థల పెట్టుబడులకు అడ్డు, అదుపు లేకుండా వుంది. అడ్డూ, అదుపూ లేకుండా సంచరిస్తున్న విషయాన్ని మనం గమనంలో పెట్టుకోవాలి. అందువల్ల ప్రపంచంలోని అనేక దేశాల్లో ఆర్థికరంగంలో ప్రైవేటీకరణకు ఒక క్రొత్త రూపం వచ్చింది. దానిని గమనించకుండా ఎగబడితే నష్టం జరుగుతుందనే విషయాన్ని మాత్రం చెప్పదలచుకున్నాను. యిన్‌ఫర్మేషన్ టెక్నాలజీ అవసరమే. కానీ అది ఏమేరకు, ఎంతవరకు అవసరమనేది మనం చూసుకోవలసిన అవసరం వుంది. ఈ విధానాలను అనుసరించినటువంటి మన చుట్టుపక్కల దేశాల్లో ఏమి జరిగిందనేది కూడా చూడాలని నేను కోరుతున్నాను. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, సరళీకరణ, స్ట్రక్చరల్ ఎడ్జస్ట్‌మెంట్స్ యివన్నీ కొన్ని దేశాల్లో అమలు జరిపేవారు. ఇవన్నీ అమలు జరపడంవల్ల థాయిలాండ్, ఇండోనేషియా, మలేషియా, ఫిలిప్పిన్స్, దక్షిణ కొరియా మొదలైన దేశాలు నమూనా దేశాలుగా ఐయంయఫ్ ప్రపంచానికి చూపించింది. నాలుగు సంవత్సరాల తరువాత ఏమయ్యాయనేది చెప్పవలసిన అవసరం వుంది. తదుపరి ఈ దేశాలు చతికిలపడిన పరిస్థితి వుంది. ఈ విషయం గమనించవలసిందిగా కోరుతున్నాను. అధ్యక్షా, చివరకు నమూనాగా చూపించిన ఈ దేశాలన్నీ తీవ్ర సంక్షోభంలోపడి చితికి పోయాయి. ఈరోజు ఎలక్ట్రానిక్స్ రంగంలో మొనగాడుగా వున్న జపాన్‌లో కూడా తీవ్ర యిబ్బంది, మాంద్యం ఏర్పడి అక్కడ అధికారంలో వున్నటువంటి లిబరల్ డెమోక్రాటిక్ పార్టీ కూడా అధికారం నుండి దిగిపోవలసిన పరిస్థితి ఏర్పడింది. దీన్ని గమనంలో పెట్టుకోండి. అది ఎంత బలీయమైనది అయినా యిటువంటి విధానాలను అవలంభించడంవల్ల చాలా మూల్యం చెల్లించవలసి వుంటుందని మనవి చేస్తున్నాను. ఇండోనేషియా విషయం చూడండి. మూడు దశాబ్దాలపాటు ఎదురు లేకుండా నియంతగా పరిపాలించాడు సుహార్తో. ఆ విధంగా పరిపాలించిన నియంత ఈ విధానాలను అవలంబించడం ద్వారా చివరకు దిగిపోవలసి వచ్చింది. బడిలో చదివే విద్యార్థులు, కాలేజ్‌లో చదివే విద్యార్థులు వీధుల్లోకి వచ్చి 'తుఫ్' అంటే ఎగిరిపోయాడనే

విషయం గమనించవలసిందిగా కోరుతున్నాను. అధ్యక్ష, షీరే కాదు, పారిశ్రామిక దేశాలైన ఫ్రాన్స, ఇటలీ, బ్రిటన్, గ్రీస్ దేశాల్లో కూడా ఇటువంటి పరిస్థితులే ఏర్పడి అక్కడి పాలకవర్గాలు మట్టికొట్టుకుపోయాయనే విషయం గమనంలో పెట్టుకోవాలి. ఇవన్నీ ప్రపంచంలో ఏర్పడిన సంఘటనల ద్వారా ఏర్పడిన అనుభవాలు. ఈ అనుభవాలన్నింటినీ దృష్టిలో పెట్టుకొని మనం వ్యవహరించవలసి వుంటుంది. 'ఈ అనుభవాలేవీ మాకు అక్కరలేదు. మా దారిలోనే మేము పోతాము' అని వారు అనుకుంటే అది వారి యిష్టం. ఆయా దేశాలలో ఏ పరిస్థితులు ఏర్పడ్డాయో గమనంలోకి తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అధ్యక్ష, ఇవన్నీ అనుసరించినట్లయితే అవి మన వినాశనానికే దారితీస్తాయి. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, వరల్డ్ బ్యాంక్, ఐయంయఫ్, డబ్ల్యుటివో, ఇవి షేసే ఒత్తిడులకు లొంగి, వాటి విషకౌగిలిలో పడితే మన రాష్ట్రం చాలా వినాశనకర మైనటువంటి పరిస్థితులను ఎదుర్కోవలసి వుంటుంది. మనం చాలా మూల్యం చెల్లించవలసిన పరిస్థితి ఏర్పడుతుందని మేము హెచ్చరించదలచాము.

(గౌ. ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

ఈరోజు విజన్ 2020 డాక్యుమెంట్ టేబుల్‌పైన పెట్టారు. ఈ యొక్క విజన్ 2020 ఏర్పాటు చేయడానికి 'ఎవరికీ దూరదృష్టిలేదు. మాకే వున్నది', అనే యింప్రెషన్ కలిగే విధంగా ప్రసంగంలో చెప్పారు. నిజమే, వారికి దూరదృష్టి వుంటే మంచిదే. ఈ దూరదృష్టి మనలను అధ:పాతాళానికి అణగద్రొక్కే దృష్టి అనే విషయం చెప్పదలచుకున్నాను. అధ్యక్ష, అట్టడుగు స్థాయిలో వున్నటువంటి ప్రజానీకానికి ఏమి చేస్తారనేది చూడవలసిన బాధ్యత కూడా వుంది. గవర్నర్‌గారి ప్రసంగంలోని పేజీ మూడులో, 'అట్టడుగు స్థాయిలో భాగస్వాములైన వారివద్ద నుండి వినూత్న కార్యక్రమాలను గురించి పొందే సమాచారం, వారి భవిష్యత్తు ఆశలు, ఆకాంక్షలు, మన పాలనా యంత్రాంగపు సమిష్టి విజ్ఞానం, ఉత్తమ అంతర్జాతీయ పద్ధతుల అనుభవం, రాజకీయ నాయకత్వంలోని క్రియాశీలక దృక్పథం, వీటన్నింటితో విజన్ 2020 పత్రానికి రూపకల్పన చేయడం జరిగింది', అని గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పారు.

12.00 మ. అధ్యక్ష, ఇది నిజమా అని అడుగుతున్నాను. ఆఖరికి శాసనసభకే భాగస్వామ్యం లేదు. శాసనసభను విశ్వాసంలోకి తీసుకొని ఆలోచించలేదు. పాలకపార్టీలో అయినా, మీ పార్టీలో అయినా వివిధ దశల్లో దీని గురించి చర్చించారా అని అడుగుతున్నాను. గుండెమీద చేయి వేసుకొని చెప్పండి. ఎప్పుడైనా, ఆయా స్థాయిల్లో ఆయా కమిటీల్లో మీరు చర్చించారా అని అడుగుతున్నాను. చర్చించలేదే. పాలకపార్టీలోనూ, శాసనసభలోనూ చర్చించలేదు. ఏ తరగతి ప్రజలతో అయినా చర్చించారా? ప్రజల ఆశలు, ఆకాంక్షలు ఏమిటి, వాటిని ముందుకు తీసుకొని పోయే దానికి ఏమి చేయాలన్నది చెప్పి దీర్ఘదృష్టితో ఎలా పనిచేయాలి అనే దృక్పథంతో ఆలోచించి ఏమైనా చేశారా? లేదే. కానీ గొప్పగా మాత్రం అందరితో ఆలోచించామని చెపుతున్నారు. అది సత్యదూరమైన విషయమని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, వీళ్లకు దేశంలో ఉన్న మేధావులు కనపడలేదా? మన దేశానికి చెందిన ఆర్థిక శాస్త్రవేత్తలు, సామాజిక శాస్త్రవేత్తలు లేరా? అస్ట్రేలియాకు చెందిన మెకన్సీ కంపెనీ ఒకటే మాత్రమే వీళ్లకు కనిపించిందా? వాళ్లచేత ఈ విజన్ 2020 చేయించారు. ప్రజల్ని ప్రక్క దోవ పట్టించడానికే ఇదంతా చెపుతున్నారు. ఇది ఎంతవరకు వాస్తవమో పరిశీలించమని నేను కోరుతున్నాను. మనం ఏ దిశలో అభివృద్ధి కావాలి అనే దానికి మన రాజ్యాంగం చెప్పింది. దానిని చూడండి. మన రాజ్యాంగంలో డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్ ఆఫ్ స్టేట్ పాలసీ గురించి చెప్పారు. One of the Principles says: "State shall in particular strive to minimise the inequalities in income and endeavour to eliminate inequities in status, facilities and opportunities not only amongst individuals but also amongst groups of people residing in different areas or in different locations."

అధ్యక్షా, ఆ విధంగా స్పష్టంగా మన అభివృద్ధి గురించి చెప్పారు. దానిని ఏ మాత్రం దృష్టిలోకి తీసుకోలేదు. దానిని ఆలోచించి ఈ విజన్ 2020 తయారు చేయలేదు. అధ్యక్షా, ఇంకొక మాట కూడ చెప్పారు. డిస్‌పారిటీస్ ఉండకూడదని. ఈ డిస్‌పారిటీస్ ఇష్యూ తీసుకొందాం. వారు చెప్పిన దాని ప్రకారంగానే, వ్యవసాయ రంగం నుండి వచ్చేటటువంటి స్థూల ఆదాయం 36 శాతం నుండి విజన్ 2020 సంవత్సరం నాటికి 17 శాతానికి పడిపోతుంది. కాని వ్యవసాయరంగం మీద ఆధారపడే ప్రజల శాతం ఏ మాత్రం మారదు. అంటే వ్యవసాయోత్పత్తులు ఘనంగా పెరుగుతాయి, దానిమీద ఆధారపడే అత్యధికులు పేదవాళ్లు అయిపోతారు. అంటే ఇది దారిద్ర్యానికి దారితీస్తుందనే మాట మాత్రం నేను చెప్పదలచుకున్నాను. అదే రాజ్యాంగంలో ఆర్టికల్ 39 (సి) ఒకసారి చూడండి అధ్యక్షా. "That the operation of the economic system does not result in the concentration of wealth and means of production to the common detriment."

అంటే ఏమిటి అధ్యక్షా, మన ఆర్థిక విధానాల అమలువల్ల ఉత్పన్నమయ్యే సాధనాలు, సంపద కేంద్రీకరించబడకూడదు. ఎవరి కొద్దిమంది చేతుల్లోనో అది ఉండకూడదు. మొత్తం జాతి ప్రజలకు పంపిణీ కావలసిన అవసరం ఉంది. ఆ విధంగా చేసినపుడే ఈ వ్యత్యాసాలు పోతాయని డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్ ఆఫ్ స్టేట్ పాలసీలో చెప్పారు. దానికి పూర్తి విరుద్ధంగా ఈ విజన్ 2020 ఉందని మనవి చేస్తున్నాను. అంటే రాజ్యాంగంలో సూచించిన ఆదేశిక సూత్రాలను క్రూడ్ దృష్టిలో పెట్టుకోకుండా ఉన్నారని మాత్రం మనవి చేయదలచుకున్నాను.

అధ్యక్షా, వ్యవసాయం అన్నది ప్రధానంగా ఎగుమతులు, దిగుమతులమీద ఆధారపడి ఉంటుంది. ఈ విజన్ 2020 కూడ ప్రధానంగా విదేశీ పెట్టుబడులమీదే ఆధారపడి ఉంది. కేంద్రం అనుమతితో, కేంద్రం కౌంటర్ గ్యారంటీతో మన రాష్ట్రంలోకి రావాలే తప్ప, నేరుగా రావడానికి వీళ్లేదు. కాని మన విజన్ 2020 రాజ్యాంగంలోని ఆదేశిక

సూత్రాల పరిధిని కూడ దృష్టిలో పెట్టుకోకుండా ఉన్నారా? నేరుగా చేసుకొందాం అని ఇందులో ఉంది· అంటే రాజ్యాంగం నిర్వచించిన ఫెడరల్ వ్యవస్థకే తూట్లు పొడిచే దారుణం ఇందులో కనపడుతున్నది· ఇది చాల హానికరమైనదని కూడ మనవి చేస్తున్నాను· అంభే దీనిని బట్టి చూసినట్టయితే ఈ విజన్ 2020 అనే రెండు బండికి స్థిరమైన పట్టాలు లేవు· వేగంగా పరిగెత్తే దానికి అవసరమైన ఇంధనంలేదు· బ్రేకులు లేవు· కొద్దోగొప్పో ఇంధనం ఉన్నా దాని రిమోట్ ఇక్కడ లేదు· బహుళజాతి సంస్థల చేతుల్లోనూ, వరల్డ్ బ్యాంక్ చేతిలోనూ ఉంది అనేది గమనించండి· ఆలోచించండి· దాని పర్యవసానం ఎంత దూరం పోతుందో, ఎంత వినాశనకర పరిస్థితి వస్తుందో ఆలోచించమని నేను కోరుతున్నాను· అందువల్ల ఈ విజన్ 2020 అనేది ప్రజలను మాయలో ఉంచేటటువంటి రంగుల కలలాగా మా ముందు పెట్టారు· దానిని అందరూ ఆలోచించాలని నేను మనవి చేస్తున్నాను·

అధ్యక్షా, ఇక పంచాయితీరాజ్ గురించి చెప్పారు· పంచాయితీరాజ్ చట్టంలోని 73వ అధికరణాన్ని బాగా అమలుజరుపుతున్నాం, ఒప్పుకొన్నాం అనే మాట చెపుతున్నారు· దాని ప్రకారంగానే మనం ఎన్నికలు జరిపాం· అధ్యక్షులయ్యారు· పంచాయితీరాజ్ సంస్థలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామంటున్నారు· ఇది నిజమాండీ? ఇదే నిజమయితే, పంచాయితీ సర్పంచులంతా పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా అనేక సందర్భాల్లో ఆందోళన ఎందుకు చేయవలసి వస్తున్నది? ఎందుకు వచ్చారు? పంచాయితీ సర్పంచులయొక్క అధికారాలను కత్తిరించి, వాటిని వేరే సంస్థలకు బదిలీ చేస్తున్నారు· వాళ్ల నిధులను వేరే సంస్థలకు బదిలీ చేస్తున్నారు· ప్రభుత్వం చెప్పే దానికి, చేసే దానికి అసలు పొంతన ఉండటమేలేదు· పేట్లీ పెనాన్స్ కమీషన్ చేసినటువంటి సిఫారసులున్నాయో, ఆ 40 సిఫారసులను అంగీకరించామని చెప్పారు· అంగీకరించిన వాటిలో ఎన్నింటిని అమలు జరిపారు? అది చెప్పలేదు· అది కూడ చెపితే బాగుండేది· సిఫారసులను అంగీకరించామని ఒక్క మాట అంటే సరిపోతుందా? అంతా సవ్యంగా వేశామంటే, సర్పంచ్‌లు ఇక్కడకు వచ్చి, ఆత్మాహుతి చేసుకొంటామని చెప్పే పరిస్థితి ఏమి వచ్చింది? గ్రామాల అభివృద్ధికోసం గ్రామ పంచాయితీలకు కేటాయించే నిమిత్తం టెన్త్ ఫెనాన్స్ కమీషన్ 1996-97 సంవత్సరం నాటికి 87 కోట్ల రూ·లను సర్పంచ్‌లకు విడుదల చేసింది· అది మొదటి విడత· రెండవ విడత, మూడవ విడత మాత్రం ఇంకా విడుదల చేయలేదు· మరి గ్రామాల్ని ఎట్లా అభివృద్ధి చేసుకోవాలి? అదేవిధంగా ప్రొఫెషనల్ టాక్స్ క్రింద ఇవ్వవలసిన 40 కోట్ల రూ·లు ఇంతవరకు గ్రామ పంచాయితీలకు ఇవ్వలేదే· గతంలో వాళ్లే వసూలు చేసుకొని, వాళ్ల దగ్గరే ఉంచుకొనే వాళ్లు· అదే విధంగా షేవరేజ్ తదితర పన్నులు కూడ వసూలు చేసుకొనే అధికారాన్ని కలిగి ఉండటంతో గ్రామాల్ని అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉండేది· కాని ఆ విధంగా మీరు చేసుకోనేయడం లేదు· రాజ్యాంగంలోని 11వ షెడ్యూల్‌లో పేర్కొన్నటువంటి 29 అంశాలకు సంబంధించి గ్రామ పంచాయితీలకు అధికారాలను కల్పించవలసిన అవసరం ఉంది· సర్పంచులో ఎస్·సి·, ఎస్·టి·, బి·సి·లు కూడ ఉన్నారు· వారికి గౌరవ వేతనం ఇస్తామంటున్నారు· ఏమీ ఇవ్వడంలేదు· ఎంత ఇస్తున్నారో తెలియడం లేదు· మన బడ్జెట్‌లో గ్రామ పంచాయితీల అభివృద్ధికొరకు ఎంత పర్సెంటేజ్ ఇస్తున్నారో చెప్పండి· అది ఏమి చెప్పలేదు· పశ్చిమ బెంగాల్ బడ్జెట్‌లో 50 శాతం గ్రామ పంచాయితీలకు ఇస్తున్నారు·

మీరు ఎంత ఇస్తున్నారో చెప్పండి. వెస్ట్ బెంగాల్‌లో జిల్లా పరిషత్ ఛైర్మన్‌కు మూడు వేల రూ.ల జీతంతోబాటు 600 రూ.ల హెచ్.ఆర్.ఎ. ఇస్తున్నారు. ఎస్సీ ఛైర్మన్‌కు 2,600 రూ.ల జీతంతోబాటు 600 రూ.ల హెచ్.ఆర్.ఎ. ఇస్తున్నారు. వైస్ ఛైర్మన్‌కు 2,600 రూ.లు పంచాయితీ సమితి ప్రెసిడెంట్‌కు 1800 రూ.లు, వైస్ ప్రెసిడెంట్‌కు 1400 రూ.లు గ్రామ పంచాయితీ సర్పంచ్‌కు 900 రూ.లు, మరియు 250 రూ.ల టి.ఎ., వైస్ ప్రెసిడెంట్‌కు 700 రూ.లు ఇస్తున్నారు. మీరు ఎంత ఇస్తున్నారు? అందువల్ల ఇదేమీ చేయకుండా గ్రామ పరిపాలన వ్యవస్థను అభివృద్ధి చేస్తామనీ, పంచాయితీరాజ్ వ్యవస్థను బాగా శక్తివంతంగా నడిపిస్తాం అని మీరు అంటే ఎట్లా సరిపోతుందండీ? మీరు ఆలోచించాలని కోరుతున్నాను. మన రాష్ట్రంలో సిక్ యూనిట్లు 12.10 వున్నాయి. మూతబడివోయిన ఆ పరిశ్రమలను తెరిపించడానికి ఒక మాట అయినా మ. గవర్నరుగారి ప్రసంగంలో చెప్పలేదు. భాయిలా పడిన పరిశ్రమలకు ఫిడ్నెవాసహాయంచేసి పనిచేసే అవకాశం కల్పిస్తామని గవర్నరు ప్రసంగంలో వుందా? కార్మిక చట్టాలను అమలు చేస్తామని అంటున్నారు. ఎక్కడ చేస్తున్నారు? ఎప్పుడైనా యజమానులకు కార్మికులకు వివాదం వస్తే ఏమి చేస్తున్నారు? అసలు రాష్ట్రంలో కార్మిక శాఖ వుందా నిద్రపోతోందా అనే పరిస్థితి ఈ రోజు వుంది. ఎక్కడయినా వివాదం వచ్చినపుడు కమీషనరు కదలడు, మినిస్టరు కదలడు. కార్మికశాఖ ఏ పరిస్థితులలోనూ పనిచేయడం లేదు. ఎక్కడైనా పనిచేస్తే అది యాజమాన్యం కొమ్ము కాయడానికే. అది గమనంలో వుంచుకోవాలని కోరుతున్నాను. ఉదాహరణకి, శ్రీకాకుళం జిల్లా రాజాంలో ఏడాది నుంచి వాసవీ జూట్ మిల్లు లాకవుట్‌లో వుంది. ఎందుకు లాకవుట్ చేశారు? ఏమవసరం వుంది? కార్మికులను ఏడ్పించేందుకు చేశారా? వారిపుడు ఆమరణ నిరాహారదీక్షలో వున్నారు. ఇప్పటికీ కార్మిక శాఖ కదలలేదు. ఆ యజమానులతో మాట్లాడలేదు. దాదాపు 10 రోజులనుంచి వారు ఆమరణ నిరాహార దీక్షలో వున్నారు. ఇప్పటికి అయినా కళ్ళు తెరిచి ఆ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తారా? లేదా? అట్లాగే, ఫేకర్ అనే పరిశ్రమలో 700 మంది కార్మికులకు తొలగించడానికి ఈ రోజు ప్రయత్నిస్తున్నారు. పరిస్థితి ప్రమాదకరంగా వుంది. ఆందోళనకరంగా వుంది. వారి పొట్టగొట్టే పరిస్థితి వుంది. ప్రభుత్వం కదలకుండా నిమ్మకు నీరెత్తినట్లు వుంది. దీనిని పరిష్కరించడానికి మార్గాలు ఈ ప్రసంగంలో చెప్పలేదు.

అధ్యక్షా, ఈ రోజు పత్తి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇది ప్రభుత్వానికి పట్టదా? అది గవర్నరు ప్రసంగంలో చెప్పలేదు. అది షేరీ చెవులకు వినబడదా? కళ్ళకు కనబడదా? ఏమిటీ ఈ ఘోరం? వ్యవసాయాభివృద్ధికి చేపట్టే వర్యల గురించి, యిదివరకు చేపట్టిన ప్రణాళిక పెట్టారు. ఒక విధానం పెట్టారు. దానిని అమలు చేసే పరిస్థితి కనిపించడంలేదు. ఆఖరుకు గవర్నమెంటు తవ్వించిన సి.ఎ. వెల్లుకు కూడా కరెంటు యివ్వలేని పరిస్థితి ఈ ప్రభుత్వానికి వుంది. మరి ఫీడ్ ఉద్ధరిస్తామని అంటే ఎట్లా నమ్మాలి? అదేమంటే, మాడండి, రైతు బజారు అంటున్నారు. మచిలీపట్నంలో, కృష్ణాజిల్లాలో ఎక్కడైనా బంగాళాదుంపలు పండుతాయండీ? తెలిసినవాళ్ళెవరైనా చెప్పండి. కాని అక్కడ బంగాళాదుంపలు పెట్టి రైతులు వ్యాపారస్థులు వ్యాపారం చేస్తున్నారు. అంటే

రైతు బజార్లలో దళారుల దండు చేరి పోతోంది. కావాలంటే కొన్ని వివరాలు నేను చెబుతాను, మేము కొన్ని సేకరించాము. పత్రికలలో కూడా వచ్చాయి. (ఒక పత్రిక ఖండికను ఎత్తి చూపుతూ) రైతుబజార్లలో దళారుల దండు వచ్చి చేరుతోంది. మీరు ఆలోచించండి. వాళ్ళు వుండి రైతులులేని పరిస్థితి వచ్చింది. రైతులు అక్కడ పెట్టుకుని కూర్చునీ రోజంతా అమ్ముకుని మాకూలీ ఏమయ్యింది, మా పని ఏమయ్యింది అనే పరిస్థితి వచ్చింది. అక్కడ ఎటువంటి సౌకర్యాలు లేకుండా వుంది. ఈ పేపరు కటింగులో వచ్చిన అవకతవకలను సంబంధిత మంత్రిగారు సరిదిద్దాల్సిన అవసరం వుంది.

శ్రీ కె. చంద్రశేఖరరావు:– అధ్యక్షా, రైతు బజార్లు అనే కాన్‌సెప్టు చాలా కొత్తగా ఈ మధ్యనే ప్రభుత్వం ప్రారంభించింది.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:– కొత్తగావచ్చింది, అప్పుడే దళారులు వచ్చారని చెబుతున్నాము.

శ్రీ కె. చంద్రశేఖరరావు:– రైతు బజార్ల గురించి రామయ్యగారు చెప్పింది నూరు శాతం కరెక్టు. అన్ని ప్రాంతాలలో అన్నీ పంటలూ పండవు. అందువల్ల గవర్నమెంటు డ్వాక్రా, సి.ఎం.ఇ.వై. గ్రూపు వుండే చోట ప్రజలందరికీ రైతులు తమ పంటలతోబాటు యితర కాయగూరలు అమ్ముకోడానికి యివ్వాలని చెప్పారు. ఏ స్కీము అయినప్పటికీ కొత్తలో కొన్ని టీతింగ్ ట్రోబ్లెమ్సు వస్తాయి. వారు చెప్పినట్లు మచిలీపట్నంలో ప్రత్యేక సమస్య వచ్చింది. అట్లా స్పెసిఫిక్‌గా చెబితే బాగుంటుంది. ఇది ఒక మంచి కాన్‌సెప్టు. దయచేసి దీనిని కన్‌ఫ్యూజ్ చేయవద్దు.

శ్రీ పాటూరు రామయ్య:– ఇక ఆదరణ పథకం. దీనిని ఎవరు కాదంటారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రామయ్యగారూ కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ పాటూరు రామయ్య:– బీ.సీ.లకు పనిముట్లు యిచ్చే ఈ పథకాన్ని ఎవరూ కాదనరు. కాని దీనికి ప్రచారమూ, ఆడంబరమూ ఎక్కువుతోంది. వాస్తవం దిగజారిపోయే పరిస్థితి వుంది. నేను రెండు మూడు మీటింగ్సులో పాల్గొన్నాను. గీత కార్మికులున్నారు. మోకు కావాలి, కత్తి కావాలి అని వారు కోరితే వారికి నమ్మకం లేని పరిస్థితి వుంది. మీరు చేయిస్తే నమ్మకం లేదు, చెట్టు మీదనుంచి పడివోతాం, మాకు అవకాశం యివ్వండి, మాకు నమ్మకం వుండే చోట చేయించమని అడుగుతున్నారు. ఇక చేనేత కార్మికులున్నారు. వాళ్ళు స్థాండు మగ్గం కావాలని అడుగుతున్నారు. అది ఏ యూనిట్‌లోనూ లేదు. మరి అది ఎట్లా యిస్తారు? అటువంటి చిక్కులు వస్తున్నాయి. మీరిచ్చే పనిముట్లు వారికి ఉపయోగపడని పరిస్థితి వుంది. ఇందులో ఫస్టు కేటగిరీకి ఎక్కువ మంది వస్తున్నారు. మరి మీ దృష్టికి వచ్చిందో లేదో? ప్రభుత్వం నేరుగా డబ్బు యిచ్చేదానికి వస్తున్నారు. బ్యాంకు యిచ్చేదానికి రావడంలేదు. బ్యాంకు యివ్వడంలేదు కూడా. మీ ఆదరణ నిరాదరణకు గురయ్యే పరిస్థితి వుంది. ఇది సాధారణంగా అయా పనిముట్లు ఉత్పత్తి చేసే

వారికి చాలా లాభకరంగా వుంది తప్ప యిక నిజమైన లబ్ధిదారులకు ఉపయోగపడే పద్ధతిలో లేదు· ఈ అవకతవకలను గమనించి వాటిని తగ్గించి, సరిదిద్ది బీ·సి·లలో వుండే వృత్తిదారులకు ఉపయోగపడేలా చేయాలి·

రాష్ట్రంలో కోటిన్నర మంది వ్యవసాయ కార్మికులున్నారు· మన జాతీయ సంపదలోనే వ్యవసాయరంగం నుంచి వచ్చిన సంపద ఎక్కువ· అందులో పనిచేసే వారి చెమట, నెత్తురు ధారపోసి, ఎముకలు పిండి చేసుకుని సంపదను సృష్టిస్తున్న వ్యవసాయ కార్మికుల గురించి ఏం చెప్పారు? గవర్నరు ప్రసంగంలో వారి గురించి ఒక్కమాటయినా వుందా? వారికి కావలసిన మౌలికమైన సమస్య భూసంస్కరణల గురించి చెప్పలేదు· భూమి పంపిణీ గురించి లేదు· మరింకేమీ అభివృద్ధి మరి మానవ వనరుల గురించి పూనుకుంటారా? సుప్రీంకోర్టు చెప్పింది· తెల్లకాగితాల మీద రాసుకున్న భూములున్నాయి· దొంగ లెక్కలు, దొంగ భూములు· వాటిని బయటకు లాగాల్సిన చట్టాన్ని తేవాల్సిన అవసరం వుంది· చట్టానికి సవరణ చేయాల్సిన అవసరం వుంది· గవర్నరు ప్రసంగంలో అదీ లేదు·

కనీస వేతనాల గురించి ముఖ్యమంత్రిగారికి, గవర్నమెంటుకు చాలాసార్లు నెత్తి, నోరు కొట్టుకుని చెప్పాము· కనీస వేతనాలు ప్రకటించారు· వాటిని అమలు చేసే దిక్కు లేకుండా వుంది· చాలా చోట్ల తక్కువ వేతనాలు యిస్తున్నారు· భూస్వాములు, యజమానులు తమ యిష్టారాజ్యంగా అమలు చేస్తున్నారు· కాబట్టి మీరు చెప్పిన మాట, జీ·ఓ·ను అమలు చేసి చర్యలు తీసుకోండి· దీనికి ఒక్కపైసా ఖర్చు చేయాల్సిన అవసరంలేదు· అక్కడ ఉన్న ఎమ్మార్వో లేక కలెక్టరుకు ఒక ఆర్డరు యిస్తే వాళ్లు మాస్తారు· దానికి ప్రత్యేకంగా ఏదీ చేయాల్సిన అవసరం లేదు· అంటే దానిని గురించి పట్టించుకోలేదు· వ్యవసాయ కార్మికుల ప్రయోజనాల పరిరక్షణ కొరకు దేశవ్యాప్తంగా ఉద్యమం జరుగుతోంది· సమగ్రమైన శాసనం కావాలని కోరుతున్నాను· ఇదే శాసనసభలో రెండు మూడుసార్లు తీర్మానాలు పెట్టి ప్రభుత్వానికి సిఫార్సులు చేశాము· మేము ప్రవేశ పెట్టిన బిల్లు కూడా శాసనసభ ముందు వుంది· ప్రభుత్వానికి మాత్రం పట్టలేదు· వారికి చలనం లేదు· వ్యవసాయ కార్మికులకు సంబంధించిన సమగ్రమైన శాసనం గురించి పట్టించుకోవాలి· కనీస వేతనాల గురించి పట్టించుకోవాలి· భూసంస్కరణల సమస్యను పరిష్కరించాలనే ఆసక్తి ప్రభుత్వానికి లేదు·

ఇళ్లు 5 లక్షలు మార్చి నెలాఖరుకు యిస్తామని అంటున్నారు· ఎట్లాయిస్తారు? ఇప్పుడు ఉన్న ల్యాండు ఎక్విజీషను యాక్టును అట్లాగే పెట్టి, ఎండోమెంటు భూముల మీద, లీజుదారులున్నారు, కౌలుదారులున్నారు, వాళ్లను తొలగించి ఎట్లాయిస్తారు? ఇస్తామని ఎట్లా చెప్పగలరు? మీరనుకున్న పద్ధతులలో యివ్వడం మార్చిలోపున సాధ్యంకాదు· కాదని నేను చెబుతున్నాను·

12·20 మ· శ్రీ కడియం శ్రీహరి:– హౌస్‌సైట్ డిస్ట్రిబ్యూషన్‌కు సంబంధించి సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ల్యాండ్ ఎక్విజీషన్ రూల్స్‌ను సడలించడం జరిగింది· ల్యాండ్

ఎక్సిబిషన్ రూల్స్ వొయిలేజర్‌లోకి వెళ్లకుండా కన్సెంట్ అవార్డును పాస్‌చేసి హౌస్‌స్మెట్ డిస్ట్రిబ్యూషన్ బేకప్ చేశాము. 31 మార్చివరకు 5 లక్షల నివేశన స్థలాలు పంపిణీ చేయాలనే లక్ష్యం పెట్టుకోగా ఇప్పటివరకు అందిన సమాచారం మేరకు 4 లక్షల 23 వేలు డిస్ట్రిబ్యూట్ చేశాము. గ్రామాలవారీగా, నియోజవర్గాల వారీగా, జిల్లాలవారీగా పూర్తి సమాచారం ఎప్పుడంటే అప్పుడు అందజేయడానికి సిద్ధంగా వున్నాయి.

శ్రీ పాటూరు రామయ్య:– చాలా సంతోషం. మంత్రిగారు ఫార్మల్ చెబుతున్నారు మంచిదే. నేను మంత్రిగారిని అడుగుతున్నాను. పాస్ అయిన వెంటనే అంతా ఐపోయిందని మీ లిస్ట్‌లోకి వస్తుంది. ఆ స్థలాలు లబ్ధిదారునికి అందజేసినవి ఎన్నో చెప్పాలని కోరుతున్నాను. కాగితం మీద లెక్క చెబితే కాదు. అక్కడ రాయివేసి లబ్ధిదారునికి స్థలం ఇచ్చి ఇల్లుకట్టుకోమని ఇచ్చిన వివరాలు చెప్పండి. అర్జీ పెట్టుకొంటే పాస్ చేశామని లెక్క చెప్పవద్దు.

చేనేత కార్మికులకు రూ.250/– పెన్షన్ ఇస్తున్నామని అంటున్నారు. చేనేత కార్మికులు నేసిన గుడ్డ 100 కోట్ల రూపాయలు విలువ చేసేది విడుదల కాకుండా మూలన పడివుంది. దానిని విడుదల చేసే దానికి గవర్నరుగారి ప్రసంగంలో మార్గం చూపించారా అని అడుగుతున్నాను. గుడ్డ విడుదల చేయించకుండా, పని చూపకుండా చచ్చిపోతే లేకపోతే ముసలివాడయిపోతే కేవలం రూ.250/– పెన్షన్ ఇస్తామంటే అది ఏమాత్రం సరిపోదు. రినోవేషన్ మొబిలైజేషన్ విషయానికి వస్తే ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకోడానికి అప్పులు తెచ్చుకొనే పద్ధతి చూపించారు గానీ రీనోవేషన్ మొబిలైజేషన్ చేయాలనే మాట ఇక్కడ లేనేలేదు. అది గమనించాలని కోరుతున్నాను.

శాంతి భద్రతల పరిస్థితి మనకు తెలుసు. బ్రిహ్మాండంగా ఉందని గవర్నరుగారి ప్రసంగంలో చెప్పారు. ఎక్కడ వుందండీ? ఇంట్లో నుండి బయటకు వెళితే తిరిగి ఇంటికి వచ్చేవరకు నమ్మకంలేని పరిస్థితి ఉంది. శాంతిభద్రతల పరిస్థితి 'దిగజారిన్ది' 'అయిపోయిందని చెప్పదలచుకొన్నాను. ఈ వాస్తవాన్ని దృష్టిలో., పెట్టుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

మన రాష్ట్రంలో కుల వివక్షత పెచ్చరిల్లి పోతున్నది. వివిధ రూపాలలో అవమాన కరంగా దళితులు అవమానానికి గురవుతున్నారు. ఈ విషయాన్ని చర్చించాలని అన్నాము. చర్చ జరగలేదు. ముఖ్యమంత్రిగారు లేచి జన్మభూమిలో దీనిని పెడదామని అన్నారు. ఎక్కడా చేర్చలేదు. ఎక్కడా ఆలోచించలేదు. దళితులపట్ల నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తున్నారు. దీనిని గవర్నరుగారి ప్రసంగంలో వివరించలేదని తెలియజేస్తున్నాను.

మహిళల మీద అత్యాచారాలు పెరుగుతున్నాయి. వారిపట్ల చిన్నచూపు పెరుగుతోంది. మహిళా కమీషన్ ఏర్పాటు గురించి చెప్పారా? అది ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందా లేదా? అది కూడా గవర్నరుగారి ప్రసంగంలో పేర్కొనలేదు. ఇటువంటి బాధలు, గాధలు

అన్నింటికీ ఒకటే మందు అని చెబుతున్నారు. ఇది జన్మభూమి కార్యక్రమం. అదే సర్వరోగ నివారిణి అంటున్నారు. ఇది ఎంతవరకు వాస్తవం చెప్పండి. అది పెనేషియా అని చెబుతున్నారు. దాని కాన్సెప్ట్ గురించి మాట్లాడడం లేదు. ఎక్కడయితే ప్రజలు శ్రమతో మమేకం అయి వారి పనులు వారు చేసుకొంటే ఏమన్నా సహాయం చేస్తామనే పద్ధతిలో చెబుతూ అటువంటి కాన్సెప్ట్‌ను ప్రక్కదారి పట్టించడం జరిగిందని చెప్పదలచుకొన్నాను. ఇది యదార్థమా కాదా ఆలోచించాలని కోరుతున్నాను. రోడ్లు, కాలువలు, పంపులు ఇవే అభివృద్ధి అనుకోమని అంటున్నారు. అభివృద్ధి అంటే ప్రజలయొక్క కనీస అవసరాలు తీర్చడం. ప్రజలకు అన్నం పెట్టేందుకు పని కల్పించడం, ప్రజలను ఆరోగ్యంగా ఉంచడం అనేవి అభివృద్ధిలో భాగం. అవి కాకుండా రోడ్లు వేశాను, కాలువలు వేశాను, బిల్డింగులు కట్టాను అభివృద్ధి చూడండి, జన్మభూమి చూడండి అంటే సర్వనామాలు కాదు. జన్మభూమి పనులు కూడా దళారుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి. ఈ పనులలో ఏవిధంగా డబ్బు వృధా అవుతున్నదో గమనించి దీని కాన్సెప్ట్ ప్రకారం మళ్లిస్తే తప్ప ఇది సజావుగా, సక్రమంగా ఉపయోగపడదు. ఇదే సర్వరోగ నివారిణి కాదని మనవిచేస్తున్నాను.

దళితులపైన అత్యాచారాలు, కుల వివక్షత అన్నింటినీ ఎక్స్‌క్లూజివ్‌గా ఒక ప్రత్యేక అంశంగా పెట్టి గ్రామసీమలలో చర్చించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. ఆ విధంగా చేస్తే ప్రజలలో కొంత ఎవేర్‌నెస్ వస్తుంది. వారిమీద ఏమన్నా జరిగితే ప్రభుత్వం గానీ, పోలీసుగానీ అధికారులు గానీ తమవెపు ఉన్నారనే ధైర్యం అణగారిన ప్రజలలో వస్తుంది. ఇది వచ్చే జన్మభూమిలో అయినా పెట్టించాలని కోరుతున్నాను.

ఇక సిఎంఇవై గురించి చెప్పాల్సిన అవసరం లేదు. సి.ఎం.ఇ.వై.ద్వారా అంతా ఐపోయింది. ఎంతోమంది యువకులకు ఉపాధి ఉద్యోగాలు ఇచ్చామని అంటున్నారు. మొత్తం 6972 యూనిట్లలో మంత్రిగారు విచారణ జరిపి 570 యూనిట్లలో డబ్బు దుర్వినియోగం అయిందని సాక్షాత్తు మంత్రిగారే ప్రకటించారు. మంత్రిగారు గమనించినవే 576 అయితే అందరూ గమనించినవి ఏవిధంగా వున్నాయనేవి ఆలోచించండి. ఆ విధంగా దుర్వినియోగం అవుతున్న పరిస్థితిలో దీనిని సరిచేయాల్సిన అవసరం ఉంది. ఏ.పి. వ్యాన్, ఏ.పి. స్వాన్ అని మాముందు పెట్టారు.

శ్రీ ఎస్. వందగ్రమోహన్‌రెడ్డి:– గౌరవసభ్యులు సిఎంఇవై గురించి మెన్షన్ చేశారు. మొన్నకూడా కొంతమంది గౌరవసభ్యులు సి.ఎం.ఇ.వై. గురించి చెప్పారు. స్యుమోటోగా ఈ స్కీము మిస్‌యూజ్ కాకుండా సజావుగా జరగాలనే ఉద్దేశ్యంతో ఎపిపిసి, ఎపిటిసిఎల ద్వారా ఇవి ఎంతవరకు గ్రౌండ్ అయ్యాయనేది ఎగ్జామిన్ చేయించి రిపోర్టు తెప్పించుకోవడం జరిగింది. ఎవరి ఎలిగేషన్స్ లేకుండా, ఎవరి సలహా లేకుండా – గతంలో అనేక పథకాలు వున్నాయి, వాటిమీద ఈ విధంగా ఫ్రీక్వెంట్‌గా యాక్షన్ తీసుకొన్నవారు ఎవరూ లేరు. ఇందులో 576 మిస్‌యూజ్ అయినట్లు గుర్తించి ఆర్ఆర్ యాక్ట్ క్రింద రికవరీకి ఆదేశాలు ఇచ్చాము. కొంతమంది జిల్లా కలక్టర్లు క్రిమినల్ కేసులు పెట్టి అరెస్ట్‌చేసి

యాక్షన్ తీసుకొన్న కేసులు కూడా వున్నాయి. మేము రిపోర్టు తెప్పించి యాక్షన్ తీసుకొన్నవి ఉన్నాయి. కొంతమంది సభ్యులకు ఒక విషయం చెప్పవలసి ఉంది. గవర్నమెంట్ రిపోర్టు తెప్పించుకోవడం మంచిదికాదని అంటే ఇది కూడా చెప్పాల్సిన అవసరం లేదు.

శ్రీ పాటూరు రామయ్య:– మీరు చేశారు తప్పులేదు. ఉన్నాయనీ, సక్రమంగా జరగడంలేదని అన్నారని చెబితే మీదే అన్నారు. మేము వేశామని మీరే చేశారనుకోండి. చాలా జిల్లాల నుండి వార్తలు వస్తున్నాయి. ఈ పథకం క్రింద ఉండే యూనిట్సులో 40 శాతం యూనిట్సు లేవు, వస్తువులు లేవు, పరిశ్రమలు లేవు అని అంటున్నారు. కావాలంటే విచారణ జరపమనండి తెలుస్తుంది.

ఎ.పి. వ్యాన్, ఎ.పి. స్వాన్ అని అంటున్నారు. దీనిని ఎలక్ట్రిక్ పాలన అని ముద్దు పేరు పెడుతున్నారు. మేము దీనిని అంగీకరించే పరిస్థితి లేదు. దీనికి సంబంధించిన పత్రాలు ఏమున్నాయో వాటిని సభముందు పెట్టండి, ప్రజల ముందు పెట్టండి, ఆ విధంగా పెట్టిన తరువాత ప్రజలు ఏమి చెబితే అది చేయండి. దీనిని ఉద్యోగస్థులు ప్రజలు అంగీకరించడంలేదు. దీనిని గమనించాలని కోరుతున్నాను.

మ్నెనారిటీలమీద దాడులు జరుగుతున్నాయి. ఇది ఇక్కడ కూడా ప్రబలంగా వస్తున్నది. క్రిస్టియన్ మ్నెనారిటీల మీద మదనపల్లి, అనకాపల్లి, పెద్దపల్లి, ఆదిలాబాద్, సికింద్రాబాదు, దిల్‌సుఖ్‌నగర్‌లలో కూడా దాడులు జరుగుతున్నాయి. ఇదివరకు ముస్లిం మ్నెనారిటీలమీద జరుగుతుండగా ఇప్పుడు క్రిస్టియన్ మ్నెనారిటీలమీద కూడా ఇదే పరిస్థితి ఉంది. ఇవన్నీ దేనిని చూచుకొని జరిగాయి? మధ్యప్రదేశ్, ఒరిస్సా, రాజస్థాన్‌లలో సన్యాసినులమీద కూడా మానభంగాలు చేసే పరిస్థితి వస్తే, దీని వెనుక వుండే వాస్తవాలు ఏమిటి అనేది గమనించాలి. వాటి ప్రభావం మన రాష్ట్రంమీద కూడా పడుతుందనే విషయాన్ని కూడా గమనించాలి. కేంద్రంలో వున్న వి.హెచ్.పి., భజరంగ్ దళ్, ఆర్.ఎస్.ఎస్. – ఇటువంటి మతోన్మాద సంస్థలకు రాజకీయ సంస్థగా వున్న బి.జె.పి., దాని సంకీర్ణ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇటువంటివి జరుగుతున్నాయి. ఆ సంకీర్ణ ప్రభుత్వానికి మీ మద్దతు కొనసాగుతున్నది. ఆ విధంగా మద్దతు కొనసాగడంతోబే ఇవన్నీ జరుగుతున్నాయి. ఈ విషయాలలో ప్రభుత్వం ఏదో ఒకటి అనడం తప్ప ఇంకొక రకంగా చేయడంలేదు. జరుగుతున్నది ఇదే.

12·30 మ్.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– సర్, ఆయనను బి.జె.పి. ప్రభుత్వం గురించి చెప్పమనండి కాని వి.హెచ్.పి., భజరంగదళ్‌ల గురించి మాట్లాడడం ఏమిటి సర్. ఇది చాలా అన్యాయం. తెలుగుదేశాన్ని విమర్శించమనండి. ఇది మంచి పద్ధతి కాదు. మీరు రికార్డుల నుంచి తొలగించాలని కోరుతున్నాను.

శ్రీ పాటూరు రామయ్య:– అక్కడేమో ప్రభుత్వానికి షీరు దుడ్డు కర్ర ఇస్తారు· ఇక్కడకు వచ్చి మొసలి కన్నీరు కారుస్తారు· చూడండి, నేను అక్కడ అలా అన్నాను కదా అంటారు· మీ ఇమేజ్ లౌకిక తత్వం కలిగినదిగా వున్నది· మీ పార్టీ అవిధంగా సిన్నటివరకు వున్నది· మీ సెక్యులర్ ఇమేజ్‌ను మీరు పోగొట్టుకుంటున్నారు· ప్రజలు అంతా గమనిస్తున్నారు· మీకు ధైర్యం వుంటే ఆ ఇమేజ్‌ను పొగొట్టుకోడానికి ప్రయత్నించండి· కేంద్రంలో వుండే బి·జె·పి· సంకీర్ణ ప్రభుత్వం చేసే ఘోర కలికి, ఆర్థిక విధానాల ఫలితాలకు మీరు బాధ్యత వహించవలసి వుంటుందని చెబుతున్నాను· ఈ బాధ్యత నుండి మీరు తప్పించుకోలేరు· మేము ఈ మాట అంటే, వారంటారు, మీరు కాంగ్రెసును గవర్నమెంట్‌లోకి తేవాలనుకుంటున్నారు కనుక ఆ మతతత్వ శక్తికి మద్దతునిస్తున్నామని అంటున్నారు· వీరికి కాంగ్రెసు వ్యతిరేకత ఎప్పటినుంచి వచ్చిందో అర్థం కావడంలేదు· ఆనాడు పి·వి· నరసింహారావుగారు నిలబడినపుడు, ఎటువంటి షరతీ లేకుండా, కాంగ్రెసు అధ్యక్షులుగా వున్న వారిని బలపరచడం జరిగింది· ఏ రకమైన వ్యతిరేకత మీది?

కాంగ్రెస్ ఏ విధానాలను అనుసరిస్తున్నదో, ఏ ఆర్థిక విధానాలను అనుసరిస్తున్నదో అవే ఆర్థిక విధానాలను తెలుగుదేశం పార్టీ దుందుడుకుగా అనుసరిస్తున్నది· కాంగ్రెసు వారి చెప్పులలో కాళ్ళు పెట్టి వారి విధానాల బాటలో నడుస్తూ, వారిని విమర్శించడం ఎట్టా అనేది తెలియదు·

ఏ పరిస్థితులలో కాంగ్రెస్‌కు ఆ అవకాశం ఇవ్వాలని మేము అన్నామో, దానిని వివరించవలసిన అవసరం వుంది· వారు మామీద ఆరోపణ చేసారు, దానికి మేము సమాధానం చెప్పాలి· ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ పిక్నిక్ మా కంటే ఎవరూ ఎక్కువగా లేరు· కాంగ్రెసు పార్టీ గురించి మా కంటె ఎక్కువగా ఎవరికీ అర్థం కాదు· కాంగ్రెస్ ఎటువంటి పరిస్థితులను ఈ దేశంలో సృష్టించిందో మాకు తెలుసు· దాని దమనకాండను మేము చూసాము· కాంగ్రెసు వ్యతిరేకతను గురించి మీరు మాకు చెప్పవలసిన అవసరం లేదు· 1970లో వున్న పరిస్థితిని మీరు ఆలోచించండి· ఆ రోజులలో కాంగ్రెస్ అధారిటేరియన్ రూల్‌ను, నియంతృత్వ పరిపాలనను కొనసాగించింది· దానికి వ్యతిరేకంగా ఏవిధంగా పోరాడాలి అనేది మేము ప్రజలకు విజ్ఞప్తి చేసాం·

బీహారులో జయప్రకాష్ నారాయణ్‌గారు కాంగ్రెస్ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా రివల్యూషన్ తీసుకువచ్చారు· ఆ రోజు జనసంఘ్ కూడా అందులో వుంది· జనసంఘ్ కూడా అందులో వున్నదని మేము దానికి దూరంగా పోలేదే? మూవ్‌మెంట్ రావలసిన అవసరం వుందనే దృష్టితో మేము ఆ ఉద్యమాన్ని బలపరిచాము· ఈ రోజు అదే దెయ్యంలాగ బి·జె·పి· సంకీర్ణ ప్రభుత్వం వుంది· అది ఎంత తొందరగా పతనమైపోతే అంత రక్ష అని మేము కోరుతున్నాము· వెంటనే మనం ఎన్నికలలోకి పోలేము· ఇదైనా, కాస్త 4 రోజులు మన ప్రజలు ఊపిరి పీల్చుకోడానికి అవకాశం వున్నదని మేము కాంగ్రెస్‌ను పిలిచాము· అందుచేత కాంగ్రెస్ వ్యతిరేకత మాకు వుంది, మీకు లేదని చెప్పే పరిస్థితి లేదు· మీరు ఈ

వాస్తవాల నుండి, రాజకీయ అవకాశవాదం నుంచి తప్పించుకోలేరని చెబుతున్నాను. ఈ పరిస్థితిని ప్రభుత్వం దృష్టిలో వుంచుకోవాలి.

ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు, వరల్డ్ బ్యాంక్, ప్రైవేటీకరణలు, సరళీకృత విధానాలు – వంటి వాటిపట్ల ఈ రాష్ట్రంలో ప్రజలలో పెద్దఎత్తున అసంతృప్తి వున్నది. అందువల్ల, కాంగ్రెస్ విధానాలు, తెలుగుదేశం విధానాలు, బి.జె.పి. విధానాలు అన్నీ ఒకటే అని ప్రజలు అనుకుంటున్నది. ఈ విధానాలను వారు కోరుకోవడంలేదు. ఈ విధానాలకు ప్రత్యామ్నాయమైన విధానంకోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఆ విధానాన్ని ఈ రాష్ట్రంలో వున్న సి.పి.ఐ., సి.పి.ఎం., వామపక్షాలు ప్రజల ముందు పెట్టాయి. మీరు అనుకోవచ్చు, ఈ విధానాల నుంచి ప్రజలు బయటకు రారేమోనని. ఆ ఎదురు చూస్తున్న ప్రత్యామ్నాయ విధానాలకు ప్రజలు ముందుకు వస్తారని నేను మనవి చేస్తున్నాను.

ప్రభుత్వం ఇవే విధానాలను అమలు పరచినట్లయితే ప్రజలలో తీవ్ర అసంతృప్తి వున్నది. అందువల్ల ఎవరికైతే కష్టాలు వస్తుంటే, బాధలు వస్తుంటే, వారి సమస్యలను ప్రభుత్వం విస్మరిస్తూ వుంటే, దారిద్ర్యాన్ని, ఆకలిని పెంచుతూ వుంటే, ప్రజలు కదలకుండా, నోరు మెదపకుండా, వీధులలోకి రాకుండా కూర్చోరు. రానున్నది పోరాటకాలమని ప్రభుత్వం గమనించాలి. ప్రజలు ఆ పోరాటాలలోకి వస్తే, మేము వామపక్షాలుగా ఆ ప్రజల పక్షాన వుంటాము. ప్రజల పోరాటాల వెంపు వుంటామే తప్ప వేరే విధంగా వుండే పరిస్థితిలేదు, ఆ పోరాటాలు విజయవంతం అవుతాయి. ఈ ప్రత్యామ్నాయ విధానాలపట్ల అత్యధిక సంఖ్యలో కష్ట జీవులు, ప్రజలు ఆకర్షితులై ముందుకు వస్తారని చెబుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, 16–2–99 నాడు మన ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ సి. రంగరాజన్ ఇచ్చిన, రాష్ట్ర ప్రభుత్వం చేత తీర్చిదిద్దబడిన, ప్రసంగంపై మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు ముందుగా తెలియజేస్తున్నాను. ఈ ప్రసంగంలో సి. రంగరాజన్‌గారు కొన్ని విషయాలను తెలిపారు. వాటిని ఆధారంగా చేసుకుని, రాబోయేది ఎన్నికల సంవత్సరం కాబట్టి రాష్ట్రస్థాయి నుండి, జాతీయ స్థాయి దాకా అధికారంలో వున్నవారినీ విమర్శించడానికి, ప్రతిపక్షంలో వున్నవారు అధికారంలోకి రావడానికి మాట్లాడడం జరుగుతుంది. ఫలానా మాట్లాడాలో, ఏది మాట్లాడకూడదు అనే విషయాలలో అయా రాజకీయ పక్షాలకు వివక్షణ వున్నప్పటికీ కూడా రాజకీయ పార్టీలలో వున్నవారు స్వచ్ఛంద సంస్థలనైన బురద చల్లడానికి ప్రయత్నం చేస్తున్నారు, ఇది చాలా ఆక్షేపణీయమైన విషయం. ఎందుకంటే, వారికి కూడా తెలుసు, ప్రతిసారీ అట్టడుగున వున్న ప్రజలకు సేవ చేయాలని, వున్నత స్థానాలకు తీసుకుపోవాలని, ఈ సమాజాన్ని బాగుపరచాలని వారి పార్టీలు కూడా పనిచేస్తున్నాయి.

12·40 మ· అధికారంలో ఉన్న పార్టీవారు అధికారం ఏవిధంగా కొనసాగిస్తారో అందరికి తెలుసు· బి·జె·పి· పార్టీని విమర్శిస్తూ ఉంటే మేము ఏ మాత్రం తప్పు పట్టడం లేదు· కాని బి·జె·పి·కి మాతృ సంస్థగా ఉన్న ఆర్‌·ఎస్‌·ఎస్‌· పరివార సంఘాలుగా ఉన్న విశ్వహిందూపరిషత్తు, బజ్‌రంగ్‌దళ్‌ వారు స్వచ్ఛందంగా పని చేస్తున్నప్పటికీ, వారికి సంబంధంలేని విషయాలను ఇక్కడ పదేపదే తప్పుగా చెప్పడం ఎంతవరకూ సమంజసం? ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు ఎంక్వయిరీ చేయిస్తున్నారు· ఏ ప్రభుత్వం అన్నది అందరికి తెలుసు· ఎంక్వయిరీలో తేలకుండా దుష్ప్రచారం చేస్తే ఎలా? గవర్నర్‌ ప్రసంగానికి సంబంధించి మాట్లాడాలంటే ఈ పరిస్థితిలో ఆ విషయాలు మాట్లాడితే ఎలా· ముఖ్యంగా సి·పి·ఐ·, సి·పి·ఐ·(యం) వారు ఈ వేదికను ఆ విషయాలు మాట్లాడడానికి వినియోగించుకోవడం మంచిది కాదని నేను మా పార్టీ తరఫున కోరుతున్నాను·

శ్రీ సిహెచ్‌· రాజేశ్వరరావు (సిరిసిల్ల):– గౌరవనీయులైన బి·జె·పి· నాయకులు నా సందేహాన్ని నివృత్తి చేయగలరు· బి·జె·పి·కి మాతృ సంస్థ ఆర్‌·ఎస్‌·ఎస్‌·, విశ్వ హిందూ పరిషత్తు, బజ్‌రంగ్‌దళ్‌ అని అన్నారు· నిజమా?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– బి·జె·పి· మాతృసంస్థ ఆర్‌·ఎస్‌·ఎస్‌· పరివార సంఘాలు విశ్వహిందూ పరిషత్తు, బజ్‌రంగ్‌దళ్‌ అని ఈనాడు గర్వంగా చెబుతున్నాను· దానికో తప్పు ఏమీలేదు· 'మానవ వనరుల వికాసం, ప్రాకృతిక వనరుల సక్రమ నిర్వహణ, పునరుత్పాదకత, ఉపాధికల్పన ప్రజలందరి సంపూర్ణ భాగస్వామ్యంతో నెలవేరాలనేది మన అభివృద్ధి వ్యూహం· నా ప్రభుత్వం పనితీరులో యీ యదార్థం ప్రతిబింభిస్తుంది· గత మూడు సంవత్సరాలుగా చేపట్టిన చర్యలు సమాజంలో పేద, అట్టడుగువర్గాల అభివృద్ధి కోసం నిర్దిష్టమైనట్లు స్పష్టమవుతుంది·' దూరదృష్టిగల నాయకత్వం లేకపోవడంవల్లనే అభివృద్ధికి తరముగా అటంకం ఏర్పడిందని ప్రపంచ అనుభవంవల్ల వెల్లడవుతోందని·, గవర్నర్‌గారి ప్రసంగంలో తెలిపారు·

మనకు స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయింది· రాష్ట్రాన్ని 50 సంవత్సరాలు పరిపాలించడం జరిగింది· పంచవర్ష ప్రణాళికలు ఉన్నా, చిత్తశుద్ధితో పని చేయలేకపోవడంవల్ల ఈ దుర్భిక్ష పరిస్థితి ఏర్పడింది· నిరుద్యోగ సమస్య ఏర్పడింది· పేదరికం ఏర్పడింది· ఏ విధంగానూ చిత్తశుద్ధి లేకపోవడం దీనికి కారణాలని అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది· గతంలో కాంగ్రెస్‌ ప్రభుత్వాలు ఉన్నాయి· తరువాత తెలుగుదేశం ప్రభుత్వం· ఈ ప్రభుత్వం ఉన్నా ఈ దుర్భిక్షాన్ని, నిరుద్యోగ సమస్యని పేదరికాన్ని నిర్మూలించలేకపోతోంది· ఈనాడు ఆశాజనకంగా మన గౌరవ ముఖ్యమంత్రిగారు పదే పదే చెబుతున్నారు· స్వర్ణాంధ్రప్రదేశ్‌ ఏర్పడాలనేది వారి ముఖ్యోద్దేశ్యం· విజన్‌ 2020 క్రింద స్వర్ణాంధ్ర రాష్ట్రం ఏర్పాటు గురించి·గవర్నర్‌ ప్రసంగంలో పదే పదే చర్చకు వచ్చింది·

అన్నపూర్ణగా పేరొందిన ఈ రాష్ట్రంలో రైతులు పంట పండించడానికిగాను ఈనాడు నీరు అందించగలుగుతున్నారా? ఈనాడు త్యాగడానికినీరు, సాగు చేసుకోవడానికి నీరు అందించలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది. గత ప్రభుత్వాలు పంచవర్ష ప్రణాళికలను ఏ విధంగా విస్మరించాయో అలాగే ఈనాడు కూడా తెలుగుదేశ ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికలను విస్మరించడం జరిగింది. ఈనాడు ఈ తెలుగుదేశ ప్రభుత్వానికి ఈ 2020 విజన్ రూపకల్పన ఎందుకు కలిగిందో అర్థం కావడంలేదు. ఈ విధంగా ఒక స్లోగన్‌తో ముందు రావడం ఎంతవరకు సమంజసం? నిజంగా, దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అలా కాదు. అవాడు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పంచవర్ష ప్రణాళికలను రూపొందించాము. కానీ ఇప్పుడు ఈ విజన్ పేరుతో కార్యక్రమాలను రూపొందించి అభివృద్ధి చేసుకోవాలని ప్రభుత్వం చూస్తోంది.

మన రాష్ట్రంలో ఈనాడు 350 లక్షల ఎకరాలలో సేద్యం చేసుకునే అవకాశం ఉంది. ఈ విధంగా 350 లక్షల ఎకరాల భూమి సేద్యానికి ఉంటే, 50 సంవత్సరాల్లో మన రాష్ట్ర ప్రభుత్వం డ్యామ్‌ల ద్వారా, చెక్‌డ్యామ్‌లద్వారా, కుంటల ద్వారా కేవలం 43 లక్షల ఎకరాల భూమినీ మాత్రమే సేద్యం చేసుకుంటున్నాము. భగవంతుడు వర్షం కురిపిస్తే, దానిపై ఆధారపడి మెట్టప్రాంతాలలో కేవలం 50 లక్షల ఎకరాలు పంట పండించుకుంటున్నాము. సుమారు 100 లక్షల ఎకరాల భూమినీ మాత్రమే సాగు చేస్తున్నాము. 250 లక్షల ఎకరాల భూమినీ సాగుచేయడానికి ఈ ప్రభుత్వాలు ఏమీ ప్రయత్నాలు చేసాయి అనే ప్రజల తరపున అడిగే హక్కు అన్ని రాజకీయపార్టీలకు ఉన్నాయి. అధికారంలో ఉన్నప్పుడు విస్మరించాము, అధికారం లేనప్పుడు ఇటువంటి విషయాలు మాట్లాడడం నిజంగా శోచనీయం. ఈ 250 లక్షల ఎకరాల భూమి గురించి 2020 విజన్‌లో పొందుపరచ లేకపోవడం దురదృష్టకరం.

పేదరికాన్ని నిర్మూలించారు. గ్రామీణ ప్రాంతాలలో 70 శాతం రైతులు ఉన్నారు. రైతు కూలీలకు, చేతి వృత్తులవారికి ఆదరణ కల్పిస్తున్నాము రోజుకొక పేరుతో కార్యక్రమాలను పెడుతున్నారు. ఆదరణ పేరుతో కార్యక్రమాలు పెట్టినా, నిజంగా కుల వృత్తులను పోషించడానికి ప్రభుత్వం ముందుకు రావాలి. ఈ పేర్లతో అరచేతిలో స్వర్గాన్ని చూపే పద్ధతి మంచి పద్ధతి కాదు. వారికి స్వేచ్ఛలేదు. ఇష్టం వచ్చినట్లు చేయడానికి లేకుండా ఏదో పథకంపెట్టి అడ్డుగా ఉండడం ఎంతవరకు సమంజసం? రాజ్యాంగపరంగా ఇష్టం వచ్చినట్లు రాష్ట్రాన్ని పరిపాలించే అధికారంలేదు. ప్రాంతీయ పార్టీగా ఆంధ్ర రాష్ట్రానికే పరిమితం అయినప్పటికి ఆ పరిధిని అధిగమించి ఇతరులతో ఒప్పందం కుదుర్చుకునే అధికారం ఈ పార్టీకి లేదనే విషయం అర్థం చేసుకోవాలి.

73వ రాజ్యాంగ సవరణ ప్రకారంగా సర్పంచుల అధికారాలను వీరు వమ్ము చేస్తున్నారు. వారికి రక్షణ కల్పిస్తున్నారా? వారికి రక్షణ లేకుండా ఇందులో పొందు పరచారు. దీనిని తొలగించాలి. ఈ నోడల్ ఆఫీసర్స్‌ని ఎందుకు పెట్టారు? వారి చేత ఈ

పనులు ఎందుకు చేయిస్తున్నారు· ఈనాడు ఆ ప్రశ్న అడిగే పరిస్థితి ఎందుకు వచ్చింది? ఒకవైపు రాజ్యాంగం ప్రకారంగా వారికి అన్ని హక్కులు కల్పిస్తామని, వారి హక్కులను భగ్నం చేస్తూ నోడల్ ఆఫీసర్స్‌ని పెట్టడం మంచిపద్ధతి కాదు· కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం నిధులను స్వేచ్ఛగా ఖర్చు పెట్టుకునే అవకాశం వారికి కల్పించాలనేది తమద్వారా కోరుతున్నాను·

వీరు మాట్లాడేది ఏమిటి, చేసేది ఏమిటి అని అడుగుతున్నాను· స్థానిక సంస్థల వికేంద్రీకరణకు ఉద్దేశించిన 73వ రాజ్యాంగ సవరణని అమలుచేయడం మా ప్రాథమిక బాధ్యత అని అన్నారు· కాని ఇక్కడ అది విస్మరించారు· రాష్ట్ర ఆర్థిక సంఘం చేసిన 40 సిఫారసులను ఆమోదించడం జరిగింది అని అన్నారు· అవి ఎవరి చేత చేయడం జరిగింది, ఏ అధికారంతో అమలు చేస్తున్నారు అని అడుగుతున్నాను· పంచాయితీరాజ్ సంస్థల అవసరాలు తీర్చడంకోసం ప్రభుత్వంచేత తగిన నిధులు విడుదల భేయడం అవుతుందని అన్నారు· ప్రభుత్వం చేత విడుదల చేసే డబ్బు ఎవరిచేత ఖర్చు చేయిస్తున్నారు· ఒకవైపు కలెక్టర్, నోడల్ ఆఫీసర్స్‌చేత ఖర్చు చేయిస్తున్నారు· ఎన్నుకొన్న సర్పంచులచేత ఖర్చు చేయనివ్వకుండా నియంతగా కొనసాగిస్తున్నారు· నిధులు అప్పగించి మరిన్ని అధికారాలను సంక్రమింపచేసి వికేంద్రీకరణ భేయడంవల్ల పంచాయితీ సంస్థలు ప్రజల అవసరాలను, ఆశయాలను మరింత సమర్థవంతంగా తీర్చగలుగుతున్నాయని గవర్నర్‌గారు చెప్పారు· 12·50 చెప్పేమాటలకు చేసే పనులకు పొంతన ఉందాని అడుగుతున్నాను· గవర్నర్ మ· ప్రసంగంలో ఏవిధంగా అయితే చెపుతున్నారో ఆ విధంగా చేయమని సలహా ఇస్తున్నాను· కేంద్రంలో మా ప్రభుత్వానికి మీరు సపోర్ట్ ఇస్తున్నారు· మీకు మేము కొన్ని సూచనలు ఇస్తున్నాము· మీరు ఏవైతే వ్యతిరేక విధానాలు అమలు భేస్తున్నారో వాటిని విమర్శించే హక్కు మాకు ఉందని తెలియజేస్తున్నాను· ప్రజలకు ఏనాడు వ్యతిరేకంగా పోవాల్సిన పరిస్థితిలేదు· కాని ఇక్కడ ఈనాడు రాజ్యాంగ వ్యతిరేకంగా పోవడానికి మీరు ప్రయత్నిస్తున్నారు· ఇది మంచిపద్ధతి కాదు· మీరు ఈనాడు 250 లక్షల ఎకరాలకు నీరివ్వడానికి, సేద్యంలోకి తీసుకురావడానికి ప్రయత్నం చేయండి· పెండింగ్ ప్రాజెక్టుల నిమిత్తం పోరాటం చేయమని నిన్న ముఖ్యమంత్రిగారు చెప్పారు· ఆల్‌రెడీ కేంద్రం మనకిచ్చిన క్లియరెన్సుల విషయంలో ఏమి చెపుతారని అడుగుతున్నాను· పెన్ గంగ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం 1993లో మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకొంది· ఈరోజు వరకు అది పూర్తికాలేదు· రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తోందని అడుగుతున్నాను· 12 టి·ఎం·సి·ల నీరుపెన్ గంగ ద్వారా అదిలాబాద్‌కి ఇస్తే లక్ష ఎకరాలు సాగులోకి వచ్చే అవకాశం ఉంది· ఈనాటికి ఆరు సంవత్సరాలు ఔతున్నా ప్రభుత్వం ఎందుకు వర్కులు చేపట్టలేదని అడుగుతున్నాను· దీంట్లో అంతర్ రాష్ట్ర వివాదంలేదు· కేంద్రం క్లియరెన్స్ ఇచ్చింది· గోదావరీ, కృష్ణా జలాలు గ్రామ గ్రామానికీ ఈనాడు అందించే ప్రయత్నానికి భారతీయ జనతాపార్టీ, రైతు సంఘాలు ఇతర పార్టీలు స్పందించడం జరుగుతోంది· గోదావరీ జలాలు సద్వినియోగం చేసుకోవాలని అంటున్నాము· 1480 టి·ఎం·సి·ల్లో కేవలం 720 టి·ఎం·సి·లు మాత్రమే మన అవసరానికి ఉపయోగించుకొంటున్నాము· మొత్తము ఉపయోగించుకోవడం లేదన్న అభిప్రాయంతో ప్రభుత్వం వుంది·

ఆదరాబాదరాగా క్యాబినెట్ ఉప సంఘంని వేసింది. ఎలక్షన్స్‌లో ఏదో చేశామని చెప్పడానికిగాను క్యాబినెట్ ఉప సంఘం వేశారని చెపుతున్నాను. ప్రతి ప్రాజెక్టు విషయమ్మై కేంద్ర క్లియరెన్సు అనీ, అంతరాష్ట్ర వివాదమని అంటున్నారు. 1983వ సంవత్సరంలో శ్రీ ఎన్.టి. రామారావుగారు తెలుగుగంగ పథకం ప్రారంభించారు. మద్రాసు రాష్ట్రానికి వెయి క్రోట్ల రూపాయలు ఖర్చువేసి నీరందించారు. రాయలసీమకు నీరందించారా లేక జంటనగరాలకు నీరందించారా? చెప్పండి. బచావత్ అవార్డు ప్రకారంగా 5.5 టి.ఎం.సి.లు అందిస్తామని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ ప్రభుత్వం కూడా అందించలేదు. జంటనగరాలకు నీరందించలేదు. మద్రాసుకి నీరు ఇచ్చారు. వీరి చిత్తశుద్ధి ఎక్కడ ఉందని అడుగుతున్నాను. జంటనగరాలకు నీరందించలేకపోతే తన దెవి పట్టుకోండని గతంలో మోహన్ రెడ్డిగారు చెప్పారు. ఆయన జాతకాలు చెపుతారు. మా జాతకాలు ఏమ్మెనాయి? ఇక్కడ కరువు కాటకాలు ఉన్నాయి. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద అథారిటీని ఏర్పాటు చేయండి. కృష్ణా బేసిన్ క్రింద అథారిటీని ఏర్పాటు చేయండి. ప్రపంచ బ్యాంకు బుణాలు, రైతుల నుండి బాండ్లో లేక ప్రయివేటు వారి నుండి అప్పులో తేసుకువచ్చి 30 వేల కోట్ల రూపాయలతో ఈ ప్రాజెక్టుల నిర్మాణం చేయండి. ఇచ్చంపల్లి, ఎల్లంపల్లి, దుమ్ముగూడెం, పోలవరం ప్రాజెక్టులు పరిశీలించండి. 1981వ సంవత్సరంలో పోలవరం ప్రాజెక్టుని స్వర్గీయ శ్రీ టంగుటూరి అంజయ్యగారు శంకుస్థాపన చేశారు. స్వర్గీయ ఎన్.టి. రామారావుగారు 1989వ సంవత్సరంలో హైదరాబాద్ జంటనగరాలకు నీరందించే పథకానికి శంకుస్థాపన చేశారు. 1996 మార్చి 5వ తెదీన శ్రీ చంద్రబాబునాయుడు పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పెలుగొండ ప్రాజక్టుకి శంకుస్థాపన చేశారు. ప్రతి ముఖ్యమంత్రి, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో శంకుస్థాపనలు చేయడం తరువాత మర్చిపోవడం అన్న పరిస్థితిని గత 20 సంవత్సరాలనుండి నేను చూస్తున్నాను. ఇటువంటి పరిస్థితులు ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నాను. మీరు గవర్నరు ప్రసంగంలో చెప్పిన అంశాలన్నిటినీ చేయాలి. మన రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర రాష్ట్రముగా, సస్యశ్యామల రాష్ట్రముగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఆంధ్రరాష్ట్రాన్ని అన్నపూర్ణగా తీర్చిదిద్దాలని ఆకాంక్షిస్తున్నాను. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంలో మహాత్మాగాంధీ దేశాన్ని రామరాజ్యంగా తీర్చి దిద్దాలని కోరుకొన్నారు. ఆకలిచావులు ఉండకూడదని కోరుకొన్నారు. నేడు ఆకలి చావులు మనం చూస్తున్నాము. మనిషికి మూడు పూటలా తిండి దొరకడంలేదు. ఏ ఒక్క ప్రభుత్వమూ ప్రజలకు సర్మన చేయూతనివ్వడం లేదు. ఈరోజు ఈ ప్రభుత్వం చేయూత ఇస్తోందని చెపుతోంది. ఎక్కడ ఇస్తున్నదని అడుగుతున్నాను. రెక్కాడితేకానీ డొక్కాడని రైతాంగానికి నీరందించడంలేదు. పని కల్పించడంలేదు. నిరుద్యోగ సమస్య తీర్చడంలేదు. కీరందరికీ ప్రభుత్వం చేయుతనిస్తోందా అని అడుగుతున్నాను. సి.ఎం. యువశక్తి క్రింద ఇచ్చే లోన్స్‌లో 576 బోగస్ యూనిట్స్ ఉన్నాయని చెప్పారు. బోగస్ యూనిట్స్‌పై కఠిన చర్యలు ఎందుకు తీసుకోలేదని అడుగుతున్నాను. అధికార్లను ఎందుకు సస్పెండ్ చేయలేదని అడుగుతున్నాను. చెప్పడానికి చాలా చెపుతున్నారు కానీ చర్యలు తీసుకోరు. నిజంగా చర్యలు తీసుకొంటే బోగస్ యూనిట్స్ ఏర్పడవు. ఆంధ్రరాష్ట్ర రైతాంగాన్ని మోసము చేసే అలవాటు

ప్రతి ప్రభుత్వానికి ఉంది· 1998లో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు 50 వేల కనెక్షన్స్ ఇస్తామని అన్నారు· కానీ ఈ రోజు వరకు ఇవ్వలేదు· విద్యుత్‌రంగంలో సంస్కరణల గురించి గవర్నర్ ప్రసంగంలో చెప్పడం జరిగింది· 1998 ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్కరణల చట్టాన్ని అమలు చేయడం జరిగింది· విద్యుత్ పినియోగాన్ని సరళీకరించి కార్పొరేటైజేషన్ చేయడంతోపాటు విద్యుత్, రెగ్యులేటరీ కమీషన్‌ను నియమించడంవల్ల విద్యుత్‌రంగంలో పెరుగుతున్న అవసరాలను తీర్చడానికి సిరిపడనున్న నిధులు అందగలవని భావించడమ్మైందని చెప్పారు· నిధులు అందించడానికి ప్రపంచబ్యాంకు ముందుకు వచ్చింది· ముఖ్యమంత్రిగారు కృషి చేశారు· ఆయన కృషిని కాదనడానికి వీలులేదు· ప్రయారిటీ దేనికి ఇస్తున్నాడో అది బాధాకరంగా ఉంది· రాష్ట్రంలో గత దశాబ్దాల నుండి పెండింగ్ ఉన్న ప్రాజక్టులకు ప్రయారిటీ ఇవ్వడంలేదు· రంగారెడ్డి జిల్లా శంకరపల్లిలో వెయ్యి మేగావాట్ల సామర్థ్యంకల ప్రాజక్టుని నిర్మాణము చేస్తామని చెప్పారు· నేడు చేయడంలేదు· విశాఖ పట్టణంలో ఇస్తున్నారు· 9వ ప్లాన్‌లో శంకరపల్లి ప్రాజక్టుకి ఇస్తామని చెప్పి ఇవ్వకపోతే మాకు ఎట్లా ఉంటుంది· ముఖ్యమంత్రిగారు ప్రాంతీయతత్వంలేదని చెపుతున్నా ఇటువంటి సంఘటనలకు అవకాశం కల్పిస్తున్నారు· ప్రాంతీయతత్వంతోబే తెలంగాణాకు కరెంటు రానీయకుండా పథకాలు చేపడుతున్నారు· తెలంగాణా ప్రజలు బాధపడరా? ఆ రకమ్మైన పరిస్థితులు ఎందుకు కల్పిస్తున్నారు· వరంగల్ జిల్లా భూపాలపల్లిలో బొగ్గు వుంది· రెండు వేల మేగావాట్ల థర్మల్ పవర్ ప్రాజక్టు నిర్మాణము చేయడానికి ఈ ప్రభుత్వం విజన్ 2020లో ఎందుకు చూపించలేదు? థర్మల్ పవర్ ప్రాజక్టుల విషయంలో సెంట్రల్ క్లియరెన్స్ కూడా అవసరం లేదు· ఈ విషయాలను పరిశీలిస్తుంటే తెలంగాణాకు అన్యాయం జరగడం లేదా అని అడుగుతున్నాను· శంకరపల్లిలో పెడతామన్న ప్రాజక్టునీ విశాఖ పట్టణానికి తరలిస్తున్నారు· ఇదీ ఎంతవరకు సమంజసమనీ అడుగుతున్నాను·

1·00 మ· అదేవిధంగా ఈనాడు ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేయడం మాత్రం జరుగుతోంది అట్టడుగు వర్గాలకు అన్నీ నిత్యావసర వస్తువులు సరఫరా చేస్తున్నామనీ, అలాగే రైతు బజారులు పెట్టాము అంటున్నారు· రైతు బజారులలో రైతులు స్వయంగా తాము పండించిన సరకును తీసుకువచ్చి అమ్ముకోవడం జరుగుతోంది· అయితే ఇక్కడ నీజానికి రైతులు తమ వస్తువులను అమ్మడంలేదు· రైతు బజారుల పేరిట మధ్యదళారులే అమ్ముకుంటున్నారు· గుడి మాల్కాపూర్ మార్కెటు నుండి సరుకును తీసుకు వచ్చి మోహదీపట్నం వద్ద అమ్ముకుంటున్నట్లుగా తెలుస్తున్నది· మరి ఇప్పుడు ఈ విధంగా చేయడంవల్ల రైతులకు అవకాశం కల్పించకపోగా గుండాయిజానికి, సంఘ విద్రోహక శక్తులకు మీరు అవకాశం కల్పించినట్లవుతున్నదనే, ఈ విషయాన్ని గమనించవలసిందిగానూ తగు చర్యలు తీసుకోవలసిందిగానూ కోరుతున్నాను· రైతు బజారులలో నీజంగా 24 గంటలూ కష్టించి పంట పండించిన రైతులు తమ సరుకును అమ్ముకుంటే బాగుంటుంది· అలాకాకుండా ఈ విధంగా సంఘ విద్రోహ శక్తులకు అవకాశం కల్పించడం శోచనీయం· అంతేకాకుండా రైతు తాను పండించిన పంటను గిట్టుబాటు ధరలకు అమ్ముకునే అవకాశం కూడా ఇప్పుడు లేదు· హోల్‌సేల్‌లో 10 రూపాయలు అమ్మబడుతున్న సరుకు ఈ రైతు బజారులలో 5 రూపాయలకే అమ్మవలసిందిగా నిర్బంధించడంవల్ల రైతులు తమ రవాణా

ఖర్చులను కూడా గడించుకోలేక పోతున్నారు. హైదరాబాదు, రంగారెడ్డి జిల్లా రైతులమీద హుమాయూన్ నగర్‌వద్ద తప్పుడు కేసులు కూడా బనాయించబడుతున్నాయి. కనుక సంఘ విద్రోహశక్తులు దొరబడకుండా, మధ్య దళారీలు కల్పించుకోకుండా రైతు బజారులలో రైతులే స్వయంగా తమ సరకును అమ్ముకునే విధంగా అవకాశం కల్పించవలసిందిగా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అప్పుడే రైతులు ప్రజలు ఈ ప్రభుత్వంపట్ల విశ్వాసం కలిగి వుంటారు. ఈ ప్రభుత్వం మనగలగాలి అంటే వారందరికీ విశ్వాసం కలుగజేయాలి.

అలాగే పేదలకు పట్టాలు యిచ్చే విషయంలో కూడా తగు చర్యలు తీసుకోవాలి. 20, 30 సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని జీవిస్తున్న బోడ్‌గూడ ప్రాంతంలోని ప్రజలకు ఆల్టర్నేట్‌గా వేరే ప్రాంతంలో పట్టాలు యిప్పించి, ఇళ్లు కట్టించి యివ్వమని కోరుతున్నాము. ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు ఈ బోడ్‌గూడ ప్రాంతం పర్యాటక కేంద్రంగా మార్చాలని, పిక్నిక్ స్పాట్‌గా తయారు చేయమని కోరడం జరిగింది. అందుకుగాను రిప్రజెంటేషన్ కూడా యివ్వడం జరిగింది. అందువల్ల ఆ ప్రాంతంలో 20, 30 సంవత్సరాలుగా నివసిస్తున్న గుడిసె వాసులకు వేరే చోట పట్టాలను యివ్వమని కూడా కోరాము. అయితే మొన్న మహాశివ రాత్రినాడు కలెక్టరు, పోలీసు డిపార్ట్‌మెంటు వాళ్లు వచ్చి అక్కడ వున్నటువంటి ప్రజలపై వివక్షాపూరితంగా లాఠీలు ఝళిపించడం, లాఠీచార్జ్ చేయడం, గుడిసెలు కూలగొట్టడం జరిగింది. రిప్రజెంటేషన్స్ యిచ్చిన మా లీడర్స్‌మీద తప్పుడు కేసులు పెట్టారు. సిటీ పోలీస్ కమిషనర్ నీలం సుభాష్, స్పెషల్ సెక్రటరీ మామిడి నర్సింగ్‌రావు, స్పెషల్ జనరల్ సెక్రటరీ కె. రాములు మొదలైన వారంతా ముఖ్యమంత్రిగారికి రిప్రజెంటేషన్ యివ్వడం జరిగింది. అందులో బోడ్‌గూడ ప్రాంతంలోని గుడిసెలను తొలగించి, వారికి ఆల్టర్నేట్‌గా వేరే ప్రాంతంలో పట్టాలు యివ్వమని మేము అడగడం జరిగింది. అయితే జూబ్లీహిల్స్ పోలీసులు, సి.ఐ., ఎస్.ఐ. అలా అడిగిన వారిమీద తప్పుడు కేసులు బనాయించారు. ఆ విషయం మేము ప్రభుత్వానికి చెప్పినా ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదు. ఇది ఎంతవరకు సమంజసం చెప్పండి?

ఇకపోతే రేషన్‌కార్డుల విషయానికి వచ్చినట్లయితే, 1998లోనే రేషన్ కార్డులు ప్రింటు చేయడం పూర్తయినప్పటికీ, ఇప్పటికీ ఎవరికీ రేషన్ కార్డులు పంపిణీ చేయలేదు. రేషను కార్డులు లేక ప్రజలు చాలా యిబ్బందులు పడుతున్నారు. కిరోసిన్ కావాలంటే, అడ్మిషను కావాలంటే, డాక్టర్స్ వద్ద చెకప్ చేయించుకోవాలంటే రేషన్‌కార్డుల ఆవశ్యకత ఎంతైనా వుంది. బోగసు కార్డుల ఏరివేత కార్యక్రమం నిర్వహించాలన్నా, ఇప్పుడు కొత్త కార్డులు యివ్వమన్నా, ఈ ప్రభుత్వం తాము బద్నాం అవుతామేమోనని భయపడుతోంది. అందువల్లనే రేషను కార్డులనూ పంపిణీ చేయడంలేదు. కనీసం పింక్ కార్డులనయినా యివ్వండంటే అదీ చేయడంలేదు. మరి ఈ ప్రభుత్వం రేషన్‌కార్డుల పంపిణీకి ఎందుకు జాప్యం చేస్తున్నదో అర్థం కావడంలేదు. కంప్యూటరైజేషన్, హైటెక్‌సిటీ అంటూ మన ముఖ్యమంత్రిగారు అంటున్నారు. పేదప్రజల ఇబ్బందులను ఆయన గర్తించడంలేదు. ఇది చాలా బాధాకరమైన విషయం. కనుక పేద ప్రజలకు ఇబ్బందులను దూరంచేసేందుకుగాను వారికి రేషను కార్డులను పంపిణీ చేయవలసిందిగా కోరుతున్నాను.

రాష్ట్ర ప్రభుత్వం యంత్రాంగం పనిచేస్తున్నట్లుగా అనిపించడంలేదు. ఎవరు ఏవిధంగా పనిచేస్తున్నారన్నది చెప్పలేకపోతున్నాము. కాకపోతే ప్రతి ఒక్కరూ స్లోగన్స్ మాత్రం చెపుతున్నారు. ముఖ్యమంత్రిగారి 2020 విజన్, స్వర్ణాంధ్ర అన్న పదాలు మనకు సర్వత్రా వినపడుతున్నాయి. అది ఎలా వుందంటే, ఈనాడు పర్యోరోగ హారిజి టిందాతిలిస్కాత్ అన్నట్లుగా వీటిని గూర్చి అంటున్నారు. ఏ పనులూ చేయకుండా అరఛేతిలో స్వర్గం రీతిలో వీటిని చూపుతున్నారు. అదేవిధంగా ఇన్ఫర్మేషను టెక్నాలజీ క్రింద హైటెక్ సిటీని గూర్చి చెపుతున్నారు. ఈరోజు అమృతాంజనం అంటే తలనొప్పి నివారణ మందులాగా, ప్రజలకు హైటెక్ సిటీని, ఇన్ఫర్మేషను టెక్నాలజీని, స్వర్ణాంధ్ర రాష్ట్రాన్ని గూర్చి చెపుతున్నారు, చూపుతున్నారు తప్ప, ఈ పేద ప్రజల ఇబ్బందులను తీర్చడానికి ఎటువంటి చర్యలను తీసుకోలేదని నేను తెలియజేస్తున్నాను.

జన్మభూమి విషయంలో స్వామి వివేకానంద చెప్పిన సూక్తిని చెపుతాను. స్వామి వివేకానంద మనకు ఈ విధంగా సూచించారు. ఈ విషయాన్ని కమ్యూనిస్టు వారు, ఇతరులు వేరేగా తీసుకోవద్దని మనవి చేస్తున్నాను.

ఆ సూక్తి ఏమంటే, "పవిత్రమైన మాతృభూమి, మతము, వేదాంతాలకు జన్మస్థలం" అన్నారు. అలాగే "ఎందరో ఆధ్యాత్మిక మహాపురుషులకు జన్మభూమి మోక్ష ప్రదమైన భూమి యిది" అన్నారు. అందువల్ల ఇలాంటి భారతదేశంలో అంతర్భాగమైన మన జన్మభూమిని రక్షించేందుకు, అభివృద్ధిపరచేందుకు ప్రయత్నం చేస్తామని తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను.

1·10
మ·

శ్రీ మహమ్మద్ ఖాన్ :- గవర్నర్ సాహెబ్ గారి ప్రసంగం చూస్తే ఎలక్షన్ మానిఫెస్టో లాగా ఉంది. ఎలక్షన్ మానిఫెస్టో అంటే ఎలక్షన్ కు ముందు ఇస్తారు. ఎలక్షన్ అయిపోయిన తర్వాత ఇస్తే ఎలక్షన్ మానిఫెస్టో అనరు. ఎలక్షన్ కు ముందు ఇస్తే ఎలక్షన్ మానిఫెస్టో అంట

రియాస్ట్ బనానా చాహతే హైం. ఆప్ పూరీ దునియా ఫిర్ రహే హైం. బాహర్ ముల్క్ మేం భీ ఆప్ కా నామ్ అచ్ఛా హై. ఆప్ నే మలేషియా కా భీ దౌరా కియా హై. యహాఁ పర్ జదీద్ టెక్నాలోజీ లానే కేలిఏ బడీ భీ దిల్‌చస్పీ లే రహే హైం. ౨౦౨౦ విజన్ కో దేఖేం తో ఐసా మాలూమ్ హోతా హై కి ఆప్ ౨౦౨౦ కే బాద్ అవామ్ కో బిర్యానీ ఖిలానే వాలే హైం. లేకిన్ అబ్ అవామ్ భూఖ్ సే మర్ రహీ హై. ఆప్ ఇన్ సబ్ చీజోం పర్ గౌర్ కరేం. ఆప్ గరీబ్ అవామ్ కే ౨ రూపయే కిలో చావల్ కీ స్కీమ్ కో ఖత్మ్ కర్ దియే. పబ్లిక్ రాశన్ కార్డ్ కో ఖత్మ్ కర్ దియే. గరీబ్ కిసానోం కే ఎలక్ట్రిసిటీ కే చార్జిస్ మేం ఇజాఫా కర్ దియే. గరీబ్ కిసాన్ ఎలక్ట్రిసిటీ కే చార్జిస్ నహీం దే సక్తా. గరీబ్ కిసాన్ బహుత్ హీ పరేషాన్ హై. ౨౦౨౦ విజన్ సే కుఛ్ హల్ హోనే వాలా నహీం హై. జనమ్ భూమి స్కీమ్ అచ్ఛీ హై. షహర్ హైదరాబాద్ ఖాస్ కర్ చంద్రాయణ్ గుట్టా మేం ఇస్ స్కీమ్ కే తహ్‌త్ ౬ కరోడ్ రూపయే కా కామ్ హువా హై. జరూర్ మేం ఇస్ కీ సతాయిష్ కర్తా హూఁ. ఆప్ ఇక్లియతోం కే హీరో బనా చాహతే థే. ౧౯౯౪ కే ఎలక్షన్ మేం ముస్లిమోం నే తెలుగూ దేశమ్ పార్టీ కో వోట్ దియా. పీ వీ నరసింహారావ్ కీ గలత్ పాలిసీ కీ వజహ్ సే బాబ్రీ మస్జిద్ షహీద్ హుఈ ఉస్ కీ జిమ్మేదారీ కాంగ్రెస్ పార్టీ పర్ హోతీ హై. ఇస్లియే ౧౯౯౪ మేం ముస్లిమ్ కాంగ్రెస్ కే ఖిలాఫ్ అప్నా వోట్ తెలుగూ దేశమ్ పార్టీ కో దియే. జిస్ కీ వజహ్ సే తెలుగూ దేశమ్ పార్టీ కో ఇక్తిదార్ మిలా. ఆప్ కే ౢ౧౯ ఎమ్ ఎల్ ఏ మెంబర్స్ మున్‌తఖిబ్ హుఏ. ముస్లిమ్ ఆప్ కా సాథ్ దియే. ఆప్ ఇక్తిదార్ సంభాల్ కర్ భీ తీన్ సాల్ కా అర్సా హో చుకా. ఇక్లియతోం కేలిఏ వఖ్ఫ్ బోర్డ్ కో ౩ కరోడ్ ౨౫ లాఖ్ రూపయే గ్రాంట్ దియే జిస్ సే షాదీ ఖానా ఔర్ ఉర్దూ భవన్ తామీర్ కియే జా రహే హైం. క్యా ఇక్లియతోం కే మసాయిల్ యహీ హైం. ఆప్ నే యహ్ జో కుఛ్ కియే వహ్ సమాజ్ మేం హోనా హీ చాహియే. యహ్ ఏక్ జనరల్ కామ్ హై. యహ్ ఇక్లియతోం కే మసాయిల్ నహీం హైం. అగర్ ఆప్ ముస్లిమోం కే సాథ్ వాఖయీ హమ్‌దర్దీ రఖ్‌తే హైం తో ఆప్ వఖ్ఫ్ బోర్డ్ కో ఆమలానా ఇఖ్‌తియారాత్ దేనే కీ జరూరత్ హై. కఈ కరోడ్ రూపయోం కీ జాయిదాదేం బర్‌బాద్ హో రహీ హైం. ఇన్ జాయిదాదోం కీ కోయీ హిఫాజత్ నహీం హో రహీ హై. ఇస్ వఖ్ఫ్ బోర్డ్ కో జిస్ తరీఖే సే ఆమలానా ఇఖ్‌తియారాత్ హాసిల్ హైం ఇసీ తరీఖే సే వఖ్ఫ్ బోర్డ్ కో భీ ఆమలానా ఇఖ్‌తియారాత్ దియే జాఇఁ. వఖ్ఫ్ బోర్డ్ కీ జాయిదాద్ గుల్షన్ బేగమ్ పేట్ మేం వాఖయీ తఖ్‌రీబన్ వహాఁ పర్ ౧౯ ఎకర్ జమీన్ హై జో చీఫ్ మినిస్టర్ సాహబ్ కే ఘర్ కే బహుత్ హీ ఖరీబ్ వాఖయీ హై. యహ్ తఖ్‌రీబన్ ౧౦౦ కరోడ్ రూపయోం కీ జాయిదాద్ ఇసీ తరీఖే సే విశాఖాపట్నం మేం ౨౦౦ ఎకర్ జమీన్ హై జిస్ కీ మాలియత్ తఖ్‌రీబన్ ౫౦ కరోడ్ రూపయోం కీ హై. ఇసీ తరీఖే సే మీర్ మహ్‌మూద్ సాహబ్ కీ పహాడీ కీ జమీన్ హై. ఇస్ జమీన్ కే తఅల్లుఖ్ సే మేం అసెంబ్లీ మేం సవాల్ ఉఠాయా థా ఇస్ కీ ఎంక్వాయరీ కేలిఏ హౌజ్ కమిటీ ఖాయమ్ కీ గఈ థీ ఇస్ కమిటీ నే సారే ఆంధ్రా ప్రదేశ్ మేం వఖ్ఫ్ కీ జాయిదాదోం కీ జాంచ్ పడ్‌తాల్ కర్ రహీ హై. అబ్ వఖ్ఫ్ బోర్డ్ కే వజీర్ మిస్టర్ ఖలీల్ బాషా హైం. వహ్ పహ్‌లే ఇస్ హౌజ్ కమిటీ కే చేయర్‌మన్ థే ఇన్‌హేం యహ్ సబ్ బాతేం మాలూమ్ హైం. మీర్ మహ్‌మూద్ సాహబ్ కీ పహాడీ కీ జమీనాత్ కో లేండ్ గ్రాబర్ ఫరోఖ్త్ కర్ రహే హైం. ఇన్ లేండ్ గ్రాబర్స్ కే పీఛే ఏక్ సియాసీ పార్టీ హై. వహ్ లోగ్ జమీన్ దేవాలే ప్లాట్స్ బనాకర్ ఫరోఖ్త్ కర్ రహే హైం. వఖ్ఫ్ కీ జమీనాత్ కో గవర్నమెంట్ నే భీ ప్లాట్స్ బనాకర్ లోగోం మేం తఖ్‌సీం కర్ రహీ హై. మైం ఇస్ తఅల్లుఖ్ సే ఇస్ హౌజ్ మేం ఏక్ సవాల్ ఉఠాయా థా ఉస్ వఖ్త్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ జనాబ్ దామోదర్ రాజా నరసింహా సాహబ్ నే తహ్‌ఖీఖ్ కీ థీ

تعلق سے ضروری کارروائی کرونگا لیکن آجتک کوئی کارروائی نہیں کی مسلمانوں کے ساتھ آپ برائے نام ہمدردی رکھتے ہیں۔ اگر آپ حقیقی طور پر ہمدرد ہیں تو آپ کو چاہیئے کہ وقف بورڈ کو عاملانہ اختیارات دیں۔ اقلیتی کمیشن کو عاملانہ اختیارات دیئے ہیں لیکن آجتک بھی اقلیتی کمیشن کا چیرمن نہیں بنایا گیا اور نہ ہی اسکا کوئی آفس ہے۔ سابق اقلیتی کمیشن کے چیرمن تھے۔ انھوں نے جو کچھ بھی رپورٹ حکومت کو پیش کئے تھے انھیں جو جو بھی سفارشات پیش کئے گئے تھے حکومت کیا ان سفارشات کو روبعمل نہیں لارہی ہے۔ مسلمانوں نے آپکو اپنا ووٹ دیکر آپکو اکثریت سے جتایا ہے لیکن آپ آجتک بھی اقلیتی کمیشن کا چیرمن نہیں بنائے ہیں۔ اور نہ ہی بورڈ قائم کئے ہیں۔ اردو کو دوسری سرکاری زبان کی حیثیت سے ۱۹ اضلاع میں اعلان تو کر دیئے لیکن وہاں پر ایک بھی اردو جاننے والے آفیسرس کے تقررات نہیں ہوئے۔ کلکٹر آفس میں کوئی اردو جاننے والا آفیسر نہیں۔ شہر حیدرآباد میں ایک بھی اردو ٹرانسلیٹر کا تقرر نہیں کیا گیا۔ وہاں پر کوئی اردو جاننے والا اسٹاف بھی نہیں ہے۔ مسلمانوں میں بہت ہی ناخواندگی ہے اسکو کم کرنے کیلئے حکومت کیا اقدامات کررہی ہے۔ اردو مدارس کا کیا حال ہے۔ ابھی بھی اردو ٹیچرس کے تقریباً ۷۰۰ جائیدادیں خالی پڑی ہوئی ہیں۔ ان جائیدادوں پر تقررات نہیں ہورہے ہیں۔ لکچررس کی کئی جائیدادیں خالی پڑی ہوئی ہیں۔ تقررات عمل میں نہیں لائے جارہے ہیں۔ ریکروٹمنٹ سسٹم کے نام پر ایس سی، ایس ٹی کی جائیدادیں خالی پڑی ہوئی ہیں جی او نمبر ۲۶۴ کے تحت ریکروٹمنٹ سسٹم کو ختم کرتے ہوئے ان جائیدادوں پر جلد سے جلد تقررات عمل میں لانے کیلئے ہدایت دی گئی تھی۔ اسکے باوجود ان جائیدادوں پر تقررات نہیں ہورہے ہیں۔ یہ جی او جاری ہوکر ۴ سال کا عرصہ ہوچکا۔ لکچررس کی جائیدادیں کیوں خالی رکھے ہوئے ہیں۔ تقررات نہیں کرنیکی وجوہات کیا ہیں۔ اردو اسکولس نہیں ہیں۔ اردو میڈیم مدارس میں بچوں کو بیٹھنے کیلئے فرنیچر نہیں ہے اور اردو میڈیم اسکولس کے نتیجے صفر فیصد ہیں۔ اسلئے لوگ اردو میڈیم مدارس میں اپنے بچوں کو نہیں پڑھا رہے ہیں۔ واقعی آپ اردو کے ساتھ ہمدردی رکھتے ہیں تو اردو ٹیچرس کے تقررات جلد سے جلد ہونا چاہیئے۔ جونیر لکچررس کے تقررات بھی جلد سے جلد عمل میں لائیں۔ آپریشن بلاک کے تحت اردو میڈیم اسکولس میں اضافہ کرنا چاہیئے۔ آندھرا پردیش اقلیتی مالیاتی کارپوریشن کو صرف ۱۲ کروڑ روپئے گرانٹ

دی گئی جبکہ ایس سی اور ایس ٹی کارپوریشن کو ۱۰۰ کروڑ روپئے، ۷۰ کروڑ روپئے گرانٹ دیجاتی ہے۔ اقلیتی مالیاتی کارپوریشن کو کم سے کم ۲۰ کروڑ روپئے گرانٹ منظور کریں۔ اقلیتی مالیاتی کارپوریشن بارجیل میں جاری کر دینا ہے لیکن بنک والے غریب لوگوں کو پھراتے ہیں انھیں کوئی لون منظور نہیں کرتے۔ غریب لوگ بینک کے چکر کاٹتے کاٹتے تھک جاتے ہیں۔ انھیں لون نہیں ملتا۔ غریب مسلمان کافی پریشان ہیں۔ پیسے نہیں ہونے کی وجہ سے کوئی کاروبار بھی نہیں کرسک رہے ہیں۔ جس طریقہ سے ایس سی اور ایس ٹی کارپوریشن کو کروڑہا روپئے گرانٹ منظور کیا جاتا ہے اسی طریقہ سے اقلیتی مالیاتی کارپوریشن کے بجٹ میں بھی

Mr. Speaker:- You will get so many opportunities to raise the same in various other forms. Then you can speak.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- అధ్యక్షా, ఈ రకంగా రాయలసీమ ప్రజలను మోసం చేస్తున్నారు, వెలిగొండ విషయానికి వస్తే కూడా అదే రకంగా జరుగుతోంది, ఈ రకంగా జరగడం న్యాయం కాదు, గతంలో ఉన్నప్పుడు పి.వి. నరసింహారావుగారు, ఎస్.ఎస్. రెడ్డిగారు, రంగయ్య నాయుడుగారు ఉన్నారు, ఏమి వచ్చింది? అన్నారు, ఇవ్వాళ మీ ప్రభుత్వ సహకారంతో నిలబడిన ప్రభుత్వం ఉంది, గతంలో కూడా మీ హెల్ప్‌తో నిలబడిన ప్రభుత్వం ఉంది, పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో మీరేమి చేశారు? ఎవరి మీదో దుమ్మెత్తి పోయడానికి చేస్తున్నారు తప్ప ఏమీ లేదు, 50 సంవత్సరాల పరిపాలనలో మీరేం చేశారని అన్నారు, మీ పరిపాలనలో కూడా ఒక్క పెండింగ్ ప్రాజెక్టుకు కూడా క్లియరెన్స్ ఇవ్వలేదని మనసి చేస్తున్నారు,

లా అండ్ ఆర్డర్ విషయం, టీవోర్ గవర్నమెంట్ రద్దు చేశారు, టీవోర్ గవర్నమెంట్ కాదు, ఈ ప్రభుత్వాన్ని ముందు రద్దు చేయవలసిన అవసరం ఉంది, ఈ ముఖ్యమంత్రి అవకాశవాది కాబట్టి వచ్చిన రెండు ప్రభుత్వాలను సపోర్టు చేసిన

సందర్భాలున్నాయి; ఒక్క అనంతపురం జిల్లాలో 10 మాసాలలో 859 మర్డర్స్ జరిగితే అడిగే దిక్కూ, దివాణం లేని ప్రభుత్వం ఉంది; గృహదహనాలు, మర్డర్స్, ధేఫ్ట్స్ నిత్యకృత్యం అయ్యాయి; పేపర్ తెరిస్తే రెండు పేజీల నిండా అవే ఉంటున్నాయి; ఈ ప్రభుత్వానికి పరిపాలించే అర్హతలేని పరిస్థితిలో ఉంది; ఎక్కడైనా మంచి అఫీసర్ ఉంటే వెంటనే వి.ఆర్.ఎస్. తీసుకోమంటున్నారు; ముద్దాయిని అరెస్టు చేశారన్న విషయంలో;;;;;

Mr. Speaker:- Mr. Diwakara Reddy garu, you should have observed some limits. This is not correct. You are a senior Member. you have to follow the advice of the Chair.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- లాస్ అండ్ ఫైనన్స్ సర్, విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ ఈ ప్రభుత్వానికి ఐ.ఎ.ఎస్., ఐ.ఎఫ్.ఎస్., ఆఫీసర్స్‌పైన రిపోర్టులు ఇచ్చింది; వారు తప్పు చేశారు, యాక్షన్ తీసుకోమన్నారు; ముఖ్యమంత్రిగారు చాలా సందర్భాలలో వారు తప్పు చేసినట్లు ఒప్పుకున్నారు; మరి ఎందుకు వారిపై యాక్షన్ తీసుకోలేదు? వారికి ఫోకు ఉన్న మతలబు ఏమిటో? ప్రజలు తెలుసుకోవలసిన అవసరం ఉంది; ఈ రకంగా చేసే ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని పరిపాలించే హక్కులేదని మనవి చేస్తున్నాను; మీరు చెప్పిన ఈ జన్మభూమి కార్యక్రమానికి మేము విరుద్ధం; మరొక రకంగా ప్రజలకు మెరుగైన పద్ధతిలో తీసుకు రావడానికి సిద్ధంగా ఉన్నాము; అంతే కాదు ఈ ప్రభుత్వం వారు తప్పులు చేస్తున్నారు కాబట్టి మరొకమారు ప్రజలవద్దకు పోవలసిన అవసరం ఉంది; ప్రభుత్వానికి రాజీనామా చేసి ఎలక్షన్స్‌కు పోవడానికి సిద్ధం కావలసిందిగా కోరుతున్నాను;

శ్రీ ఎస్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఈరోజు గవర్నర్స్ అడ్రస్ పైన చాలా మంది సభ్యులు మాట్లాడారు; వారి వారి పార్టీ యొక్క సిద్ధాంతాలకు అనుగుణంగా అదే విధంగా వారు చెప్పవలసిన పాయింట్స్ వారు చెప్పడం జరిగింది; అయితే కొంతమంది – అందరికి తెలిసిన ప్రాక్టీసే ఇది; గవర్నర్స్ అడ్రస్ అన్నది గవర్నమెంట్ యొక్క సిద్ధాంతాలను ప్రతిబింబించే విధంగా పాలసీ డాక్యుమెంట్ అని; ఇక్కడే కాదు అన్ని అసెంబ్లీలలో, పార్లమెంట్‌లో కూడ ప్రభుత్వం యొక్క సిద్ధాంతాలు కాని ప్రయారిటీస్ కాని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది;

అయితే ఈ రోజు గవర్నర్స్ అడ్రస్ చూసిన తరువాత చాలా క్లియర్‌గా ఈ ప్రభుత్వం పేదవాడిపైన ఎక్కువ మక్కువతో చూస్తే, పేదవాడికి కావలసిన పోగ్రామ్స్ పెట్టితే మళ్ళీ రాజకీయం చేస్తూ కొంతమంది ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి ఎన్నికల బడ్జెట్ పెట్టారని మాట్లాడుతున్నారు; అన్ని పార్టీలు అని అనను కాని కొంతమంది రాజకీయం చేసి మాట్లాడుతున్నారు. ఫిదయినా మంచి చేస్తే ఎన్నికలు వస్తున్నాయని చేస్తున్నారని 2.30 మాట్లాడతారు; చేసే మంచిపనులను గురించి వక్రీకరించి మాట్లాడే పరిస్థితికి మ; వస్తున్నారు; ఎవరు ఏమి అనుకున్నా ఈ ప్రభుత్వం పేదలక్షేం, పేదరికం

షోగ్గొట్టడంకోసం, అదే మాదిరిగా పేదలకు సంపద కల్పించడంకోసం, పేదరిక నిర్మూలన కోసం కట్టుబడి వుందనే విషయం స్పష్టం చేస్తున్నాను:

(అధికార పార్టీ సభ్యులనుండి చప్పట్లు)

దీనిలో ఏమాత్రం సందేహంలేదని స్పష్టం చేస్తున్నాను: మనసా, వాచా, యిక్కడే కాకుండా బయట మాట్లాడినా, ఎక్కడ మాట్లాడినా ఈ రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం పాటుపడతానని మనవి చేసుకుంటున్నాను: దీనికి సంబంధించి నేను ఏ డిబేట్‌కు అయినా సిద్ధంగా వున్నాను.

మనదేశంలో 23 రాష్ట్రాలు వున్నాయి: చాలా ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనకోసం ఎన్నో కార్యక్రమాలను చేపట్టాయి: వారంతా ఎన్నో కార్యక్రమాలను ప్రవేశపెట్టారు. ఈ రాష్ట్రంలో కూడా మనం ఎన్నో కార్యక్రమాలను ప్రవేశపెట్టాము: ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ పరిపాలన చేసే రాష్ట్రాలతో ఈ విషయంలో డిబేటే చెయడానికి సిద్ధంగా వున్నానని యిప్పటికే స్పష్టం చేశాను. కాని ఈ రాష్ట్రం విషయం మాట్లాడదాము: వేరే రాష్ట్రాల విషయంవచ్చినపుడు పరిస్థితికి వస్తున్నారని తెలియజేస్తున్నాను:

చాలామంది సభ్యులు కన్‌స్ట్రక్టివ్‌గా చెప్పారు: నేను ఎప్పుడూ ఫీడ్‌బ్యాక్ తీసుకుంటూ వున్నాను: మంచి చెబితే విని స్వీకరిస్తున్నాము. మంచిని అమలు చేయడంకోసం ఎన్ని విధాలా ప్రయత్నం చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను: అవిధంగా కొంతమంది సభ్యులు మంచి సూచనలు చేశారు. కొంతమంది సభ్యులు కొన్ని కార్యక్రమాలను అప్రిషియేట్ చేశారు: కొంతమంది ఏ కార్యక్రమాన్ని కూడా అప్రిషియేట్ చేయకుండా తెగబడి, వక్రీకరించే పరిస్థితిలో వున్నారు. ఎవరయితే మంచి పాయింట్స్ చెప్పారో, వాటిని అమలు చేయడానికి ప్రయత్నిస్తామని తెలియజేసుకుంటున్నాను. కొంతమంది క్రిటిసిజం కోసం క్రిటిసిజం చేశారు. విమర్శ చేయాలి కాబట్టి విమర్శ చేసేవారు వున్నారు.

మనం ఎన్ని మాట్లాడినా ప్రజలు కూడా ఆలోచిస్తున్నారు: ఎవరెవరు ఏ విధంగా మాట్లాడుతున్నారో అంతా ప్రజలు వాచ్ చేసే పరిస్థితిలో వున్నారనే విషయం తెలియజేసుకుంటున్నాను. ఎవరయితే కన్‌స్ట్రక్టివ్ సజషన్స్ యిచ్చారో, దాటిని మంచి ఉద్దేశంతో తీసుకుంటాము: ఈ ప్రభుత్వం సమర్థవంతమైన, ఒక నీతివంతమైన, ఒక రెస్పాన్సిబుల్ అడ్మినిస్ట్రేషన్ యివ్వాలని ప్రతి నిముషం ఆలోచిస్తున్నది: వీలైనంతవరకు తగు మార్పులు చేర్పులు తీసుకువస్తున్నాము: విప్లవాత్మకమైన కార్యక్రమాలను తీసుకువస్తున్నాము. ఈ కార్యక్రమాలతో ప్రజలముందుకు పోవాలని అనేక విధాల ప్రయత్నిస్తున్నామని తెలియ జేసుకుంటున్నాను: అయితే ఈరోజు మనం ఆలోచించవలసిన విషయం ఒకటుంది. మన బ్యాక్ డ్రాప్ చూసుకుంటే, పూర్వానుభవం చూసుకుంటే, మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు పూర్తయింది: లీటరసీ 52 శాతం వుంది. అదే మాదిరిగా మన రాష్ట్రంలో లిటరసీ శాతం చూస్తే 44 శాతం వుంది. దీనికి ఎవరిని బ్లేమ్ చేయాలని అడుగుతున్నాను:

ఎవరిని నిందించాలని నేను అడుగుతున్నాను. 50 సంవత్సరాల కాలంలో మనకంటే వెనకాల స్వాతంత్ర్యం వచ్చిన దేశాలు చాలావరకు ముందుకు పోగలిగాయి. మనం కొంత ప్రగతి సాధించినా, యింకా సాధించవలసిన ప్రగతి ఎంతో వుందని తెలియజేసుకుంటున్నాను. మనకంటే వెనుక స్వాతంత్ర్యం వచ్చిన దేశాలు మనకంటే ముందుకు పోయే పరిస్థితి వుంది. చైనా విషయం తీసుకుంటే 1960లో వారి పర్ క్యాపిటా యిన్‌కం 75 యు.యస్. డాలర్స్, ఇండియా పర్ క్యాపిటా యిన్‌కం 60 లో 135 యు.యస్. డాలర్స్ వుంది. 1995లో చైనా పర్ క్యాపిటా యిన్‌కం 481 యు.యస్. డాలర్స్ కాగా ఇండియా పర్ క్యాపిటా యిన్‌కం 425 యు.యస్. డాలర్స్ వుంది. ఇండియా పర్ క్యాపిటా యిన్‌కం 135 యు.యస్. డాలర్స్ నుండి 425 యు.యస్. డాలర్స్ కాగా – 1960–1995 మధ్య కాలంలో – చైనా పర్ క్యాపిటా యిన్‌కం అదే పీరియడ్‌లో 75 యు.యస్. డాలర్స్ నుండి 481 యు.యస్. డాలర్స్‌కు పెరిగింది. ఈ మధ్య కాలంలో చైనా చాలా ముందుకు పోయే పరిస్థితిలో వుందని తెలియజేసుకుంటున్నాను. బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు మనం యిలాంటివన్నీ యింటర్‌ప్రెట్ చేయవలసిన అవసరం వుంది. ఒకసారి పునరాలోచించవలసిన అవసరం వుంది. ఆవిధంగా పునరాలోచన చేసి ఫలితంగా ముందుకుపోవాలో ఆలోచించవలసిన అవసరం వుందని మీకు తెలియజేసుకుంటున్నాను. చాలా మంది మాట్లాడినప్పుడు అనేక సూచనలు చేశారు. చాలా సందర్భాల్లో చెప్పాను. గవర్నెన్స్ ఎంత తక్కువ వుండి క్వాలిటీ ఎంత ఎక్కువ వుంటే అంత మంచిది. అప్పుడే ప్రజలకు మంచి జరుగుతుందని, ముందుకు పోగలుగుతామని తెలియజేసుకుంటున్నాను. అంతేకాకుండా డెవలప్‌మెంట్ చేసేటప్పుడు స్టేట్ గవర్నమెంట్ యొక్క యిన్‌వాల్వ్‌మెంట్ వుండాలని, మానవ వనరులను వినియోగించాలని, అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ తీసుకురావాలని, వరల్డ్ యిన్‌ఫ్రాస్ట్రక్చర్ కిందేట్ చేయాలని, మనం ఆలోచించి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని, ముందుకుపోవాలని తెలియజేసుకుంటున్నాను. నేను చాలా సందర్భాల్లో చెప్పాను. ఈ ప్రభుత్వం ఏమి చేసింది అని అంటున్నారు. ఇంతకు ముందు ప్రభుత్వాలు ఏమి చేశాయి? నేడు గ్రామాల్లో ఫలితంగా పనులు అవుతున్నాయో చెప్పడానికి ప్రజలే సాక్ష్యాలు అని తెలియజేసుకుంటున్నాను. నేను చాలా సందర్భాల్లో చెప్పాను. రేపు రాబోయే ఎన్నికల్లో మేము చేసిన అభివృద్ధి కార్యక్రమాలే ఎన్నికలకు వరీక్ష అని తెలియజేస్తున్నాను.

(అధికారపార్టీ సభ్యుల నుండి చప్పట్లు)

ఆ నమ్మకంతో ముందుకుపోతున్నాను. ఎన్నో చేశాము, యింకా చేస్తున్నాము. చేయబోతాము. ఆవిధంగా ముందుకుపోతామని తెలియజేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

(శ్రీ డి. బుచ్చయ్య చౌదరి అధ్యక్ష స్థానంలో వున్నారు)

ప్రజలకు అన్నీ తెలుసు. ఫ ఊరికి పోయినా, జరిగిన పనులను గురించి ప్రజలు చెబుతున్నారు. ఫ ఊరికి, ఫ కాలనీకి పోయినా, మురికి కాలువ దగ్గరకు పోయినా పనులు జరిగిన తీరు గురించి ప్రజలు చెబుతున్నారు. కావాలంటే వారు కూడా వెళ్ళి చూడవచ్చు.

ఈరోజు ప్రభుత్వం సిద్ధాంతపరంగా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, అదే మాదిరిగా వెనుకబడిన ప్రాంతాలపైన ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, ఎవరైనా వివిధ సెక్షన్స్ వారున్నారో, డౌన్‌ట్రోడెన్, షేకర్ సెక్షన్స్ వారెవరైతే వున్నారో వారందరినీ ఆర్థికంగా పైకి తేవాలని, ఎక్కువగా షెడరికంలో వున్నవారిని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని ఎన్నో కార్యక్రమాలను చేపట్టాము; సిద్ధాంతపరంగా చూసినట్లయితే గత 50 సంవత్సరాల కాలంలో ఎన్నో కార్యక్రమాలను చేపట్టాముకానీ వాటిలో ప్రజల భాగస్వామ్యంలేదు; వందల, వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశాము; ప్రజల భాగస్వామ్యం లేకపోవడంవల్ల ఆయా స్కీమ్స్ సఫలీకృతం కాలేదు; అందువల్ల ప్రజల భాగస్వామ్యంతో ముందుకు పోతున్నాము; ప్రజలను ఎంపవర్ చేస్తూ ముందుకుపోతున్నామని తెలియజేసుకుంటున్నాను. ఈ విధంగా గవర్నెన్స్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ, ప్రజల తోడ్పాటుతో ముందుకుపోయే పరిస్థితికి వచ్చాము; ఈనాడు చూసినట్లయితే ఒక పక్క సోషియో ఎకనమిక్ డెవలప్‌మెంట్ చేస్తూ, యిన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేస్తూ, ప్రాపర్ ఎన్విరాన్‌మెంట్ క్రియేట్ చేస్తూ ముందుకుపోతూ, ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన కార్యక్రమాన్ని పెట్టుకొని, తాత్కాలికంగా ఫీమి చేయాలో, లాంగ్ రన్‌లో ఫీమి చేయాలో, దూరదృష్టితో ఆలోచించి ఆయా కార్యక్రమాలకు రూపకల్పన చెసుకొని, నిర్దుష్టంగా ముందుకు పోతున్నామని తెలియజేసుకుంటున్నాను;

ఈ రోజు కొన్ని కొన్ని దేశాలను చూసినట్లయితే హ్యూమన్ రిసోర్సెస్‌తో, మానవ వనరులతో ముందుకుపోయే పరిస్థితి వుంది; మనదేశంలో ఎంతోమంది మనుషులు వున్నారు; మనదేశం నుండి విదేశాలకు వెళ్లి ఎంప్లాయిమెంట్ కానివ్వండి, అభివృద్ధి కానివ్వండి, యిన్‌ఫర్మేషన్ టెక్నాలజీ విషయంలో కానివ్వండి బ్రహ్మాండంగా షైన్ అవుతున్నారు; మనం ఇండియాలో అటువంటి ఎన్విరాన్‌మెంట్, అవకాశం యివ్వలేక పోతున్నందున వారు ఇండియాలో ఆ రకంగా చేయలేకపోతున్నారు; మనం కూడా ఆ రకంగా ఎన్విరాన్‌మెంట్ యివ్వగలుగుతే మనవారు యిక్కడ కూడా బ్రహ్మాండంగా పనిచేసే అవకాశాలు వస్తాయని తెలియజేసుకుంటున్నాను; నేను విజన్ గురించి చెప్పాను; చాలా మందికి విజన్ అర్థం కాలేదు; విజన్ అంటే తెలియనివారు కూడా విజన్‌ను గురించి క్రిటిసైజ్ చేసే పరిస్థితికి రావడం చాలా దురదృష్టకరం; ఈ రోజు ఈ ప్రభుత్వం యింటర్‌వేషనల్ ఫ్రాక్టీవెస్‌ను, షాక్‌సీడర్స్‌ను అవగాహన చేసుకొని, అవన్నీ మనకు ఎక్కడెక్కడ పనికి వస్తాయో అక్కడల్లా యింప్లిమెంట్ చేయాలని అనుకుంటోంది. అందులో తప్పులేదు; ప్రపంచంలో ఎక్కడ మంచి జరిగినా ఆ మంచి మనకు ఉపయోగ పడితే ఉపయోగించుకొని ముందుకు పోవాలని అనుకుంటున్నామని తెలియజేసుకుంటున్నాను; అధ్యక్షా, ఈ విధంగా ఈక్విటబుల్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఆల్ సెక్షన్స్, సెక్టార్స్ వీడియన్స్‌తో మనం ముందుకు పోతున్నాము; సోషల్ జస్టిస్ కోసం ఎన్నో కార్యక్రమాలు చేశాము. ఒకసారి ఫిగర్స్ చూసినట్లయితే స్టేట్ ప్లాన్ బొట్టే 1998–99లో రూ·4678·95 కోట్లు కాగా 1990–95లో రూ·1724 కోట్లు వుంది. ఎంత పెరుగుదల వుందో ఆలోచించ వలసిందిగా కోరుతున్నాను అదేమాదిరిగా డిస్ట్రిక్ ప్లాన్ బొట్టే 1998–99లో రూ·2265 కోట్లు వుంటే 1990–95లో, రూ·1420 కోట్లు వున్నాయని తెలియజేస్తున్నాను·

బ్యాక్‌వార్డ్ ఏరియాస్ డెవలప్‌మెంట్ కోసం ఈరోజు 43.19 పర్సెంట్ ఖర్చు చేస్తే, ఆరోజు 36.34 పర్సెంట్ మాత్రమే ఖర్చు చేశామనే విషయం తెలియజేస్తున్నాను.

2.40 మ. అదే మాదిరిగా సోషల్ అండ్ కమ్యూనిటీ సర్వీసెస్ చూసినట్లయితే ఆ రోజున వారు 468 కోట్ల రూ.లు ఖర్చు పెడితే, ఈ రోజున మేము 796 కోట్ల రూ.లు ఖర్చు పెట్టాం. అని మీకు తెలియజేసుకొంటున్నాను. అదే మాదిరిగా రెవెన్యూ అండ్ క్యాపిటల్ అకౌంట్ క్రింద 90-94 సంవత్సరాల మధ్య రూ.1613 కోట్లు ఖర్చు పెడితే, 95-98 సంవత్సరాల మధ్య రూ.31,907 కోట్లు ఖర్చు పెట్టాం. ఎడ్యుకేషన్‌పైన మేము 95-98లో రూ.7660 కోట్లు ఖర్చుపెడితే 90-94లో రూ.4996 కోట్లు ఖర్చు పెట్టారని కూడ మీకు తెలియజేసుకొంటున్నాను. అది మాదిరిగా ఈ రోజు ఎస్.సి., ఎస్.టి. వెల్ఫేర్ కోసం 90-94లో రూ.2719 కోట్లు ఖర్చు పెడితే 95-98లో రూ. 6749 కోట్లు ఖర్చు పెట్టాం. ఇదంతా చూస్తే, రెండున్నర క్షేమ్ దానికంటె ఎక్కువ అని మీకు తెలియచేసుకొంటున్నాను.

ఇ.ఎ.ఎస్. క్రింద ఎంప్లాయిమెంట్ జనరేషన్ క్రింద 1990-94ల మధ్య రూ.31 కోట్లు ఖర్చు పెడితే, 95-98 పీరియడ్‌లో రూ.809 కోట్లు ఖర్చు పెట్టాం. ఇదంతా గ్రామీణ ప్రాంతాల్లో ఎంప్లాయిమెంట్ జనరేషన్‌కోసం పెట్టాం.

హౌజింగ్ విషయానికి వస్తే, 1990-94 పీరియడ్‌లో రూ.583 కోట్లు ఖర్చు పెడితే 1995-98 మధ్య 1153 కోట్ల రూ.లు ఖర్చు పెట్టడం జరిగింది. ఈ రోజు ఇళ్ల గురించి మీరు మాట్లాడుతున్నారు. భారతదేశం మొత్తంమీద 52 లక్షల ఇళ్లు కడితే, ఒక్క అంధ్రప్రదేశ్‌లోనే 32 లక్షల ఇళ్లు కట్టించడం జరిగింది. అది కూడ పర్మినెంట్ హౌజింగ్ స్కీమ్ క్రింద. పర్మినెంట్ హౌజెస్ కట్టించాలనే ఆలోచన మా నాయకుడు ఎన్.టి. రామారావుకే వచ్చింది. మీరు కట్టిన ఇళ్లు అన్నీ ఎండకు ఎండి, వానకు కురిసి, గాలికి కొట్టుకొనిపోయేవి. ఈ మూడు సంవత్సరాల్లో మీరు ఆలోచిస్తే, 32 లక్షల ఇళ్లు కంప్లీట్ చేశాం. మొత్తం 40 లక్షల ఇళ్లు అనుకొంటే, అందులో 32 లక్షల ఇళ్లు కంప్లీట్ కాగా, 4 లక్షల ఇళ్లు అన్‌గోయింగ్, 4 లక్షల ఇళ్లను బడ్జెట్‌లో పెట్టాం. ఇవన్నీ కూడ తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడే కంప్లీట్ చేశాం. వాళ్లు చేసింది చాల తక్కువ అవసరమయితే ఫెర్నాండెజ్‌తో సహా అడ్రసులతోసహా ఫ్లాషిని అసెంబ్లీ ముందు పెడతాను. మీరు వెరిఫై చేసుకోండి...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అన్నీ పేపర్ మీదే ఉన్నాయి. 1996-97 బడ్జెట్ ఇంకా ఇంతవరకు రిలీజ్ కాలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఏదో, ఉపన్యాసాల కోసం కాదు. అవన్నీ తప్పులని పదిసార్లు చెపితే ప్రజలు నమ్ముతారని అనుకొంటున్నారు. అందుకని ఇవ్వే అసెంబ్లీలో నేను ఏమేమి చెప్పానో అదంతా, అడ్రస్సులతో సహా మీ ముందు పెడతాను. మీరు వెరిఫై చేసుకోండి. తప్పులుంటే నేను రెక్టిఫై చేస్తానని చెపుతున్నాను. ఊరికే మాటలు కాదు. చేశాలు చేసి చూపిస్తాం. మీరు చూస్తూ ఉండాలని నేను కోరుకొంటున్నాను.

అధ్యక్షా, ఇదే కాకుండా 25 వేల ఇళ్లను షీవర్స్‌కోసం, ఒక 25 వేల ఇళ్లు ఫిషర్ మెన్‌కోసం ఈ సంవత్సరం మేము ప్రారంభించాం.

అదేవిధంగా "డ్వాక్రా" స్కీమ్ క్రింద 95-98 సంవత్సరాల మధ్య రూ.118 75 కోట్లు ఖర్చు పెట్టాం. సెంట్రల్ గవర్నమెంట్, ఇచ్చేది కాకుండా, రాష్ట్ర ప్రభుత్వమే ఖర్చు పెట్టి, మహిళా సంఘాల వారు ఇచ్చిన దానిని కూడ ఖర్చు పెట్టి ఆ రకంగా మహిళలను ముందుకు తీసుకొనివెళ్తున్నామని మీకు తెలియ చేసుకొంటున్నాను.

90-94 సంవత్సరాల మధ్య ఐ.ఆర్.డి.పి. క్రింద రూ. 278 కోట్లు ఖర్చు పెడితే, 95-98 పీరియడ్‌లో రూ. 442 కోట్లు ఖర్చు పెట్టాం. అదే మాదిరిగా గతంలో కాంగ్రెస్ వాళ్లు ఒక లక్ష మందికి ఉద్యోగాలిస్తామని చెప్పారు. మీరు చెప్పిన మాటలను నేను ఇంకా మరచిపోలేదనుకొంటున్నాను. మీరు ఒక్క ఉద్యోగం కూడ ఇవ్వలేదు. యూత్ కోసం మీరు బడ్జెట్‌లో ఒక కోటి రూ.లు పెడితే, ఈ రోజున ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రూ. 121 కోట్లు ఖర్చు పెడుతున్నామని మీకు తెలియ చేసుకొంటున్నాను. ఈ ఫిగర్స్ అన్నింటిని ఎవరూ మార్చలేరు కాని థీంట్లో కూడ ఏదో జరిగిపోయిందని మీరు గగ్గోలు పెట్టడం అంటే వాస్తవాలు కూడ ఒప్పుకొనే పరిస్థితిలో మీరు లేరని తెలియ చేసుకొంటున్నాను.

అదేమాదిరిగా అధ్యక్షా, ఈ రోజు వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ స్కీమ్ గురించి మీ అందరికీ తెలుసు. భారీ ఎత్తున ఖర్చు పెడుతున్నాం. 1990-94 పీరియడ్‌లో డ్రింకింగ్ వాటర్ సప్లయ్ క్రింద రూ.296 కోట్లు ఖర్చు పెడితే, 95-98 మధ్య రూ 919 కోట్లు ఖర్చు పెట్టామని కూడ మీకు నేను తెలియచేసుకొంటున్నాను. అర్బన్ ఏరియాలో వాటర్ సప్లయ్, సానిటేషన్, హౌజింగ్ ఇవన్నీ చూస్తే రూ 889 కోట్లు ఆ రోజున ఖర్చు పెడితే, ఈ రోజున రూ.1675 కోట్లు ఖర్చు పెట్టాం. ఆ విధంగా ప్రోగ్రామ్స్ అన్నీ డిజైన్ చేసి ముందుకు పోతున్నామని మీకు తెలియచేసుకొంటున్నాను.

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేద వాళ్లకోసం, సుమారు 12 లక్షల మందికోసం మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టాం. థీనికి గాను 183 కోట్ల రూ లు ఖర్చు పెడుతున్నాం. టైమ్ టు టైమ్ ఏ డిస్బ్రిక్ట్‌లో ఎన్ని నీర్మిస్తున్నది చెపుతున్నాం అదే మాదిరిగా అధ్యక్ష, రూరల్ డెవలప్‌మెంట్ విషయం చూస్తే, రూ.2462 కోట్లు నుండి రూ.3048 కోట్లు పెంచాం.

అదేమాదిరిగా హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ క్రింద అప్పుడు వాళ్లు రూ.1680 కోట్లు ఖర్చు పెడితే, మేము రూ.2733 కోట్లు ఈ నాలుగు సంవత్సరాల్లో ఖర్చు పెట్టాం.

ఇరిగేషన్ గురించి మాట్లాడుతున్నారు. 90-94లో రూ.3975 కోట్లు ఖర్చు పెడితే, 1995-98 పీరియడ్‌లో రూ.6382 కోట్లు ఖర్చు పెట్టాం. ఈ సంవత్సరం మళ్లీ బడ్జెట్‌లో 1300 కోట్ల రూ.లు పెట్టాం. ఈ ఫిగర్స్ అన్నిటి గురించి మీరు ఆలోచించుకోవాలని కోరుకొంటున్నాను.

ఈ యొక్క రెండు సీజన్స్‌లో 10 లక్షల 80 వేల ఎకరాలను కొత్త ఆయకట్టు క్రింద తేవాలని 11.8 లక్షల ఎకరాలను, ఏదయితే గ్యాప్ ఆయకట్టు ఉందో దానిని కూడ ఆయకట్టు క్రిందకు తీసుకొని రావాలని, 36 మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, 42 మీడియం, 636 మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను చేపట్టడం జరిగింది.

వ్యవసాయరంగ విషయానికి వస్తే, వాళ్లు అయిదు సంవత్సరాల్లో రూ.1605 కోట్లు ఖర్చుపెడితే, మేము రూ.2083 కోట్లను ఈ నాలుగు సంవత్సరాల్లో ఖర్చు పెబుతున్నాం. ఈ రోజు "చేయూత" కార్యక్రమం చేపట్టాం. దానిని కూడ ఇక్కడ మాట్లాడుతూ, విమర్శిస్తూ ఉంటే, బాధేస్తుంది. ఎన్నో సంవత్సరాల నుండి వికలాంగులుగా మానసిక వికలాంగులుగా ఉన్న వారిని ఏ ప్రభుత్వం పట్టించుకోని పరిస్థితి ఉంటే, ఈ రోజున వాళ్లకు ట్రైసైకిల్స్, హియరింగ్ ఏయిడ్స్, ఆర్టిఫిషియల్ లింబ్స్, బస్‌పాస్‌లు ఇవ్వమని, ఆ విధంగా వాళ్లను ఆదుకోవాలని మంచి ఉద్దేశ్యంతో పెడితే, కనీసం వాళ్లను తిరుకోవాలనే మంచితనం లేకుండా, దానిని కూడ గేలి చేసే పరిస్థితికి వచ్చారంటే ఎంతో బాధాకరంగా ఉందని మీకు తెలియ చేసుకొంటున్నాను. ఈ రోజున వికలాంగులకు లక్ష మందికి బస్ పాస్‌లిచ్చాం. అదే మాదిరిగా కొన్ని వేల మందికి ట్రైసైకిల్స్ ఇచ్చాం. ఈ వోగ్గాం కంటిన్యూ అవుతుంది. ఇంకా చేస్తాం అని మీకు తెలియ చేసుకొంటున్నాను.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:- మేము కూడ ఇచ్చాం.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఎప్పుడు ఇచ్చారు, ఏమి ఇచ్చారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు "చేయి" ఇచ్చారు, మేము ఇప్పుడు "చేయూత" ఇస్తున్నాం. అదే డిఫరెన్స్. మరేమి కాదు....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఆ "చేయి" మీదనే నీవు ఎం.ఎల్.ఎ. అయ్యావు. మినిస్టరీవి అయ్యావు. ఎన్.టి.ఆర్. అల్లుడివయ్యావు. అది మరచిపోతున్నావు. మళ్లీ నీవే ఎన్.టి.ఆర్.ని వెన్నుపోటు పొడిచినావు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- 24 గంటలూ నేను ఎన్.టి.ఆర్. అల్లుడినయ్యాను అని బాధపడితే నేను ఏమిచేస్తాను. ఎంతసేపు నేను అల్లుడయ్యాను, అల్లుడయ్యాను అంటూ బాధపడితే నేను ఏమి చేయలేను. కూర్చో... కూర్చో....

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అబ్బా, మా నాయకుడిమీద చాల అభిమానం ఉంది నీకు. బాగానే అభిమానాన్ని ఒలక బోస్తున్నావు. నీవు కూడ మా నాయకుడి ఫోటో పెట్టుకో నీకు కూడ మంచి జరుగుతుంది. ఊరికే ఏమీ మాట్లాడుతావు, కూర్చో....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– నేను ఏ నాయకుడి ఫోటో పెట్టుకొని ఎలక్షన్ కాలేదు. నీవే ఫోటో పెట్టుకొని గెలిచి, తిరిగి అతనికే వెన్నుపోటు పొడిచావు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అందుకే చెపుతున్నాను. మా నాయకుడి పేరును నామస్మరణం చేస్తూ ఉండూ, నీకు కూడ శుభం జరుగుతుంది. అదే మాదిరిగా పేరు చెపుతూ ఉండూ.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– నాకు మైక్ రానీ, నీ సంగతి చెపుతాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మాట్లాడటం తెలియదు. సభ్యత తెలియదు. 'నీ సంగతి చూస్తా, బిస్తీమే సవాల్, రా తేల్చుకొందాం' ఇవే మాటలు తప్ప సభ్యత లేదు.
2·50 నాయకుడిగా మాట్లాడినపుడు గౌరవం యిచ్చి పుచ్చుకోవాలి. అంతేగాని,
మ. మైకు విరుస్తా, చేతులు విసురుతా, పొడుస్తా అంటే మా వల్లకావడంలేదు నీతో కంపీట్ చేయడానికి.

అధ్యక్షా, ఈరోజు రైతు సబ్సిడీలు చూస్తే 1990–94లో రూ·1372 కోట్లు ఖర్చు చేస్తే, 1995–98లో రూ·3,342 కోట్లు ఖర్చు పెట్టాం. మళ్లీ ఈ బడ్జెట్‌లో రూ·1160 కోట్లు కేటాయించాం. మీరు ఎంత ఖర్చు చేశారో, సబ్సిడీ బియ్యం మీద మేమెంత ఖర్చు చేశామో ఫిగర్స్ చెబుతాయి.

అంతేకాకుండా ఈరోజు పేదవాళ్ల గురించి మాట్లాడుతున్నారు. మేము కట్టిన యిళ్లు పరిశీలించాలి. 9 లక్షల పెన్షన్లు వుంటే 2 లక్షలు అదనంగా యిచ్చాము. సోషల్ వెల్ఫేర్ బడ్జెట్ పెంచాము. మేము చేసిన కార్యక్రమాలు పేదవాళ్లకోసం మేము చేసినట్లు మీరు 5 సంవత్సరాలలో కూడా చేయలేదు. మీ రాష్ట్రాలలో కూడా ఎక్కడా చేయలేదు. అడిగితే సమాధానం చెప్పే పరిస్థితిలోకూడా లేరు. ఈ ప్రభుత్వం చాలా క్లియర్‌గా పేదవాళ్లకోసం పని చేస్తున్నది. చేస్తామని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను.

అదే మాదిరిగా 5 సంవత్సరాలలో మానవ వనరులకోసం ఎన్నో పనులు చేశాం. ఇదే అసెంబ్లీలో ఎన్నోసార్లు చెప్పాం. మీరు ఒక్క కేబరు పోస్టు కూడా 5 సంవత్సరాలలో రిక్రూట్ చేయలేదు. చేసివుంటే దేనికైనా సిద్ధమే. 5 సంవత్సరాలు కోర్టులో స్టే వుంది. 70 వేల కేబర్సును, 10 వేల హెడ్మాస్టర్లను రిక్రూట్ చేశాం. 50 వేల ఎడ్యుకేషనల్ వాలంటీర్సును రిక్రూట్ చేశాం. 40 సంవత్సరాలలో మీరు ఎంత మందిని చేశారో అంతమందిని మాగ్జిమం మేము ఈ మూడున్నర సంవత్సరాలలో

రిక్రూట్ చేశాం. అభివృద్ధి కార్యక్రమాల గురించి గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్ప మనండి. మీ నియోజకవర్గాలే వాచ్ చేయండి. ఒక్కొక్క నియోజకవర్గంలో రూ.70 కోట్లు, 80 కోట్లు, 100 కోట్లు, 150 కోట్లు ఖర్చు చేసిన మాట వాస్తవం కాదా? మీరు చెప్పలేరు. చెప్పుకోలేరు. అవసరమైతే యిదే అసెంబ్లీ అయిపోయేలోగా మీ మీ నియోజకవర్గాలలో ఎంత ఖర్చు చేశామో వైట్‌పేపర్ పబ్లిష్ చేయడానికి సిద్ధంగా వున్నాం. మాకు బాధలేదు. అది కూడా పెడతాం. అభివృద్ధి జరగలేదని చెప్పే వాళ్లకిదే సమాధానం.

ఒక లక్షా 30 వేల స్కూల్ ఎడ్యుకేషన్ కమిటీలను కానిస్టిట్యూట్ చేశాము. 4 వేల కొత్త స్కూళ్లు ఓపెన్ చేశాము. ఇవన్నీ కూడా బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌లో జరిగాయి. ఈరోజు డి.పి.ఇ.పి., జన్మభూమి పథకాల్లో ఆలోచిస్తే సుమారు యిప్పుడు కట్టిన 35 వేల నుంచి 40 వేల స్కూలు బిల్డింగ్సు ఈ 4 సంవత్సరాలలో కట్టాము. కడుతున్నాం కూడా. కావాలంటే కంప్యూటర్ ఫ్లాపీమీద వాటి ఫోటోలు కూడా తీసి యిస్తాం, ఏ ఏ ఊర్లో ఎన్ని కట్టామో అన్నది. అంత వరకు చెశాము.

ఎన్నోసార్లు చెప్పాను, ప్రైమరీ ఎడ్యుకేషను ప్రభుత్వ బాధ్యత. దీనిని బాగా నిర్లక్ష్యం చేశశాం. దీనిపైన ఇంపైస్సు తీసుకుంటున్నాం. డి.పి.ఇ.పి., జన్మభూమి పథకాలలో ప్రభుత్వం ప్రైమరీ ఎడ్యుకేషను కోసం కాన్‌సెంట్రేట్ చేశాము. అదే మాదిరిగా ఇంజనీరింగ్ కాలేజీలు చూస్తే 1994-95లో 32 ఇంజనీరింగు కాలేజీలు వుంటే ఈరోజు 57కు వాటిని పెంచి, 9,335 సీట్లును 19,773కు పెంచామని తెలియజేసుకుంటున్నాను. అయితే కొందరు అడుగుతున్నారు ఎందుకు పెంచారని. మేము పెంచినది మీరు యిష్యూ చేశారని అంటున్నారు. మీరు స్వంతానికి పెంచుకున్నారు. భూములు యిచ్చుకున్నారు. కాలేజీలు యిచ్చుకున్నారు. ముడుపులు తీసుకున్నారు. ఆరోజు దానిని మేము అపోజ్ చేశాము. ఈరోజు ఎవరు వచ్చినా రెవెన్యూ డివిజనులో కాలేజీ యిస్తామని అన్నాము. ఫస్ట్ కం ఫస్ట్ సెర్వ్డ్ అనే సిస్టం పెట్టాం. కమిటీ వేశాం. ఆటోమేటిక్‌గా రికమెండ్ చేస్తున్నాం. ఈరోజు గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఒక్క రెవెన్యూ డివిజన్‌కు ఒక ఇంజనీరింగ్ కాలేజీ యిచ్చిన ఘనత ఒక్క తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుంది. ఇది వాస్తవం కాదా? ఈరోజు మెడికల్ కాలేజీలు యిస్తామని అన్నాం. జస్టిస్ మారుతీ కమిటీ వేశాం. వారిని ప్లెనల్మెజు చేయమన్నాం. ఆరోజు మెడికల్ కాలేజీలు మీరు ఎవరికి యిచ్చారో, ఏ విఱధంగా యిచ్చారో, మేము ఏ విధంగా యిస్తున్నామో యిదే తార్కాణం. ఒక పద్ధతి ప్రకారం పోతూ, ట్రాన్స్‌ఫెరెన్సు ప్రకారం పోతే ఎవరూ మాట్లాడలేరు. ఈరోజు మెడికల్ కాలేజీ, డెంటల్ కాలేజీ ప్రతి జిల్లాలో యివ్వాలనుకుంటున్నాం. ఇప్పటికే కొన్ని క్లియర్ చేస్తున్నాం. ఇంకా యివ్వబోతున్నాం. నా ఉద్దేశం, మెడికల్ కాలేజీలకు ప్రభుత్వం ఇన్‌వెస్టు చేయలేనపుడు ప్రైవేటు కాలేజీలు రావాల్సిన అవసరం వుంది. అందులో కూడా రిజర్వేషన్సు పెట్టాము. పేదవాళ్లకు స్కాలర్‌షిపు యిస్తున్నాము. ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీస్, మహిళలు బ్రహ్మాండంగా లబ్ధి పొందుతున్నారు. ఎడ్యుకేషన్ అవకాశాలు వస్తున్నాయి. పాలిటెక్నిక్ కాలేజీలు 81 నుంచి 90,

అంబే సుమారు 9 పాలిటెక్నిక్ కాలేజీలను పెంచాము. బి.సి.ఎ. కోర్సుకు 261 కాలేజీలను చేసి 10,440 సీట్లు క్రియేట్ చేశాము. 44 ఎం.సి.ఎ. కాలేజీలలో సీట్లు 1300 నుంచి 2,990కు పెంచాము. ఎం.బి.ఎ. అయితే ఈరోజు 2,185 నుంచి 3,525 సీట్లుకు పెంచాము. ఈరోజు ఎడ్యుకేషను మీద కాన్‌సెంట్రేట్ చేస్తూ ఆరోగ్యం విషయంలో కూడా కాన్‌సెంట్రేట్ చేస్తున్నాము. 2 వేల డాక్టర్లును, 3,500 పారా మెడికల్ స్టాఫ్‌ను రిక్రూట్ చేశాము. మళ్లీ 800 మంది డాక్టర్లును మార్చి 15 లోపుల రిక్రూట్ చేయమని ఆదేశాలు యిచ్చాం. వెయ్యి మంది పారామెడికల్ స్టాఫ్‌ను యిస్తున్నాం. హయ్యర్ ఎడ్యుకేషనుకొరకు పోయినా అన్ని ఆసుపత్రులలో డాక్టర్లు ఉండాలని 250 మందిని ముందుగా రిక్రూట్ చేసి, అపాయింట్ చేసుకుంటున్నాం. ఈరోజు 1338 పి.హెచ్.సి.లలో ఒక్క సంవత్సరంలో 626 బిల్డింగ్లు కట్టబోతున్నాం. 712 పి.హెచ్.సి.లకు రిపేర్లకు డబ్బు యిస్తున్నాం. 200 కమ్యూనిటీ ఆసుపత్రులకు రూ.608 కోట్లతో బిల్డింగ్లు, ఎక్విప్‌మెంటు యిస్తున్నాం. ఈ రోజు ఆసుపత్రులు చూస్తే మీ నియోజకవర్గాలలో కట్టాము. కార్పొరేట్ ఆసుపత్రులు ఏవిధంగా వుంటాయో ఆ విధంగా బ్రహ్మాండమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చరుతో కట్టిస్తున్నాం. ఎమ్మెల్యేలతో ఎడ్యుకేషనల్ కమిటీలు వేసి ఛైర్మన్‌గా పెట్టి, మిమ్మల్ని అక్కడ ఉండండి, ఉండి ఆసుపత్రి బాగా రన్ చేసే విధంగా మూడమంటున్నాం. మందులకు రూ.30 కోట్ల నుంచి 60 కోట్లకు పెంచాము. మొత్తం 1370 కోట్లు ఈ రోజు ఆసుపత్రులమీద ఖర్చు చెశామని తెలియజేసుకుంటున్నాను. ఈరోజు సామాన్య ప్రజానీకానికి కావలసిన వైద్యంకోసం మాగ్జిం ఖర్చు చేస్తున్నాం. మెడికల్ కాలేజీల సీట్లు పెంచాము. ఎన్నార్లకు సీట్లు యిచ్చాం. ఆ డబ్బు కూడా ఆ కాలేజీ అభివృద్ధికోసమే, ఆసుపత్రి అభివృద్ధికోసమే ఖర్చు చేస్తున్నాం. ఈ విధంగా యింతవరకూ ఎప్పుడూ ఖర్చు చేయని విధంగా ఆసుత్రుల కోసం ఖర్చు చేసి, మానవ వనరుల అభివృద్ధి ఒకప్రక్క డెవలప్ చేసుకుంటూ ముందుకు పోతున్నాం.

ఈరోజు మన రాష్ట్రంలో చూస్తే ధరల నియంత్రణకోసం ఎన్నో ప్రయత్నాలు చేశాం. ఇటీవల మీరు చూస్తున్నారు. కొన్నిచోట్ల ఉల్లిపాయల ఘాటుతో 4 రాష్ట్రాలలో అధికారంలోకి వచ్చిన పార్టీ కూడా వుంది. దీనిని ఉపయోగించుకుని అధికారంలోకి వచ్చారు.

మా మాధవరెడ్డిగారు చెబుతున్నారు, యిక్కడ ఉల్లిపాయల ధరలు పెరిగేదే లేదు, మీరు అధికారంలోకి వచ్చేదీ లేదని. దానిని ఎక్స్‌ప్లాయిట్ చేసుకునే అవకాశం లేదు. అయితే కొన్ని విపత్కర పరిస్థితులలో సామాన్య ప్రజానీకం యిబ్బందిపడే విధంగా దేశంలో ధరలు విపరీతంగా పెరిగాయి. నిత్యావసర వస్తువుల ధరలు దేశంలో పెరిగాయి.
3.00 అదేవిధంగా మనం కూడా దేశంలో ఒక భాగంగా వున్నాము కాబట్టి
మ. ఎక్కడయినా కరువు వచ్చినప్పుడు సప్లయి అండ్ డిమాండ్‌లో తారతమ్యం వచ్చినప్పుడు, ఇంపోర్ట్స్ అండ్ ఎక్స్‌పోర్ట్స్‌లో రేషనలైజేషన్ లేకపోవడంవలన పెరిగే అవకాశం ఉంది. వీలయినంతవరకు ఇంటర్నేషనల్ మార్కెట్ పరిస్థితిని బట్టి ఉల్లిపాయల

ధర పెరిగినపుడు బయటనుండి తెప్పించడం జరిగింది. రాష్ట్రంలోనూ రేషనలైజేషన్ చేశాము. కూరగాయలు ఎక్కడెక్కడ నుండో తెప్పించి అమ్మించాము. తగ్గిస్తున్నాము అని చెప్పలేము గానీ భారతదేశంలో అన్ని రాష్ట్రాలకంటే ఆంధ్రాలో కొంత ధరలు కంట్రోల్ చేశామని మీకు తెలియజేస్తున్నాను. ఆ అనుభవం దృష్టిలో పెట్టుకొని.....

శ్రీ వంకా సత్యనారాయణ:– ధరలు మీ చేతుల్లో ఎక్కడ వుంటాయి? సెంట్రల్ గవర్నమెంట్ చేతుల్లో ఉంటుంది.

శ్రీ ఎన్. వంద్రబాబునాయుడు:– సత్యనారాయణగారు మీరు పెద్దలు. రాజకీయ అనుభవం చాలా వుంది. ఎక్సపెరిమెంట్ ఫోర్సెస్, ఇండియా లెవెల్లో ఇది వుంటుంది. కేంద్ర ప్రభుత్వంతో ఈ విషయంలో గట్టిగా మాట్లాడి, కంట్రోల్ చేయకుండా ఎక్స్‌పోర్ట్ చేసినదానికి తప్ప పడుతూ మన పరిధిలో దానికి బ్లాక్‌మార్కెట్‌గానీ, హోర్డింగ్‌గానీ కొంతవరకు కంట్రోల్ చేయగలిగాము. ఢిల్లీలో మీరు మాసారు ఒక కెజి ఉప్పు రూ.60 అమ్మింది. ఆంధ్రప్రదేశ్‌లో మనం చాలా స్ట్రాంగ్‌గా వున్నాము, క్లియర్‌గా వున్నాము కాబట్టి కంట్రోల్ చేయగలిగాము. పూర్తిగా చేయలేకపోయినా కొంతవరకు చేశాము. రాబోయే రోజులలో సామాన్య ప్రజానీకానికి కావలసిన నిత్యావసర వస్తువుల అవశ్యకతను దృష్టిలో వుంచుకొని, అవి సక్రమంగా సరఫరా చేయలేకపోతే వారుపడే ఇబ్బందులను దృష్టిలో వుంచుకొని – గతంలో కూడా ఉల్లిపాయలు కె.జి. రూ.30, 40 అమ్మడం వలన చాలా ఇబ్బంది పడ్డారు. రాబోయే రోజులలో కందిపప్పు, చింతపండు, మిరప కాయలు, ఉల్లిపాయలు, వంటనూనె వంటి 6, 7 వస్తువులను బిడెంట్ చేసి అవి ఏమాత్రం ధరలు పెరగకుండా వాటిని ఇప్పటినుండే హోర్డ్‌కూర్ చేస్తున్నాము. ఎప్పుడు ధరలు పెరిగితే అప్పుడు ఇమీడియట్‌గా మార్కెట్‌లో రిలీజ్ చేయాలనే కార్యక్రమం పెట్టుకొన్నాము. దానికి ఒక మానిటరింగ్ సెల్ పెట్టి ఆంధ్రప్రదేశ్‌లో ఏఏ పంటలు పండుతాయి, భారతదేశంలో ఏఏ పంటలు పండుతాయి, ఆంధ్రాలో రీజియల్, హోల్‌సేల్ మార్కెట్ ఏవిధంగా ఉంది, భారతదేశంలో ఏవిధంగా ఉందనేది సమాచారం తెప్పించుకొని ఎప్పటికప్పుడు ఆ ధరల సమన్వయానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను. ఈ విషయంలో మనం స్వయం సమృద్ధిని సాధించాల్సిన అవసరం ఉంది. ఉల్లిపాయలు దిగుమతి చేసుకోవలసిన అవసరం ఉంది. పప్పులకు కూడా కొంత షార్టేజి వుంది. అందువలన రైతాంగానికి కొంత రాయితీ ఇచ్చి అవి కూడా ఎక్కువగా పండించడం కోసం ప్రణాళిక తయారు చేస్తున్నాము. ఉల్లిపాయలు ఆఫ్‌సీజన్‌లో కూడా ధరలు పెరగకుండా ఉండేందుకుగాను అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు ఏఏ కార్యక్రమాలు చేయాలో నిర్దిష్టమయిన ప్లాన్ ఇచ్చాము. దానికి డబ్బు ఇస్తాము కావలసిన విధంగా ముందుగానే ప్లాన్ చేసుకోవాలని చెప్పాము. ఇదికాక మనకు వుండే మార్గాలు ఆలోచిస్తున్నామని ఈ సభద్వారా తెలియజేస్తున్నాను. ఎవరయినా వ్యాపారస్తులుగానీ హోర్డింగ్, బ్లాక్ మార్కెట్ వంటివాటికి పాల్పడితే ఈ ప్రభుత్వం చాలా నిర్మొహమ్మాటంగా వ్యవహరిస్తుంది రాజీపడే ప్రసక్తి లేదని తెలియజేస్తున్నాను. మొన్న కూడా చెప్పాను. దీనిని మానిటరింగ్

చేస్తున్నాను. ఎవరయినా అవకతవకలకు పాల్పడితే తప్పకుండా చర్య తీసుకొంటానని తెలియజేస్తున్నాను.

రైతుబజార్లు పెట్టాము. మిగిలిన విషయాలలోకి తరువాత వస్తాను. కనీసం ఒక్క స్వీకరయినా ఈ రైతుబజారు బాగుందని అంటారని ఆశతో ఎదురుచూశాను గానీ ఎవరు మాట్లాడినా అక్కడ అది వుంది ఇక్కడి ఇది వుంది అని మాట్లాడిన మనుషులేగానీ మంచిని గురించి ఒక్కరూ మాట్లాడలేదు. ఈ పరిస్థితులలో మన ప్రజాస్వామ్యం ఏమవుతుందో నాకు అర్థం కావడంలేదు. అది ప్రజలే నిర్ణయిస్తారు. మంచిని మంచిగా తీసుకోని దానికి బాధపడుతున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– రైతుబజార్లు, సంతలు ఈనాటివి కాదు. మీ తాతల కాలం నుండి వున్నాయి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– మేము రైతుబజార్లను గురించి అభినందించలేదని ముఖ్యమంత్రిగారు అన్నారు. అభినందించని మాట వాస్తవం. ఖండించలేదు. ఇంకా ఒక నిర్ణయానికి దానిపై రాలేదు. దానివలన ఎంత ఉపయోగం కలుగుతుంది ఏమేరకు రైతు బజార్లలో అన్నిసరుకులు సప్లయి చేస్తారు, ఎంతకాలం నడుపుతారో తెలిస్తే, ఇందులో మధ్యదళారీల ప్రమేయం లేకుండా వుండాలి. దీనిలో కొంత అనుభవం పొగుచేశాము. షాపు వద్దకు పొద్దున రైతువెళ్లి సాయంత్రంవరకు ఉండలేరు. మళ్లీ వ్యవసాయానికి పోవాలి. మధ్యాహ్నంవరకు ఉండి ఎవరూ కొనకపోతే ఏదారేటుకు అమ్మివెళ్లే పరిస్థితి చూస్తున్నాము. కొన్ని సరుకులు దొరకడంలేదు. కొన్ని దొరుకుతున్నాయి. దీనిపై మిక్స్‌డ్ ఒపీనియన్ ఉంది. తరువాత దీనిపై ఒక అభిప్రాయం చెబుతాము. మేము ఖండించలేదని స్పష్టంచేస్తున్నాము.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు రైతుబజార్ల గురించి పొగడడంలేదని అన్నారు. విమర్శించకపోవడం కూడా పొగడ్త క్రిందకే వస్తుంది. ఎందుకంటే ఇటీవల కొద్ది రోజుల క్రితమే ఇది ప్రారంభమయింది. దీంట్లో వుండే లోపాలను గమనించవలసి ఉంటుంది. దీనివలన రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కూరగాయలు మరునాటికి నిల్వ ఉండాలంటే కోల్డ్ స్టోరేజిలో నిల్వచేసుకొనే పరిస్థితిలో రైతులేరు. దీనివలన ఎక్కువగా నష్టపోతున్న విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ముఖ్యమంత్రిగారు ధరల విషయం చెప్పారు. మార్చి 18న మీర్చి క్వింటాలు రూ.4 వేలు ఉంటే మార్చి 19 నాటికి క్వింటాల రూ.2 వేలే వుంది. ఇది కూడా ప్రభుత్వమే చేసిందా? వారు పెట్టిన పెట్టుబడి రాని పరిస్థితి వచ్చింది. కనీసం ఇటువంటి సందర్భాలలో వాటిని కొని నిల్వచేస్తారా?

శ్రీ కె. విద్యాధరరావు:– ఇంకా రాయితీలు.....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– విద్యాధరరావుగారూ మీరు రైతులమీద లాఠీవార్జి చేయించి బయటకు పంపారు. ఇంకొక విషయం మనవిచేస్తున్నాను. రైతులకు అప్పులమీద రాయితీలు ఇస్తామని సహకార సంఘాలు ప్రకటించారు. ఘిగతా ప్రాంతం సంగతి ఎట్లా వున్నా తెలంగాణాలోని మెట్టప్రాంతాలలో మార్చినెలలో ఏ పంటరాదు. అందువలన రైతులు చెల్లించలేరు. కాబట్టి దయచేసి ఈ గడువును మే వరకు పొడిగిస్తారా? మేలో వారికి పంట వస్తుంది కాబట్టి తప్పకుండా కడతారు. ఈ సౌకర్యాన్ని వారు కూడా ఉపయోగించుకోడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ కె.సి. దివాకరరెడ్డి:– అధ్యక్షా, రైతుబజార్లకు సంబంధించి ఈరోజు వ్యాదరాబాదు, విశాఖపట్టణంవంటి ప్రాంతాలలో ఉపయోగకరంగా ఉండవచ్చు. వారికి కొత్తది కావచ్చు. మామూలు మునిసిపాలిటీలలోనూ, మేజర్ పంచాయతీలలోనూ డ్రెలీ మార్కెట్లు ఇప్పటికే వున్నాయి. ఇప్పుడు ఇది వచ్చిన తరువాత మునిసిపాలిటీలకు ఆదాయం లేకుండా పోయింది. తరతరాలుగా కొన్ని వందల సంవత్సరాల నుండి వీక్లీ మార్కెట్లు వున్నాయి. ఇది కొత్తదికాదు. కొత్తపేర్లు పెట్టడంలో ఈ ప్రభుత్వం అందె వేసిన చేయి తప్ప మరొకటికాదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. రైతుల ఇబ్బందులను కూడా ఒకసారి గమనించాలి. మిరపకాయ పంట వస్తే వంద మూటలకు తక్కువరాదు. అవి ఎట్లా తేవాలి? ఏ రకంగా అమ్ముడుపోతుంది. అవి నిల్వ చేసుకోడానికి వీలులేక కుళ్లిపోతే పారవేసి పోతున్నారు. 15 రోజుల క్రితం ఉన్న రైతు బజారును, ఇప్పటి రైతుబజారును ఒకసారి గమనించండి. ఇప్పుడు అక్కడ అంతమంది మనుషులు లేరు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మంచి కార్యక్రమాన్ని వక్రీకరించి మాట్లాడడం వీళ్లకు బాగా తెలుసు. అది వీళ్లు బాగా నేర్చిన విద్య. తప్పకుండా దీనిని ఫెయిల్ చేయడానికి ఎన్ని విధాలుగా ప్రయత్నం చేయాలో అన్ని విధాలుగానూ ప్రయత్నం చేస్తారు. వీళ్లు మాటలధోరణి చూస్తే రైతు బజార్ ఇమీడియట్‌గా ఫెయిల్ కావాలని ప్రతిరోజూ దేవుడికి పూజ చేస్తున్నారు. ఆ పరిస్థితిలో వున్నారు కాబట్టి ఏమీ చెప్పలేము.

(అంతరాయం)

3.10 | అదే వాస్తవం, అదే నేనూ మాట్లాడుతున్నాను. మనకు ఆలోచనలు లేవు,
ము. | ఆలోచనలు రావు. వచ్చిన ఆలోచనలను అభినందించలేము, లేకపోతే మంచిగా మాడలేము. అది మన బాధ. మనం ఏమీ చెయ్యలేము.

ఈరోజు రాష్ట్రంలో రైతు బజార్లు పెట్టిన తరువాత – నాగేశ్వరరావుగారు అన్నారు, ఆయన కనీసం 1, 2 ప్రోగ్రామ్స్ బాగున్నాయని అన్నారు. దానికి వారిని నేను అభినందిస్తున్నాను. కొంతమంది మంచి సజెషన్స్ ఇచ్చారని నేను ముందరే చెప్పాను.

రైతు బజార్లకు అందరి సలహాలూ అవసరం. రైతు పండించిన కూరగాయలు కాని, పంటలు కాని, నేరుగా రైతు బజారుకు తీసుకొచ్చి, మధ్యదళారులు లేకుండా అమ్ముకునే అవకాశం కల్పించాము. ఈరోజు మిమ్మల్ని అందరినీ ఆహ్వానిస్తున్నాను.

వారం, పది రోజులలోపల ఒక పర్మనెంట్ స్ట్రక్చర్‌ను రూ.30, 35 లక్షల ఖర్చుతో కడుతున్నాము. ఆ నమూనా బాగుంటే 53 కూడా 2, 3 నెలలో కడుతున్నాము. ఇవి కూడా బాగున్నాయి అనుకుంటే, మరొక 50, 100 పెంచుకుంటూ, అన్ని ప్రాంతాలలో కూడా కట్టాలనుకుంటున్నాము. వారికి అన్ని వసతులూ ఇస్తున్నాము. వారికి ఎక్స్‌టెన్షన్‌కాని, ట్రైనింగ్‌కాని, విత్తనాలు కాని, అన్నీ ఇస్తున్నాము. వారు ఇక్కడకు రావడానికి బస్సు సౌకర్యంకాని, అన్ని సౌకర్యాలు ఇచ్చి నేరుగా గ్రామం నుంచి రైతు బజారుకు వచ్చి, మళ్లీ బస్సులో సాయంత్రం వెళ్లేందుకు వీలుగా ప్రతి 2 గంటలు, 3 గంటలకు పీరియాడికల్‌గా బస్సులను పెడుతున్నాము. ఇందుకు తగినన్ని బస్సులను కేటాయిస్తున్నాము.

ఇందువల్ల హోల్‌సేల్ ప్రైస్ కంటె 25 శాతం, 30 శాతం అదనంగా రైతుకు ఆదాయం వస్తుంది. అదే విధంగా వినియోగదారుడికి రిటెయిల్ ప్రైస్ కంటె 30 శాతం చీప్‌గా వస్తుంది. రైతు కాబట్టి కొంత ఉదారంగా దానం చేస్తున్నాడు. ఆకు కూరలు రూపాయికి 10 కట్టలు ఇచ్చే చోట 12 కట్టలు ఇచ్చి ఆకర్షిస్తున్నాడు. ఈ కాన్‌సెప్ట్‌ను నేను ఎన్.డి.సి. మీటింగ్‌లో చెబితే అండమాన్ నికోబార్స్ లెఫ్టినెంట్ గవర్నర్ అయితే, రేపే మా స్టేట్‌లో ఇంప్లిమెంట్ చేస్తామని అనౌన్స్ చేసారు. ఇది రైతులకు ఉపయోగపడే కాన్‌సెప్ట్.

సంతలు వున్నాయి, అది మీకే కాదు, మాకు కూడా తెలుసు. వారంలో ఒక రోజు పెడతారు. దీనిని మనస్ఫూర్తిగా ఆహ్వానించండి, కనీసం ఇప్పుడైనా దీనిని ఆహ్వానించి ముందుకు తీసుకుపోవలసిందిగా నేను కోరుతున్నాను.

(అంతరాయం)

మీరు సజెషన్స్ ఇచ్చేందుకు టైమ్ ఇస్తాను. అప్పుడు అడగండి; చెబుతాను. మీరు నోట్ చేసుకోండి.

వీకర్ సెక్షన్స్ కోసం, పేద విద్యార్థులకోసం ఎన్నో కార్యక్రమాలను మనం చేపట్టడం జరిగింది. ఈ రోజు 28 రెసిడెన్షియల్ స్కూల్స్‌ను కొత్తగా ప్రవేశపెట్టాము. బ్యాక్ టు స్కూల్ ప్రోగ్రామ్ క్రింద 91,384 మందిని అడ్మిట్ చేయడం జరిగింది. 52,215 మంది పేద విద్యార్థులను ప్రైవేట్‌స్కూల్స్‌లో అడ్మిట్ చేయడం జరిగింది. ఈరోజు ఎస్.సి. ఫైనాన్స్ కార్పొరేషన్‌ద్వారా రూ.165.00 కోట్లు ఖర్చు పెట్టి 2 లక్షల మంది బెనిఫిషియరీలను ఐడెంటిఫై చేసి ముందుకు వెళుతున్నాము. భారతదేశంలోనే మన

ఎస్.సి. ఫైనాన్స్ కార్పొరేషన్‌కు ఎక్కువగా రికవరీ వుంది. 1.00 లక్ష ఎకరాలను, ల్యాండ్ పర్చేజ్ స్కీమ్ క్రింద ఎస్.సి.లకు కొని ఇవ్వడం జరిగింది.

నేను ఇంతకు ముందు ఇక్కడే చెప్పాను. 5 లక్షల మందికి ఇంటి జాగాలు ఇస్తామని చెప్పాను. అప్పుడు కొంతమంది 5 లక్షల మందికి ఇవ్వగలరా అని ఆశ్చర్యం వ్యక్తం చేసారు. మీరు వెళ్లేలోపు ఆ 5 లక్షల మంది పేర్లూ ఎడ్రసులతోసహా అందరికీ ఇస్తాను. మీరు వెళ్లి వెరిఫై చేసుకోవచ్చు. మీరు వెళ్లి వెరిఫై చేసుకుని ఎక్కడ ఇవ్వలేదని చెప్పినా నేను యాక్షన్ తీసుకోవడానికి సిద్ధంగా వున్నాను. మీరంతా జరిగిన దానిని జరగలేదని అనుకొంటున్నారు. జరిగింది జరగలేదని చెప్పడానికి ప్రయత్నిస్తున్నారు. నేను మీకు అడ్రసులతోసహా అన్ని పేర్లూ ఇస్తాను, మీరు వెళ్లి చూసుకోడానికి వీలుగా మొత్తం ఇన్‌ఫర్మేషన్ ఇవ్వదలచుకున్నాను.

మొన్న జన్మభూమిలో 2 లక్షల మందికి పెన్షన్లు ఇచ్చాము. అదే విధంగా ఆపద్బంధు పథకం గురించి కొందరు మాట్లాడారు. ఆపద్బంధు గురించి కూడా క్విశ్చన్ చేసే పరిస్థితికి వచ్చారంటే ఇంక నేనేమీ చెప్పలేను. రాష్ట్రంలో ఎవరికైనా యాక్సిడెంట్ జరిగితే – బస్సు యాక్సిడెంట్ జరిగినా, చెట్టుమీద నుంచి పడినా, పాము కరచి చనిపోయినా రూ.1.00 లక్ష ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నాము. ఆ విధంగా రూ.2.00 కోట్లను ఇన్సూరెన్స్‌లో కట్టి 2,000 మందికి సహాయం చేయడానికి ఒక స్కీమ్ పెట్టాము. దీనివల్ల రూ.20.00 కోట్లు పేదవారికి వస్తుంది. దీని గురించి కూడా కొంతమంది మాట్లాడే పరిస్థితికి వచ్చారంటే చాలా బాధాకరం.

ఈరోజు మహిళా సంక్షేమకోసం మనం ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. మహిళలకు ఉద్యోగాలలో 33 శాతం రిజర్వేషన్లను పెట్టాము. కాలేజీ సీట్లలో 33 శాతం రిజర్వేషన్ పెట్టాము. మీరందరూ చూసారు, 1996 పార్లమెంటు ఎన్నికలలో, భారతదేశంలోనే మొట్టమొదట పార్లమెంట్‌లో, శాసనసభలో మహిళలకు రిజర్వేషన్ కావాలని ఎన్నికల మానిఫెస్టోలో పెట్టింది తెలుగుదేశం పార్టీ. తరువాత కాంగ్రెసు వారు వచ్చారు; బి;జె;పి;వారు వచ్చారు; అందరూ వచ్చారు. కాని, there is a record. ఆ రికార్డ్‌ను ఎవరూ కాదని అనలేరు. ఇప్పటికీ కూడా మీ రాష్ట్రాలలో 33 శాతం ఉద్యోగాలు మహిళలకు లేవు, కాలేజీలలోని సీట్లలో కూడా 33 శాతం రిజర్వేషన్‌ను పెట్టలేదు. మీరు అక్కడ పెట్టండి, ఇక్కడకు వచ్చి మాట్లాడండి, వింటాము. కాని అక్కడ పెట్టకుండా ఇక్కడ మాట్లాడడం మంచి పద్ధతి కాదని చెప్పదలచుకున్నాను.

ఎఫ్.పి. షాపులలో కూడా మహిళలకు ఇవ్వాలంటే, కోర్టుకు పంపించి స్టే తెచ్చుకున్నారు. దానిమీద సుప్రీంకోర్టుకు వెళ్లి పోరాడుతున్నాము.

Sri K.R. Suresh Reddy:- Please conclude.

(నవ్వులు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– వినలేకుండా పోతున్నారు; పాపం. అన్ని వాస్తవాలు చెప్తితే వారి తప్పులు సాగవని భయపడిషోతే పరిస్థితికి వచ్చారు; కాసేపుంతే లేచి వెళ్లిషోయే పరిస్థితికి వచ్చారు; అందుకనె నేను అన్ని చెబుతాను; ఫేమి భయం అవసరం లేదు అన్ని ప్రజల ముందు పెడదాము;

మహిళా సంక్షేమంలో ఒకే ఒక ఎక్స్‌పరిమెంట్ మనం చూసినట్లయితే మనం డ్వాక్రా మహిళా సంఘాలను పెట్టాము. వీటిని బాగా అభివృద్ధి చేస్తే 1.50 లక్షల మహిళా సంఘాలు, డ్వాక్రా గ్రూపులుగాని, త్రిఫ్ట్ గ్రూప్స్ కాని అయ్యాయి. 35 లక్షల మంది మహిళలు పనిచేసే పరిస్థితికి వచ్చారు.

రోజుకు ఒక రూపాయి దొపున డబ్బును ఆదా చేస్తున్నారు. ఇప్పటికి రూ.250.00 కోట్లు ఆదా చేసారు. మహిళల బ్యాంకులను పెడుతున్నాము. వారి ఊర్లో ఎకనామిక్ యాక్టివిటీకోసం అన్ని ఉత్పత్తులు చేసుకుంటున్నారు. 300 ప్యాడక్ట్స్ తయారు చేసే పరిస్థితికి వచ్చారు. మొన్న ఇక్కడ డ్వాక్రా బజార్ పెడితే 7 రోజులలో రూ.8.00 కోట్ల మేరకు తమ ఉత్పత్తులను అమ్మగలిగారు. ఈ రోజు వారు ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్లు చేయించుకుంటున్నారు, తమ పిల్లలను స్కూల్‌కు పంపిస్తున్నారు, ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్‌లో పార్టిసిపేట్ చేస్తున్నారు. చివరకు వారు కూడా చదువుకుని లీటరసీ ప్రమోషన్‌కోసం ముందుకు వెళుతున్నారు. ఈరోజున నేను ధాలంక్ చేసి చెబుతున్నాను. భారతదేశంలోనే కాదు, ప్రపంచంలోనే ఎక్కడా ఇటువంటి ఎక్స్‌పరిమెంట్ జరగలేదు. ఆ రకంగా మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళుతున్నారు.

వారిని మాట్లాడిస్తే పొలిటికల్ స్పీచెస్ కాని, సామాజిక స్పీచెస్ కాని, ఎకనామిక్ స్పీచెస్‌కాని, ఇక్కడ వున్న చాలా మంది కంటె బ్రహ్మాండమైన అవగాహనతో మాట్లాడగలిగే పరిస్థితికి వచ్చారు. మహిళలను అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లాలన్నదే మా ఉద్దేశ్యం. వారు ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళ్లాలి. ఈ రోజువారు 50 శాతం మంది వున్నారు. వారిని రాష్ట్ర భవిష్యత్‌కోసం, నేషన్ బిల్డింగ్‌కోసం తీసుకువెళ్లాలనే ఉద్దేశ్యంతో మనం ముందుకు వెళుతున్నాము. ఈవిధంగా ఈ కార్యక్రమాలను చేస్తున్నాము. ఈ దేశంలో మొట్టమొదటిసారిగా స్థానిక సంస్థలలో మహిళలకు 8 శాతం రిజర్వేషన్లను పెట్టింది తెలుగుదేశంపార్టీ, మన నాయకుడు ఎన్.టి. రామారావుగారే. తరువాత దేశం అంతా ఆలోచించారు కాని ఫస్ట్ స్టార్ట్ చేసింది ఆంధ్రప్రదేశ్

ఈరోజు మొన్నారిటీ వెల్ఫేర్ చూసినట్లయితే, బడ్జెట్‌లో ఒకప్పుడు రూ.4.00 కోట్లు వుంటే, దానిని రూ.25.00 కోట్లకు పెంచాము. చాలామంది మాట్లాడుతున్నారు. చేసేవారినే ఎవర్నైనా విమర్శించేది. మనకు స్వాతంత్ర్యం వచ్చిన 50 సంవత్సరాలలో 40 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ పవర్‌లో వుంది. ఇక్కడ మన రాష్ట్రంలో ఏవైతే తెలుగు దేశంపార్టీ మొన్నారిటీలగురించి పాలసీలను అనౌన్స్‌చేసి, ఇంప్లిమెంట్ చేసామో, వారు వాటిని కొత్తగా పెట్టి రాష్ట్రాలకు పంపించి ఇంప్లిమెంట్ చేయాలంటున్నారు. నేషనల్ ఫ్రంట్ గవర్నమెంట్ వున్నపుడు హైదరాబాదులో ఉర్దూ యూనివర్సిటీ ఎస్టాబ్లిష్ చేయడం జరిగింది.

3 ప్రాంతాలలో 3 పాలిటెక్నిక్ కాలేజీలు కాని, ఐ.టి.ఐ. కాలేజీలు కాని పెట్టాము. మొన్ననే స్పెషల్ కన్‌సెషన్స్ ఇచ్చి మెనారిటీ ఇన్‌స్టిట్యూషన్స్ అన్నీ ఏ రకంగా రికగ్నయిజ్ చేయాలో చాలా స్పష్టంగా తెలియజేయడం జరిగింది. వాటికి రాయితీలను ఇచ్చాము. ఉర్దూ భవన్స్‌ను కడుతున్నాము. ఇప్పటికి దగ్గర దగ్గర 175 షాదిఖానాలను కట్టించాము, ఇంకా అవసరమైతే 50 కాని, 100 కాని స్టార్ట్ చేస్తాము. మెనారిటీలు ఎక్కడ వున్నారో, వారికందరికీ షాదిఖానాలు కట్టించి ప్రభుత్వం ఆ రకంగా ముందుకు వెళుతోంది. ఫీజులకు డబ్బులను ఇస్తున్నాము మసీదులు రిపేర్లు చేయించాము. వారు కూడా పూజలు చేయించుకునేందుకుగాను మొట్టమొదటగా భారతదేశంలో మసీదుల రిపేర్లకుగాని, కన్‌స్ట్రక్షన్స్‌కు కాని డబ్బులను ఇచ్చాము. అదే విధంగా ఇళ్ల విషయంలో కాని, ఇంటి జాగాల విషయంలో కాని 10 శాతం పెట్టాము. 1000 మంది ఉర్దూ టీచర్లను రిక్రూట్ చేసాము. ఉర్దూను 2వ లాంగ్వేజ్‌గా 8 జిల్లాలలో చేసాము. కొంతమంది వెప్పారు ఇంకా కావాలని. ట్రాన్స్‌లేటర్స్ కావాలని అడిగారు. 88 జిల్లాలలో ఉర్దూ సెకండ్ లాంగ్వేజ్ చేస్తే అయన అప్లికేషన్ చేయలేకపోయాడు కాని ట్రాన్స్‌లేటర్ ఎక్కడో లేడని క్విజ్‌స్మెజ్ చేయడం మాత్రం ముందర చేసాడు. ఆ విషయంలో కూడా తగిన శ్రద్ధ తీసుకుంటున్నామని తెలియజేసుకుంటున్నాను. బరియల్ గ్రౌండ్స్‌కి డబ్బులు 3.20 ఇవ్వాలి. దాని గురించి ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఈనాడు వెనుకబడిన వర్గాల మ. కోసం 'ఆదరణ' పేరుపెట్టి చేస్తున్నాము. ఇన్ని సంవత్సరాలు పరిపాలించిన ప్రభుత్వాలు ఈ వెనుకబడిన వర్గాలను గుర్తించలేదు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత, అనాడు రాజకీయంగా వెనుకబడిన వర్గాల వారికి గుర్తింపు వచ్చింది. మంత్రులు అయినారు. రాజకీయ చైతన్యం వచ్చింది. అది ఎన్.టి. రామారావుగారి వల్లనే అని తెలియచేస్తున్నాను. ఈరోజు ఆలోచిస్తే, 25 శాతం వెనుకబడినవర్గాల వారు ఉన్నారు. రాజకీయాలలో వారికి రిజర్వేషన్ కల్పించడం జరుగుతోంది. దానిని మేము కంటిన్యూ చేస్తున్నాము. వారు చేయలేదు. వెనుకబడినవర్గాలకోసం రూ.100 కోట్లు పోయిన బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. ఈసారి రూ.150 కోట్లు ప్రతిపాదించాము.

తరతరాలుగా నిరాదరణకు గురయినటువంటి వ్యక్తులను ఆదరించాలనే ఉద్దేశ్యంతో 'ఆదరణ' అని మంచి పేరు పెట్టి ఒక కార్యక్రమాన్ని పెడితే ఆ పేరును చూసి ఓర్వలేక పోతున్నారు. వారు కనీసం పనులు చేయలేదు. చేయరు. పదవి వచ్చినప్పుడు వారు వేసుకోవడం తప్ప ఎవరిని ఆదరించరు. ఇప్పుడు కనీసం ఆ పేరు పెడితే ఓయమ్మో ఆదరణ పేరు పెట్టారని తెగబాధ పడిపోతున్నారు. వీరికి ఎంత అసూయ, బాధ, ఈర్ష ఉన్నదో దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు.

(అంతరాయం)

షెడ్యూల్డ్ క్యాస్ట్స్‌కోసం చేసాము. వి.ఎ.వో.లకు క్వాలిఫికేషన్స్ లేకపోతే వారికి అన్ని ఎగ్జెంషన్ చేసి 2,000 మందిని వి.ఎ.వో.లుగా రిక్రూట్‌మెంట్ చేసాము.

4,000 మంది స్కూల్ టీచర్స్‌ని ఇచ్చాము. ఎడ్యుకేషన్ వాలెంటీర్స్‌గా 3,000 మందిని రిక్రూట్‌మెంట్ చేసాము. 25 మంది ట్రైబల్ బాలబాలికలు ఆ ప్రాంతంలో ఉంటే ఆటోమ్యాటిక్‌గా కిలోమీటరుకి స్కూల్ లేకుండా ఉన్నట్లయితే స్కూల్ పెడ్తామన్నాము. అన్ని ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లోనూ ఇద్దరు డాక్టర్లని పెడుతున్నాము. యాంబులెన్స్, వయర్‌లెస్ పెడుతున్నాము. అన్నింటిని మూసే పరిస్థితిలో ఉన్నాము. ఈ విధంగా ట్రైబల్స్ కోసం అన్ని కార్యక్రమాలను చేపడుతూ ముందుకు పోతున్నాము.

ఈ విధంగా ఇన్ని కార్యక్రమాలు పేదవారికోసం చేస్తూ ఉంటే, 24 గంటలూ పేదవారిని విస్మరించారనే మాటలు చెబుతూ ఉండే పరిస్థితికి వారంతా వచ్చారు. ఎవరు ఏమి చేసారో, చేస్తున్నారో అందరమూ మాస్తున్నాము. ఎవరు ఏమి చేసారన్నది ఇన్నే సంవత్సరాలు మాసాము. ఈ రాష్ట్రంలో ఏ పేదవాడిని అడిగినా సమాధానం చెబుతాడు. పేదవారికి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాము. అభివృద్ధి కార్యక్రమాలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ఉన్నాము. ఈ రాష్ట్రంలో పేదరికాన్ని రూపుమాపాలని అంటూ, మరొక వైపు సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నాము. ఉపాధి కల్పించలేకపోతే, అందుకుగాను అసెట్స్‌ని క్రియేట్ చేయలేకపోతుంటే, ఏమి చేయాలని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కి, ఇండస్ట్రీస్‌కి ప్రాధాన్యత ఇస్తున్నాము.

ఇక పవర్ గురించి మాసినట్లయితే ఫిగర్స్ చెప్పవలసిన అవసరం లేదు. 1999 మార్చికి ఆంధ్రప్రదేశ్‌లో షుమారు 8,150 మెగావాట్లు ఉత్పత్తిచేసే పరిస్థితికి మనం వచ్చాము. వేరే రాష్ట్రాలతో పోల్చిమాస్తే, వారంతా మనకన్నా చాలా తక్కువగా ఉన్నారు. బీహార్ 1,988 మెగావాట్లు, గుజరాత్ 4,506 మెగావాట్లు, హర్యానా 882 మెగావాట్లు, కర్ణాటక 3,439 మెగావాట్లు, మధ్యప్రదేశ్ 3,800 మెగావాట్లు, మహారాష్ట్ర 8,300 మెగావాట్లు, పశ్చిమబెంగాల్ 2,489 మెగావాట్లు ఉత్పత్తి చేస్తున్నారు. మాగ్జిమం పవర్‌ని ఉత్పత్తి చేసి న్యెతాంగానికి ఇవ్వడమేకాకుండా ఇండస్ట్రీస్‌కి కూడా ఇవ్వాలని ముందుకు పోతున్నాము. ఒకప్పుడు మనమంతా విద్యుత్‌ని లగ్జరీ అన్నాము. అవసరంలేదన్నాము. చాలామంది మొదట్లో ఈ ఎలక్ట్రిసిటీ లగ్జరీ, మాకు అవసరం లేదని అన్నారు. వ్యాపారం, వ్యవసాయం, చదువు దేనికయినా ఇది అవసరం. ఈనాడు పవర్ లేకపోతే మనం ఉండలేని స్థితిలో ఉన్నాము అంటే ఎంత అభివృద్ధిని సాధించామో తెలుస్తుంది. దీనికంతా పవర్ పర్‌ఫార్మెన్స్ కన్సమ్మన్ ఒక కొలబద్ద అని తెలియచేస్తున్నాను.

ఈనాడు బిల్డింగ్ 41 శాతం నుండి 45.12 శాతానికి పెంచుకోవడం జరిగింది. పి.ఎల్.ఎఫ్.లో అయితే ఆల్ ఇండియా లెవెల్‌లో ఎన్.టి.పి.సి.కన్నా ఎక్కువగానే ఉన్నాము. మన స్టేషన్స్ అన్నీ సమర్థవంతంగా రన్ చేస్తున్నాము. నెట్‌వర్క్‌ని 26.4 శాతానికి పెంచాము. ఈరోజు జనరేషన్ నెట్‌వర్క్ ఎక్స్‌పాన్షన్‌లో భారతదేశంలో మనం ఎక్కువ చేసామనే చెబుతున్నాను.

మహబూబ్‌నగర్‌లో మాసినట్లయితే పోయిన సంవత్సరంకన్నా మూడు రెట్లు ఎక్కువ పంటలు చేశారు. వర్షాలు వచ్చాయి. రైతులంతా వరి వేసుకోవాలని ఆశ పడ్డారు. మేము కూడా ఎడ్యుకేట్ చేయాలని ప్రతిపాదించాము. అందరూ వరి వేసుకున్నారు. పోయిన సంవత్సరం కన్నా 11 మిలియన్ యూనిట్స్ కన్సమ్షన్ చేసే పరిస్థితికి వచ్చారు. ఈవిధంగా బయటి నుండి తీసుకొని మనం సప్లయి చేసే పరిస్థితికి వచ్చాము. ఒకప్పుడు ఇదే అసెంబ్లీలో కరెంటు విషయంలో ఒక సి.ఇ.ని, ఛైర్మన్‌ని పెట్టి మానిటరి చేశామని చెప్పాము. ఈనాడు ఆ సమస్యని పూర్తిగా పరిష్కరించామని చెప్పడంలేదు. ఆ దిశలో మనం కొనసాగుతున్నామని, అలా ప్రయత్నం చేస్తున్నామని చెబుతున్నాను. ఈనాడు రైతులు ఎక్కువ పంట వేసినా కరెంటు సప్లయి చేసే పరిస్థితికి వచ్చాము.

ఇది ఇలా ఉంటే కరెంటు రావడంలేదు, లో వోల్టేజ్ ఉందని అని అంటూ ఉంటే దీనివి ప్రజలు గమనిస్తున్నారు. ఈ రాష్ట్రంలో ఒక్క సెంట్, ఒక్క ఎకరం కూడా ఎండకుండా ఉండేందుకు, వీలయినంతవరకూ అవసరమయితే రాత్రిపగలూ కాపలా కాపయినాసరే పంటను కాపాడాలని ప్రయత్నం చేస్తామని నేను తెలియజేస్తున్నాను. అది మా కమిట్‌మెంట్. ఆ విధంగా ముందుకు వెళతాము. మానిటర్ చేస్తాము. రైతులను మోటివేట్ చేస్తాము. వీలయినంతవరకూ కరెంట్‌ని వృధా చేయవద్దని అందరినీ కోరుతున్నాను.

కొంతమంది ఇళ్లలో వేడినీటి కోసం, స్నానంకోసం కరెంట్‌ని ఉపయోగించే పరిస్థితి ఉంది. వారికి కూడా నేను అప్పీల్ చేస్తున్నాను. కరెంట్‌ని దుర్వినియోగం చేయవద్దని చెబుతున్నాను. పోయిన సంవత్సరంకన్నా 10, 12 మిలియన్ యూనిట్స్ ఎక్కువ కన్సమ్షన్‌కి ప్రిపేర్ అవుతున్నాము. ఈ విధంగా 1,299 మిలియన్ యూనిట్స్‌ని అదనంగా ఉత్పత్తి చేయడంకోసం మనం ముందుకు పోయాము. పవర్ రిఫార్మ్స్ వచ్చాయి. ఆల్ ఇండియా లెవెల్‌లో చేస్తున్నారు. చాలా బాధాకరము. ఆల్ ఇండియా లెవెల్‌లో ఒక స్టాండ్ తీసుకోవడం, మళ్లీ ఆంధ్ర రాష్ట్రానికి ఇంకొక స్టాండ్ తీసుకోవడం ఇలా అవుతోంది. ఉదాహరణకి ఒరిస్సా తరహా రిఫార్మ్స్ తెస్తారని, కాంగ్రెస్ పార్టీవారు ఆంధ్ర రాష్ట్రంలో రిఫార్మ్స్ రావద్దని ఎన్నో విధాలా అడ్డుపడ్డారు.

ఏది ఏమయినప్పటికీ, సమర్థతను పెంచవలసిన పరిస్థితి ఉంది. జెంకో, ట్రాన్స్‌కో అని రెండు డివైడ్ చేసాము. ఆ విధంగా ముందుకు పోతున్నాము. సిన్ననే వరల్డ్ బ్యాంక్‌వారు రూ.4,000 కోట్లు ఇవ్వడానికి ఒప్పుకున్నారు. రూ.4,000 కోట్లు ఖర్చుపెట్టి డిస్ట్రిబ్యూషన్‌ని, ట్రాన్స్‌మిషన్‌ని ఇంకా స్ట్రెంగ్థెన్ చేయబోతున్నాము. ఈ విధంగా ఉంటే, ప్రతిరోజూ వారు ఆరోపణలు చేయడం, పని కాకుండా సిలిపి వేయడం ఇలా వేస్తూ ఉంటే వీరికి మంచిపేరు వస్తుందనే పేరుతో లేనిపోని దానిమీద ఆరోపణలు చేసే పరిస్థితికి వచ్చారు. చాలా విచారకరమయినది.

రాష్ట్రాభివృద్ధికోసం ఎన్నో విధాలా ప్రయత్నం చేయాలి. ప్రయత్నం చేస్తున్నాము. పవర్ తరువాత మనకు కావలసినది రోడ్లు. ఒకప్పటి రోడ్లు, ఇప్పటి

రోడ్లు మూసినట్లయితే తెలుస్తుంది. వీలయినంతవరకూ పాట్‌హోల్స్ క్లియర్ చేస్తున్నాము రోడ్లు వెడెన్ చేస్తున్నాము. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మాగ్నిమం బిల్డప్ చేయడంకోసం సుమారు రూ.3,500 కోట్లు డెవలప్ చేసి అమలు చేయబోతున్నాము. ఈ వర్క్స్ అన్నీ ఇంప్రూవ్ చేయడంకోసం ఎన్నో విధాల ప్రయత్నం చేయాలి. అన్ని విధాలా ప్రయత్నం చేస్తున్నామని తెలియచేస్తున్నాను. అదేమాదిరిగా ట్రాన్స్‌పోర్ట్ విషయానికి వస్తే ఆల్ 3.30 ఇండియా లెవల్లో ఎన్నో అవార్డులు వచ్చాయి. ఇంకా చేయాల్సినది చాలా ము. ఉంది. బస్ షెల్టర్లు పనులు చేసుకొంటున్నాము. కండక్టర్లు, డ్రైవర్లు నియామకాల్లో మహిళలను భర్తీ చేస్తున్నాము. 40 శాతం ఆర్.టి.సి. బస్సుల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తున్నాము.

పరిశ్రమలకు సంబంధించి కొన్ని స్టేట్‌మెంట్లు ఈ రోజు మనం చూస్తున్నాము. పరిశ్రమల నిమిత్తం రాష్ట్రం, రాష్ట్రాలు కంపీట్ చేస్తున్నాయి. ఈ విషయమ్మే నిన్నవే నేను ఎస్.డి.సి.లో మాట్లాడడం జరిగింది. కాంపిటీషన్‌వల్ల ఎక్కువగా పరిశ్రమలకు ఇన్‌సెన్టివ్‌లు ఇవ్వాల్సి వస్తోంది. దీనివల్ల ఎక్కువ ఆదాయం పోయే పరిస్థితి వస్తోంది. ఈ గోజు యూరప్‌ని చూస్తే వేరేవేరే దేశాలు కామన్ కరెన్సీకి వాల్యూ యాడెడ్ ట్యాక్స్‌కి వీయే పరిస్థితికి వచ్చారు. ఆ దేశాలు ఎకానమీ బిల్డప్ చేసుకోడానికి కామన్ కరెన్సీకి పోవడమే కాకుండా వాల్యూ యాడెడ్ ట్యాక్స్ పెట్టి బ్రేడ్‌ని ప్రమోట్ చేసే పరిస్థితికి వచ్చారు. కర్నాటక వారు ఇన్‌సెన్టివ్‌లు ఎక్కువగా ఇస్తున్నారు; వారి వద్దకే ఇండస్ట్రీస్ పోతున్నాయని మనమూ ఇస్తున్నాము. తమిళనాడు మన కంటే ఎక్కువ ఇన్‌సెన్టివ్‌లు ఇచ్చే పరిస్థితికి వచ్చింది. దీని విషయమ్మే నేషనల్ కన్‌సెన్‌సెస్ కావాలి. ఎన్.డి.సి.లో చర్చ చేయడం జరిగింది. దీనికి ఒక కమిటీ వేసుకొని అన్ని రాష్ట్రాలు యూనిఫాంగా ఇన్‌సెన్టివ్‌లు ఇచ్చేలా ముందుకు వెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నాము ఒకప్పుడు చూస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పరిశ్రమల్లో 22వ స్థానంలో ఉంది. రెండు సంవత్సరాల క్రితం 11వ స్థానములోకి వచ్చాము. ఈ రోజు మూడవ స్థానానికి వచ్చాము. పరిశ్రమల పర్‌సెప్షన్ మారింది. ఎస్.ఐ.బి. మీటింగ్స్ పెడుతున్నాము. ఇండస్ట్రీస్‌కి క్లియరెన్స్ ఇమీడియట్‌గా చేస్తున్నాము. పరిశ్రమలు రాష్ట్రములో వస్తే ఎంప్లయిమెంట్ మరియు ఆదాయం పెరుగుతుందన్న ఉద్దేశ్యంతో ఎన్నో రిఫామ్స్ చేసుకొంటున్నాము. ఇప్పుడిప్పుడే ఫలితాలు వస్తున్నాయి. ఒకప్పటి అపనమ్మకం నుండి నమ్మకం వచ్చే పరిస్థితులు వచ్చాయని తెలియజేస్తున్నాను. ఈ నమ్మకాన్ని పోగొట్టడానికి ఎన్ని విధాల ప్రయత్నం చేయాలా అని ఆ విధంగానే కొందరు ప్రయత్నం చేస్తున్నారు. బయట వారికి అన్నీ తెలుసు. ఎవరు ఏ విధంగా పని చేస్తున్నారన్నది వారు తెలుసుకొంటున్నారు. ఎవరెన్ని చేసినప్పటికీ ఆంధ్రరాష్ట్రములో పరిశ్రమలు వస్తాయి, ఇన్‌వెస్ట్‌మెంట్ వస్తుంది అనే నమ్మకం, ప్రగాఢ విశ్వాసం నాకు ఉందని తెలియజేస్తున్నాము.

టూరిజంని ఒక పరిశ్రమ క్రింద తీసుకోవాలని గుర్తించాము. ఒకప్పుడు ఎన్నో దేశం ఇండియా కంటే టూరిజంలో వెనక ఉండేది. నేడు ఎన్నో దేశాన్ని చూస్తే వారు

వీపరీతంగా టూరిజాన్ని అభివృద్ధి చేశారు. ప్రపంచం మొత్తాన్ని టూరిజం క్రింద వారు అట్రాక్ట్ చేస్తున్నారు. టూరిజంవల్ల ఎంప్లాయిమెంట్ వస్తుంది. ఎకానమీ పెరుగుతుంది. మ్లెండ్స్ మారే అవకాశం ఉంటుంది. ఆ విధంగా లేకపోతే ప్రతి ఒక్కరూ సినిమా మాడడమో, పేకాట ఆడడమో చేయడం జరుగుతుంది. టుంబినీ గార్డెన్‌ని పరిశీలించినట్లయితే అక్కడ వీపరీతంగా ప్రజలు వచ్చే పరిస్థితులు ఉన్నాయి. పిల్లలతో కలిసి ఒకటి, రెండు గంటలు స్పెండ్ చేయడానికి అవకాశం ఉంటుంది. టూరిజం ఎంప్లాయిమెంటుని క్రియేట్ చేయడానికే కాకుండా స్థానికంగా ఉండే ప్రజలకు ఉపయోగపడుతుందని తెలియజేస్తున్నాను.

ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ గురించి మీకు చెప్పాల్సిన అవసరం ఉంది. దీని విషయమ్మీద చాలా మంది మాట్లాడారు. ఎక్కడెక్కడో విదేశాలలో చదువుకొన్న వ్యక్తులు నేడు వ్యతిరేకంగా మాట్లాడే పరిస్థితికి వచ్చారంటే బాధవేస్తోంది. లండన్‌లో చదువుకొని ఇక్కడకి వచ్చి చదివిన చదువు మర్చిపోయే పరిస్థితి వస్తోంది. మార్చిపోయే పరిస్థితికి వచ్చారు. ఈరోజు మీరు ఆలోచించాల్సిన పరిస్థితి ఉంది. ప్రపంచం మొత్తం అభివృద్ధి పథంలో ముందుకు పోతోంది. 'పెటెక్' గురించి మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ సభ్యులందరికీ 'సెల్ ఫోన్స్' ఉన్నాయి. అవి మీకెందుకుని అడుగుతున్నాను.

(అంతరాయం)

ఎందుకు మీకు సెల్‌ఫోన్స్ అని అడుగుతున్నాను. ఒకప్పుడు కరెంటుని మనమందరం లగ్జరీ అనుకొన్నాము. ఈరోజు కరెంటు లేకపోతే ఏ పనీ చేయలేకపోతున్నాము. మీరంతా విమానం తప్ప ఆర్-టీ-సి. బస్సులలో వెళ్ళరుగదు. మరి అది ప్లానెటిక్ ప్రయాణము కాదా? ఈ రోజు ఆలోచిస్తే ఎడ్లబండిలో పోవాలి. ఎడ్ల బండిలో పోతే సరిపోతుంది. ఏదైతే ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ ఉందో అది రోజు రోజుకీ పెరుగుతోంది. మోడ్రనైజేషన్ వచ్చింది. ఒకప్పుడు ఆయుర్వేద వైద్యం చేసుకొనే వారు. నేడు సూపర్ స్పెషాలిటీ ట్రీట్‌మెంట్‌కి వెళ్ళి ఆపరేషన్ చేసుకొంటున్నాము. టెలీ మెడిసన్ పొందుతున్నాము. ఒక రోగి ఒక జబ్బుతో బాధపడుతున్నప్పుడు అమెరికాలో ఉండే డాక్టరు నుండి సజషన్స్ తీసుకొని ఇక్కడ రోగాలు నయం చేయించుకొంటున్నారు. ఆ విధంగా అభివృద్ధి సాధిస్తున్నాము. ఓవ్నెసి గార్నెతే ఆయన ఆసుపత్రిలో అన్ని ప్లానెటిక్ ఫెసిలిటీలు పెట్టుకొన్నారు. బ్రహ్మాండముగా చేసుకొంటున్నారు. ఈ రోజు వీరు మాత్రం అన్ని ఫెసిలిటీలతో వైద్యం చేసుకోవాలి. వేరే వారెవ్వరికీ ఈ వసతులు ఉండకూడదు. వారు బాగుపడకూడదు. అది వీరి నీతి. నేనేమంటున్నానంటే వీరంతా, వీరి పిల్లలంతా ఇక్కడ లాగా చదువుకొని అమెరికాలో ఉద్యోగాలు చేయాలి. కోట్లాది రూపాయలు సంపాదించుకోవాలి. కానీ పేద వారి పిల్లలు మాత్రం చదువుకోకూడదా? వారు ఇదే మాదిరిగా ఉండాలనీ, అన్ని వసతులూ రాకూడదని అనుకొంటున్నారు. ఎప్పుడైతే ఇన్ఫర్మేషన్ తెలుస్తుందో వారు బాగుపడతారు. ఇన్‌ఫర్మేషన్ ఉండే వారు ఇన్ఫర్మేషన్ లేని వారిని మోసము చేస్తున్నారు. ఆ విధంగా ఇన్‌ఫర్మేషన్ ఉంచుకొని పేద వారిని మభ్యపెట్టి పనులు చేసుకొంటున్నారని తెలియజేస్తున్నాను. ఇటీవల 'క్యాడ్' ప్రాజక్టు పెట్టాము.

చర్చ మరియు ముఖ్యమంత్రి ప్రత్యుత్తరము.

ఈ రోజు కంప్యూటర్ అడ్మినిస్ట్రేషన్‌ని పెట్టాము. గతంలో ఒక పనికి 8 రోజులు తిప్పించుకొనే పరిస్థితి ఉంటే నేడు అరగంట, గంటలో ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ కానీ, స్టాంపు డ్యూటీ కానీ, రిజిస్ట్రేషన్ కానీ చేసే పరిస్థితికి వచ్చాము. ఇదంతా పేదవారి కోసం చేశామని చెపుతున్నాను. దీనిని హ్యాబిక్ అనే పరిస్థితికి వచ్చారంటే అది చాలా దారుణం, బాధాకరమని తెలియజేస్తున్నాను. వీరి ఉద్దేశ్యమేమంటే రాబోయే రోజుల్లో కూడా పేదవారిని మోసం చేయాలని, పేదవారిని డార్క్‌లో పెట్టి వారి అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని పబ్బం గడుపుకోవాలని అనుకొంటున్నారు. పేదవారికి ఇన్ఫర్మేషన్ ఉంటే వీరి ఆటలు సాగవు. ట్రాన్సపరేన్సీ రావాలంటే ప్రతి ఒక్కరికీ ఇన్ఫర్మేషన్ ఉండాల్సిన అవసరం ఉంది. ఆ ఇన్ఫర్మేషన్ ఉంటే మనం జాగ్రత్తగా ఉండే అవకాశం ఉంటుంది. ఈ రోజు అడ్మినిస్ట్రేటివ్ రిఫాంలని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీనే ప్రతి ఒక్కరికీ తీసుకువెళ్లాల్సిన అవసరం ఉంది. పేద వారికి ఇన్ఫర్మేషన్ ఇవ్వాలి, పేదవారికి మెరుగైన సేవలు అందివ్వాలనే అనుకొంటున్నాము. మన రాజకీయాల కోసము, ఊరేగింపులకోసమో తిప్పుకొనే రోజు పోవాలని వారి కాళ్లపై వారు నిలబడాలన్న ఉద్దేశ్యంతో ఈ పనులన్ని చేస్తున్నామని తెలియజేస్తున్నాను. ఈరోజు మమ్మల్ని చూసి వారి పార్టీ ఆఫీసులు కంప్యూటరైజేషన్ చేస్తున్నారు. ఒక ప్రక్క ఈ విధంగా వీరు మాట్లాడుతూ మరో ప్రక్క నూటికి నూరు శాతం ఇమిటేషన్ చేస్తున్నారు. చేసుకొంటే తప్పు లేదు. నాకు బాధ లేదు. నేను నిన్న ఢిల్లీకి వెళుతుంటే ఒక ఆర్టికల్ చూశాను. The Telegraph dated 17th February, 1999. The C.P.M., as part of its efforts to better its style of functioning and plans to regain the faith of the people before 2001 Assembly Elections, has decided to make use of sophisticated computers. The C.P.M. State Secretary Anil Biswas today said a Cell that has been setup to co-ordinate the functioning of the Government and the party will be equipped with Computers to help monitor its Ministers and their work. The Party's Central Committee Members Nirupam Sen and Chittabrata Majumdar will head the Cell. The decision was taken at the two day said Committee meeting that ended today. The Senior Party Leaders feel 22 years of Left Front has made the C.P.M. arrogant. Besides, there has been a slump in the work culture in the State Departments. 'The attitude is the root in complacency as our Chief Minister, Jyoti Basu has often pointed out. 'The next Assembly Polls are due in 2001 and we have to regain the lost ground by serving the people', a Party leader said. Biswas said the Party had identified Government sectors like Health, Education, Drinking Water Supply, Road Transport and Public

Distribution System as low performance areas. 'These sectors need improved performance. The Ministers in charge have been given time-bound programmes that will be reviewed after six months', Biswas added. మొత్తం గవర్నమెంట్‌లో అదేమాదిరిగా పార్టీలో, కంప్యూటర్స్ పెట్టి మీరు మానేటర్ చేయబోతున్నారు. ఆ పనినే మేము ఈ రోజు చేస్తున్నాము. ఈ రోజైనా, రేపైనా అందరం తప్పకుండా కంప్యూటర్లు వాడే పరిస్థితి వస్తుంది.

ఈ రోజు ఢిల్లీ గవర్నమెంట్ 'క్లీన్ అండ్ గ్రీన్' కార్యక్రమాన్ని మొదలు పెట్టింది మేము పెట్టిన కార్యక్రమాన్నే ఢిల్లీ గవర్నమెంట్ ఫాలో అయ్యే పరిస్థితి వచ్చింది అంటే ఢిల్లీలో ఉన్న కాంగ్రెస్ గవర్నమెంట్ ఫాలో అయ్యే పరిస్థితికి వచ్చింది. ఈ రోజైనా, రేపైనా ఎవ్వరికైనా ఫాలోకాక తప్పదు; అది చేసే రోజు వస్తుందని తెలియ
3·40 జెసుకుంటున్నాను. కాబట్టి అధ్యక్షా, ఈరోజు ఏదైతే కంప్యూటరైజేషన్
మ· వుందో అది సామాన్య ప్రజానీకానికి అందుబాటులోకి రావాలనీ, అందరికీ ఉపాధిని కల్పించాలనీ, మన జీవన ప్రమాణాలు పెరగాలన్న ఉద్దేశ్యంతో, ఆమేరకు అందరికీ సేవలు అందించాలని ఈనాడు ఎస్·సి· రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ప్రత్యేకంగా విద్యార్థులకు కంప్యూటర్ ట్రెయినింగ్ కోర్సు యిప్పిస్తున్నామని తెలియజేసుకుంటున్నాను ఈ విధమైన కార్యక్రమాలను చేస్తున్నామంటే మీకు మీకు బాధగా వుంది ఈ మధ్య ప్రపంచ బ్యాంకు ఫైనాన్షియల్ గ్రేడింగ్‌లో ఎన్నో గవర్నమెంటులను డౌన్ గ్రేడింగ్ చేసారు· రేటింగ్ తగ్గించారు· దానిని మీరు చూసినట్టయితే ఆంధ్రప్రదేశ్ ఒక్క దానిని ఎ మైనస్ నుంచి ఎకు పెంచారు· నిజానికి మూడు సంవత్సరాల క్రితం ఈ రాష్ట్రం చూస్తే కేతాలు యివ్వలేని పరిస్థితి వుంది· దానిని ఇప్పుడు ఒక క్రెడిబిలిటీకి తెచ్చాము· ఒక మంచి పేరు తీసుకురావడం జరిగింది ఇవన్నీ మనం చేస్తే, గవర్నమెంటు డబ్బులు తీసుకుంటోంది అంటున్నారు మనం టాక్సులు వేశాము· అయితే ఆ టాక్సులను అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు పెట్టడం జరుగుతోంది· అందుకోసం కొన్ని పోగ్రామ్‌లు చేయడం జరిగింది· కొన్ని పోగ్రామ్‌లను రేషనలైజ్ చేస్తున్నాము· ఇటీవల మనం చూసినట్టయితే ఆల్ ఇండియా లెవల్‌లో ఎక్సైజు డ్యూటీ మనకు వచ్చేది తగ్గితే, మనకు వచ్చే షేర్ తగ్గినా, మనకు వచ్చే కమర్షియల్ టాక్స్ కలెక్షన్స్ అన్నీ స్టాండర్డ్‌గా వున్నాయని తెలియజేస్తున్నాను· ఆ విధంగా మనం సమర్థవంతంగా అడ్మినిస్ట్రేషనును నిర్వహిస్తున్నామనీ, వీలైనంతవరకూ టాక్స్ లీకేజీలు లేకుండా ముందుకు పోతున్నామని తెలియజేసుకుంటున్నాను· ఈ విధంగా అన్నీ చేస్తుంటే చాలా మంది ఇరిగేషన్ ప్రాజెక్టులు కావాలి అంటున్నారు· వాటిని గూర్చి ఇంతకు మునుపే చెప్పాను· ఈనాడు మనం చేస్తున్న ప్రాజెక్టులన్నీ కూడా వెంగళరావుగారి పీరియడ్‌లో ఫౌండేషను వేసిన ప్రాజెక్టులను అవన్నీ యప్పుడు పూర్తి చేస్తున్నాము· 25 సంవత్సరాల తరువాత పూర్తి చేస్తున్నాము· ఆవిధంగా మైనర్, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులను మనం పూర్తి చేస్తూ ముందుకు పోతున్నాము కృష్ణా రివర్‌కు సంబంధించి ఎటువంటి రాజీలేకుండా

చర్చ మరియు ముఖ్యమంత్రి ప్రత్యుత్తరము.

మనకు రావలసిన వాటాను తీసుకుంటూ, మన హక్కులను మనం కాపాడుకుంటున్నాము. గోదావరి నదిని చూసినట్లయితే ఆ నీరు మనకు కావాలి. ఆ నీటిని మనం ఏవిధంగా ఉపయోగించుకోలేకపోతున్నామో గమనించి, వాటిని తెలంగాణా, ఇతర ప్రాంతాలలో ఏవిధంగా వాడుకోగలుగుతామో ఆలోచించి అందుకు తగిన విధంగా ఎఫెక్టివ్‌గా తగు చర్యలు తీసుకునేందుకు అవసరమైన చర్చలు చేయాలనుకుంటున్నాము. అందుకుగాను ఒక సబ్ కమిటీ వేయడం జరిగింది. సబ్ కమిటీ వేసి అందరితో మాట్లాడిన తరువాత ఒక స్టాప్‌పేపర్ ఇచ్చి ఎవాల్యూ చేస్తున్నాము. అందుకోసం అసెంబ్లీలో డిస్కషను చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను.

ఈ విధంగా రాష్ట్రంలో ప్రతి ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయాలని, దానికిగాను ఒక టైము బౌండు ప్రోగ్రాము పెట్టుకోవాలని అనుకుంటున్నాము. అయితే కొంత మంది ప్రాజెక్టులు కావాలని ఎజిటేషన్ చేస్తున్నారు. ఒక ప్రక్క ప్రాజెక్టులు వస్తే, అందుకు డబ్బులు పెడితే, అందుకు డబ్బులు ఎందుకు తెచ్చావని అంటున్నారు. అందుకోసం యాజిటేషన్ చేస్తున్నారు. మరి ఈ విషయాలను గూర్చి మీరు ఆలోచించాలి. ఈరోజు మీరు చూస్తే చాలా మంది ఇరిగేషన్ ప్రాజెక్టులకోసం ప్రపంచబ్యాంకు 562 కోట్ల రూపాయలను పెట్టడం జరిగింది. మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్స్‌కోసం 212 కోట్ల రూపాయలను కేటాయించాము. రూరల్ రోడ్స్‌కోసం 239 కోట్ల రూపాయలు, ప్రయిమరీ ఎడ్యుకేషన్‌కోసం 549 కోట్ల రూపాయలు, ఐ.సి.డి.ఎస్. కోసం 298 కోట్ల రూపాయలు, ప్రయిమరీ హెల్త్‌కోసం 236 కోట్ల రూపాయలు, పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్‌కోసం 73 కోట్ల రూపాయలను, మొత్తం ప్రపంచ బ్యాంకు ఇచ్చేది దీనికి 1147 కోట్ల రూపాయలు స్టేట్ గవర్నమెంట్ షేర్ వుంది. ఈ విధంగా చూస్తే 3 వేల 320 కోట్ల రూపాయలు ఈ రోజు మొత్తం మొబిలైజ్ చేసి ఈ డబ్బు ఖర్చు పెట్టదలచుకున్నాము. ఇందులో మీరు చూస్తే ఈ ప్రాజెక్టుల విషయమై చాలా మంది ఎందుకు మీరు డబ్బు తెచ్చారు. అంటున్నారు? ఇందులో 945 కోట్ల రూపాయలు, 965 కోట్ల రూపాయలు ఫ్రీగా వచ్చింది. ఎడ్యుకేషన్‌లో 650 కోట్ల రూపాయలు, న్యూట్రీషియన్‌లో 315 కోట్ల రూపాయలు వుంది. అదీకాక ఒక రాష్ట్రానికి సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీము క్రింద మొత్తం గ్రాంటు రావడం అన్నది మొదటిసారని మీకు తెలియజేసుకుంటున్నాను. ఆ విధంగా ఈ డబ్బులు వచ్చాయి. మిగిలిన డబ్బులు 946 కోట్ల రూపాయలలో 70 శాతం షేర్ వుండి, 400 కోట్ల రూపాయల గ్రాంటు దీంట్లో వుండే పరిస్థితి వస్తుంది. సెంట్రల్ గవర్నమెంటు నుండి వచ్చే డబ్బులు 70 శాతం మరియు 30 శాతంతో మనకు యిస్తున్నారు. చాలా మంది అడిగారు మీరు వారి నుండి ఎందుకు డబ్బు తీసుకున్నారని? ప్రపంచ బ్యాంకు అంటే ఒక చిట్‌ఫండ్ కంపెనీ కాదు. ప్రపంచ బ్యాంకు అన్నది అతి పెద్ద బ్యాంకు. కొన్ని దేశాలు కలసి దానిని పెట్టాయి. అంతేతప్ప కొందరు వ్యక్తులకు చెందినది కాదని తెలియజేస్తున్నాను. ప్రపంచ బ్యాంకు ఒక బ్యాంకు.

స్మాల్ సేవింగ్స్‌ను మనం తీసుకుంటున్నాము. ఈ స్మాల్ సేవింగ్స్ అన్నీ రాష్ట్ర ప్రభుత్వాలు మొదిలెట్టే చేస్తున్నవే. 14 శాతం వడ్డీ దీనికి మనం కట్టిస్తున్నాము. అదే విధంగా అడిషనిస్టేటిన్ కాస్ట్ 0 75 శాతం ఇస్తున్నాము. 25 సంవత్సరాల షెడ్యూల్‌లో మనం రీ పేమెంట్ చేయవలసి వుంది. అలాగే 5 సంవత్సరాల మారటోరియం వుంది. స్టేట్ ప్లాన్ అసిస్టెన్స్ వుంది. మీరు సెంట్రల్ గవర్నమెంటు ఏదో ఉచితంగా యిస్తున్నది అనుకుంటున్నారు. కానీ మనం 12.5 శాతం వడ్డీతో తిరిగి కడుతున్నాము. ఇది కూడా 50 శాతం అమౌంటు మనం పే చేస్తున్నాము. ఎక్స్‌టర్నల్ ఎయిడ్‌లో 70 శాతం లోను 30 శాతం గ్రాంటుతో, 12.5 శాతం వడ్డీ రేటుతో 20 సంవత్సరాలలో రీ పే చేయవలసి వుంది. 5 సంవత్సరాలు మారటోరియం 50 శాతం దొప్పున యిచ్చే విధంగా మనం ముందుకు పోతున్నాము. ఇలాగే సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్ కొన్ని వున్నాయి. వాటిలో 13 శాతం వడ్డీతో, 5 సంవత్సరాలనుంచి 20 ఏళ్లవరకు మనం రీ పే చేయవలసి వుంది. ఎల్.ఐ.సి. 13 శాతం, 20 ఏళ్లలో రీపేమెంట్ పద్ధతిని ఒప్పుకుంది. జి.ఐ.సి. 13.4 శాతం, నాబార్డ్ 12 శాతం, 5 సంవత్సరాల్లో రీపే చేయాలి. హడ్కో 16.5 శాతం వడ్డీ ఇస్తున్నది. మార్కెట్ బారోయింగ్స్ మనకు యిచ్చేది 12.5 శాతం వడ్డీ, 10 సంవత్సరాలలో రీపే చేయవలసి వస్తుంది. ఈ విషయాలన్నీ యిలా వుంటే ఇంతకన్నా సరసమైన ధరలకు ఎవర్నైనా డబ్బు యిప్పిస్తామంటే తప్పకుండా, ఇప్పుడు తీసుకున్న వాటిని క్యాన్సిల్ చేసుకుని వాటిని తీసుకునేందుకు తప్పకుండా ముందుకు రావడం జరుగుతుందని తెలియజేసుకుంటున్నాను. మీరు చెప్పినట్టే సేమ్ కండిషన్స్‌తో అగ్రిమెంట్ చేసుకుంటాను. అందుకుగాను నాకు ఎటువంటి అభ్యంతరంలేదు. మీరు ఎవర్నైనా నేను చెప్పిన దానికన్నా సరసమైన రేటుతో, ఇదే కండిషన్స్‌తో అరన్జ్ చేస్తే తప్పకుండా వాళ్లు చెప్పిన విధంగా కండిషన్స్ అన్నిటికీ ఒప్పుకుని, సంతకాలు పెట్టి ముందుకు పోవడం జరుగుతుందని తెలియజేసుకుంటున్నాను. ఏదో రాళ్లు వేయడంకాదు రాళ్లు వేసినప్పుడు అవి కొన్నిసార్లు తిరిగి మనకే తగిలే ప్రమాదం వుందన్న సంగతి వాళ్లు మరచిపోతున్నారు. దానిని గమనించి మాట్లాడవలసిందిగా కోరుతున్నాను. అలా చేయడం చాలా మంచిదని తెలియజేసుకుంటున్నాను. అయినా ఎవరు ఎన్ని చెప్పినా, ప్రజలు వున్నారు. వాళ్లు ఆలోచించుకుంటారని కూడా తెలియజేసుకుంటున్నాను. కండిషన్స్‌గూర్చి ఒకటి, రెండు, మూడు రోజులు డిస్కషను చేద్దాము. ఎల్.ఐ.సి., హడ్కో కండిషన్స్‌ను అనుసరించి మనం డబ్బులు కట్టకపోతే ఢిల్లీలో మనకు యిచ్చే వనరుల నుంచి కట్ చేసుకుని, మిగిలిన దానిని మనకు పంపిస్తున్నారు. ఆ విషయాలను గమనించవలసిందిగా తెలియజేస్తున్నాను. ఈ విషయాలపై డిబేట్ చేయటంకోసం నేను సిద్ధంగా ఉన్నానని తెలియజేసుకుంటున్నాను. అవే కాకుండా ఇంకా కొన్ని విషయాలు చూస్తే జన్మభూమి గూర్చి మిత్రులు చెప్పారు. జన్మభూమి కార్యక్రమం వద్దన్నారు కొందరు. అందుకు చాలా బాధపడాలి. మనస్సు చంపుకుని మాట్లాడటంకాదు. సిజానికి ఈ జన్మభూమి కార్యక్రమం కొత్తదేమీ కాదు. మహాత్మాగాంధీగారు దీనిని ఎప్పుడో చెప్పారు. ఈరోజు మనం దీనిని చేస్తున్నాము. ఎవరో పనులు చేయడంకాకుండా మన జన్మభూమికి మనం స్వయంగా సేవ చేసే విధంగా పనులు చేయాలని గాంధీజీ ఆశించారు. తాను చేశారు. అనాడు కూడా ఈ కార్యక్రమానికి

ఆయనను అడ్డుకున్న వాళ్ళున్నారు. ఎప్పుడూ కూడా మంచి చేస్తూఅడ్డుపడతారు. అలాగే వందేళ్ల క్రితం ఆయనను కూడా అడ్డుకున్నారు. అయినప్పటికీ ఆయన వెనుకకు పోకుండా జన్మభూమికోసం స్వయం సమర్థతకోసం, సింప్లిసిటీకోసం తాను చేయదలచుకున్న పనులను చేశారు, చేయించారు. శ్రమదానం, జన్మభూమీ లాంటి వాటిని ప్రవేశపెట్టారు. ఈ రోజు నేను ఈ జన్మభూమి విషయమ్మీద చాలా స్పష్టంగా చెప్పాను. ఇది ఒక సిద్ధాంతం. జన్మభూమి స్ఫూర్తితో ఈ రోజు మనం మన కన్న తల్లిని గౌరవిస్తున్నాము. మనకు జన్మనిచ్చిన భూమి రుణం తీర్చుకోవడం తప్పనిసరి. మన మదర్ ల్యాండు నీరు, గాలి ఇచ్చి, మనను మోయడంకూడ చేస్తున్నది. అలాంటి ఈ భూమి రుణం తీర్చుకోవడం మన విధి. అందుకుగాను మనం అందరం కలసి శ్రమిద్దామని పిలుపు యివ్వడం జరిగింది. వాలంటరీగా ముందుకు వచ్చి మా జన్మభూమికి రుణం తీర్చుకునే నిమిత్తం శ్రమిస్తామని, మా ఊరి పనులు మేము చేసుకుంటామని అంటున్నారు. అలా అంటూ వుంటే మీరు 30 శాతం కూడా వద్దు మేము ఒప్పుకోము. మీకు డబ్బులు ఎక్కడ నుంచి వస్తున్నాయనే పరిస్థితి వచ్చింది.

3.50 మ. (గౌ. ఉపసభాపతి అధ్యక్ష స్థానం వహించారు.)

ఆ స్ఫూర్తితో ఈ రోజు ముందుకు పోవలసిన అవసరం వుంది. ఎక్కడ్నైనా లోటుపాట్లు వుంటే ఎక్కడికక్కడ సిలదీయమని ప్రతియొక్క జన్మభూమిలోను ప్రజలను అడుగుతున్నాను. మీమ్ములను అడుగుతున్నాను. మీరు ఇంతవరకు ఎక్కడ కూడా ఒక్కరిని అడిగిన పాపాన పోలేదని నేను మీకు తెలియ చేసుకొంటున్నాను. జన్మభూమి కార్యక్రమం ఇవాళ్ల అసెంబ్లీలో వద్దు అని అన్నా ఎం.ఎల్.ఎ.లు అందరూ పార్టీసిపేటు చేశారు. నేను వెళ్ళితే ఎం.ఎల్.ఎ.లు అందరూ వచ్చారు నా ముందరే జన్మభూమి గురించి బ్రహ్మాండంగా పొగిడారు. ఎన్నికలు వస్తున్నాయని ఈ రోజు దీనిపైన రాజకీయం చేస్తున్నారు. గ్రామాల్లో ఏఏ పనులు చేశారు పేర్లు అన్నీ బోర్డుమీద రాయమన్నాను. ఎవరు చేశారో, ఎట్లా చేశారో అన్నీ రాసి ప్రజలో చైతన్యం తీసుకొచ్చి ఎవర్నైన తప్పుచేస్తే అక్కడే నిలతీయమని చెప్పాను. మీరు మనస్ఫూర్తిగా చెప్పండి మీ గ్రామాల్లో సిమెంటు రోడ్లు వేసుకొన్నారు. స్కూలు బిల్డింగ్లు కట్టారు. డ్రైన్లు కట్టారు, మరుగుదొడ్లు కట్టారు ఈ పనులు చేసుకొన్న మాట వాస్తవం కాదా అని నేను అడుగుతున్నాను. 50 సంవత్సరాలుగా ఈ విధంగా పనులు చేసుకొనివుంటే ఈ రోజు ఈ పరిస్థితి ఎందుకు ఉండేదని నేను అడుగుతున్నాను. ఈ జన్మభూమిలో సామాజిక పరమ్మైన, ఆరోగ్యపరమ్మైన సమస్యలు చర్చించాలి ముఖ్యంగా అభివృద్ధి కార్యక్రమాలను గ్రామాల్లో ప్రజల సహకారంతో ముందుకు పోవాలనే ఒక ఫిలాసిఫితో తీసుకుపోతున్నాము. దీనివల్ల ప్రజల్లో ఒక చైతన్యం వచ్చింది. కొన్నిగ్రామాల్లో అన్‌టచ్‌బులిటీ గురించి చెప్పారు. వచ్చే జన్మభూమిలో దీని గురించి తీసుకొంటాము. ఎయిడ్స్ ఈ రోజు మాస్తావుంటే ఒక భయంకరమ్మైన వ్యాధిధిలాగా వస్తుంది. చాలా మంది చనిపోయే ప్రమాదం వుంది. అదే మాదిరిగి మలేరియా కాని, టి.బి. కాని

ఇలాంటి దీర్ఘకాలిక వ్యాధుల నుంచి కాపాడాలని ప్రజలకు ఒక అవగాహన తీసుకురావాలని మనం ముందుకు పోతున్నాము. పెన్షన్లు కూడా అక్కడే ఇస్తున్నాము. మూడు నెలలకు ఒకసారి అధికారులను గ్రామాలకు పంపిస్తున్నాము, ప్రజాప్రతినిధులను గ్రామాలకు పంపిస్తున్నాము. శ్రీ ఎన్.టి.రామారావు ప్రజలలో రాజకీయ చైతన్యం తీసుకొస్తే ప్రజలు ప్రభుత్వాన్ని ప్రజాప్రతినిధులను నిలదీసే వాళ్ళు ఈ తెలుగుదేశం ప్రభుత్వమే ఇచ్చిందని మీకు తెలియచేసుకొంటున్నాను. ఈరోజు గ్రామాల్లో పనులు చేయకపోతే ఎందుకు వచ్చారని నిలతీసే పరిస్థితి వచ్చింది. దీని కంటే ఏమి కావాలని నేను అడుగుతున్నాను. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తావుంటే ఓర్వలేని పరిస్థితిలో ప్రతిపక్షం వారు వుంటే దీనికి ఏమి చేయాలి? ఏమి ఆలోచిస్తారు? ఆలోచించవలసిందిగా కోరుతున్నాను అని ప్రజలకు నేను వదిలిపెడుతున్నాను. జన్మభూమి కార్యక్రమాన్ని విధ్వంసంగా వద్దు అని కాంగ్రెస్ పార్టీ చెబుతున్నది. నేను చేయాలి అని చెబుతున్నాను. సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, సి-ఎం-ఇ-వై- గ్రూపులు ఏవిధంగా పనిచేస్తున్నది చెప్పాను. సి-ఎం-ఇ-వై- ఏవిధంగా పనిచేస్తుందన్ని మూడు నెలలకు ఒక సర్వే చేయమని అధికారులకు చెప్పాను. ఎక్కడైన ఒక పైసా మిస్‌యూజ్ అయినా వాళ్లపైన చర్యలు తీసుకోమన్నాము. సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల్లో ఎక్కడైనా డబ్బులు దుర్వినియోగం చేస్తే యాక్షన్ తీసుకొనే పరిస్థితి వస్తావుంది. ఆదరణ, వనసంరక్షణ సంస్థలు ఉన్నాయి. వనసంరక్షణ విషయంలో కమ్యూనిష్టు పార్టీవాళ్ళు మనస్ఫూర్తిగా ఆలోచించాలి. 40 లక్షల ఎకరాలు పేదవాళ్ళ కమ్యూనిటీకి ఇచ్చాము ఇది వాస్తవం కాదా? మొక్కలు నాటడానికి పెక్కారుకు 4 వేల రూపాయలు ఇచ్చాము. అందులో వచ్చే ఫలసాయం వంద శాతం వారే అనుభవిస్తున్నారు. ఈరోజు 15 లక్షల మంది సభ్యులు వుంటే 7 1/2 లక్షల మంది ఎస్-టి-లు, 2 1/2 లక్షల మంది ఎస్-సి-లు ఉన్నారు మిగిలిన వారు ఇతరులు ఉన్నారు. నిన్న పేపర్లో చూసేవుంటారు ఎన్‌విరాన్‌మెంటు విషయంలో ఆంధ్ర ప్రదేశ్ మొదటి స్థానంలో వుంది. మంచి వాతావరణం వుంటే మంచి గాలి వస్తుంది అప్పుడే మన ఆరోగ్యాలు బాగుంటాయి ఆ విధంగా మనం ముందుకుపోతున్నాము. వాటర్ షెడ్లు మేము డెవలప్ చేశామని వెంకటరెడ్డిగారు చెప్పారు. నిన్న అన్నా హజారే మాట్లాడుతూ వాటర్‌షెడ్ డెవలప్‌మెంటు నేను 20 సంవత్సరాలు నా గ్రామంలో చేశాను. ఆంధ్రప్రదేశ్‌లో వాటర్‌షెడ్లు డెవలప్‌మెంట్ సక్సెస్ అవుతుందని నమ్మకం నాకు వుంది. ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా అవుతుందని అయన పొగిడారు. అయన ఒప్పుకొన్నారు కాని మేరు ఒప్పుకొనే పరిస్థితిలో లేరు. మేరు ఒప్పుకోలేరు. వెంకటరెడ్డిగారు లిటిగెంటు అడ్వకేటు. బాగా తెలివివుంది. ఎట్లా అయినా ఆర్గ్యూ చేస్తారు. అడ్డదిడ్డంగా ఆర్గ్యూ చేస్తారు. ఈరోజు వాటర్ యూజర్లు అసోసియేషన్స్‌కు 160 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము. ఈ సంవత్సరం 300 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాము. అయితే దివాకరరెడ్డిగారు వాటర్ యూజర్లు అసోసియేషన్ బోగస్ అనే పరిస్థితికి వచ్చారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు విషయంగా కాంగ్రెస్ పార్టీవైఖరి స్పష్టం చేయాలని మేము డిమాండు చేస్తున్నాను. మానవవనరులను ఉపయోగించుకొని మేము ముందుకు పోతున్నామని మనవిచేస్తున్నాను. స్థానిక సంస్థలను బాగా స్ట్రెంథెన్ చేయాలనే

ఉద్దేశ్యంతో ఈ జన్మభూమి కార్యక్రమంలో సర్పంచిని ప్రిసైడ్ చేయమని మండల స్థాయిలో ఎం.పి.పి.ని న్యూడల స్కీమ్‌లో అతన్ని ప్రిసైడ్ చేయమన్నాము ఆ విధంగా వాళ్ల ఆధ్వర్యంలో చేయాలని ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాము. అధికారాలు ఇవ్వాలనే ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉన్నామని మీకు తెలియచేసుకొంటున్నాము. ఈరోజు సర్పంచులకు జీతాలు ఇస్తే, వి.ఎ.ఓ.లకు జీతాలు ఇస్తే ఎన్నికలు వద్దాయని ఇచ్చారు అంటున్నారు. ఇవ్వకపోతే ప్రభుత్వం వ్యతిరేకంగా వుందనే వెలుతున్నారు. ఇది ఎక్కడి వెళ్ళిరో నాకు అర్థం కాలేదు. రెండు నాల్కల ధోరణికో పోదున్న, మధ్యాహ్నం, సాయంత్రం ఒక మాట మాట్లాడే పరిస్థితిలో వస్తున్నారు. అది నాకు అర్థం కాలేదు. స్థానిక సంస్థలకు మీరు ఎప్పుడైనా ఎన్నికలు వీర్వహించారా? శ్రీ ఎన్.టి. రామారావుగారు ఉన్నప్పుడు ఎన్నికలు పెట్టాము. ఈరోజు తిరిగి మేము ఎన్నికలు పెట్టాము. కాంగ్రెస్ వారికి ఎప్పుడు స్థానిక సంస్థలన్నా నమ్మకం లేదు. ఎన్నికలు పెట్టాలంటే మీకు భయం. ఎన్నికలు పెట్టుకోకుండా మమ్ములను గురించి మీరు మాట్లాడుతున్నారు అంటే చాలా శోచనీయమైన వీషయం. ఆ విధంగా మొదటినుంచి మేము ఎన్నికలు పెట్టాము. ప్రజాస్వామ్యంమీద మాకు నమ్మకం వుంది. తప్పుకుండా ఎన్నికలు పెట్టి వాళ్ల అధికారాలు వారికి ఇచ్చే దానికి అన్నీ చర్యలు తీసుకొంటాము? మీకు తెలియచేసుకొంటున్నాను. నా బాధ పిజన్ గురించి మాట్లాడారు. అది వర్తిద్దామని అన్నారు నాకు చాలా సంతోషం. కొంతమంది దీనికి డబ్బులు లేవని అంటున్నారు? ఎట్లా సాధిస్తారు అంటున్నారు? సంకల్పం అనేది వుంటే అవి అన్నీ ఎట్లా అయినా వస్తాయి. 4.00 దూరదృష్టి అనేది ఉంటే మిగిలినవన్నీ మొబిలైజ్ చేసుకోవచ్చు. మూడు స్టా. సంవత్సరాల క్రితం పరిస్థితి ఇప్పటి పరిస్థితి చూస్తున్నారు. ఆర్థిక వనరులను సమకూర్చుకుంటూ, ఉన్న వనరులను ఉపయోగించుకుంటూ ముందుకు పోతున్నాము. ఇది కూడా 20 సంవత్సరాలు పెట్టాము. నిన్న 9వ పంచవర్ష ప్రణాళిక చూస్తే, మొత్తం భారతదేశంలో 7 శాతం గ్రోత్ రేటు పెట్టారు. నేను 20 సంవత్సరాలకు 9 శాతం నుండి 10 శాతం గ్రోత్ రేటు పెట్టాను. మనం తీసుకునే మెషర్స్‌వల్ల ఆ గ్రోత్ రేటును ఎందుకు రీచ్ కాలేము? దానికి కావలసినది ఆత్మస్థైర్యం. డెడికేషన్‌నే గాని రాజకీయాలు చేయటం మాత్రం కాదు. దీని డాక్యుమెంట్ చూస్తే.....

"Our Vision of Andhra Pradesh is a State where poverty is totally eradicated, where every man woman and child has access not only to the basic minimum needs but to all the opportunities to lead a happy fulfilling life of knowledge and a learning society built on the values of hardwork, honesty, discipline and a collective sense of purpose". వెన నేను పేర్కొన్న ఆ క్వాలిటీలతో ఏదైనా సాధ్యమేనని తెలియచేసుకుంటున్నాము. ఆ దృష్టితో మేము ముందుకుపోతున్నాము.

పాపులేషన్‌ను కూడా ఫస్ట్ టైమ్ మనం కంట్రోల్ చేసుకుంటున్నాము. ఇంతకు మునుపు మీరు ఆలోచించలేదు. 83 శాతం గ్రోత్ పెట్టుకుని ఆ విధంగా పాపులేషన్

కంట్రోల్ చేయాలని ఆలోచించి పోయిన సంవత్సరం ఆరున్నర లక్షల స్టెరిలైజేషన్ కేంప్స్ చేశాము, అదేవిధంగా ఈ సంవత్సరం ఏడున్నర లక్షలు చేయబోతున్నాము. ఈవిధంగా ఒక నిర్దిష్టమైన టార్గెట్స్‌తో పాపులేషన్ కంట్రోల్ చేసుకుంటూ, ఎంప్లాయిమెంట్ జనరేట్ చేసుకుంటూ, మిగిలినవాటిని కూడా చూసుకుంటూ ముందుకు పోతున్నాము. దీనిపైన మీరందరూ కూడా చర్చిస్తున్నారు, సాధ్యాసాధ్యాలను చర్చించండి, మనస్ఫూర్తిగా సజషన్స్ ఇవ్వండి, ఈ విషయమై రాష్ట్రం మొత్తం కూడా డిబేట్ పెట్టాలని అనుకుంటున్నాము. ఈ సమస్యలకు పరిష్కారం కనుగొని విజన్ గురించి ఆలోచించగల్గితే రాష్ట్రంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టవచ్చు. చిన్నచిన్న పిల్లలు జన్మభూమి గురించి, పచ్చదనం పరిశుభ్రతలగురించి, విజన్ గురించి మాట్లాడుతున్నారు. మీరు మాత్రం వక్రీకరించి మాట్లాడుతున్నారు. చిన్న పిల్లలకు అర్థం అయినంత మాదిరిగా కూడా మీకు అర్థం కావటంలేదు, మీ కాంగ్రెస్ వారికే మీ ఇంట్లో పిల్లలను అడిగితే మీకు విజన్ అంటే ఏమిటో స్పష్టంగా చెబుతారు.

పబ్లిసిటీ గురించి మాట్లాడారు. ఆ విషయంలో కూడా క్లియర్‌గా ఒక మాట చెప్పాలి. ఈరోజు నేను ఎక్కడకు వెళ్లినా ఐరేగింపులు, బాకాలు, బజంత్రీలు, పెడబొబ్బలు, సన్నాయిలు లేవు. సింప్లిసిటీని ప్రమోట్ చేయాలని నిరాడంబరంగా నా ఆచారమైన ఫ్రూట్స్‌ను నా క్యారేజ్‌లో తీసుకుని వెళుతున్నాను. ఆవిధంగా రాజకీయాల్లో మంచిని ప్రమోట్ చేస్తూ వినూత్నమైన కార్యక్రమాలు చేపడుతూ ముందుకుపోతున్నాము.

'ఆపద్బంధువు' కార్యక్రమం పెట్టాము. ఒక్క సంవత్సరంలో యాక్సిడెంట్‌లో చిక్కుకున్న రెండు వేలమందికి కాంపెన్‌సేషన్ ఇస్తున్నాము, దానిని కూడా సరిగా ఉపయోగించుకోలేకపోతున్నారు. ఎన్నో వినూత్న కార్యక్రమాలనుపెట్టి అందుకు కావలసిన వందల, వేల కోట్ల రూపాయలు సమకూర్చుకుంటున్నాము. పబ్లిక్ లెన్స్‌లో కూడా అస్థిరిటీ రావాలని, నైతిక విలువలు పెరగాలని వాంఛిస్తున్నాము. సింపుల్, మోరల్, ఎకౌంటబుల్, రెస్పాన్సివ్, ట్రాన్స్‌పరెంట్ గవర్నమెంట్‌వంటి ఎన్నో కార్యక్రమాలు పెట్టుకుని ముందుకుపోతుంటే దానిని కూడా వక్రీకరించి మాట్లాడే పరిస్థితికి మీరు వచ్చారు.

ఇదే అసెంబ్లీలో మీరు నా ఆస్తుల గురించి మాట్లాడారు, ఎన్నో సందర్భాల్లో చెప్పాను. వారికి సమస్యలు లేవు కాబట్టి మాట్లాడిన విషయాలే మరలా తీసుకువచ్చి ఇక్కడ, బయట మాట్లాడుతున్నారు. అనేక సందర్భములలో నా ఆస్తులన్నింటికీ ఇన్‌కం టాక్స్ పే చేస్తున్నానని చాలా క్లియర్‌గా చెప్పాను. అయినా మాట్లాడుతున్నారు, దానిపై నాకు చాలా బాధ వేస్తుంది. ఏదీ లేకుండా అనవసరంగా వ్యక్తిగత ఆరోపణలు చేసి బురద చల్లే కార్యక్రమాన్ని ఇకనైనా మానుకోవాలని నేను మనవి చేస్తున్నాను. ఈరోజు ఎథిక్స్ కమిటీ పెట్టుకున్నాము, అందరూ ఆస్తులు ప్రకటిస్తున్నారు, అవన్నీ క్లియర్‌గా ఉన్నాయి. సభ లోపల, సభ వెలుపల ఏవిధంగా ఉండాలో నిర్ణయించుకున్నాము. మన రాష్ట్రమే ఈ విధంగా ఎథిక్స్ కమిటీని ప్రారంభించిన మొట్టమొదటి రాష్ట్రం.

ఫండమెంటల్ డ్యూటీస్, ఫండమెంటల్ రైట్స్ గురించి మనందరం మాట్లాడుకుంటున్నాము. కాన్స్టిట్యూషన్‌లో 1976లో ఫండమెంటల్ డ్యూటీస్ పెట్టారు. ఫండమెంటల్ రైట్స్, ఫండమెంటల్ డ్యూటీస్‌లను పేరణగా తీసుకుని విజన్‌లో కూడా కొన్ని పాయింట్స్ పెట్టడం జరిగింది. "to promote hardwork and the spirit of common brotherhood among all the people of India transeending religious, linguistic, regional or sceintific diversities and to renounce the practices which are derogatory to the dignity of women." సైన్టిఫిక్ టెంపర్‌ను పెంచాలని, పబ్లిక్ ప్రాపర్టీని కాపాడాలని, అబ్‌సర్డ్ వయొలెన్స్‌ను కంట్రోల్ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ ఫండమెంటల్ డ్యూటీస్ పెట్టడం జరిగింది.

ఇదేకాకుండా లా అండ్ ఆర్డర్ గతంలో ఎట్లా ఉంది, ఇప్పుడు ఎట్లా ఉన్నదనేది మీరు ఆలోచించాలి. నేను ముఖ్యమంత్రి అయ్యేప్పటికి ఒక్కప్రక్క ఎక్స్‌ట్రీమిస్ట్ సమస్యలు, పెవే కమ్యునల్ ప్రాబ్లమ్స్, ఇంకో ప్రక్క ఫ్యాక్షన్ పాలిటిక్స్. ఎవరెవరి చరిత్ర ఏవిధంగా ఉందో, ఎవరెవరు ఫ్యాక్షన్‌లో ఇన్‌వాల్వ్ అయ్యారో, పెంచి పోషిస్తున్న వారెవరో రాష్ట్రంలో ఎవరిని అడిగినా చెప్పే పరిస్థితిలో ఉన్నారు. కొంతమంది రాజకీయ ముసుగులో ఎక్స్‌ట్రీమిస్ట్స్ ప్రాబ్లం, కమ్యునల్ వయొలెన్స్, ఫ్యాక్షన్ పాలిటిక్స్ క్రియేట్ చేశారు. ఒకప్రక్క రాజకీయ నాయకులను చూసుకుంటూ మరోప్రక్క లా అండ్ ఆర్డర్ టాకిల్ చేయాలి. ఒకప్రక్క కొంచెం ఎక్కువగా యాక్షన్ తీసుకుంటే ఇమ్మీడియేట్‌గా రాజకీయాలు పైకి వస్తాయి. ఈరోజు మారిన పరిస్థితులను పరిశీలిస్తే నేను గర్వంగా చెబుతున్నాను, లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేశాము. ఎక్స్‌ట్రీమిస్ట్స్, కమ్యూనల్, ఫ్యాక్షన్ రాజకీయాలను కంట్రోల్ చేశాము.

శ్రీ కె. రాంభూపాల్‌రెడ్డి:– చేతులు చూపిస్తూ ఎందుకు మాట్లాడతారండీ?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– రాంభూపాల్‌రెడ్డిగారూ, మీరందరూ కూడా మాట్లాడటం చాలా బాధాకరం. ఎందుకంటే ఎవర్నైతే ఫ్యాక్షన్ పోషిస్తున్నారో వారే ఇక్కడకు వచ్చి మాట్లాడుతున్నారు. కడప, అనంతపూర్, కర్నూల్ జిల్లాల్లో ఫ్యాక్షన్ ఉంది, ఆ సమస్యలు ఉన్నాయి. ఎవరు ఏవిధంగా రాజకీయాలను అడ్డం పెట్టుకుని ఏమి చేస్తున్నారో నాకే కాదు, దేశం మొత్తానికి తెలుసు. ప్రైవేట్ ఆర్మీని పెంచి పోషిస్తున్నారు. గవర్నమెంట్ ఈ విషయంలో ఒక డిటర్మినేషన్‌తో ఉంది. ఒక ఇంచ్‌లో వయొలెన్స్ క్రియేట్ చేసినా వారిని నిర్మొహ్మాటంగా అణచి వేస్తాము. వదిలిపెట్టే ప్రశ్నే లేదు. ఈ విషయాన్ని మీ లీడర్స్ మాట్లాడితేనే నాకు చాలా బాధ వేస్తుంది. ప్రజలందరూ వాచ్ చేస్తూనే ఉన్నారు, వారే సమాధానం చెబుతారు. ఈ ప్రభుత్వం ఏ సవాల్నైనా ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉన్నది. ఇప్పటికే చాలావరకు కంట్రోల్ చేశాము, రేపు కూడా కంట్రోల్ చేసి తీరతాము. ఆవిధంగా ముందుకు పోతుంటే దీనిపై కూడా కొంతమంది మాట్లాడుతున్నారు. జన్మభూమిని బహిర్భూమని, స్వర్ణాంధ్రప్రదేశ్‌ను స్మశానాంధ్ర ప్రదేశ్ మరియు బుజ్జాంధ్రప్రదేశ్ అని, విజన్ 2020ను విజన్ 420 అని కొందరు

మాట్లాడటం చూస్తుంటే నాకు చాలా బాధ వేస్తుంది. విజన్ అంటే మంచి కంటి చూపని, దూరదృష్టిని అర్థం. 2020 అంటే అప్పటిలో ఆంధ్రరాష్ట్రం ఏవిధంగా ఉండాలో సూచిస్తుంది. కాంగ్రెస్‌వారు దీనిపై కూడా మాట్లాడుతుంటే నాకు ఒకటి అనిపిస్తుంది. మహాత్మాగాంధీ చెడు మాడొద్దు, చెడు మాట్లాడొద్దు, చెడు వినవొద్దని చెప్పారు; ఈరోజు కాంగ్రెస్ గాంధేయవాదులు ఏమంటున్నారంటే మంచి మాడొద్దు, మంచి మాట్లాడవద్దు; మంచి వినవద్దు, మంచి చెయ్యవద్దు అంటున్నారు; ఆ శ్లోకంలో కాంగ్రెస్ ఉందా అని నాకు అనిపిస్తుంది; నాకు ఇవన్నీ చూస్తుంటే కాంగ్రెస్‌వారు ఒక నెగెటివ్ యాటిట్యూడ్ డెవలప్ చేసుకున్నారని అనిపిస్తుంది; నరనరాల్లో నెగెటివ్ యాటిట్యూడ్ ఈర్ష్య, ద్వేషం, అసూయ, జుగుప్స, ఓర్వలేనితనం, ప్రజా వ్యతిరేకతలను నరనరాల్లో జీర్ణించుకుని మాట్లాడుతున్నారని నాకు అనిపిస్తోంది. ముందు వారిని ఆ నెగెటివ్ యాటిట్యూడ్ నుండి బయటకు తీసుకువస్తే మొత్తం అందరూ ట్రాన్స్‌ఫాం అవుతారు, అవిధంగా ట్రాన్స్ ఫర్మేషన్ జరిగితేనే వీరిలో మార్పు వస్తుంది. అప్పుడే దేశం, రాష్ట్రం బాగుపడుతుంది. చాలామంది మెడిటేషన్ ద్వారా మనిషిలో ఉన్న నెగెటివ్ యాటిట్యూడ్‌ను తీసివేస్తున్నారు. కొంతమంది 24 గంటలూ ఒక వ్యాపకం పెట్టుకుంటే అదే చేస్తుంటారు. కొంతమంది ఫ్యాక్షన్‌లో, కొంతమంది పేకాటలో, కొంతమంది తాగుడులో మునిగితేలుతూ ఉంటారు. అదేవిధంగా కాంగ్రెస్ వారు నెగెటివ్ యాటిట్యూడ్ డెవలప్ చేసుకున్నారు. ఆ విధంగా

4.10 కాంగ్రెస్ వారికి నెగటివ్ అనేది అలవాటైంది. మెడిటేషన్ తీసుకుంటే వారు స్రా. ట్రాన్స్‌ఫార్మ్ అవుతారు. వారు ట్రాన్స్‌ఫార్మ్ అయితే గాని రాష్ట్రం బాగుపడదు. వారు మంచిగా మారాలంటే ఒకటే మార్గం. దానికోసం వారికి సజెషన్ ఇస్తున్నాను. వారు మెడిటేషన్ చేస్తే తప్ప రాష్ట్రం బాగుపడదు. ఈ రోజు రాష్ట్రంలో ఎన్నో వినూత్నమైన కార్యక్రమాలు చేపట్టి ప్రజల ప్రయోజనంకోసం, ప్రజల తోడ్పాటుతో ముందుకు పోతున్నాం. ఎంతోమంది రాత్రింబగళ్లు ! పనిచేస్తున్నారు. రాష్ట్రంకోసం నిరంతరం శ్రమిస్తున్నారు. రాష్ట్రంలోనే ఒక వినూత్నమైన వర్క్ కల్చర్‌ను క్రియేట్ చేశాం. నా చేతుల్లో మంత్రదండం ఏమీ లేదు. కష్టపడుతున్నాం. పనిచేసే తత్వాన్ని తీసుకువచ్చి నిరంతరం కష్టపడి పనిచేసే ఆదర్శరాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ఎన్నో కార్యక్రమాలతో ముందుకుపోతున్నాం. ఈరోజు ఈ కార్యక్రమాలు చూస్తుంటే అవి ఎలా అమలు జరుగుతున్నాయో చూడడానికి వారి నాయకులే ముగ్గురు మన రాష్ట్రానికి రావడానికి ముందుకొస్తే, వారిని రాకుండా అడుకున్నారు. 1-1-199వ ! తేదీన జన్మభూమి పథకంతో ఉదాత్తమైన చక్కటి ఫలితాలు వచ్చాయని ప్రొఫెసర్ కూడా చెప్పినా కూడా దానిని వారు ఒప్పుకునే పరిస్థితిలో లేరు. జన్మభూమి కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములవుతున్నారని ఎక్స్‌పెర్ట్స్ కూడా అంగీకరించి తమ మూవ్‌మెంట్ దెబ్బతింటున్నదని భావించి తమ కార్యకలాపాలను తగ్గించుకొని సరెండర్ అవుతున్నా కూడా కాంగ్రెస్‌వారికి ప్రజలతో సంబంధంలేదు కాబట్టి వారికి ఈ కార్యక్రమం మీద అవగాహన రావడంలేదు. వారు మంచిని ఉపయోగించుకునే పరిస్థితిలో లేరు. డాక్టర్ సి. సుబ్రమణ్యం గారు ఒక మాట అన్నారు. గ్రోస్ రివల్యూషన్ తేవాలనుకున్నప్పుడు ఆయనకు క్యాబినెట్ అప్రూవ్ చేసింది. స్టేటింస్టులు అప్రూవ్ చేశారు. పార్లమెంటులో అప్రూవ్ చేశారు. ఆరోజు గ్రోస్ రివల్యూషన్ రాకుండా ఉంటే ఈరోజు దేశంలో ఆహార సమస్య

వచ్చేది· ఆరోజు ఆవిధంగా మార్చుకు నాంది పలికి ముందుకుపోయాం కాబట్టి ఈరోజు ఇది సాధ్యమైంది. మీరు మంచి కార్యక్రమాలు చేస్తున్నారు; ఆ కార్యక్రమాలతో ముందుకుపోమ్మని అయన చెప్పారు· చాలావరకు కార్యక్రమాలన్నీ మనమే చేసుకుంటూ ముందుకుపోతున్నాం· కాబట్టి మీరు మైండ్ సెట్‌ను మార్చుకుని పాజిటివ్‌గా ఆలోచించి రాష్ట్ర అభివృద్ధిలో ఒక బాధ్యతగల రాజకీయపార్టీగా మనస్ఫూర్తిగా సహకరించాలని కోరుతున్నాను· కొంతమంది మంచి సూచనలు ఇచ్చారు· ఆ సూచనలను దృష్టిలో పెట్టుకుని ఇంప్లిమెంట్ చేస్తాం· గవర్నర్‌గారి ప్రసంగంమీద మాట్లాడిన వారందరికీ మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను· గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మాణానికి యునానిమస్‌గా మనస్ఫూర్తిగా సహకరించి, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను· థ్యాంక్యూ, థ్యాంక్ యు జనార్ధన్‌రెడ్డి·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, సుమారు 145 నిమిషాలపాటు నోడి విన్నాము·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కాదండీ, 107 నిమిషాలు·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, నేను మీ ద్వారా మనవిచేసేదేమంటే 1996లో గవర్నర్‌గారి ప్రసంగానికి ముఖ్యమంత్రిగారు ధన్యవాదాలు తెలియజేశారు· 1997లోనూ, 1998లోనూ తెలియజేశారు· కాని ఈ 1999లో ప్రత్యేకత ఏమంటే రాష్ట్ర ప్రజలంతా బి·జేపీలో చూస్తున్నారు· 216 మంది ఎమ్మెల్యేలుంటే వారి బెంచీలన్నీ ఖాళీ అయి చివరికి వందమంది కూడా లేరు·

(అంతరాయం)

మొదటి నుండి ముఖ్యమంత్రిగారు చెప్పేవారు· మీ సంఖ్య 26 మంది ఉంటే చివరివరకు ఐదుకన్నా ఎక్కువ ఉండరని అనేవారు· చిట్టచివరికి వారి బెంచీలో ఎంతమంది ఎమ్మెల్యేలున్నారో కనిపిస్తూనే ఉంది· ఇంతవరకు ముఖ్యమంత్రిగారు చెప్పింది కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని మనవి చేస్తున్నాను· గత జనవరి 13న క్యాబినెట్ మీటింగ్ జరిగిన అనంతరం అశోక్ గజపతిగారు ప్రెస్‌కు బ్రీఫ్ చేయడం జరిగింది· కాంట్రాక్టర్లకు బిల్లులు పే చేయవద్దని అన్ని డిపార్టమెంట్లకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగిందన్నారు· ఎందుకంటే డబ్బులు లేవని· ముఖ్యమంత్రిగారేమో ప్రభుత్వ పథకాల అమలుకు నిధులకొరతలేదని, ఎన్నివందలు, వేల కోట్లయినా ఇవ్వడం జరుగుతుందని చెబుతున్న విషయాన్ని మీ దృష్టికి తేసుకువస్తున్నాను· ముఖ్యమంత్రిగారికి మీ ద్వారా మనవిచేసేది ఏమంటే షార్ట్ డెస్క్రిప్షన్ పవర్ ప్రాజెక్టులు గాని, జి·వి·కె· ఇండస్ట్రీస్‌గాని గతంలో కాంగ్రెస్ పార్టీ పర్మిషన్ ఇచ్చినప్పుడు హైకోర్టుకు, సుప్రీంకోర్టుకు వెళ్లారు· మా గవర్నమెంటు వచ్చిన తరువాత క్యాన్సిల్ చేస్తామని చెప్పారు· 1995లో ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ పెట్టినప్పుడు మేము పర్మిషన్ ఇవ్వమని చెప్పారు· మరి మీరు

ఎన్ని కోట్లు తీసుకుని వీటికి పర్మిషన్ ఇచ్చారు? షార్ప్ జెస్కోషన్ పవర్ ప్రాజెక్ట్‌లకు 1996-97లో పర్మిషన్ ఇచ్చారు. ఉషా వారికి క్యాన్సిల్ చేసి నాగర్జునా వారికి ఇవ్వడం జరిగింది. దానిలో పెద్దయెత్తున ముడుపులు అందాయని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు తన ఆస్తుల గురించిన ప్రస్తావన అయినే ఎత్తారు కాబట్టి నేను మాట్లాడుతున్నాను. ఏలేరు స్కామ్‌లోగాని, షార్ప్ జెస్కోషన్ పవర్ ప్రాజెక్ట్‌ల్లోగాని, జి.వి.కె. ఇండస్ట్రీస్, కాకినాడ పోర్టు వీటన్నింటిలో ముఖ్యమంత్రిగారికి పెద్ద యెత్తున ముడుపులు వచ్చాయి. దీనిమీద డిస్కషన్ చేస్తే మేము ప్రూవ్ చేస్తాము. వేలాది కోట్ల రూపాయలు ముడుపులుగా అందడం గురించి చర్చకు మేము సిద్ధంగా ఉన్నాం.

(అంతరాయం)

52 లక్షల ఇళ్లు కట్టామని చెప్పడం. ఇవన్నీ 'పేపర్స్‌లో' చెప్పడం తప్ప వాస్తవం కాదు. దీనిమీద డిస్కషన్ చేయడానికి మేము రెడీగా ఉన్నామని మనవిచేస్తున్నాను. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి గురించి, తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి గురించి డిస్కషన్ చేద్దామని అన్నారు. దానికే మేం రెడీగా ఉన్నాం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఎన్నో పెద్ద పెద్ద కర్మాగారాలు, ప్రాజెక్టులు నెలకొల్పింది. ఈరోజు మీరు ఆ కర్మాగారాలను అమ్ముకుంటున్నారని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఆయన ఒరిస్సా రాష్ట్రం గురించి ప్రస్తావించారు. మన రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి గురించి మీ పాలనలో మా పాలనలో ఎలా జరిగిందో మేం ప్రూవ్ చేస్తామని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- క్లారిఫికేషన్స్ అడగండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- రైతు బజార్లు పెట్టారు. రైతులు గ్రామాల నుండి వచ్చి ఇక్కడ అమ్ముకొనడానికన్నా.... ముఖ్యమంత్రి గారు అడ్వాన్స్‌డ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ గురించి చెబుతున్నారు కాబట్టి వారికి మొబైల్ వ్యాన్స్ పెట్టండి. రైతులకు సహాయం చేయడానికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ద్వారా రైతులు ఏధరకు అమ్మితే వారికి గిట్టుబాటు అవుతుందో ఆ ధరకు రైతుల దగ్గర కొని మీరే అమ్మండి. ఈరోజు ముఖ్యమంత్రిగారు మహిళా రిజర్వేషన్ల గురించి చెప్పారు. స్వర్గీయ రాజీవ్‌గాంధీ గారు పంచాయతీరాజ్ చట్టం 73, 74 సవరణల ప్రకారం మహిళా రిజర్వేషన్లు తీసుకు వచ్చారని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. బలహీనవర్గాల రిజర్వేషన్లు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పెట్టడం జరిగిందని, కొత్తగా మీరు పెట్టిందేమీ లేదని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. కంప్యూటర్ గురించి ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. ఎస్.సి., ఎస్.టి., బి.సి. రిజర్వేషన్ల గురించి చెబుతున్నారు.

4·20 స్రా· ముఖ్యమంత్రిగారు ఏద్నెతే చెబుతున్నారో అదంతా కంటిన్యుయస్ ప్రాసెస్· గృహ నిర్మాణ కార్యక్రమంగాని, లేకపోతే రిజర్వేషన్ల విషయంగాని యివన్నీ కంటిన్యూగా నడుస్తూనే ఉంటాయి· ఈ ప్రభుత్వం ఉన్నా, ఏ ప్రభుత్వం ఉన్నా అవన్నీ సక్రమంగా జరుగవలసిందే· ఐ·ఐ·ఐ·టీ·కి, అదేవిధంగా బిజినెస్ స్కూల్‌కు పేదలకు చెందిన వేలాది ఎకరాలను యిచ్చినప్పటికీ, ఎస్·సి·లకు బి·సి·లకు, అదేవిధంగా యువకులకు, యితర వర్గాలకు ఆ ఇన్‌స్టూట్స్‌లో రిజర్వేషన్స్‌లేవని అంటున్నారు· ముఖ్యమంత్రిగారు చీటికిమాటికి మ పిల్లల గురించి కంప్యూటర్స్ గురించి చెబుతుంటారు, ఈ చంద్రబాబునాయుడుగారిని గురించి రేణుకాచౌదరి ఏమన్నారంటే, బస్సాండులో దేబులు కత్తిరించే ముఖంలా ఉన్నారన్నారు, అవిధంగా మా పిల్లలను కూడా బస్సాండుల్లో దేబుదొంగలుగా తయారు చేసుకోవాలని మాకు చెబుతున్నారా?

(అంతరాయం)

మాకు మైకు యివ్వండి సార్, ముఖ్యమంత్రిగారు రెండు గంటల సేపు ప్రసంగం చేస్తే విన్నారు, మేము రెండు నిమిషాలు మాట్లాడితే పినే ఓపిక లేదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు క్లారిఫికేషన్స్ మాత్రమే అడగండి·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– ఈ ముఖ్యమంత్రిగారు ప్రతి గవర్నర్ ప్రసంగంలో ఈ విధంగా మాట్లాడుతున్నారు· 1996లో ఈ విధంగా మాట్లాడినపుడు, అప్పుడు జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 17 సీట్లు రావడం జరిగింది, 1997లో కేవలం 12 సీట్లు మాత్రమే వచ్చాయి· ఆయన చెప్పిన విషయాల్లో వాస్తవంలేదవి, చిత్తశుద్ధితో పనిచేయడంలేదని ఏద్నెతే మేము చెప్పామో అది నూటికి నూరు శాతం కరెక్ట్· ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆయనకు పార్లమెంట్‌లో 12 సీట్లు కూడా రావు· ఆయనకు ధైర్యం ఉంటే ఈ అసెంబ్లీని డిసాల్వ్ చేసి ఎన్నికలు పెట్టమనండి, ప్రజాతీర్పు ఏవిధంగా ఉంటుందో తెలిసిపోతుంది·

1995లో తాను ముఖ్యమంత్రి అయిన నాటినుంచే ఈ రాష్ట్రంలో కంప్యూటర్లు వచ్చాయని గొప్పలు చెబుతున్నారు, సీజం చెప్పాలంటే ఆయన పుట్టకముందే మా పార్టీ ఆఫీసులో కంప్యూటర్లు ఉన్నాయి· ఎన్·టి·ఆర్·గారి అల్లుడ్నివందుకు ఆయనకు (చంద్రబాబునాయుడు) గర్వంగా ఉండొచ్చు, అయితే అదే ఎన్·టి·ఆర్·ను వెన్నుపోటు పొడిచినందుకు బాధ లేనట్లుంది·

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు క్లారిఫికేషన్ అడగకుండా క్రిటిసైజ్ చేస్తూ పోతున్నారు, మీరు కేవలం క్లారిఫికేషన్ మాత్రమే అడగాలి·

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సుమారు రెండు గంటలసేపు మాట్లాడారు, మేము చెప్పేదేమంటే, రాష్ట్రంలో, శాంతిభద్రతలు క్షీణించాయి, వారి చుట్టుప్రక్కల వారి యింటి దగ్గరే లూటీలు జరిగి మర్డర్లు అవుతుంటే యిక రాష్ట్రంలో శాంతిభద్రతలు ఏవిధంగా కాపాడుతారని అడుగుతున్నాను. పరిపాలనలో అవినీతి నిండిపోయింది. మేము ఛాలెంజ్ చేస్తున్నాం, ఈ ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉంటే వెంటనే ఈ అసెంబ్లీని డిసాల్వ్ చేసి ఎన్నికలు పెట్టమనండి, ప్రజలు ఎవరికి బుద్ధి చెబుతారో తెలుస్తుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– పర్సనల్ అలిగేషన్స్ చేయకుండా ఓన్లీ క్లారిఫికేషన్స్ మాత్రమే అడగాలి.

శ్రీ కె. సుబ్బరాజు:– నేను కేవలం క్లారిఫికేషన్స్ మాత్రమే అడుగుతాను సార్. గౌరవ ముఖ్యమంత్రిగారు తన సుదీర్ఘమైన ప్రసంగంలో అనేక ప్రధానమైన అంశాలను సభదృష్టికి తెచ్చారు. ఈ విషయాలకు సంబంధించి కొన్ని క్లారిఫికేషన్స్ మీద్వారా అడగదలుచుకున్నాను. 1995 నుంచి 1998 వరకు ఈ రాష్ట్రవ్యాప్తంగా గతంలో ఎన్నడూ లేనివిధంగా గణనీయమైన రీతిలో అభివృద్ధి పనులకు ప్రభుత్వం డబ్బు ఖర్చు చేసిందని అయన చెప్పారు. అయితే ఈ ఖర్చుచేసిన డబ్బు ఎంతమేరకు పేదవర్గాలకు చెనుకబడిన అట్టడుగు వర్గాలకు ఉపయోగపడింది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నటువంటి ప్రజాసీకం యొక్క జీవన పరిస్థితులు ఎంతశాతం మెరుగయ్యాయో తలోచించాలి. పారిశ్రామికంగా మన రాష్ట్రం ముందుకువెళ్లే విషయంగురించి చెప్పారు. మనరాష్ట్రంలో ఎన్నో నూతన పరిశ్రమలు వచ్చాయన్నారు, అయితే ఎన్ని పరిశ్రమలు మూతపడ్డాయో ఒకసారి తలోచించాలి. ఒక ప్రధానమైన అంశం గురించి చెప్పారు, 1995లో రేషన్‌కార్డులు యిచ్చామని చెప్పారు, అయితే యిప్పటికీ కొన్ని లక్షల సంఖ్యలో అవసరమున్నటువంటి రేషన్‌కార్డులేకాదు కనీసం గుర్తింపు కార్డులు లేని పరిస్థితి వుంది. పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉంది. తెల్లకార్డులతో నిమిత్తంలేకుండా, కొంతమందికి పింకు కార్డులు కావాలి, అవి కూడా లేవు.

సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో ఉండే విద్యార్థులకు, అదేవిధంగా రెసిడెన్షియల్ కళాశాలల్లో ఉండే విద్యార్థులకు యిచ్చే మెస్ ఛార్జీలు చాలా దయనీయమైన పరిస్థితిలో ఉన్నాయి, రోజుకు కేవలం రూ.7 నుంచి 10 లకు మించి లేవు. పెరుగుతున్నటువంటి ధరవరలకు అనుగుణంగా వారికి మెస్ ఛార్జీస్ పెంచడానికి చర్యలు తీసుకుంటారా?

ప్రధానంగా పేదవర్గాలకు, తెల్లకార్డులు ఉన్న వారికి ప్రభుత్వ ఆసుపత్రిల్లో వైద్య సదుపాయం కల్పిస్తున్నామని చెప్పారు, అయితే వారికి మందులు, యితరత్రా సదుపాయాలు ఆసుపత్రుల్లో కనిపించడంలేదు. అందువల్ల పేదవర్గాలకు వైద్య సదుపాయం కల్పించేందుకు తగినన్ని నిధులిచ్చి, ఆసుపత్రులను పరిపుష్టం చేయవలసిన అవసరం ఉంది, చేస్తారా? అని అడుగుతున్నాను.

ఎ·సి·డి·పి· నిధులకు సంబంధించి అడుగదలుచుకున్నాను· పార్లమెంట్ సభ్యులకు యిస్తున్నటువంటి నిధులను ఒక కోటి రూపాయల నుంచి రెండు కోట్లకు పెంచుతున్నటువంటి పరిస్థితి ఉంది· అందువల్ల శాసనసభ సభ్యులకు యిచ్చే నియోజక వర్గం అభివృద్ధి నిధులను పెంచి, ఈ సంవత్సరం యివ్వవలసిన నిధులతో పెండింగ్‌లో ఉన్న నిధులను కలిపి యిచ్చే అవకాశం ఉందా, లేదా? అని అడుగుతున్నాను·

చివరకు ఒక ముఖ్యమైన అంశం గురించి చెప్పాలి· గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామని అన్నారు, ఆయన చెప్పినట్లు అనేక ప్రాంతాల్లో పోస్టులను భర్తీ చేశారు, సంతోషమే· అయితే గత 7, 8 సంవత్సరాలనుంచి ఒక్క ఉపాధ్యాయుణ్ణి కూడా నియమించని ప్రాంతాలు అనేకం ఉన్నాయి· విజయవాడ నగరపాలక సంస్థలో గత 7, 8 సంవత్సరాల నుంచి ఒక్క ఉపాధ్యాయుణ్ణి కూడా నియమించడం జరుగలేదు, దాదాపు 150 నుంచి 300 ఖాళీలున్నాయి, విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయి· కావున అన్ని ప్రాంతాలలో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన విధంగానే విజయవాడ నగరపాలక సంస్థలో కూడా భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటారా? మున్సిపాలిటీలలో కూడా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి· ఉర్దూపండిట్ పోస్టులను గత 10–15 సంవత్సరాలనుంచి భర్తీ చేయడం లేదు, భర్తీ చేస్తారా?

పెండింగ్ ప్రాజెక్టుల కోసం నిర్దిష్టమైన నిర్ణయాలు తీసుకొన్నప్పటికీ, బడ్జెట్‌లో నిధులను కేటాయించినప్పటికీ, అవి అమలుకాని పరిస్థితి ఉంది· ఈ విషయం గురించి చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– నేను యిదివరకే మీర్చి విషయం గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొచ్చాను· మిర్చి ధర 18వ తారీఖున రూ·4 వేలు ఉంటే, 19వ తారీఖుకల్లా అది రూ·2 వేలకు పడిపోయింది, రైతులు తలలు పట్టుకొని బాధపడుతున్నారు, పరిస్థితిని మెరుగుపరుస్తారా?

రైతుల సహకార రుణాలకు సంబంధించి మీరు వడ్డీ రాయితీ యిచ్చారు, మీరు యిచ్చిన రాయితీ మార్చి నెలలోపల రుణాలను చెల్లించే వారికి మాత్రమే రవ్వస్తుంది· తెలంగాణా మెట్ట ప్రాంతాల్లో రైతులకు పంటలు మార్చిలోపల రావు కాబట్టి ఈ సదుపాయాన్ని ఎక్స్‌టెండ్ చేస్తూ, మే నెలల్లోపు చెల్లించే వారికి కూడా వర్తింపజేస్తే బాగుంటుంది·

రైతులు వడ్డీ రాయితీ సదుపాయాన్ని వినియోగించుకొని మొత్తం రుణాన్ని చెల్లించిన తర్వాత, కోఆపరేటివ్ ఆఫీసర్ వస్తాడు, ఆయన వచ్చి అన్ని విషయాలను పరిశీలించి మళ్ళీ లోన్ యిస్తాడని చెబుతూ కాలయాపన చేయకుండా, రైతులకు వెంటనే రుణాలు యిచ్చే పరిస్థితి ఏర్పాటు చేస్తారా? అట్లాగే ముఖ్యమంత్రిగారు మొత్తం

4.30 సా. 900 కోట్ల రూపాయలు మంచినీళ్లకు ఇచ్చామని చెప్పారు. నల్గొండ జిల్లాలోని దాదాపు 500 గ్రామాల ప్రజలం ఫ్లోరైడ్‌తో సకల బాధలు పడుతున్నాం. మాకు ఒక్కటే రాలేదు, అది మా దురదృష్టం. 900 కోట్లలో మాకు కొంతైనా ఎందుకు రాలేదో మేము అర్థం చేసుకోలేకపోతున్నాం. మా కాళ్లు ఎన్నడు బాగౌతాయి, మేము కష్టం చేసుకొనే పరిస్థితి ఎప్పుడు వస్తుంది అని అనేక మంది జనం ఇక్కడికి వచ్చి గంటలకొద్దీ మొరపెట్టుకొని పోయారు. మా పరిస్థితి ఈ విధంగా ఉంది, దానికి ఏం చెపుతారని అడుగుతున్నాను. ఇక బెంగాల్‌లో కంప్యూటర్లు పెడుతున్నారని చెప్పారు. ఇక్కడ కంప్యూటర్‌లు పెట్టవద్దని మేము ఎప్పుడూ చెప్పలేదు. ప్రాధాన్యతలను బట్టి వారు పనులు చేస్తున్నారు. మొదట వారు పేదలకు భూములు ఇచ్చారు, అదేవిధంగా ఆడ, మగ తేడా లేకుండా కూలీలందరికీ 50 రూపాయల చొప్పున కూలీ వచ్చేటట్టు చేసారు. ప్రాధాన్యతలను బట్టి ఇలాంటి పనులను చేసిన తరువాత కంప్యూటర్ల గురించి వారు ఆలోచిస్తున్నారు. అలా చేస్తున్నారని మేము చెప్పాం తప్ప కంప్యూటర్లు వద్దు, ఆధునాతన శక్తులను ముట్టుకోవద్దు అని మేము ఎప్పుడూ చెప్పలేదు. ఉత్పత్తి అధికారం కావాలంటే ఆధునాతన పరికరాలు వుండాలని మేము కోరుతున్నాం తప్ప వెనుకటి మాదిరిగా ఎడ్ల బండ్లలోనే పోదామని ఎవరూ చెప్పలేదు. నిజాం కాలంలోనే ఎన్.ఎస్.ఆర్. పేరిట ఆర్.టి.సి. బస్సులను ప్రభుత్వరంగంలో నడిపారు. నిజాం రాజుకు వున్న దృష్టి కూడా మనకు లేకుండా ఎట్లా పోతుంది? ఆవిధమైన దృష్టి వుంది కనుకనే నిజాం రాజు అలా చేసాడన్నది మనం దృష్టిలో పెట్టుకొంటే మంచిదే. అంతేకాని మేము ఎడ్ల బండిని కోరుతున్నామనే దృష్టితో మీరు ఉండకూడదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– బడ్జెట్ డిస్కషన్ కూడా ఉంది...

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అదేవిధంగా కరెంట్ విషయానికివస్తే సి.ఐ. వెల్స్‌కు కరెంట్ ఇవ్వవలసిన అవసరం ఉంది. సి.ఐ. వెల్స్‌కు కొత్తగా కరెంట్ ఇవ్వలేకపోతున్నారు. మీరు త్రివ్వించిన సి.ఐ. వెల్స్ ఎస్.సి., ఎస్.టి., బి.సి.ల కొరకు త్రివ్వించినవే. ఇక మీరు 9 గంటలు కరెంట్ ఇస్తామన్నారు, రైతులు నాట్లు పెట్టుకొన్నారు, ఇప్పుడు పొట్టకు వచ్చి ఎక్కువ నీళ్లు తాగుతున్నాయి. నల్గొండ జిల్లాలో కావలసినంత నీరు అందక చాలాచోట్ల పైర్లు ఎండిపోతున్నాయి. కాబట్టి మరో నెల పదిహేను రోజులవరకు, కనీసం మార్చి చివరినాటికైనా మరో రెండు గంటలపాటు కరెంట్ సప్లయ్ చేయండి, ఆ తరువాత అక్కరలేదు. కరెంట్ సప్లయిని మరో రెండు గంటలపాటు పెంచండి అని మనవిచేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, కేవలం టెక్నాలజీ పేరుమీద మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు నాలుగు సంవత్సరాలుగా పనిచేస్తున్నా, తెలుగుదేశం పార్టీ మూడవసారి అధికారంలోకి వచ్చినా ఐడెంటిటీ కార్డ్‌ల విషయం మాత్రం అట్లాగే ఉంది. వందమూరి తారక రామారావుగారు కూడా చెప్పారు, ఐడెంటిటీ కార్డ్‌ల విషయం

చర్చ మరియు ముఖ్యమంత్రి ప్రత్యుత్తరము.

వచ్చినప్పుడు మల్టిపుల్ ఐడెంటిటీ కార్డ్‌ను ఇష్యూ చేస్తామన్నారు. అయితే అది ఇప్పటికీ పూర్తి కాలేదు. ఇక ఇప్పుడు హైటెక్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు మన రాష్ట్రాన్ని సింగపూర్, మలేషియా, తదితర దేశాలతో పోలుస్తున్నారు. అలాంటప్పుడు ఎన్నికల నిర్వహణకు ఐడెంటిటీ కార్డ్‌ను ఎప్పుడు యిస్తారు? ఐడెంటిటీ కార్డ్‌ను అనేది మల్టిపుల్ కార్డ్‌గా వుంటుందా లేక ఎన్నికలకు మాత్రమే పరిమితం చేస్తారా అని మీ ద్వారా అడుగుతున్నాను. ఇక రెండవది కృష్ణా నద్ది నికర జలాలను రెండు వేల సంవత్సరం నాటికి మనం వాడుకోలేని పరిస్థితి ఉంది. మన ముఖ్యమంత్రిగారు 1996లో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కృష్ణానది నికర జలాలను వాడుకొనేందుకు 5-3-96న వలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం జరిగింది. గత సంవత్సరం అందుకు బడ్జెట్‌లో 25 కోట్ల రూపాయలు కేటాయించినా ఒక్క పైసా కూడా ఖర్చుపెట్టలేదు. అందువల్ల దయచేసి మీరు శంకుస్థాపన చేసిన వలిగొండ ప్రాజెక్టు పనులను మొదలు పెడతారా? మేము స్వయంగా వెళ్ళి చూసాము, కాకర్ల వద్ద రెండు గుట్టల మధ్య గ్యాప్ వోర్షన్‌లో అనకట్ట కడితే బాగుంటుంది, దానిని ఎప్పుడు ప్రారంభిస్తారు? ఇక మూడవది ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత నేను పదే పదే అడుగుతున్నాను, జంటనగరాలు, రంగారెడ్డి జిల్లాకొరకు శంకరపల్లిలో వెయ్యి మెగావాట్ల విద్యుత్ థర్మల్ కేంద్రాన్ని 9వ ప్లాన్‌లో నిర్మిస్తామని అన్నారు. ఇప్పుడు దానిని 10వ ప్లాన్‌లో ఇంక్లూడ్ చేసి విశాఖ పట్టణానికి తరలించే ప్రయత్నం చేస్తున్నారు. అలాకాకుండా శంకరపల్లి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని 9వ ప్లాన్‌లోనే చేపట్టి శంకరపల్లిలో ఎప్పుడు శంకుస్థాపన చేస్తారని మీద్వారా అడుగుతున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, మమ్మల్ని అడగనివ్వండి, అశోక్ గజపతిరాజుగారు, రెవెన్యూ మినిస్టరుగారు మమ్మల్ని కోపడితే ఎట్లా? మేము సలహా ఇస్తూన్నాం, పైగా కొత్త విషయాలేమీ అడగడంలేదు, మీరు వాగ్దానం చేసిన విషాల గురించే అడుగుతున్నాం...

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- ఎన్.టి.పి.సి. ఉంది...

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- కుమార మంగళంగారు వచ్చినప్పుడు దీనిని 10వ ప్లాన్‌లో చేపట్టవచ్చునని ముఖ్యమంత్రిగారు చేయవచ్చు అన్నారు, విశాఖపట్టణానికి ప్రయారిటీ ఇస్తున్నారు, రంగారెడ్డి జిల్లాకు ఇవ్వలేదని నేను గుర్తు చేస్తున్నాను.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- అధ్యక్షా, దానికి ఇక్కడినుండి తీసుకువోయి ఇంక్లో చోట పెడతారని అయన అంటున్నారు. అది అభూత కల్పన తప్ప ఇంకొకటికాదు. వారు కూడా ప్రభుత్వంలోనే ఉన్నారు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అభూత కల్పన ఏమీలేదు, మేము స్వర్గంలో లేము, భూమి మీదనే ఉన్నాం.....

శ్రీ పి. రామాంజనేయులు:— దూసరే లోగోంకో ఆధా ఆధా గంటా వక్త దేతే హైం. హమేం భీ బాత్ కరనే కా మౌకా దీజియే.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:— ఇంత నగరాలలో నిజం చెప్పాలంటే చంద్రబాబు నాయుడుగారు వచ్చిన తరువాత రోజూ నీరు వదలే అవకాశం వచ్చింది. భగవంతుడు వర్షాలు కురిపిస్తున్నాడు, కాదనడంలేదు. కాని గతంలో రోజుకు రెండు పూటల నీళ్ళు వదలిన సందర్భాలూ, ఆ తరువాత రెండు రోజులకు ఒకసారి నీళ్ళు వదిలిన సందర్భాలూ ఉన్నాయి. అయితే ఇంటనగరాల మంచి నీటి కొరతను తీర్చడానికి కృష్ణా జలాలను తీసుకు రావాలా లేక గోదావరి జలాలను తీసుకురావాలా అన్న విషయంలో ఇప్పటికీ ఒక ఒప్పందానికి రాలేదు. గతంలో 1989లో నందమూరి తారకరామారావుగారు కృష్ణా జలాలను హైదరాబాదుకు తరలిస్తామని శంకుస్థాపన చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా 1994లో దిగిపోయేటప్పుడు ఎన్నికల సందర్భంలో చెప్పింది. ఆ ప్రభుత్వంపోయి మళ్ళీ మీ ప్రభుత్వం వచ్చింది. మీ ప్రభుత్వం వచ్చాక మోహన్‌రెడ్డిగారు ఇక్కడికి నీళ్ళు లేకపోతే నా చెవి పట్టుకోండి అన్నారు, రెండు ఏళ్ళలో నీళ్ళు తెస్తామన్నారు. అయితే మీ ప్రభుత్వం వచ్చి ఇప్పటికి నాలుగేళ్ళు అయిపోయింది. అందుకు వరల్డ్ బ్యాంక్ క్లియరెన్స్ ఇవ్వలేదు అంటారు, బడ్జెట్ కేటాయించరు. ఇప్పటికీ దానిని ప్రారంభించ లేదు, ఆ పని ఎప్పుడు ప్రారంభిస్తారని అడుగుతున్నాను. ఇక తెలంగాణా విషయం ముఖ్యమంత్రిగారు చెప్పారు, పార్లమెంటు సభ్యులు పెండింగు ప్రాజెక్టుల విషయంలో తప్పకుండా పోరాటం చేస్తారని చెప్పారు. మేము కూడా పెండింగు ప్రాజెక్టుల విషయంలో ముఖ్యమంత్రిగారితో పోరాటం చేయవలసి వస్తోంది. మేము తెలంగాణా ప్రాంతంలో ఉన్నాం, గోదావరి జలాలను మనం సద్వినియోగపరచుకోలేదు. 860 టి.ఎం.సి.ల నీరు సముద్రంలోకి వృథాగా పోతున్నది. గతంలో చేపట్టిన ప్రాజెక్టును మనం 50 సంవత్సరాల్నైనా పూర్తి చేసుకోలేదు. ఇప్పుడు విజన్–2020 పెట్టారు, లక్ష కోట్లు తెస్తున్నారు, అలాంటప్పుడు 30 వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టినట్లయితే మనం 50 లక్షల ఎకరాల భూముల్ని సాగుచేసుకొనే అవకాశం ఉంది. భూపాలపల్లిలో రెండు వేల మెగావాట్ల థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణం చేయవలసిన అవసరం వుంది. మీరు కేబినెట్ సబ్–కమిటీని వేసారు, కాని దానివల్ల ఒరగేది ఏమీ కనిపించడంలేదు. గోదావరి జలాలకొరకు ఒక అథారిటీని ఏర్పాటు చేయమన్నాం, ఇక కృష్ణా బేసిన్‌కొరకు ఒక అథారిటీని ఏర్పాటు చేయమన్నాం. ఆ పనులను ఎప్పుడు చేస్తారు, అందుకు ఏమైనా వర్యలు తీసుకొంటున్నారా అని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ మహమ్మద్ ఫిమ్రానుల్లాఖాన్:— అధ్యక్షా, గవర్నర్ అడ్రస్‌మీద చర్చ జరిగినప్పుడు ముఖ్యమంత్రిగారు ఇచ్చిన రిప్లయిలో మ్యునారిటీస్ సమస్యల గురించి చెపుతూ నేను గ్రేవ్ యార్డ్‌కు కాంపౌండ్ వాల్ కట్టించాను, మడీదులను రిపేర్ చేయించాను, షాదీ ఖానాలు కట్టించాను, ఉర్దూ భవన్‌ను కడుతున్నాను అని చెప్పారు. అయితే అవన్నీ మాకు అంత ముఖ్యమైన అంశాలు కావు. మీరు మరిచిపోయారు, వాక్ ఫౌండేషన్‌కు కోటి రూపాయలు ఇచ్చారు, కాని అది కట్టడం మరిచిపోయారు, వాక్

హౌజ్ నిర్మించడం అభినందనీయమే· కాని మాకు అన్నింటికంటే ముఖ్యమైన విషయం వక్ఫ్ బోర్డుకు స్వాట్యూటరీ పవర్స్ ఇవ్వడం, వక్ఫ్ బోర్డుకు స్వాట్యూటరీ పవర్స్ ఇస్తామని గత మూడు సంవత్సరాలనుంచి చెపుతున్నారు· ఎందుకు ఇవ్వడంలేదు· వక్ఫ్ బోర్డుకు చెందిన కోట్ల రూపాయల ప్రాపర్టీస్ సర్వనాశనం అవుతున్నాయి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వక్ఫ్ బోర్డు పార్లమెంటరీ ఆక్టు క్రిందికి వస్తుందా?

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– స్టేట్ గవర్నమెంట్‌కు సంబంధించిన విషయం ఇది, గవర్నమెంట్ వక్ఫ్ బోర్డుకు సంబంధించి కమీషనరేట్‌ను ఏర్పాటు చేస్తే సరిపోతుంది·····

مسٹر ڈپٹی اسپیکر:– اسکے لئے ایکٹ بنانا پڑتا ہے۔

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– అసెంబ్లీలో ఆక్టు చేయవచ్చు, కర్నాటకలో చేసారు· వక్ఫ్ బోర్డుకు స్వాట్యూటరీ పవర్స్ వుండేందుకు కమిషనరేట్‌ను ఏర్పాటు చేస్తామని అసెంబ్లీలో చెప్పారు· మైనారిటీ కమీషన్‌ను డిక్లేర్ చేశారు· కాని ఇంతవరకు 4·40 ఛైర్మన్ లేరు దానికి· మైనారిటీ సమస్య గురించి ఎవరి దగ్గరికి పోవాలి? మ· ఛైర్మన్ ఎక్కడ వున్నాడు? ఛైర్మన్ ఆఫీసు ఎక్కడ·వుంది చెప్పండి? పోయిన ఎలక్షన్స్, 1994లో మొత్తం ఆంధ్రప్రదేశ్ ముస్లింలు మీకు ఓట్లు వేసి, బంపర్ మెజారిటీతో గెలిపించారు· ముస్లింలకు సపోర్టు చేయడానికి షరు కూడా ఒప్పు కున్నారు· ఎన్·టి· రామారావుగారు కూడా ఒప్పుకున్నారు· ఇప్పుడు కాంగ్రెసుకు వోట్ చేస్తున్నాము· సెంట్రల్ గవర్నమెంటులో బిజెపికి సపోర్టు చేసిన తరువాత·····

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– పొలిటికల్‌గా మాట్లాడవద్దు – ముగించండి?

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– మీరు బిజెపికి సపోర్టు విత్‌డ్రా చేయాలని మా ఇష్టం· లేకపోతే మైనారిటీలు మీ ఫేవర్‌లో వుండరు· ఇప్పటికే మీకు ముస్లింలు ఫేవర్ చేస్తున్నారు· శత్రుత్వంలేదు· ఒక మంచి సూచన ఇస్తున్నాము· ఎవరు వస్తారో ఎవరు పోతారో సెంట్రల్‌లో కాని ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం వుండాలని మాకు కూడా వుంది···

Sri Asaduddin Owaisi:- Sir, after hearing for two hours to the Hon'ble Chief Minister's reply we can say that we got two in one. He not only replied on Governor's Address but replied on behalf of the Finance Minister. He has made his job much easier. He can simply read the text of the Chief Minister's speech. I would like clarification on these points.

He has mentioned about 'Urdu' being made as the second language in eight districts. I want the Chief Minister to

categorically say whether there is any facility in his own office, leave aside the eight districts, to receive application in 'Urdu' language. Secondly, in eight districts also no post has been created to receive the applications in 'Urdu'. They have not created the posts of Translators, Stenographers and Typists. The Government has not yet constituted the Official Language Commission wherein an 'Urdu' knowing person is supposed to be made the Vice-Chancellor.

محترم ڈپٹی اسپیکر صاحب۔ چیف منسٹر فرمارہے تھے کہ اردو کو دوسری سرکاری زبان ۸ اضلاع میں بنایا گیا ہے لیکن خود چیف منسٹر صاحب کے آفس میں اردو میں درخواست لینے والے کوئی نہیں ہیں۔ ان اضلاع میں جہاں پر اردو کو دوسری سرکاری زبان بنائی گئی ہے کہ وہاں پر کوئی اردو ٹرانسلیٹرس اور اردو ٹائپسٹ کے تقررات عمل میں نہیں لائے گئے۔

It is much easier for all of us to speak in English. In regard to Minority Commission you have given the statutory powers but we do not know where is this office and the Chairman is yet to be nominated.

Last year, the Government have promised to release Rs.25.00 crores to the minority welfare. But so far only Rs.9.00 crores have been released and not more than that. In the next couple of days you are going to release the amount and how can the Minority Commission spend that money? This is an important issue which needs to be answered.

The Government is talking about the municipal elections. But since 1991 no election has been held for the Municipal Corporation of Hyderabad which is part and parcel of the democracy. The Hon'ble Chief Minister has said that the Government is giving money for the Masjids but they are supporting the party who have demolished the Masjid. What kind of dual policy is this?

Lastly, I would like clarification on getting Krishna waters to twin cities. The Hyderabad city is going to face

acute drinking water problem from this summer. The Government has a political will and they have made Hi-Tech City within eighteen months. But you do not have political will to bring Krishna Waters to the Twin Cities. You don't want to do it. If you had political will the problem would have been solved.

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, అలసట చెందుతున్నాము· రెండు గంటలు సభలో ముఖ్యమంత్రిగారు సుధీర్ఘంగా వారు చేసిన వ్యవహారాలు, కార్యక్రమాలు చెప్పారు· కార్యక్రమాలకంటే, కూడా ముఖ్యమంత్రిగారి తపేదన ఎక్కువగా కనిపించింది వారి మాటల్లో· ప్రతిపక్షాలు విమర్శించడం సహజం· దానివల్ల ప్రభుత్వానికి మేలు కలుగుతుంది; మంచి పనులు చేయడానికి అవకాశం కలుగుతుంది ·· ఒకమాట మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను· జన్మభూమి కార్యక్రమం 9వ విడతలో చేసినది ప్రభుత్వానికి ప్రజలే సాక్ష్యం· మంచిపనులు, అభివృద్ధి చేస్తే గెలిపిస్తారని, వారు చెప్పిన మాటమీద నేను చెప్పుతున్నాను· ఒక్క 9వ విడత జన్మభూమి కార్యక్రమంలో ఎంత మంచి పనుల్లో పార్టిసిపేట్ చేయగలిగారు? ఎందుకంటే, ఏ చిన్నపని చేసినా కూడా అధికంగా పొగిడి, పేపర్లో వ్రాశారు: 'జనంలేని జన్మభూమి' జనాన్ని మెప్పించలేని జన్మభూమి కార్యక్రమంవల్ల ఏమి న్యాయం జరుగుతుంది? ఎందుకు ఆకర్షించలేకుండా వున్నారు? స్పష్టంగా చెప్పండి? వారి జనచైతన్య యాత్రలు కూడా ఫెయిల్ అయ్యాయి· 1989లో రెండు రూపాయల కిలో బియ్యం, 50 రూపాయలకే కరెంటు ఛార్జీలు, 15 రూపాయలు దోవతి, మధ్యాహ్న భోజన పథకం, విడో పెన్షన్ లాంటి కార్యక్రమాలను తీసుకొచ్చినప్పటికి కూడా 1989లో ఎన్·టి·ఆర్·ను ఓడించారు ప్రజలు· ఎందుకంటే, కొన్ని లోపాలు జరుగుతుంటాయి· కరెక్టు చేసుకోవాల్సిన అవసరం వుంది· అది మర్చిపోయి గొప్పకు చేస్తుంటే, అది వాస్తవం అనుకుంటే, ప్రభుత్వం ప్రమాద పరిస్థితిలో వుంటుంది· ఈరోజు మీరు చెప్పిన కార్యక్రమాన్ని ప్రజలే ఆదరించడం లేదు· ఎందుకోవారు ఎనాలిసిస్ చేసుకోవలసిన అవసరం వుంది· అన్ని సమస్యలను చర్చించడానికి సమయంలేదు· వన్‌ఇయర్‌లో ఎలక్షన్స్ వస్తున్నాయి· పెండింగు ప్రాజెక్టులు, మీగులు జలాల గురించి గాని, బచావత్ అవార్డుగాని వీటిని చర్చించడం కూడా వృధా అవుతుంది· ఎన్ని గవర్నమెంట్లు మారినా కూడా ప్రసంగాలు సాగుతూనే వుంటాయి కాని, ప్రయోజనం లేదు· ఈరోజు ముఖ్యమంత్రిగారు ఏ జిల్లాకు వెళ్లినా, గొప్పగా ఎనౌన్సు చేయడం జరుగుతోంది· కొన్నికోట్ల రూపాయలు శాంక్షన్ చేస్తామని, చెప్పుతున్నారు కాని కొన్నిటికి కూడా శాంక్షన్ చేయడంలేదు· కొన్ని మాత్రం మీ దృష్టికి తీసుకు వస్తున్నాను· ఏలూరు మునిసిపల్ వ్యవస్థ దారుణంగా వుంటే, ముఖ్యమంత్రిగారు వెళ్లి, అక్కడి పరిస్థితి అంతా కూడా చూసి వారు రూ·100 కోట్లు ఎనౌన్సు చేయడం జరిగింది· తరువాత, పొరపాటు జరిగిందని మళ్లీవారు అన్నారు· పేపర్లో స్పష్టంగా 100 కోట్లు ఇస్తున్నానని ఎనౌన్సు చేశారు· కాని ఇంతవరకు ప్రభుత్వం మంచి ఎన్ని కోట్లు అక్కడ వారు శాంక్షన్ చేశారో చెప్పవలసిన అవసరం వుంది· ఇంజనీరింగు

కాలేజెస్, మెడికల్ కాలేజెస్, ఎడ్యుకేషన్ డెవలప్ చేసుకోవడానికి జిల్లాకు ఏర్పాటుచేసి ముందుకు తీసుకుకెళ్తామని ముఖ్యమంత్రిగారు ప్రసంగంలో చెప్పారు. మెడికల్, ఇంజనీరింగు అనేది మేధాసంపత్తితో కూడుకున్నది. డబ్బుతో కొనలేము. క్యాపిటేషన్ ఫీజు రద్దు చేసి ఎన్.టి.రామారావుగారు పేదలకు అవకాశం కల్పించారు. ఈరోజు ప్రభుత్వం సమాధానం చెప్పివలసిన అవసరం వుంది. ఎన్నో ఇంజనీరింగు, మెడికల్ కాలేజీల్లో తయారు అయిన వేలాదిమంది ఇంజనీర్లు, డాక్టర్లు వారి భవిష్యత్తు ఏమిటి? ప్రభుత్వం ఏ విధంగా వారికి భవిష్యత్తు కల్పిస్తుంది. ప్రభుత్వం తలోచించవలసిన అవసరం ఉంది ఇక్కడ డాక్టరు కాగానే అమెరికాకు పోయేవారు, విదేశాలకు పోయేవారు వున్నారు ఇంత పెట్టుబడి పెట్టి, ఫ్రాసెషన్ను కట్టి, ఫీజులు కట్టి, ఇంజనీరింగు, మెడికల్, ఎడ్యుకేషన్ మన రాష్ట్రానికి ఏ విధంగా ఉపయోగపడుతుందో ప్రభుత్వం తలోచించవలసిన అవసరం ఉన్నది. క్వెరీల్స్‌కు కూడా చాలా చెస్తున్నారని చెప్పారు. ఒకటి వారి దృష్టికి తెస్తున్నాను. విశాఖపట్నం రూరల్ ఏరియాలో, చింతపల్లి, గూడెం, కొయ్యూరు మండలాల్లో ఎక్కువగా మెట్ట పంటలు పండుతాయి వారి పొలాలకు గట్టు లేవు. రక్షణ లేదు. డానివల్ల వర్షం పడినప్పుడు భూసారం అంతా కొట్టుకుపోతున్నది పంటలు పండించలేని పరిస్థితి ఉంది ఏజెన్సీ ఏరియాల్లో గిరిజన రైతులకు, ఇతర వర్గాల రైతులకు ఉరుగుతున్న వివాదాన్ని ప్రభుత్వం పరిష్కారం చేయలేకపోయింది దానివల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పోతోంది. గిరిజనులు కొలుకోలేని పరిస్థితి ఉంది

4-50 పా.

చింతపల్లిలో వుండే వ్యవసాయ సంరక్షణా భవనాన్ని అనకాపల్లికి మార్చారు. ఇది గిరిజనులకు చాలా నష్టాన్ని కలిగిస్తున్నది దయచేసి నోట్ చేసుకుని అక్కడే కంటిన్యూచేయాలని కోరుతున్నాను

శ్రీ వి. అశోకగజపతిరాజు:– వారు టీరో అవర్‌లో కూడా చెప్పారు. అప్పుడే నోట్ చేసుకోవడం అయింది.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:– ప్రభుత్వ హాస్పటల్స్ అన్నిటిలో ఎక్విప్‌మెంట్ బాగానే ఉంది. కానీ ప్రభుత్వం ఒకటి ఆలోచించాలి. మంత్రులు కానీ ఎవరయినా కానీ అవసరం వస్తే భారీగా ఉండే ఎ.సి. రూమ్స్ తీసుకుని ప్రయివేట్ హాస్పటల్స్‌లో చికిత పొందుతూ ఉంటే లక్షలాది రూపాయలను ప్రభుత్వం చెల్లిస్తుంది. అన్ని సౌకర్యాలుగ గవర్నమెంట్ హాస్పటల్స్‌లో వేరే, అక్కడే ఫీజులు చెల్లిస్తామంటే, హాస్పటల్స్ కూడా బాగుపడతాయి. అటువంటి సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం ఆలోచించాలి. ప్రపంచ బ్యాంక్ రుణాలతో ప్రభుత్వం చాలా ముందుకు పోతోందని ఇప్పుడే చెప్పారు. నేను ఒ ఆర్థికవేత్తలో చదివాను. అత్యధిక శాతం ప్రభుత్వం బ్యాంకుల నుండి రుణాలు తీసుకు థాయిల్యాండ్, ఇండోనేషియా వంటి దేశాలు ఆర్థికంగా వెనక్కి పోయి, రుణాల ఊబిలో కూరుకుపోయి, కోలుకోలేని స్థితిలో ఉన్నారని తెలిసింది. మన ఆంధ్రప్రదేశ్ ఎక్కడ కోలుకుంటుందో ఒక్కసారి ఆలోచించే అవసరం ఉంది.

శ్రీ ఆర్. వందనాశేఖర్‌రెడ్డి:– అధ్యక్షా, ఉర్దూను సెకెండ్ లాంగ్వేజిగా జిల్లాలలో అమలు చేస్తున్నారు. లాస్ట్ టైం కూడా రిక్వెస్ట్ చేశాము. తెలంగా

జిల్లాలలో ఉర్దూ మాట్లాడే వారు, మైనారిటీలు, ఉర్దూ మీడియం వారు ఎక్కువ. మహబూబ్‌నగర్‌లో కూడా ఈ సంఖ్య ఎక్కువ. ఇక్కడ ఈ సంవత్సరం అన్నా సెకెండ్ లాంగ్వేజిగా ఉర్దూను అమలు చెయ్యాలి. కరీంనగర్‌లో కూడా చెయ్యాలి. అట్లాగే పెన్షన్స్ విషయానికి వస్తే ఈ సంవత్సరం జన్మభూమిలో 2 లక్షల మందికి కొత్తగా ఇచ్చారు. ఇంతకు ముందు కరువు పెన్షన్స్ పేరులో 3 లక్షల మందికి ఇచ్చారు. పెన్షన్స్ సంఖ్యను పెంచాలి. మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ప్రయివేటు వాటిలో పేద మైనారిటీ విద్యార్థులకు న్యాయం చెయ్యాలి. కౌన్సిలింగ్ పద్ధతి ఇక్కడ కూడా ప్రవేశపెట్టాలి. మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్ పేరుతో ఎవరికి సీట్లు ఇస్తున్నారనే ఎకౌంటబిలిటీ లేదు. పేద మైనారిటీలకు అన్యాయం జరుగుతోందని బయట అనుకుంటున్నారు. నిజమైన, పేద మైనారిటీ విద్యార్థులకు న్యాయం చెయ్యాల్సిన అవసరం ఉంది; ప్రభుత్వం చేస్తున్న సౌకర్యాలను, ఉదారంగా ఇస్తున్న పర్మిషన్స్‌ను దుర్వినియోగం చేస్తున్నారు కనుక, నిజమైన, పేద వర్గాలకు న్యాయం ఒరిగేట్లు చెయ్యాలి. వేరే ఇన్‌స్టిట్యూషన్స్‌లో టీచర్స్ ట్రాన్స్‌ఫర్స్, ఇతరత్రా వాటిలో ఎట్లా కౌన్సిలింగ్ పెడుతున్నారో, అదే రకంగా ఇక్కడ కూడా పెట్టవలసిన అవసరం ఉంది.

శ్రీ వై. కిష్టారెడ్డి:– అధ్యక్షా, మీ ద్వారా వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను నాలుగు సంవత్సరాలుగా నియోజకవర్గాలలోని దళితవాడలకు, బి.సి. కాలనీలకు, గిరిజన గ్రామాలకు వీధి దీపాల సౌకర్యంలేదు. మండల సర్వ సభ్య సమావేశాలలో అందరూ రిప్రజంటేషన్స్ ఇస్తున్నారు. ఈ సంవత్సరం అయినా పెద్ద మొత్తంలో దళిత వాడలకు, బి.సి. కాలనీలకు, గిరిజన గ్రామాలకు వీధి దీపాలు ఇవ్వాలి. నీటి వసతి లేని జిల్లాలకు, కేవలం కరెంటు మీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్న జిల్లాలకు 9 గంటలు కరెంటు ఇస్తున్నారు. మా మహబూబ్‌నగర్ జిల్లాలో కానీ ఇతర జిల్లాలలో కానీ మండల సర్వ సభ్య సమావేశాలలో, జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశాలలో కానీ, డి.డి.ఆర్.సి.లో కానీ 9 గంటలు చాలదు, సమయం ఇంకా పెంచాలని తీర్మానం చేశారు. చాలాసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కరెంటు సరఫరా సమయాన్ని మరొక 4 గంటలు పెంచి, వ్యత్యాసాన్ని అధిగమించాలి. ఎన్నికలకు ముందు కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ చేపడతామని తెలుగుదేశం పార్టీ చెప్పింది. గత రెండు పార్లమెంట్ ఎన్నికల సమయంలో కల్వకుర్తిలో బహిరంగ సమావేశంలో లిఫ్ట్ ఇరిగేషన్ గురించి ముఖ్యమంత్రిగారు చెప్పారు. అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్, నాగర్ కర్నూల్‌లలో రెండున్నర లక్షల ఎకరాలకు సాగునీరు సౌకర్యం ఇస్తామని చెప్పారు. కల్వకుర్తిలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకం చేపట్టి, వెనుకబడిన ప్రాంతాలకు సాగునీరు వసతి కల్పించాలని కోరుతున్నాను. అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను. నేను చెప్పిన సమస్యలమీద ముఖ్యమంత్రిగారు స్పందించాలని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి. భద్రయ్య:– అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:– నాకూ ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రిప్లయ్ ఇవ్వనివ్వండి. చాలా టైం అయింది.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– నాకు స్పీకర్‌గారు ఇస్తానన్నారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– వెంకటరెడ్డిగారినే అడగనివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– బడ్జెట్‌మీద చర్చ ఉంది కదా? అప్పుడు మాట్లాడవచ్చు. ముఖ్యమంత్రిగారిని చెప్పనివ్వండి. వారికి వేరే ప్రోగ్రాం ఉంది.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:– ఇంపార్టెంట్ సర్. ఇవ్వండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, రిప్లయ్ వారికి అవసరం లేదంటే నాకు అభ్యంతరంలేదు. వారు చెప్పేదంతా వింటాను. నేను దూరదర్శన్ ప్రోగ్రాంకు వెళ్లవలసి ఉంది. చెప్పమనండి. వీని వెళ్లిపోతాను. రిప్లయ్ ఇవ్వమంటే ఇస్తాను. ఏది కావాలో డిస్కైడ్ చేసుకోమనండి. అందరికీ అవకాశం ఇవ్వలేకపోవచ్చును. పార్టీలన్నీ మాట్లాడినట్లే. మళ్లీ డిమాండ్స్ ఉన్నాయి ఇంకా 30 రోజులు మాట్లాడబోతారు. ఫైనాన్స్ మినిస్టర్ స్పీచ్ ఉంది. చాలా అవకాశాలున్నాయి. కనుక వారికి రిప్లయిస్ వస్తాయి.

మాట్లాడిన వారిలో కొందరికి వ్యక్తిగతంగా పేరు పేరునా సమాధానాలు చెప్పాలనుకుంటున్నాను. జనార్ధన్‌రెడ్డిగారు మాట్లాడుతూ బిల్స్ పే చెయ్యలేక పోతున్నట్లు చెప్పారు. పనులు ఎక్కువ చేశాము. బిల్స్ ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నాము. అనుకున్న బడ్జెట్ కంటే ఎక్కువ ఖర్చు చేసిన పరిస్థితిలో ఫండ్స్ మొబిలైజ్ చేసి, డెవలప్‌మెంట్ ఆగకుండా ఉండే విధంగా, అన్ని విధాలా మొబిలైజ్ చేస్తున్నాము. అది అందరికీ తెలిసిందే. ఎప్పుడయినా అదే మాట్లాడతారు, అదే చెబుతారని ఒక్కొక్కసారి సమాధానాలు కూడా చెప్పలేకపోతున్నాము. ఈ విధంగా ఎన్నో కార్యక్రమాలు తీసుకున్నాము, కరప్షన్ కంట్రోల్ చెయ్యడానికి చాలా చేశాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. జీవన్‌రెడ్డి:– అధ్యక్షా.....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– చెప్పింది వినే సభ్యత నేర్చుకుంటే మంచిది. సభ్యత నేర్చుకోవాలి. వారు చెప్పింది నేను విన్నప్పుడు, నేను చెప్పేది వారు వినాలి వారికి ఆ సభ్యత వస్తే చాలా బాగుంటుంది.

(ఇంటరప్షన్)

గవర్నర్‌గారి ప్రసంగంపట్ల కృతజ్ఞతా ప్రతిపాదనపై చర్చ మరియు ముఖ్యమంత్రి ప్రత్యుత్తరము.

ఈ రోజున ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు తీసుకుంది. అర్బన్ ఏరియాస్‌లో ఎఫ్.ఎస్.ఐ. ఒకటి. ఒక్కప్పుడు జీహెచ్‌ఎంసీకు పర్మిషనే కావాలంటే ఫీపరీతంగా ఎగ్జంప్షన్స్ ఇచ్చేవారు. క్యాబినెట్ కానీ, మంత్రులు కానీ ఆ రకంగా ఎగ్జంప్షన్స్ ఇచ్చి, యు.ఎల్.సి. కూడా ఎగ్జంప్షన్ ఇచ్చి, వారికి కావలసిన వ్యక్తులకు ఫేవర్ చేస్తే ఒక్క సెంటు కూడా యు.ఎల్.సి. ఎగ్జంప్షన్ లేకుండా చేశాము. ఎఫ్.ఎస్.ఐ.కి ఒక సంవత్సరం డిబేట్ చేసి ఎవరికీ కూడా డిస్క్రిషనరీ పవర్స్ లేకుండా, బోర్డుల్‌గా ఒక పద్ధతి, పాలసీ ప్రకారం పెట్టాము. క్యాబినెట్‌కు కూడా డిస్క్రిషన్ లేకుండా చేశాము. కెండర్స్ విషయంలో ఆలోచిస్తే, కాంగ్రెస్ గవర్నమెంట్‌లో ఎస్.ఆర్.ఎస్.పి. వర్క్స్‌కి అయితే, రూ.15 కోట్లు అయితే ఎల్-6, 14-83 కెనాల్ రీమోడలింగ్‌కి 116 శాతం ఎక్సెస్ ఇచ్చారు. సి.ఎస్.-03, డి.బి.ఎం.31 కెనాల్‌కి 112.9 శాతం ఇచ్చారు. పాచ్.2-0.6 38 కెనాల్‌కి 118.6 శాతం ఇచ్చారు. బి.4-7 బి 2-డి బి ఎంకి 13.85 శాతం ఇచ్చారు.

5.00 స్రా. అదే మాదిరిగా శ్రీశైలం రెట్‌బ్యాంచ్ కెనాల్ అయితే ఎ-ప్యాకేజ్-6, 38 కి.మ. ఉంటే 50 కి.మీ. 127 కి.మీ. రూ.42 కోట్లు ఉంటే రూ.96 కోట్లు ఇచ్చారు. ప్యాకేజ్-8 అయితే 67 నుంచి 82 కి.మీ. ఇచ్చి రూ.22 కోట్లకు రూ.56 కోట్లు చేసి 97 శాతం ఇచ్చారు. ప్యాకేజ్ 10 అయితే 98 నుంచి 114 కి.మీ. ఇచ్చి 98 శాతం రూ.25 కోట్లు ఉంటే రూ.45 కోట్లు చేశారు. స్ట్రక్చర్స్ ఫ్రం వన్ కిలో మీటర్ టు 10 కి.మీటర్స్ ఎల్.సి.బి. అయితే రూ.7.00 కోట్లు ఉంటే రూ.17 కోట్లు చేసి 126 శాతం ఇచ్చారు. ఇలాంటివి వేరియస్ క్లెమ్స్‌లో మీతో డిస్కస్ చేసి నేను 15 శాతం తగ్గించాను. ఎవరు ఈరోజు 15 శాతం కంటే ఎక్కువ చేసినా మళ్లీ రీటెండర్స్ పిలవడం అదే మాదిరిగా వేరియేషన్స్ ఇవన్నీ పెట్టుకుని ముందుకు పోయే పరిస్థితి తీసుకు వచ్చాము.

అదే మాదిరిగా టీచర్స్ విషయంలో అయితే చాలా అవకాశాలున్నాయి మీకందరికీ సమాధానం చెప్పడానికి. చాలా వరకు ఈరోజు టీచర్ పోస్టులు అన్ని కూడ కౌన్సిలింగ్ పెట్టి అన్ని పోస్టింగ్స్ చేసే పరిస్థితికి వచ్చాము. పోస్టింగ్స్ అయితే రాబోయే రోజులలో మెరిట్ పెట్టి డిస్క్రిషినరీ కోటా లేకుండా వంద శాతం మార్కుల మీద పోవాలని ఆ పద్ధతి కూడా పెట్టే పరిస్థితిలోకి వచ్చాము. ఈ విధంగా వీలయినంతవరకు ఎక్కడెక్కడ చేయాలో అవన్ని చేసుకుంటూ వస్తే ఈరోజు వారు చెప్పారు.

ఇంతకు ముందు వారు చెప్పిన డి.వి.కె. ఉన్నారో కృష్ణపట్నం ఇంతవరకూ ఇవ్వలేదు. ఇది కోర్టులో కేసు తెచ్చారు. ఈరోజు కృష్ణపట్నంలో ఆ ప్యాకెక్టు అట్లాగే కంటిన్యూ అవుతోంది. జీ.టీ.వన్. ఇచ్చాము కాని డి.వి.కె. ఇవ్వలేదు. నేను ఏమంటున్నానంటే లేనిపోని ఆరోపణలు చేసి ప్రతి రోజు ఏ ప్యాకెక్టు రాకూడదు అని అన్నింటికంటే ఈజీ వర్క్ ఏమంటే ఏ ప్యాకెక్టు వచ్చినా ముడుపులు తీసుకున్నారు కాబట్టి

ఇచ్చారని చెబితే ప్రజలు నమ్మరు. ఈ విషయం గుర్తు పెట్టుకోవాలి. ఏ ప్రాజెక్టులు రానివ్వకుండా అడ్డుపడడానికి చేస్తున్నారు. మీరు ఎంత ప్రయత్నం చేసినా ప్రాజెక్టులు ఆగవు. అవసరం అయితే ప్రాజెక్టులు కంప్లీట్ చేయడంకోసం అన్ని విధాలా ప్రయత్నం చేస్తామని తెలియజేసుకుంటున్నాను.

అదే మాదిరిగా ఇదే అసెంబ్లీలో మెంబర్స్ ఉన్నారు. నా ఆస్తుల గురించి మాట్లాడారు. మాదాపూర్‌లో 1000 ఎకరాలు ఉంది అన్నారు. ఇప్పుడు 12 ఎకరాలని మాట్లాడుతున్నారు. నా ఇల్లు గురించి మాట్లాడారు. ఇక్కడ ఎవరికీ ఇళ్లు లేకుండా లేరు. నా ఇంటితో పోలిస్తే నా ఇల్లు కంటే పెద్ద ఇళ్లు ఉన్నాయి. నా ఇంటికంటే 5, 6 రెట్లు పెద్ద ఇళ్లున్నాయి. నా ఇల్లు మాశారు. వారి ఇళ్లు మాశారు. మళ్లీ వారు మాట్లాడుతున్నారు. అదే మాదిరిగా పారిటేడ్ పబ్లిక్ లిమిటెడ్ అయితే దానిని రాజకీయం చేస్తున్నారు. అదే మాదిరిగా ప్రతి ఒక్కటీ కూడ.....

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నా ఇల్లు లీసుకుని వారి ఇల్లు ఇవ్వమనండి సర్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఈరోజు ఎయిర్ పోర్ట్ ఎదురుగా నాకు భూమి ఉంది అంటారు. చార్మినార్ నాది అంటారు. గోల్కొండ నాదంటారు. హుసేన్‌సాగర్, హైదరాబాద్ నగరం నాదే అనే పరిస్థితిలో ఉన్నారు. ఏమి సమాధానం చెప్పాలి? మీరే ఆలోచించండి. ఈ మాదిరిగా ఆరోపణలు పెడుతూ అవాస్తవమైన ఆరోపణలు చేసి ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏవిధంగా పని చేస్తున్నామో, ఎవరి గవర్నమెంట్‌లో ఎన్ని ఆరోపణలు వచ్చాయో రాష్ట్ర ప్రజానీకానికి తెలుసు. ఎవరెవరి చరిత్ర ఏమిటో ప్రజలకు తెలుసని మీకు తెలియజేసుకుంటున్నాను. బాధ కలిగి చెబుతున్నాను. ఎంత పని చేసిన ఆ పని చేసే విధానాన్ని అడ్డుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. పని జరగకుండా చేస్తున్నారు. పని జరగకుండా చేస్తున్నారు. ఎన్ని అడ్డంకులు క్రియేట్ చేసినా ప్రజలకోసం ముందుకు పోవడానికి ప్రయత్నం చేస్తున్నాము. అందుకని చాలా సందర్భాలలో చెప్పాను. భగవంతుడు ఎంత శక్తి ఇస్తే అంత శక్తి ఈ పేద ప్రజానీకం కోసం ఈ రాష్ట్రాభివృద్ధికి ఖర్చు చేస్తాను.

ఎన్నికల గురించి మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో ఎన్నికలు కొత్త కాదు. పార్లమెంట్ ఎన్నికలు 1996లో వస్తే 21 సీట్లు గెలిచాము. 17 మేము గెలిచాము. మిత్రపక్షాలు మిగతాది గెలిచాయి. మళ్లీ 98 ఎలక్షన్స్ వస్తే మళ్లీ మేము గెలవడం జరిగింది. రెండవసారి పార్లమెంట్ ఎలక్షన్స్‌లో 15 సీట్లు గెలిచాము. ఆరోజు భారత దేశంలో వెస్ట్ బెంగాల్ తరువాత, ఎం.పి.లో కాని మరెక్కడా గెలవలేదు అన్ని సీట్లు గెలిచాము. వెస్ట్‌బెంగాల్ తరువాత ఆంధ్రప్రదేశ్ ఎక్కువ సీట్లు గెలిచింది. ఆ రోజు కూడ ఓడిపోలేదు. 98 ఎలక్షన్స్‌లో 26 సీట్లకు పోటీ పెడితే 20 సీట్లు టి.డి.పి. గెలిచింది. కాంగ్రెస్ 4 సీట్లు గెలిచింది. మీ సీట్లు మీరు గెలిచారు తప్ప ఆ రోజుకు ఈ రోజుకు

చర్చ మరియు ముఖ్యమంత్రి ప్రత్యుత్తరము.

ఒక్క సీటు కూడ మీరు గెలవలేదు. ప్రతిరోజు కూడ ఎలక్షన్స్ కావాలి రండి పోదాం బస్తీమే సవాల్ అని ఛాలెంజ్‌లు చేస్తున్నారు. మేము ఎన్నికలకు ఎప్పుడైనా సిద్ధంగా ఉన్నాము. పార్లమెంట్ ఎన్నికల్లైన తరువాత 4 అసెంబ్లీ సీట్లకు ఎన్నికలు జరిగితే మూడు సీట్లు మేము గెలిచాము. 46 వేలు, 20 వేలు, 12 వేల మెజారిటీతో గెలిచాము. ఏ ఎన్నికల్నైనా తెలుగుదేశం పార్టీ భయపడలేదు. ఎప్పుడు అసెంబ్లీ ఎన్నికలు వచ్చినా మేము గెలుస్తాము. మీరు అక్కడే కూర్చుంటారు. మీకెప్పీ అనుమానం అవసరం లేదు.

(అంతరాయం)

అధ్యక్షా, మా వాళ్లు చెబుతున్నారు. అక్కడ కూడా రాబోయే రోజులలో ఇదే మాదిరిగా ఉంటే ఆ సీట్లు కూడా తగ్గే ప్రమాదం ఉంటుందని. ఎవరెవరు ఏమి చేశారో వారు ఆరోపణలు చేస్తుంటే ప్రజలే సమాధానం చెప్పే పరిస్థితిలో ఉంటారు.

సుబ్బరాజుగారు ఒక మాట చెప్పారు. పేదవారికి ఏమి చేశారన్నారు. రెండు లక్షల మందికి పెన్షన్స్ ఇచ్చాము. 10 లక్షల మందికి ఆదరణ క్రింద సహాయం చేయాలని కార్యక్రమం పెట్టుకున్నాము. ఆపదబ్బందు లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నాము. ఈ డబ్బులోనే 10 లక్షల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని టార్గెట్ పెట్టుకున్నాము. 40 లక్షల ఎకరాలు అటవీ భూములు పేదవారికి పంచి డబ్బులు ఇస్తున్నాము. చెప్పి పెట్టుకోమని. 20 లక్షల ఇళ్లు ఈ నాలుగున్నర సంవత్సరాలలో కట్టాము. అదే మాదిరిగా 23 లక్షల ఎకరాలు అదనంగా వ్యవసాయం చేసే పరిస్థితి వస్తుంది. రూరల్ వాటర్ కాని, అర్బన్ వాటర్ కాని రూ.600 కోట్లు ఖర్చు పెట్టాము. రూ.1370 కోట్లు వీటి అన్నిటికి ఖర్చుపెట్టే ముందుకు పోయే పరిస్థితి వచ్చింది. 65 రెసిడెన్షియల్ స్కూల్స్ ఎస్.సి. పిల్లలకోసం ఇచ్చాము. 120 జూనియర్ కాలేజీలుగా ప్రమోట్ చేశాము. ఈ విధంగా ఎన్నో కార్యక్రమాలు చేశాము. మెస్ ఛార్జెస్ రూ.150 ఉంటే రూ.230లకు పెంచాము. మళ్లీ సమస్యలు ఉన్నాయి. వారు బాధ పడుతున్నారు. అది కూడా కన్సిడర్ చేస్తున్నాము.

ఈరోజు మునిసిపల్ టీచర్స్ గురించి అడిగారు. అన్ని ఫిలప్ చేశాము కాని ఆ ఒక్కటీ ఫిలప్ చేయలేకపోతున్నాము. వీలయినంత త్వరలో ఇవన్ని కూడా ఫిలప్ చేస్తాము. ఉర్దూ టీచర్లను రిక్రూట్ చేయబోతున్నాము. ఎక్కడ వేకెన్సీస్ ఉన్నా అవన్ని ఫ్లెనల్మెట్ చేస్తాము. ఎ.సి.డి.వి. అడిగారు. నేను చాలా స్పష్టంగా ఉన్నాను. రెండు సంవత్సరాలు ఇచ్చాము. ఈ సంవత్సరం ఇవ్వలేదు. దానికి బాధ పడుతున్నాను.

(అంతరాయం)

మీరు ఎన్ని చెప్పినా లాభం లేదు కూర్చోండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వారినే చెప్పనివ్వండి. కూర్చోండి.

శ్రీ ఎమ్.బి. చౌహాన్:– పార్లమెంట్ సభ్యులకు రూ.1.00 కోటి నుంచి రూ.2.00 కోట్లు చేశారు. మేరు ఉన్న రూ.50.00 లక్షలు తీసి వేశారు. ఇదేం న్యాయం.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఎస్.ఎల్.బి.సి. కావాలా? ఎ.సి.డి.పి. కావాలా? ఏది కావాలో ఆలోచించుకోండి. ఎస్.ఎల్.బి.సి. కి రూ. 12 కోట్లు కావాలని మేరు నిన్న వచ్చి నన్ను అడిగినప్పుడు చెప్పాను. అన్నిటికి అన్ని కావాలి, వరల్డ్ బ్యాంక్ డబ్బులు మాత్రం వద్దు అంటే ఎలా?

అదే మాదిరిగా ఈ రోజు రాఘవరెడ్డిగారు మాట్లాడుతూ మిర్చి ఫార్మర్స్ విషయం గురించి మాట్లాడారు. నాకు ఉదయం శివప్రసాద్‌గారు దృష్టికి తెచ్చారు. నేను రేపు ఉదయం మీటింగ్ పెట్టమని మంత్రిగారికి చెప్పాను. ఈరోజు ఈ విషయంలో బిజీగా ఉన్నాము కాబట్టి రేపు ఫస్ట్‌వర్‌లో మీటింగ్ పెట్టుకుని ఎలాంటి చర్యలు తీసుకోవాలో అవన్ని తీసుకుంటాము. అదె మాదిరిగా ఇంటరెస్ట్ రేటు మార్చి లోపల పే చేస్తేనే మనం కోఆపరేటివ్ రుణాలకు సబ్సిడి వస్తుంది. నాబార్డ్‌ని అడిగితే వారు ఒప్పుకోవడం లేదు. వారు లింక్ చేయడానికి ఏ మాత్రం ఇష్టపడడంలేదు. అయినా కూడా ఏమి పెట్టామంటే అదే బ్యాంక్‌లో డబ్బులు కట్టిన 5 నిముషాలలో ఆరోజే అక్కడే డబ్బు ఇచ్చే ఏర్పాటు చేశాము ఆ విధంగా సింప్లిఫై చేశాము నాబార్డ్ ముందు ఇవ్వడానికి ఒప్పుకోవడం లేదు. ఒకవేళ ఇస్తే లోన్ కట్ చేస్తామంటున్నారు మొన్న కూడా పిలిపించి 3, 4 మార్లు మీటింగ్స్ పెట్టినా వారిని ఒప్పించలేకపోయాను. విధిలేని పరిస్థితిలో అదే బ్యాంక్‌లో సింగిల్ విండోలోనే అతను ఏ రోజు కడితే ఆరోజే ఇంటరెస్ట్ రిబేట్ ఇస్తారని తెలియజేసుకుంటున్నాను. అంతకంటే ఏమీ చేయలేకపోతున్నాము. అంతకంటే మనం 5.10 చేయలేకపోతున్నాము. పంటలు విషయం తెల్లవారుసా.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:– మే 31 వరకు....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– చూస్తాను. నల్గొండ జిల్లాలోని ఫ్లోరైడ్ సమస్య గురించి, సభ్యులు మాట్లాడారు. ఈ సమస్య ఎప్పటి నుండో వుంది. ఇంకా చేయవలసిన అవసరం వుంది. సెంట్రల్ గవర్నమెంట్ నిధులు యివ్వడంలేదు. అన్నీ మనకు ట్రాన్స్‌ఫర్ చేశారు. దాన్ని గురించి ఆలోచిస్తానని తెలియజేసుకుంటున్నాను. వెస్ట్ బెంగాల్ గురించి రాఘవరెడ్డిగారు మళ్లీ రిఫర్ చేశారు. అక్కడ ఆడవారికి, మగవారికి సమాన వేతనాలు యిస్తారని, ల్యాండ్ రిఫార్మ్స్ తెచ్చారని, చాలా విషయాలు చెప్పారు. అవన్నీ వాస్తవాలే. ఈరోజు కంప్యూటరైజేషన్ ద్వారా మానిటర్ చేయడం జరుగుతోంది. వారు (వెస్ట్‌బెంగాల్) కూడా కంప్యూటర్స్ వాడుతున్నారు. కంప్యూటర్ విషయంలో చాలా మంది మహానీయులు వద్దు అని అంటున్నారు. కామన్ మ్యాన్‌కు మెరుగైన సర్వీసెస్ యివ్వాలంటే లెటెస్ట్ టెక్నాలజీకి పోకతప్పదు. రాజీవ్‌గాంధీగారు యిన్‌ఫర్మేషన్ టెక్నాలజీ తెచ్చారని, 21వ సెంచరీకి తీసుకుపోతున్నారని, ఆరోజు చెప్పిన వీరే

సోనియా గాంధీ వసే అమె దగ్గర కూడా వీరు మాట్లాడి, అమెతో తప్పులు చెప్పించే పరిస్థితికి వచ్చారు·

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

వారు మాట్లాడడమే కాకుండా, సోనియా గాంధీతో కూడా యిన్‌ఫర్మేషన్ టెక్నాలజీ విషయంలో తప్పుగా మాట్లాడించారు· ఇట్ ఈజ్ ఆన్ రికార్డ్· కావాలంటే సోనియా గాంధీ స్పీచ్ రిఫర్ చేయండి·

(ఇంటరప్షన్స్)

ఇట్ ఈజ్ ఆన్ రికార్డ్· కావాలంటే సోనియాగాంధీ స్పీచ్ రిఫర్ చేయమనండి

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దయచేసి నిశ్శబ్దంగా వుండండి· వారి రిప్లయ్ అయిపోనీయండి·

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్ష, వారు మామీద అభాండం వేస్తూ వుంటే, అవకాశం యివ్వకపోతే ఎలానండీ?

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– బాల్‌రెడ్డిగారు మాట్లాడుతూ, ఐడెంటిటీ కార్డ్‌ను గురించి, వెలిగొండ యిరిగేషన్ ప్రాజెక్టు గురించి మాట్లాడారు· ఐడెంటిటీ కార్డ్‌ను విషయంలో ప్రాసెస్ చేస్తున్నాము· ఈ సారి ఎలక్షన్స్‌లో ఫోటో ఐడెంటిటీ కార్డ్‌ను వాడే విధానం గురించి స్క్రీమ్‌లైన్ చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను· వెలిగొండ ప్రాజెక్టు మాత్రమే కాకుండా, పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ బడ్జెట్‌లో చేర్చాము· టెండర్స్ పిలుస్తున్నాము· అవన్నీ ముందుకు పోతున్నాయని తెలియజేసుకుంటున్నాను· బాల్‌రెడ్డిగారు యన్·టి·పి·సి· విషయం నాకు చెబుతున్నారు· బాల్‌రెడ్డికి ఏ క్వశ్చన్ ఎవరిని అడగాలో తెలియదు· నన్ను అడుగుతున్నారు· మీ గవర్నమెంట్‌ను అక్కడ పెట్టుకొని ఏదైనా వుంటే నువ్వు మానుక్కోకుండా అది కూడా నాకు చెప్పే పరిస్థితికి రావడం చాలా బాధాకరం·

శ్రీ గాదె వెంకటరెడ్డి:– నీ కర్మిక పరిస్థితి ఎట్లా వుంది? డబ్బు పెట్టలేని పరిస్థితిలో ఉపన్యాసాలు చెబుతున్నావు·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– వెంకటరెడ్డిగారూ, మీరు చెప్పినవన్నీ వినడానికి నేను సిద్ధంగా లేను· నేను చేసింది చెబుతున్నాను· వినలేకపోతే అది నీ దురదృష్టం· నేను ఒక మాట చెబుతున్నాను· నీ నరనరాల్లో నెగెటివ్‌నెస్ జీర్ణించుకొని పోయింది· మీ అందరికీ మెడికేషన్ కావాలి· మీకు నరనరాల్లో నెగెటివ్ అప్రోచ్ జీర్ణించుకుపోయిన విషయం నేను చాలా సందర్భాల్లో చెప్పాను·

(కాంగ్రెస్ పార్టీ సభ్యులనుండి అంతరాయం)

యస్.బి.పి.సి.కి సంబంధించి రంగారెడ్డి జిల్లాలో పెట్టే విషయం కన్సిడరేషన్‌లో వుంది. గ్యాస్, పెట్రోల్మెన్ అన్నీ వచ్చాయి. దీన్ని కూడా ఉపయోగించి యూనిట్ రావడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను. ఒకపక్క మీరంతా వరల్డ్ బ్యాంక్ నుండి డబ్బు తెస్తే తప్పంటారు. రూ.2,500 కోట్ల నుండి రూ.3,000 కోట్ల వరకు హైదరాబాదుకు డ్రింకింగ్ వాటర్ తీసుకురావడానికి కావాలి. డ్రింకింగ్ వాటర్ గురించి అందరూ మాట్లాడుతున్నారు. అందరూ అందుకోసం ఆందోళన చేసే పరిస్థితికి వచ్చారు. డబ్బు తెస్తే ఒకవైపు తప్పు. మరొకవైపు డబ్బులేకపోతే తప్పు. ఎక్కువ డబ్బు తెస్తే వరల్డ్ బ్యాంక్‌కు అమ్ముడు పోయారని, వరల్డ్ బ్యాంకుకు ఏజెంట్స్ అనే అనే పరిస్థితి వుంది. మీకు డ్యూయల్ పాలసీ వద్దు. అందరం కలిసి మాట్లాడుకొని చేసే పరిస్థితికి వచ్చాము.

అమానుల్లాఖాన్‌గారు మాట్లాడుతూ మైనారిటీ కమీషన్ విషయం చెప్పారు. వీలైనంత త్వరలో, రోజుల్లోనే, మైనారిటీ కమీషన్‌ను నామినేట్ చేస్తున్నాము, మీరే చూడబోతున్నారు. ఈ అసెంబ్లీలోనే తెలుస్తుంది. హౌజ్ హౌస్ గురించి కూడా వారు మాట్లాడారు. డబ్బు లిమిటేషన్ లేకుండా, టోటల్‌గా ఎంత డబ్బు ఖర్చయినా సరే ఖర్చు చేసి అది కూడా యివ్వడానికి సిద్ధంగావున్నాము. వక్ఫ్ బోర్డ్‌కు స్వాట్యుటరీ పవర్స్ యివ్వాలని కూడా వారు అడిగారు. దాని గురించి కూడా సీరియస్‌గా ఆలోచించి, ఎమెండ్‌మెంట్ అవసరమైతే ఈ అసెంబ్లీలో చేద్దాము.

మీ అందరికీ తెలుసు బి.జె.పి.కి ఎందుకు సపోర్ట్ చేశాననేది. కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేయలేను కాబట్టి బి.జె.పి.కి సపోర్ట్ చేసిన మాట వాస్తవం. నేను ఒకటే చెబుతున్నాను–కండిషనల్ సపోర్ట్ చేశాను. ఆరోజు, ఈ రోజు, ఎప్పుడైనా సరే, మైనారిటీస్‌మీద ఎవరైనా, ఎక్కడయినా దాడులు జేసినట్టయితే నేను వదిలిపెట్టే పరిస్థితిలేదు. నేను ఖండిస్తున్నాను. అంతే కాకుండా ఏ చర్య అయినా తీసుకోవడానికి సిద్ధంగా వున్నాను. కామన్ పబ్లిక్ మా పరిస్థితి అర్థం చేసుకున్నారు. నాయకులైన మీరు అర్థం చేసుకోలేకపోతున్నారు.

ఓవైసీగారు ఒకమాట అన్నారు. వారు (కాంగ్రెస్‌వారు) కూలుస్తూ వుంటే, వీరు కడుతున్నారని అన్నారు. దాన్ని బట్టి మీరు అర్థం చేసుకోవచ్చు. మనీదులు మేము కడుతున్నామంటే, నిజంగా తెలుగుదేశం పార్టీ మైనారిటీస్‌ను ప్రొటెక్ట్ చేస్తూ వారి సెంటిమెంట్స్‌ను కాపాడడం జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ ఎక్కడైనా ఒక్క మనీదు అయినా కట్టించిందా అని అడుగుతున్నాను. దేశం మొత్తంమీద ఎక్కడయినా కట్టించారా అడుగుతున్నాను. బాబ్రీ మనీదును కూలగొడుతూ వుంటే ఆరోజు కేంద్ర ప్రభుత్వం టి.వి.లో చూస్తూ వుంది. బాబ్రీ మనీదును కూలగొడుతూ వుంటే అయిపోయేవరకు చూసిన తరువాత వారు రియాక్ట్ అయినారు. ఆ విషయాలు మర్చిపోతున్నారు. ఓవైసీగారూ, వుయ్ ఆర్ వెరీ క్లియర్. మైనారిటీస్‌మీద ఎటాక్స్ ఒరిస్సాలో,

మధ్యప్రదేశ్‌లో జరిగాయి. మన రాష్ట్రంలో చాలా స్మబ్బర్న్‌గా, గట్టిగా వుంటున్నాము. ఆ విషయం ఆర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను. నా పేషీలో సి.పి.ఆర్.ఓ. దగ్గర ట్రాన్స్‌ఫరబుల్ వున్నారు. పిటిషన్స్‌ను వారు ట్రాన్స్‌ఫరబుల్ చేస్తే, ఆర్థం చేసుకొని యాక్షన్ తీసుకుంటున్నాము. మీరు చెప్పిన విషయాల్లో జిల్లాలలో కూడా అవిధంగా యాక్షన్ తీసుకుంటామని తెలియజేసుకుంటున్నాను.

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ఎలక్షన్స్ గురించి మాట్లాడారు. మనం రీఆర్గనైజేషన్‌కొరకు పోతున్నాము. ఆర్గనైజేషన్ విషయం, అన్ని విషయాలు ఆలోచించి ఎన్నికలు పెట్టాలని డెసిషన్ తీసుకోవడం జరిగింది. ఆ విషయం ఆలోచిస్తున్నామని తెలియజేస్తున్నాను.

చంద్రశేఖర్‌రెడ్డిగారు మాట్లాడుతూ ఉర్దూను సెకండ్ ల్యాంగ్వేజ్ చేయాలని అన్నారు. వక్ఫ్ బోర్డు విషయం, ఉర్దూ కొన్ని జిల్లాలలో సెకండ్ ల్యాంగ్వేజ్ చేసే విషయం, ఇవన్నీ చర్చించి ఫైనలైజ్ చేస్తానని తెలియజేసుకుంటున్నాను. అదే మాదిరిగా పెన్షన్స్ ఎక్కువ కావాలని అన్నారు. నేను మాట్లాడతాను. అదే విధంగా మైనారిటీ యిన్‌స్టిట్యూషన్స్‌లో కొందరు సీట్స్ యివ్వడంలేదని అన్నారు. మైనారిటీ యిన్‌స్టిట్యూషన్స్‌ను ప్రోత్సహించడంకోసం వారికి కొన్ని అధికారాలు యిచ్చాము. వారికి హెరాస్‌మెంట్ లేకుండా చేయాలని అనుకుంటున్నాము. మేనేజ్‌మెంట్‌తో ఎప్పటికప్పుడు మాట్లాడతానని తెలియజేకుంటున్నాను. కృష్ణారెడ్డిగారు మాట్లాడుతూ వేకర్ సెక్షన్స్ కాలనీస్ విషయం చెప్పారు. పెద్ద ఎత్తున ఈ సంవత్సరం వేకర్ సెక్షన్స్ హౌసింగ్ కాలనీస్‌కు స్పెషల్ లెట్స్ యిస్తున్నామని చెబుతున్నాను. త్వరలో ఒక పాలసీ నిర్ణయం తీసుకొని అమలు చేయబోతున్నాము. పవర్ సప్లయ్ యింక్రీజ్ చేయాలని అన్నారు. మహబూబ్‌నగర్‌ను ఎగ్జాంపుల్‌గా తీసుకుంటే లాస్ట్ యియర్‌కంటే ఈ యియర్ మూడింతలు పంటలు ఎక్కువగా పెట్టారు. కరెంట్ ఎక్కువ యివ్వడం కంటే, మొత్తంది గంటలకు తక్కువ కాకుండా యిచ్చి పంటలు కాపాడుకోవలసిన అవసరం వుంది. పంటలు కాపాడుకునే విషయంలో తగు చర్యలు తీసుకుంటామని మీకు తెలియజేసుకుంటున్నాను. లిఫ్ట్ యిరిగేషన్ కల్వకుర్తికి సంబంధించి చెప్పారు. యిన్వెస్టిగేషన్ కంప్లీట్ చేస్తున్నాము. ఇది కూడా వీల్లైనంతవరకు బేకప్ చేయడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేసుకుంటున్నాను. అదే మాదిరిగా ఈరోజు కొంతమంది మాట్లాడుతూ ఎనర్జయిజేషన్ ఆఫ్ పంప్‌సెట్స్ గురించి అడిగారు. నేను స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. 50,300 మందికి ఎవరెవరికైతే కనెక్షన్స్ యిచ్చామో, వీత్ అడ్వాన్స్ ఫ్లాష్ యిస్తాను. కావాలంటే వెరిఫై చేసుకోవచ్చు. ఏడైతే ఈ సంవత్సరం 50 వేలమందికి కనెక్షన్స్ యిస్తామని చెప్పామో, 50,300 మందికి యివ్వడం జరిగింది. 294 మంది సభ్యులకు – ఒకరిద్దరికి లేకపోయినా – ఫ్లాష్ యిస్తానని తెలియజేసుకుంటున్నాను. ఏలూరు మునిసిపాలిటీ గురించి మాట్లాడారు. ఏలూరు మునిసిపాలిటీ విషయంలో

ఆర్. అండ్ బి. రోడ్స్ కోసం రూ.5 కోట్లు, ఐడియస్‌యంబి గ్రాంట్స్ రూ.5 కోట్లు షాపింగ్ కాంప్లెక్స్‌కొరకు ఖర్చు పెడుతున్నాము. కమ్యూనిటీ లెట్రిన్స్ కొరకు రూ.1 కోటి ఖర్చు చేస్తున్నాము. డ్రింకింగ్ వాటర్ అండ్ రోడ్స్‌కు, డ్రెయిన్స్‌కు రూ.6.5 కోట్లు ఖర్చుపెడుతున్నాము. మునిసిపాలిటీ రోడ్స్‌కోసం, హాస్పిటల్స్‌కోసం రూ.5 కోట్లు ఖర్చు చేస్తున్నాము. మొత్తం రూ.22 కోట్ల 50 లక్షలు ఈ మునిసిపాలిటీకొరకు ఖర్చుపెడుతున్నాము. ఇంకా కొంత డబ్బు హడ్కో లోన్ ద్వారా తెచ్చి క్విఅప్ చేయాలని అనుకుంటున్నాము. మేము ఏదయితే చెప్పామో, అది జరుగుతున్నదని తెలియజేసుకుంటున్నాను. మ్మెనారిటీస్‌కు సంబంధించి రూ.28 కోట్లు రిలీజ్ చేయవలసి వుంటే, యిప్పటికి రూ.24 కోట్లు రిలీజ్ చేశాము. అవన్నీ ఖర్చు చేస్తున్నాము. ఇంకా ఒక నెల వుంది. మిగతా డబ్బు కూడా ఖర్చు చేస్తామని తెలియజేసుకుంటున్నాను.

లక్ష్మీపార్వతిగారు, కాంగ్రెస్ సభ్యులు జన్మభూమి గురించి మాట్లాడారు. మహాత్మాగాంధీ, తదితర నాయకులు వంద సంవత్సరాల స్వాతంత్ర్యోద్యమం నిర్వహించారు. ఎంతమంది ఉద్యమ స్ఫూర్తితో ముందుకు వస్తే అంతమందిని తీసుకువోయి, వంద సంవత్సరాలు ఉద్యమం చేసి స్వాతంత్ర్యాన్ని సంపాదించడం జరిగింది. జన్మభూమి కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములవుతున్నారు. ఎంతో మంది భాగస్వాములుగా ముందుకు వస్తున్నారు. పనులు వున్నవారు, లేనివారు, అంతా ముందుకు వస్తున్నారు. అధ్యక్షా, నేను అడుగుతున్నాను. ఈ రోజు జన్మభూమిని కూడా రాజకీయంచేయాలని అనుకుంటున్నారు. నేను ఈ సభద్వారా అందర్నీ అడుగుతున్నాను.

5.20 సా. జన్మభూమిమీద ఏదయితే రాజకీయం చేయాలనుకొంటున్నారో దానిమీద రిఫరెండం పెడదాం. మేము కావాలంటున్నాం. మీరు వద్దంటున్నారు. కాబట్టి ప్రజల దగ్గరకి వెళ్దాం. రెఫరెండం పెడతాం. వాళ్ళు కావాలంటే, ఓటింగ్ పర్సెంటేజీ చూసి, మీ 26 మంది ఎం.ఎల్.ఎ.లు రాజీనామా చేయండి. రాజకీయ సన్యాసం తీసుకోండి. లేకపోతే జన్మభూమివద్దని ప్రజలు కనుక చెప్పితే నేను ఆ రోజే జన్మభూమి రద్దు చేసుకొంటామని, ఈ ఛాలెంజ్‌ను కాంగ్రెస్ పార్టీ ఈ రిఫరెండమ్ పెట్టడానికి ఒప్పుకొంటుందా? మేము సిద్ధంగా ఉన్నామని చెప్పిమీకు తెలియజేసుకొంటున్నాను.

Mr. Deputy Speaker:- Now, amendments to the Motion of thanks to the Governor's Address.

Sri Paturu Ramaiah:- Sir, I beg to move:

"That add the following at the end--

"It is however regretted that no mention was made in the address regarding the continuing suicides of the farmers due to crisis in agriculture sector and the steps proposed to be taken to prevent the same."

Mr. Deputy Speaker:- Motion moved. The question is:

"That add the following at the end--

"It is however regretted that no mention was made in the address regarding the continuing suicides of the farmers due to crisis in agriculture sector and the steps proposed to be taken to prevent the same."

(PAUSE)

The Motion was negatived and the amendment was last.

Sri Paturu Ramaiah:- Sir, I beg to move:

"That add the following at the end--

"It is however regaretted that no mention was made in the address regarding the extreme poverty conditions prevailing among agricultural workers and the steps proposed to be taken to ensure payment of minimum wages to them, and legislative support that is needed to promote their welfare in a comprehensive manner."

Mr. Deputy Speaker:- Motion moved. The question is:

"That add the following at the end--

"It is however regretted that no mention was made in the address regarding the extrene poverty conditions prevailing among agricultural workers and the steps proposed to be taken to ensure payment of minimum wages to them, and legislative support that is needed to promote their welfare in a comprehensive manner."

(PAUSE)

The Motion was negatived and the amendment was lost.

Sri Paturu Ramaiah:- Sir, I beg to move:

"That add the following at the end--

"It is hoaever regretted that no mention was made in the address about the policy to mobilise needed resources for various developmental and welfare activities mentioned in the Address."

Mr. Deputy Speaker:- Motion moved. The question is:

"That add the following at the end--

"It is however regretted that no mention was made in the address about the policy to mobilise needed resources for various developmental and welfare activities mentioned in the Address".

(PAUSE)

The Motion was negatived, and the amendment was last.

Sri Paturu Ramaiah:- Sir, I beg to move:

"That add the following at the end--

"It is however regretted that no steps have been mentioned in the address to curb the raising economic offences and corruption in the light of gross inadequacy of existing enactments."

Mr. Deputy Speaker:- Motion moved. The question is:

"That add the following at the end--

"It is however regretted that no steps have beer mentioned in the address to curb the raising economic offences and corruption in the light of gross inadequacy of existing enactments."

(PAUSE)

The Motion was negatived and the amendment was last.

Sri Paturu Ramaiah:- Sir, I beg to move:

"That add the following at the end--

"It is however regretted that no mention was made in the address about the existing caste based discrimination of daliths and other weaker sections, the growing atrocities against them, and the steps to be taken for the effective implementation of existing laws."

Mr. Deputy Speaker:- Motion moved. The question is:

"That add the following at the end--

"It is however regretted that no mention was made in the address about the existing caste based discrimination of daliths and other weaker sections, the growing atrocities against them, and the steps to be taken for the effective implementation of existing laws."

(PAUSE)

The Motion was negatived and the amendment was last.

Sri Paturun Ramaiah:- Sir, I beg to move:

"That add the following at the end--

"It is however regretted that no mention was made in the address about the steps proposed to be taken for the revival of sick industrial units, which are increasing every day, in the absence of which wastage of public investment, loss of production and unemployment of workers involved, are increasing.

Mr. Deputy Speaker:- Motion moved. The question is:

"That add the following at the end--

"It is however regretted that no mention was made in the address about the steps proposed to be taken for the revival of sick industrial units, which are increasing every day, in the absence of which wastage of public investment, loss of production and unemployment of workers involved, are increasing.

(Pause)

The Motion was negativated and the amendmentd was last.

Sri Paturu Ramaiah:- Sir, I beg to move:

"That add the following at the end--

"It is however regretted that the address has totally ignored the serious problems being faced by certain section of the society, specially the educated unemployed youth, students, employees and workers in both organised and unorganised sectors and the steps proposed to be taken to alleviate the same."

Mr. Deputy Speaker:- Motion moved. The question is:

"That add the following at the end--

"It is however regretted that the address has totally ignored the serious problems being faced by certain section of the society, specially the educated unemployed youth, students, employees and workers in both organised and unorganised sectors and the steps proposed to be taken to alleviate the same."

(Pause)

The Motion was negatived and the amendment was last.

Sri Paturu Ramaiah:- Sir, I beg to move:

"That add the following at the end--

"It is however regretted that no mention was made in the address about the steps to be taken to reduce regional imbalance in development."

Mr. Deputy Speaker:- Motion moved.The question is:

"That add the following at the end--

"It is however regretted that no mention was made in the address about the steps to be taken to reduce regional imbalances in development."

(Pause)

The Motion was negatived and the amendment was last.

Mr. Deputy Speaker:- The Question is:

"That an address be presented to the Governor as follows:

"That the Members of the Tenth Andhra Pradesh Legislative Assembly assembled in this Sixteenth Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Legislative Assembly on 16-2-1999.

(Pause)

The Motion was adopted.

1999-2000 సంవత్సరానికు వార్షిక ఆదాయ వ్యయపట్టిక సాధారణ వర్ష - మొదటిభాగము

డా॥ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- అధ్యక్ష, ఈ శతాబ్దపు...

Sri P. Ashok Gajapathi Raju:- Sir, there is a small correction in my Budget Speech. In Para 77 of the Budget, there was a typographical error in the figures quoted in the first sentence. The first figure should have been రు.32.37 crores instead of రు.29 crores and the second figure should have been రు.28.37 crores instead of రు.25 crores. I regret this error. I ask the Hon'ble Members to make a note of it.

డా.డి.ఎల్. రవీంద్రారెడ్డి:- అధ్యక్ష, ఈ శతాబ్దపు వివరల్లోని ఆఖరి బడ్జెట్ సమావేశం ఇది. ఈ సమావేశాల్లో జనరల్ బడ్జెటీమీద డిస్కషన్ ఇన్వీషియేట్ చేసేందుకు అనుమతి ఇచ్చినందుకు అభినందనలు తెలియచేసుకొంటున్నాను.

అధ్యక్ష, ముఖ్యమంత్రిగారు చాలా ఆవేశంగా మాట్లాడుతూ మా విధానం జన్మభూమి ఉండాలని, కాంగ్రెస్‌పార్టీకి ఉండకూడదని చెప్పారు. మేము ఎప్పుడూ చెపుతున్నాం. జన్మభూమి వద్దని. Let us go to people right now. You dissolve the House right now. If he has guts, let us go to people. What is that he is talking? We made it very clear several tiems that we want to stop Janma Bhoomi.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వినండి. నేను హౌజ్‌లో అడిగింది జన్మభూమి కావాలా వద్దా అని, రెఫరెండంక్కొరకు సిద్ధంగా ఉన్నాం. ఓటింగ్‌పెట్టి, రిఫరెండం తీసుకొందాం. ప్రజలందరూ వద్దు అంటూ జన్మభూమి రద్దుచేస్తాం. కావాలంటే, షేట్స్ (కాంగ్రెస్) ఏమి చేస్తారు అని అడిగాను. ప్రజలంతా వద్దంటే మేము తీసివేయడానికి సిద్ధంగా ఉన్నామని కూడ మీకు తెలియచేసుకొంటున్నాను. ఈ సెషన్స్ అవగానే జన్మభూమి పైన రెఫరెండం పెడతాం. కావాలంటే సిద్ధంగా ఉండండి ఒక కమిటీని వేద్దాం. ఎన్నికలంటే డిసెంబర్‌లో వస్తాయి. అప్పుడు ఎవరు వస్తారో చూద్దాం. అప్పుడు తేలిపోతుంది. అప్పుడు తెలుస్తుంది. జన్మభూమి ఉండాలా వద్దా అని.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- వద్దు...వద్దు....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రవీంద్రారెడ్డిగారు బడ్జెట్‌మీద మాట్లాడండి.

డా.డి.ఎల్. రవీంద్రారెడ్డి:- బడ్జెట్‌మీదనే మాట్లాడుతున్నాను సార్. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు రిఫరెండమ్‌కు సిద్ధమే అంటున్నారు. మేము కూడ సిద్ధమే. లేకపోతే ఎన్నికలకు అయినా సిద్ధమే. మేము Time and again we are telling that we want to stop Janma Bhoomi.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు సబ్జెక్ట్‌లోకి రండి. Otherwise I will adjourn the House.

Dr. D.L. Ravindra Reddy:- I need at least two hours to discuss about it.

Mr. Deputy Speaker:- The House is adjourned to meet again tomorrow at 9.00 a.m.

(Then the House adjourned to meet again at 9.00 am. on Tuesday, 23rd February, 1999)

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."